సమావేశము - II
వాల్యూము - IV
నెం. 1

వెల : రూ. 20-00
14 నవంబర్, 2014
శుక్రవారము,
(శక సం. 1936,
కార్తీక-23)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | ప్రకటన | ... | 18 |
| 3. | ప్రత్యేక ప్రస్తావన | ... | 34 |
| 4. | 2014 - 2015వ సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) పై ఆరవ రోజు సాధారణ చర్చ | ... | 35 |
| 5. | 2014 - 2015వ సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ ఆర్థిక శాఖ మంత్రి ప్రత్యుత్తరం | ... | 60 |


*****

J.No.409

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు

## అధికార నివేదిక

## (రెండవ సమావేశము - ఏడవ రోజు)

## శుక్రవారము, నవంబరు 14, 2014

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్: ఈరోజు తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 125వ జన్మదినం సందర్భంగా శాసనమండలి పక్షాన, తెలంగాణ ప్రజల పక్షాన వారికి మొత్తం యావత్తు జాతికి జన్మదిన శుభాకాంక్షలు అందచేస్తూ ఇది పిల్లల దినంగా పిలవబడు తున్నటువంటి చిల్డ్రన్స్‌డే. వారు చేసినటువంటి సేవలు, వారు జాతికి అందించినటువంటి మార్గదర్శకాలను మరవకుండా ఈ జాతి వారిని గుర్తుంచుకుంటుందని మరొక్కసారి తెలియచేస్తున్నాను. థ్యాంక్యూ.

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు**

**సైబరాబాదు పరిధిలో ఉగ్రవాద కార్యకలాపాలు**

ప్రశ్న నెం. 12 (51)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) హైదరాబాదు, సైబరాబాదు శివారు ప్రాంతాలు తీవ్రవాదుల స్థావరాలుగా మారాయన్న విషయం వాస్తవమేనా?

ఆ) ఇటీవలనే అనేకమంది అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్న విషయం వాస్తవేనా?

ఇ) ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌవరనీయులైన హోం శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహారెడ్డి)

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, గౌరవ హోం శాఖ మంత్రిగారు సాంకేతిక పరంగా అడిగిన విధానంలో లేదండీ అని చెప్పారు. మొట్టమొదటగా మేమందరమూ కూడా యూనానిమస్‌గా అయిన సందర్భంలో మొదటి సబ్జెక్టు జవహర్‌లాల్ నెహ్రూగారిని శ్లాఘించినందుకు మీకు కృతజ్ఞతలు చెప్తున్నాను. ఆయన శాంతి ప్రదాత. ఈ సందర్భంలో నేను మనవి చేసేది ఈరోజు ఈ ఇష్యూ వచ్చినప్పుడు ఉగ్రవాద కార్యకలాపాలపైన ఇటీవల గౌరవ ముఖ్యమంత్రిగారు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ళ సంఘటనలవల్ల చాలా పెద్ద ఐ.టి. కంపెనీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకురాకుండా వెనక్కి వెళ్ళిపోయిందనీ, ఇలాంటివి పునరావృతం కాకూడదని చెప్పినారు. అయితే నేను మీద్వారా గౌరవ హోం శాఖామాత్యులను, ప్రభుత్వాన్ని కోరేదేమంటే, పత్రికల్లో వస్తున్న వార్తలే కాకుండా మాకున్నటువంటి సమాచారం ప్రకారం ఈ సిటీలో హైదరాబాద్ అండ్ సైబరాబాద్ చుట్టుప్రక్కలా కొన్ని హైడవుట్స్, ఉగ్రవాద కార్యకలాపాలు చేస్తున్నారని ఇటీవల నూరారంలో కూడా సైబరాబాద్ పోలీసులు దాడులు కూడా చేసి కొంతమంది అనుమానితుల్ని ప్రశ్నించడం జరిగిందని తెలిసింది. ముఖ్యంగా జమాతుల్ ముజాయిత్ సంస్థకానీ, తరువాత సిమీ యాక్టివిటీస్ జరుగుతున్నాయని జాతీయ దర్యాప్తు సంస్థ నేషనల్ ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీ సూచనల మేరకు వారు అలర్ట్ చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వం అన్ని రకాల ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతోనే నేను ఈ క్వశ్చన్ వేశాను.

విశ్వనగరంగా మనం కలలు కంటున్నటువంటి ఈ నగరానికి శాంతి చాలా ముఖ్యం. అదే ఉద్దేశంతోనే మేము అడిగాం. కానీ మంత్రిగారు లేదండీ అని సమాధానం చెప్పారు. కానీ అనేక సంఘటనలు మన కళ్ళముందున్నాయి. ముఖ్యంగా 20.7.2007న ఇక్కడున్న గోకుల్‌చాట్‌లో బాంబు బ్లాస్ట్ జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. సయ్యద్ రహీం అనే ఒక పేద ముస్లిం వ్యక్తి ఇంటి నెం.

7-1-391/ఎస్, 334, సింగరేణి కాలనీస్, సైదాబాద్. ఆయనది ఫ్లెక్సీలు తయారుచేసుకునే వృత్తి. ముగ్గురు పిల్లలు. అతనికి ఎడమ కన్ను పూర్తిగా పోయింది. కుడికన్నులో ఆర్.డి.ఎక్స్‌కు సంబంధించిన ఎనిమిది ముక్కలు దొరికినాయి. అతను ఆరు నెలలకి ఒకసారి ఒక కృత్రిమ కన్ను పెట్టుకునేదానికి రు.50,000 అవుతాయి. చాలా పేద కుటుంబం. ప్రభుత్వం అతనికి రు.20,000 అనౌన్స్‌చేసి రు.10,000 మాత్రమే అందించారు. ఆయనకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక ఎస్.ఎస్.సి చదువుతున్న ఒక కొడుకు ఉన్నారు. అతను ప్రభుత్వానికి అనేక రెప్రెజెంటేషన్‌లు ఇచ్చాడు. మీ ద్వారా నేను గౌరవ హోం మంత్రిగారికి లెటరు అందిస్తాను. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి. అంతేగాక ఈ సంఘటన ద్వారా అనేకమంది ఇబ్బంది పడ్డారు. ప్రజా భద్రత నిమిత్తం నిఘా కొరకు రు.400 కోట్ల నుంచి రు.450 కోట్లు ఖర్చు చేస్తామనీ, వెయ్యి కెమెరాలు పెడతామని గౌరవ మేయర్‌గారు పోలీసు కమీషనర్‌తో కలిసి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇది చాలా సీరియస్ ఇష్యూ కాబట్టి నిఘాను ఇంకా పెంచండి.

స్టూడెంట్స్ ఇస్లామిక్ మూమెంట్ ఆఫ్ ఇండియా కానీ, జమాయితల్ ముజాయిత్ సంస్థ కానీ పది టెర్రరిస్టు ఐ.యస్.ఐ ప్రేరేపిత సంస్థలు కానీ, ఇటీవల చొప్పదండులో జరిగిన బ్యాంకు రాబరీ, వెస్ట్ బెంగాల్‌లో బర్ద్వాన్ బ్యాంకులో జరిగిన ఇన్సిడెంట్స్‌కు ఎస్.బి.హెచ్ ముద్రలు ఆ నోట్ల మీద కనబడ్డాయన్నారు. తరువాత పోలీసు కొంత కాంట్రడిక్షన్ చేసింది. ఎన్.ఐ.ఏ దర్యాప్తు చేస్తోంది. అది ఎంత వరకు ప్రోగ్రెస్సో మాకు తెలియదు. ఇట్లాంటి అనేక ఇన్సిడెంట్స్ జరుగుతున్న నేపథ్యంలో, విశ్వ నగరం కావాలని కోరుకుంటున్నటువంటి నేపథ్యంలో, జనాభా పెరిగి, జనాభా సందడి ఎక్కువున్నటువంటి నేపథ్యంలో ప్రభుత్వం నిఘా పెంచాలి.

గతంలో ఆక్టోపస్‌లో 1580 మంది సిబ్బంది ఉంటే ఇప్పుడు 203 మంది సిబ్బంది మాత్రమే పని చేస్తున్నారు. ఈ ఆక్టోపస్ యొక్క మెయిన్ విభాగాలు డేటా ఎనాలసిస్, ఇంటెలిజన్స్, ఇంటర్ సెప్షన్ కమ్యూనికేషన్స్, సర్క్యులర్ షాడోస్, స్పెషల్ యాస్టల్ గ్రూప్స్ ఇవన్నీ ఉగ్రవాద నిరోధానికి పనిచేస్తున్నాయి. అది బలోపేతం కాలేదు. దేశవ్యాప్తంగా మన పోలీసుకు మంచి పేరుంది. మన గ్రేహౌండ్స్ కానీ, మన పోలీసు నెట్‌వర్క్‌కు కానీ అనేక ఇన్సిడెంట్స్‌లో మన పోలీసును శ్లాఘించారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో మన పోలీసు పనితనాన్ని క్వశ్చన్ చేయడంలేదు. ఇంకా ఫెసిలిటీస్ ఇచ్చి, నిఘా పెంచమనీ, కౌంటర్ ఇంటలిజెంట్ యాక్టివిటీస్‌ని పెంచమని గౌరవ హోంశాఖామాత్యులకు చెప్తున్నాను.

అనేక రకాల వార్తలొస్తున్నాయి. దేనికైనా హైదరాబాదులో లింకు వస్తోంది. ఓల్డ్‌సిటీ బ్లాస్ట్‌కి సంబంధించి ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ అనే ఆమె కూడా జైలులో ఉంది. ఒక మతమో, ఒక కులమో వ్యవహారం కాదు ఇది. ఉగ్రవాదానికి కులం లేదు, మతంలేదు. ప్రజలయొక్క జీవితాలు ముడిపడి ఉన్న నేపథ్యంలో దీనిని ఆ దృక్పథంతో చూడకుండా అన్ని మతాలూ, అన్ని సంఘాలూ, అన్ని పార్టీలూ కూడా సహకరించి దీనికి ఎక్కడో ఒకచోట స్ట్రింజెంట్ యాక్షన్ తీసుకోవాల్సిన పరిస్థితి. ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అనే ఉద్దేశంతోనే నేను ఈ క్వశ్చన్ వేయడం జరిగింది. సైబరాబాద్, హైదరాబాద్‌లో నిఘాను, ఆక్టోపస్‌ను పటిష్టపరచండి. ఇలా అనేక రకాల ఉదంతాలున్నాయి. ఇలాంటి ఇన్సిడెంట్స్ జరగకూడదని, ముఖ్యమంత్రిగారు ఆన్ రికార్డు చెప్పారు. ప్రధానమంత్రి విదేశాలలో ఇచ్చే స్పీచ్‌లలో కూడా అదేచెప్పారు. మతం వేరు, ఉగ్రవాదం వేరు. ఉగ్రవాదాన్ని ఆ రకంగా, గట్టిగా చేస్తేనే మన ప్రజలకి స్వేచ్ఛ, శాంతి ఉంటుందనే ఉద్దేశంతో ఈనాటి మొట్టమొదటి భారత తొలి ప్రధాని 125వ జన్మదినం సందర్భంగా, ఒక శాంతి కొరకు శాంతి కపోతాలు ఎగరేసినటువంటి జాతి ప్రధాత మన జాతి రత్నమైనటువంటి భారత భాగ్యవిధాత అయినటువంటి జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజుని కూడా నేను ఉటంకించుకొని ఈ రకంగా ప్రభుత్వాన్ని కఠిన చర్యలు తీసుకొని కౌంటర్ ఇంటెలిజెన్స్ కూడా తీసుకొని పోలీసు యంత్రాంగాన్ని పటిష్టపరచండి. మీరు పోలీసు డిపార్టుమెంట్‌కు వ్యాన్లు ఇచ్చారు. బ్రహ్మాండంగా చేస్తున్నారు. We will appreciate. కానీ నిఘా విభాగం ఇంకా పటిష్టపరచాలి. ఇంకా ల్యాప్సెస్ ఉన్నాయి. వాళ్ళకి ఇబ్బందులున్నాయి. రాజకీయ జోక్యం జరుగుతోంది. అనుమానితులు ఎంతమంది అనేది వాళ్ళదగ్గర రిపోర్టు ఉన్నదా ? ఉంటే తెలియచేయమని మీద్వారా నేను కోరుతున్నాను.

డాక్టర్ కె.నాగేశ్వర్ : (పట్టభద్రుల నియోజక వర్గం) అధ్యక్షా, టెర్రర్ స్లీపర్ మాడ్యుల్స్ అంటే తీవ్రవాదులకు సహకరించేటటువంటి స్లీపర్ మాడ్యుల్స్ పనిచేస్తున్నాయనేది చాలామంది సెక్యూరిటీ ఎనలిస్టులు రాస్తున్న అంశం. ఇది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వస్తే ఆ స్లీపర్ మాడ్యూల్స్‌ను నిర్వీర్యం చేయడానికి ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాగే హైదరాబాద్ నుండి లిఫ్ట్ చేసినప్పుడు యాసిన్ బత్కల్‌ను ఢిల్లీ పోలీసు ఇంటరాగేట్‌చేసినప్పుడు, ఆ ఢిల్లీపోలీసు ఇంటరాగేషన్ రిపోర్టులో వచ్చిన వార్త, సిఎన్ఎన్–ఐబిఎన్‌లాంటి ఛానల్స్ కూడా ఇప్పటికీ ఐబియన్ వెబ్‌సైట్‌లో ఆ రిపోర్టు దొరుకుతుంది. ఆ రిపోర్టులో చెప్పిందేమిటంటే దిల్‌షుఖ్‌నగర్, బేగంబజార్, ఆబిడ్స్ ఈ ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించారు. దిల్‌షుఖ్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ కన్నా కొన్ని వారాల ముందే రెక్కీ నిర్వహించారని ఢిల్లీ పోలీసుల ఇంటరాగేషన్‌లో తేలింది. అందువల్ల హైదరాబాద్‌లో ఇలాంటి యాక్టివిటీస్ ఉన్నాయి. హైదరాబాద్‌లో ఉన్న ఒక సెన్సిటివ్ సోషల్ కాంపోజిషన్‌ను మిస్‌యూస్ చేసుకునేటటువంటి చర్యలున్నాయి.

వీటిని మనం దృష్టిలో పెట్టుకుని యాక్షనబుల్ ఇంటెలిజెన్స్ సేకరించి చేసే ప్రయత్నం చేయండి. మనం ఏ ప్రభుత్వాన్నీ తప్పు పట్టకూడదు. ఎందుకంటే సెక్యూరిటీ అనేది చిన్న విషయం కాదు. అందువల్ల దయచేసి దీంట్లో ఉన్న ఇంప్లికేషన్స్‌ను ఏ మేరకు సభకు తెలియజేయగలరో ఆ మేరకు తెలియచేయండి. మొత్తం తెలియచేయలేరు. మేము కూడా అంగీకరిస్తాం. కానీ ఏ మేరకు టెర్రర్ పర్సెప్షన్ ఉంది? హైదరాబాద్, సైబరాబాద్‌కు ఏమేరకు టెర్రర్ థ్రెట్ ఉంది? మీరు తీసుకున్న చర్యలేమిటనేది వివరించండి.

శ్రీ ఫారూక్ హుస్సేన్ : (నామినేటెడ్) అధ్యక్షా, ముఖ్యంగా ఈ టెర్రరిజం మీద మాట్లాడినప్పుడు అది గోకుల్‌చాట్ కానీ, లుంబినీ పార్క్ కానీ, దిల్‌షుఖ్‌నగర్ ఘటన కానీ, మక్కా మసీదులో బాంబు బ్లాస్ట్ ఘటన కానీ అన్యాయంగా ఎవరికీ కూడా, ఏ మతస్థులైనా అనుమానముంటే తప్పకుండా వారి గురించి ఎంక్వయిరీ చేయాలని నేను హోం మంత్రిగారికి నేను రిక్వస్ట్ చేస్తున్నాను. పోలీసుల బాధ్యత అది. కానీ ఆధారం లేకుండా కూడా వాళ్ళని అరెస్టు చేసిండ్రు. గతంలో కూడా మనం చూసినాము. 12 మంది మీద అన్యాయంగా కేసులు పెడితే కోర్టు వారిని విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం, కిరణ్‌కుమార్ రెడ్డిగారు గుడ్ సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. మూడు లక్షల రూపాయలు కూడా ఇచ్చిండ్రు. అందుకోసం దయచేసి నేను చెప్తా ఉన్నాను. పోలీసు డిపార్టుమెంట్‌లో కానీ, మిలిటరీలో కానీ, ఇతర డిపార్టుమెంట్స్‌లో కానీ ముస్లిం యువకులకు కూడా న్యాయం జరిగేటట్లుగా ఎస్.సి, ఎస్.టి లకు ఏవిధంగానైతే మినహాయింపు ఉన్నదో, ఎస్.ఎస్.సిదాకా చదువుకున్నవాళ్ళకు కానిస్టేబుల్‌గా కానీ, లేకపోతే ఉద్యోగాలలో సౌకర్యం కల్పిస్తున్న మాదిరిగా మైనార్టీలకు కూడా కల్పిస్తే చాలా బాగుంటదని హోం మంత్రిగారిని కోరుతున్నాను. పుట్టుస్వామి కమీషన్, లేకపోతే జస్టిస్ సచార్ కమీషన్, రంగనాథన్ మిశ్రా కమీషన్, జస్టిస్ సుబ్రహ్మణ్యం కమీషన్ ఇచ్చిన రిపోర్టుల ప్రకారం ముస్లిం సోదరులు పంక్చర్ చేసుకుంటూ బతుకుతున్నారని తెలుస్తోంది. లేకపోతే చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న వాళ్ళనూ, పండ్లబండిమీద బతుకుతున్న వాళ్ళను కూడా పోలీసులు అనుమానించి పట్టుకుపోయి నానా హింసలు పెట్టిండ్రు. వాళ్ళ రికార్డు ఖరాబు అయిపోతది. ఫ్యూచర్‌లో చదవలేరు. ఉద్యోగాలు చేయలేరు. పెళ్ళిళ్ళు కూడా కానటువంటి పరిస్థితి. రికార్డు ఖరాబుంటే ఎవరూ కూడా వాళ్ళకి అమ్మాయిని ఇయ్యరు. రెండోదేమిటంటే, ఈ మధ్య నేను పత్రికల్లో చూస్తున్నాను. మతతత్వపార్టీలు అరబ్బీ చదివే మదర్సాల మీద నిఘా పెట్టాలని చెప్తున్నాయి. అరబ్బీ మదర్సాలు టెర్రరిజం సబ్జెక్టు చెప్పవు. కేవలం భాయి చారేగీ, మొహబ్బత్, ప్రేమ భావాలు కల్పించినటువంటి మతం గురించి చెప్పడానికి మదర్సాలున్నాయి కానీ, ఒకళ్ళ మతం గురించి వ్యతిరేకంగా మాట్లాడేటటువంటి చదువు చెప్పరని మనవి చేస్తున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: (శాసనసభనియోజకవర్గం) అధ్యక్షా, ఈరోజు శాంతిదూత నెహ్రూగారిని స్మరించుకుంటూ మాట్లాడుకుంటూ మన సుధాకర్ రెడ్డిగారు అశాంతి గురించి క్వశ్చన్ వేశారు. చాలా సంతోషం. ఆయన ఆశయాలను తప్పకుండా పాటిస్తూ, హైదరాబాద్‌లో శాంతి భద్రతలను కాపాడేందుకు అన్ని విధాలా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. హైదరాబాద్, సైబరాబాద్ ప్రాంతాల్లో జరిగిన బాంబు పేలుళ్లలో స్థానిక వ్యక్తుల ప్రమేయం లేనే లేదు. ఇవి బయటి నుండి వచ్చిన ఉగ్రవాదులు చేయబడినవే తప్ప దిల్‌సుఖ్‌నగర్ కానీ, కోఠీలో జరిగినది కానీ, లుంబినీ ప్రాంతంలో కానీ ఎక్కడ జరిగినా, ఇవన్నీ బయటి నుంచి వచ్చి చేసి పోయిన వ్యక్తులే తప్పితే మన హైదరాబాద్ వాళ్ళకు ఎలాంటి సంబంధంలేదు? దానికి అసలు ఆస్కారమే లేదు. గత నెల 22న అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు 25 ఏళ్ళ లోపు వయసున్న యువకులు సోయబ్ అహ్మద్, ముజీద్ స్వీకార్‌లను గురించి సోదా చేయడం జరిగింది. ఇట్టి సోదాలో వీరు నిషిద్ధ సంస్థకు సిమీ – స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన వారుగా గుర్తించడం జరిగింది. వీరు మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌కు చెందినవారుగా తేలింది. పోలీసులు వీరిని అరెస్టు చేయడం కూడా జరిగింది. వీరికి హైదరాబాద్‌తో ఏమైనా సంబంధముందా అని అనేక కోణాలతో హైదరాబాద్ సిటీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంటర్నెట్ ద్వారా ప్రేరేపితమవుతున్న యువకులను కౌన్సిలింగ్ చేసి బైండోవర్ చేయడం కూడా జరుగుతున్నది.

ఇటీవల ఐ.యస్.యస్.ఐ – ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ సిరియా అండ్ ఇరాక్ సంస్థల పట్ల ఆకర్షితం కావడానికి అవకాశమున్న హైదరాబాద్‌కు చెందిన సల్మాన్ మరియు వరంగల్‌కు చెందిన లతీఫ్‌లను కౌన్సిలింగ్ చేసి 108వ సి.ఆర్.పి.ఎస్‌లో బైండోవర్ చేయడం జరిగింది. పేలుళ్ళకు, ఇతర ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లుగా పూర్తి సాక్ష్యాధారాలు ఉన్నప్పుడు మాత్రం ఎంతటి వారైనా, వారిని వదిలిపెట్టే ప్రశ్నేలేదు. ఉగ్రవాద నిరోధకచర్యల్లో భాగంగా సమాచార వ్యవస్థ పూర్తిగా పటిష్టం చేయబడింది. క్రమం తప్పకుండా వాహనాల తనిఖీ జరుగుతోంది. సి.సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. సున్నిత ప్రాంతాల్లో కెమెరాలు పెట్టడం కూడా జరుగుతున్నది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత నాలుగు నెలల్లో హైదరాబాద్ సెంట్రల్ జోన్‌లో వెయ్యి సి.సి కెమెరాలు పెట్టడం కూడా జరిగింది. పబ్లిసిటీ యాక్ట్‌కు ఉపయోగించే వివిధ సంస్థల్లో వ్యాపార సముదాయాల్లో సి.సి కెమెరాల ఏర్పాటు తప్పనిసరి కూడా చేయడం

జరుగుతున్నది. హైదరాబాద్ ఐ.టి జోన్ పరిధిలో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను స్థాపించి 47 అత్యాధునిక కెమెరాలు ఏర్పాటు చేయడం కూడా జరిగింది. సైబర్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసి వారి సూచనలు, సలహాలను కూడా పాటించడం జరుగుతున్నది. ఆర్మ్‌డ్ ఇంటర్‌సెప్ట్ వాహనాలు ముఖ్యమైన కూడళ్ళలో, ప్రాంతాల్లో ఉంచి తనిఖీ చేస్తున్నాము. ఈ మధ్యననే హైదరాబాద్, సైబరాబాద్‌లో ఆర్మ్‌డ్ పోలీసులకు ప్రతీ చౌరస్తాలో ఒక వెహికల్ పెట్టాము. నలుగురు ఆర్మ్‌డ్ పోలీసు కానిస్టేబుల్స్ ఉంటారు. డ్రైవర్, వెహికల్ అక్కడ రెడీగా ఉంటుంది. ఎప్పుడు ఏ ఇన్సిడెంట్ జరిగినా అయిదు, పది నిమిషాల్లోనే అక్కడకి చేరుకుంటారు. ముంబాయిలో ఉగ్రవాద సంఘటన జరిగినప్పుడు అక్కడ ఇటువంటి ఆయుధాలు కలిగిన పోలీసులు లేకపోవడంవల్ల దాదాపు 200మంది చనిపోయినారు. అటువంటి అవకాశం లేకుండా అయిదు నిముషాల్లోనే ఆర్మ్‌డ్ పోలీసులు అలారం మోగిస్తే మొత్తం ఎక్కడెక్కడి కూడళ్ళల్లో ఉన్నవారందరూ ఒకే దగ్గరికి వచ్చి వాటిని అరికట్టడానికి కూడా ఏర్పాటు చేయడం జరిగింది. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే అభివృద్ధి చెందిన నగర ప్రమాణాలకు ధీటుగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. విదేశాలలో ఏ విధంగా ఉందో ఆ విధంగా ప్రమాణాలు తీసుకోవడానికి వీలు కలుగుతుంది. ఈ దిశగా హైదరాబాద్, సైబరాబాద్‌లో ఎన్నో వాహనాలు, మోటారు సైకిళ్ళు కొనుగోలు చేయడం జరిగింది. చరిత్రలో ఎప్పుడూ ఏ ప్రభుత్వమూ చేయని విధంగా మా ముఖ్యమంత్రిగారు రూ. 313 కోట్లు మంజూరు చేయడం జరిగింది.

10.20 ఉ. దాని మూలానా 1600 ఇన్నోవా వాహనాలు మరియు 1500 సైకిల్ మోటార్ వాహనాలు కొనుగోలు చేశాం. ఇన్నోవా వాహనాలు మెయిన్ రోడ్ల మీద పెట్రోలింగ్ చేస్తాయి. 1500 సైకిల్ మోటార్ వాహనాలు గల్లీ గస్తీ చేస్తాయి. వీటిని తప్పించుకొని ఎవరు కూడా ధైర్యం, సాహసం చేయకుండా గుండాయిజాన్ని, రౌడీయిజాన్ని అరికట్టడానికి, ఆడపిల్లలకు అన్యాయం జరగకుండా ఉండడానికి వీలుగా కట్టుదిట్టమైన చట్టాలు ఏర్పాటు చేశాం. హైదరాబాద్, సైబరాబాద్‌కు కమిటెడ్‌గా ఉన్నటువంటి మంచి పోలీస్ కమీషనర్లు ఉన్నారు. కట్టుదిట్టమైన ఏర్పాటు చేసి హైదరాబాద్ ప్రజలకు ప్రశాంతత కల్పించి ఎవరూ కూడా భయభ్రాంతులకు లోను కాకుండా ఉండేవిధంగా మంచి వాతావరణం కల్పించేందుకు మేము ప్రయత్నం చేస్తున్నాము. నేరం జరిగిన ప్రాంతాలకు లేదా అత్యవసర సంఘటనా స్థలాలకు కేవలం 10 నిమిషాల్లోనే Semi Students' Eelam, Islamic Organisation of India వంటి నిషేధిత సంస్థలకు సంబంధించిన వ్యక్తులపై, అనుమానితులపై నిఘా పెట్టడం జరుగుతోంది. ఇటీవల బడ్జెట్‌లో హైదరాబాద్ మరియు సైబరాబాద్‌కు రూ.200కోట్లు అదనంగా గౌరవ ముఖ్యమంత్రి గారు అనౌన్స్ చేయడం జరిగింది. దేశ సమగ్రతకు, మత సామరస్యానికి భంగం కలిగించకుండా వాటిపై కఠినంగా వ్యవహరిస్తాము. ఉగ్రవాద కార్యకలాపాలు నిరోధించడానికి ఇతర రాష్ట్రాల మరియు జాతీయ నిఘా సంస్థలతో నిరంతరం సమన్వయంతో పని చేస్తున్నాము. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచి ఇతర రాష్ట్రాలను అట్రాక్ట్ చేసి పరిశ్రమలను ఆహ్వానించి ఇక్కడ నిరుద్యోగ సమస్యలు తీసివేయడానికి ఈ ప్రభుత్వం నుండి తీవ్రమైన కృషి జరుగుతోంది. కాబట్టి ఈ హైదరాబాద్‌లో ఉన్నవారి మీద, ఎవరి మీద అనుమానం కలగడానికి వీలు లేదు. దేశంలో, ప్రపంచంలో ఎక్కడ ఏమి జరిగినా హైదరాబాద్, హైదరాబాద్ అని అనవసరంగా ఒక అపవాదు ఉంది. హైదరాబాద్ ప్రజలను unpopular చేసే system, మా బ్రాండ్ ఇమేజీని దెబ్బ కొట్టేందుకు, కొంతమంది ప్రయత్నం చేయవచ్చు. కానీ, దానికి భంగం కలుగకుండా తప్పకుండా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని శాంతి భద్రతలు కాపాడడానికి హిందూ ముస్లింలను గంగా జమునా తహజీబ్‌ను కాపాడడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను.

Sri Syed Aminul Hasan Jafri ( స్థానిక సంస్థలు)

جناب سید امین الحسن جعفری (Sri Syed Aminul Hasan Jafri): صاحب! مکہ مسجد میں پہلا جو حیدرآباد میں بم بلاسٹ ہوا تھا، اور وہ ہو کر ساڑھے سات سال ہو چکے ہیں اور اس واقعہ کے سلسلہ میں جو لوگ، ان میں پولیس فائرنگ میں پانچ لوگ مرے تھے۔ پہلے آپ نے CBI سے انکوائری کرائی، اس کے بعد NIA کو سونپی گئی تھی، اس کا status کیا ہے اور اس کیس میں ultimately کتنے لوگوں کو ملوث ہیں، ان کے خلاف کیا کاروائی ہو رہی ہے؟ اور اگر عدالت میں وہ کیس ہے تو وہ کس stage میں ہے؟ دوسری چیز یہ ہے کہ جو پولیس فائرنگ ہوئی تھی، اس پولیس فائرنگ میں ایک پولیس کمیشن بٹھایا گیا تھا، وائی بھاسکر راؤ کمیشن، وہ جو بھاسکر راؤ کو تین مہینے میں رپورٹ دینا تھا، ان کو extension دیا گیا، ان کی رپورٹ آتے آتے کئی برس ہو گئے، وہ جو کمیشن کی رپورٹ آئی، اس کو آتے almost پانچ برس ہو گئے۔ پچھلی کانگریس حکومت اس رپورٹ کو باہر نہیں لا پا رہی تھی، اور آج تک وہ رپورٹ باہر نہیں آئی۔ پچھلی حکومت نے Cabinet میں اس رپورٹ پر کچھ discuss کی تھی، اس کے بعد جو کی Judicial Enquiry Commission رقم ہے اس کو public کرتے ہیں اور دوسری چیز یہ ہے کہ اس کو ایوان میں table کرتے ہیں تو میری گزارش یہ ہے کہ آپ بھاسکر راؤ کمیشن انکوائری رپورٹ کو ATR کے ساتھ اس ایوان میں اس کو table کریں، اور دوسری چیز یہ ہے کہ مکہ مسجد کے بم بلاسٹ کے کیس کا کیا status ہے؟ شکریہ۔

Sri Peer Shabbir Ahmed - (శాసనసభ నియోజక

جناب پیر شبیر احمد (Sri Peer Shabbir Ahmed): صاحب! ابھی جو ہوم منسٹر صاحب نے تفصیل سے بتایا، بہت اچھی بات ہے لیکن ایک سوال میں پوچھنا چاہتا ہوں کہ گجرات کی پولیس یہاں آ کر یہاں کے لوگوں کو گجرات لے کر جاتی ہے۔ یہاں کی پولیس کو پتہ نہیں چلتا اور ہم کو دو دن تک پتہ نہیں چلتا کہ کہاں ہیں وہ لوگ اور اس سے پچھلے کیسوں میں ہائی کورٹ اور سپریم کورٹ نے ان کو بری کر دیا۔ ابھی حال ہی میں مولانا محمد عبدالقوی صاحب کو لے کر گئے، ہم کو بھی پتہ نہیں چلا، اس کے تین دن کے بعد پتہ چلا کہ گجرات کی جیل میں ہیں۔ اس کے بعد ان کو بھی رہائی دے دی گئی۔ میں ہوم منسٹر صاحب سے گزارش کرتا ہوں کہ جو بھی دوسری ریاستوں سے آ کر پولیس لوگوں کو گرفتار کر کے جا رہی ہے، یہاں کی پولیس کو اطلاع دے کر لے جائیں۔

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి‌ః అధ్యక్షా, మంత్రిగారు లేదండి, కాదండి దగ్గరనుండి చాలా సుదీర్ఘమైన సమాధానం ఇచ్చారు. చాలా సంతోషం. దానికి నేను అభినందిస్తున్నాను. ఇప్పుడున్నటువంటి ఇద్దరు కమీషనర్లు కూడా చాలా ఎఫిషియెన్సీ ఉన్నవారే, దానిలో ఏమాత్రం అనుమానం లేదు. నేను కోరేది ఏమంటే, ఇక్కడ ఈ ప్రశ్నకు సంబంధం ఉన్నా, లేకున్నా ఉగ్రవాద సబ్జెక్ట్ కాబట్టి అడుగుతున్నాను. చొప్పదండి మరియు పశ్చిమ బెంగాల్‌లో జరిగిన సంఘటనలకు సంబంధించిన లింక్‌కి సమాధానం రాలేదు. గోకుల్ చాట్ దగ్గర జరిగిన సంఘటనలో బాధ్యుడైన సయ్యద్ రహీమ్ అనే అతను విపరీతమైన ఇబ్బందుల్లో ఉన్నాడు. మానవతా దృక్పథంతో అతనికి ఉద్యోగం గాని ఏదైనా ఇచ్చి ఆదుకోవాలి. లేఖ కూడా గౌరవ మంత్రి గారికి అడ్రస్ చేస్తూ, గౌరవ అధ్యక్షుల వారికి అందజేయడం జరుగుతోంది. ఇప్పుడే ఫారూక్ హుస్సేన్ గారు చెప్పినట్లు పదేళ్లుగా మా కుటుంబాన్ని పోలీసులు వేదుస్తున్నారని మౌళానా అబ్దుద్ అలీ మిశ్రాయి ఒక ప్రకటన చేశారు. ఎక్కడైనా Genuine ఉంటే, ఇట్లాంటి అనుమాన వ్యవహారాల్లో వారికి వేదింపులు చేయద్దు. సాధారణంగా పోలీసులు వేదింపులకు గురి చేస్తారు. కాని వేదింపులు ఉండకూడదని తెలియజేస్తున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి ః అధ్యక్షా, మక్కా మసీదు బాంబ్ బ్లాస్టింగ్ గురించి ఏమైంది, ఎంతమందిని అరెస్టు చేశారని అడిగారు. ఎనిమిది మంది టెర్రరిస్టులను అరెస్టు చేయడం జరిగింది. ఇప్పుడు ఆ కేసు కోర్టులో విచారణలో ఉంది. కాబట్టి దాని విషయాలు మేము బహిర్గతం చేయలేము. కోర్టు తీర్పు తరువాత విషయాలు బయటకు వస్తాయి. పోతే, గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి గారు చొప్పదండి మరియు పశ్చిమ బెంగాల్‌లో జరిగిన సంఘటన గురించి అడిగారు. అక్కడ కూడా మన స్థానికులెవరికి సంబంధం లేదు. బయటి వారే చేశారు, దానిమీద కేసు నడుస్తోంది. ఇవన్నీ కూడా గత ప్రభుత్వంలో జరిగినవే. సయ్యద్ రహీమ్ అనే అతను గురించి సభ్యులు లేఖ ఇస్తారా? ఏమైనా సమాచారం ఇస్తే తప్పకుండా వారికి ఉద్యోగం విషయంలో గాని, ఆర్థిక సహాయం విషయంలో గాని ప్రభుత్వం న్యాయం చేస్తది.

శ్రీ డి. శ్రీనివాస్ ః (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, సభ్యులు ఒక చక్కని ప్రశ్న వేశారు అది. ఆందోళన కలిగించే ప్రశ్న, చర్చించాల్సిన విషయం సభ్యులు సుధాకర రెడ్డి గారు అడిగినప్పుడు కూడా ఇటువంటి విషయాన్ని సాధారణంగా ఏ పార్టీ అధికారంలో ఉన్నా సరైన రీతిలో ఆలోచన చేయాలి. ప్రభుత్వం మాదైనా, మీదైనా ఏదైనా సరే ప్రతిపక్షాలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని వ్యవహారం చేస్తే విజయం సాధిస్తాము. అతనేదో కళ్లుపోయి అవస్థలు పడుతూ ఉంటే, అతనికి ఏమైనా ప్రభుత్వం సహకారం అందిస్తుందా, అని సుధాకర్ రెడ్డి గారు అడిగితే, అది గత ప్రభుత్వంలో జరిగింది ఇప్పుడు మాకు ఫ్రెష్ అప్లికేషన్ ఇవ్వమంటే ఇది కరెక్ట్ కాదు ఇది చాలా బాధాకర శాంతి భద్రతలు అనేది అందరి యొక్క బాధ్యత అది. అధికారుల గురించి, నాకు గత ఇరవై సంవత్సరాల నుండి తెలుసు. వారు మా జిల్లాలో ఎస్.పి.లుగా పని చేసిన వారే. అటువంటి అధికారుల వల్ల, వారి ఎఫిషియెన్సీ వల్లనే అన్ని జరిగిపోతాయనేది పొరబాటు. వారికి కావాల్సిన ప్రోత్సాహం, మౌలిక వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుంది.

Terrorist activities లో involve అయిన వారు, మన రాష్ట్రానికి సంబంధించిన వారు కాదని గౌరవ మంత్రి గారు చెప్పారు. చాలా సంతోషం. వీరికి షెల్టర్ ఎవరు ఇస్తున్నారు? వీరు ఎక్కడ ఉంటున్నారు? వారు ఏరకంగా రెక్కీ చేసుకుంటున్నారు. అనేది ప్రధానమైన అంశం. యాక్షన్ చేసే వారు ఎంత బాధ్యులో, ఈరకమైన యాక్టివిటీస్ చేయడానికి సహాయపడి, వారికి షెల్టర్ ఇచ్చిన వారిది కూడా అంతే బాధ్యత. షెల్టర్ ఇచ్చే వారు కూడా భయంతో ఎంకరేజ్ చేస్తున్నారా? భక్తితో చేస్తున్నారా? కమిట్‌మెంట్‌తో చేస్తున్నారా? ఈ అంశాలపైన పరిశీలన చేసి, వారిపై యాక్షన్ తీసుకున్నట్లయితే బయటి నుండి వచ్చే వారు రాకుండ ఉంటారు. కాబట్టి, అటువంటి వారి గురించి సీరియస్‌గా, తీవ్రంగా ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి‌ః అధ్యక్షా, దిల్‌సుక్‌నగర్ బాంబ్ బ్లాస్టింగ్ ఎవరైతే బయటనుండి వచ్చి చేశారో, వారికి ఇక్కడ ఎవ్వరూ షెల్టర్ ఇవ్వలేదు. వారు ఇక్కడి ఒకహోటల్లో ఉండి ఒకదగ్గర స్థావరం ఏర్పాటు చేసుకొని వాళ్లంత, వారే ఈ సంఘటనలో పాల్గొని వెళ్లిపోయారు. కానీ, ఇక్కడి వారు షెల్టర్ ఇచ్చినట్లు మనకు ఆధారాలేమీ దొరకలేదు. ఒకవేళ దొరికితే ఎవరినీ ఒదిలిపెట్టే సమస్యే లేదు. ఇటువంటి యాక్టివిటీస్‌లో ఎవరు ఎవరికైనా షెల్టర్ ఇచ్చినా, ఎంతటి పెద్దవారు అయినా గాని వారిని ప్రభుత్వం వదిలిపెట్టే సమస్యే లేదని మనవి చేస్తున్నాను. అదేవిధంగా చొప్పదండిలో జరిగిన సంఘటన మీద కూడా విచారణ జరుగుతోంది. ఇది బయటి రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తులదే, దానిమీద విచారణ అయిపోయిన తరువాత విషయాన్ని వెల్లడించడం జరుగుతుంది. మాదగ్గరికి సమాచారం వస్తే, అప్పుడు జరిగిన, ఇప్పుడు జరిగినా వారికి న్యాయం జరగాలి. న్యాయం చేసే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని, న్యాయం చేస్తామని సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి గారికి హామీ ఇస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, మక్కా మసీద్ బాంబ్ బ్లాస్ట్‌లో గాని, గోకుల్ ఛాట్‌లో జరిగిన సంఘటనలు గాని కొంతమంది Innocent వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగింది, అంటే అప్పుడు innocent అని తెలియదు although I was the in-charge Minister at that point of time. ఆ సమయంలో ఇదే అధికారులున్నారు. చాలా దినాల తరువాత వారు Innocent అని తెలిసిన తరువాత వారికి Innocent ఇచ్చి, వారి కాళ్లమీద వారు నిలబడే స్థాయికి తీసుకుపోయి, వారికి ఉద్యోగ భృతిని కల్పించి, బ్యాంకుల ద్వారా కొంత లోన్ ఇప్పించి....

جناب محمد علی شبیر (Sri Md.Ali Shabbir): ان کی مدد کرنے کے لئے پہلے حکومت نے منصوبہ بنایا تھا۔ کیا وہ جاری ہے؟ کتنے لوگوں کو اب تک جو بم بلاسٹ کیس میں مجرم نہیں ہیں، جن کا بے قصور ہونا ثابت ہو گیا ہے، ان لوگوں کے لئے حکومت کیا کرنا چاہ رہی ہے، ذرا انکوائری کرکے بتائے۔

SRI SYED ALTAF HYDER RAZVI: (Assembly Constituency) Sir, what we have asked the Hon'ble Minister, that after the Mecca Masjid Bomb blast, subsequent firing took place, whereunder, judicial enquiry was ordered. So many years have passed the enquiry has already completed and report submitted, which report has also placed before the Cabinet. It is the duty of the Government to ascertain under what situation the firing took place and what was the necessity for firing immediately after the blast. People were panic and they were forced to open SLR automatic weapon. My request to the Hon'ble Minister is to reply, whether is he going to table that report on the table of both the Houses of Legislature or not. That is what my question is.

جناب نائنی نرسمہا ریڈی (Sri Naini Narsimha Reddy): صاحب! وہ رپورٹ کورٹ میں ہے۔ وہ complete ہونے کے بعد میں اس کو منگوا کر دیکھتا ہوں۔

శ్రీ నాయిని నరసింహారెడ్డి: అధ్యక్షా, అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఇంకా సమాచారం పూర్తిగా రాలేదు. వచ్చాక గౌరవ సభ్యులకు తప్పకుండా తెలియజేయడం జరుగుతుంది.

جناب نائنی نرسمہا ریڈی (Sri Naini Narsimha Reddy): ایم آئی ایم کے جن ممبروں نے بھاسکر راؤ رپورٹ مانگی، اس وقت کی سرکار نے رپورٹ دی تھی، اس پر کیا discussion ہوا، اس وقت ایک حکومت ہے۔۔۔

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, నేను ఇదివరకే చెప్పాను, ఏ ప్రభుత్వం ఇస్తదండి మీకు, Government is a continuity and it is a continuous process. You, being the Home Minister, you have to obtain the relevant data. మీరు హోం మంత్రి అని అనేది మరచిపోతున్నారా ఏమిటి?. సమాచారం తెప్పించుకొని యాక్షన్ తీసుకోండి.

جناب نائنی نرسمہا ریڈی (Sri Naini Narsimha Reddy): شبیر صاحب نے جو کہا کہ آج تک اس incident میں جو کچھ ہوا اس سلسلہ میں گزشتہ حکومت نے اچھے برے کے بارے میں کیا کیا، کیا ان ہیں یا ہمارے پاس کوئی information نہیں ہے۔ اگر action نہیں لئے بول کر حکومت ہمارے کو رپورٹ دیتی تو، اگر یہ pending ہے بولتے تو definitely ہم اس کو improve کرتے تھے۔ ابھی بھی ہم definitely ان کے ساتھ انصاف کریں گے۔ شکریہ۔

**10.40 ఉ.** శ్రీ డి. శ్రీనివాస్ : నరసింహారెడ్డి గారు నేను మీకు ఇదివరకే చెప్పాను. మీరు డెఫినెట్‌గా ఇంకా ట్రేడ్ యూనియన్ లీడర్‌ననే అనుకుంటున్నారు. మీకు ఏ ప్రభుత్వం ఇస్తుందండి. Government is a continuous process. It's a continuity. మీరు దయచేసి వాటిని తెప్పించుకుని, యాక్షన్ తీసుకుంటామని చెప్పండి. ప్రభుత్వం ఎవరూ మీరే ప్రభుత్వం. మీరు హోం మినిస్టర్‌నని మరచిపోకండి.

جناب نائنی نرسمہا ریڈی (Sri Naini Narsimha Reddy): صاحب! وہ رپورٹ کورٹ میں ہے۔ وہ complete ہونے کے بعد میں اس کو منگوا کر دیکھتا ہوں۔

## చెరువులు, కుంటల అనుసంధానం

ప్రశ్న నెం. 111 (52)

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన సాగునీరు, మార్కెటింగ్, గనులు, భూగర్భ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాల గురించి తెలియజేస్తారా ;

(అ) చెరువులు, కుంటల అనుసంధానం కోసం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ;

(ఆ) ఈ విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందా ;

(ఇ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన సాగునీరు, మార్కెటింగ్, గనులు, భూగర్భ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్‌రావు)

(అ) అవసరతను బట్టి, పూడికలను తీసి, పునర్‌నిర్మించడం ద్వారా చెరువుకు పిల్ల కాలువలను పునరుద్ధరించడం వల్ల వాస్తవ గొలుసుకట్టు చెరువులన్నింటిని పునరుద్ధరించడానికి ప్రతిపాదించడమయింది. గొలుసుకట్టు చెరువు విధానం వర్తింపు అయ్యేవిధంగా దశల వారీగా 50సంవత్సరాలలో 46,531 చెరువులన్నింటిని పునరుద్ధరించడానికి ప్రణాళికను కూడా రూపొందించడమయింది.

(ఆ) అవునండీ.

(ఇ) చెరువుల భారీ పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టడం కోసం దాదాపు రూ.20,000కోట్ల వ్యయాన్ని తాత్కాలికంగా అంచనా వేయడమయింది. చిన్న తరహా సాగునీటి క్రింద 2014-15 సంవత్సరానికి రూ.2,016 కోట్ల బడ్జెటును కేటాయించడమయింది. డిసెంబరు-2014 నుండి జూన్-2015 వరకు పని కాలాన్ని ప్రతిపాదించడమయింది. చెరువులను గుర్తించడంలో స్థానిక ప్రజాప్రతినిధులకు, ఇతర వాటాదారులకు ప్రమేయం కల్పించడమవుతుంది.

శ్రీ టి. హరీష్‌రావు : (సిద్ధిపేట) అధ్యక్షా, గౌరవ శాసన మండలి సభ్యులు సంతృప్తికరంగా, సావధానంగా సమాధానం కావాలని అన్నారు. నేనైతే చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. మా కర్నె ప్రభాకరు గారు అన్నట్లు వినడానికి సభ్యులకు ఓపిక ఉంటే, నాకు అభ్యంతరం లేదు. నిజానికి ఇది చాలా ప్రధానమైనటువంటి, అత్యంత ముఖ్యమైనటువంటి ఇష్యూ. ఇది ఆల్‌రెడీ గౌరవ ఛైర్మన్‌గారు షార్ట్ నోటీస్ డిస్కషన్ క్రింద నిన్ననే అడ్మిట్ చేశారు, అది ఆల్‌రెడీ అడ్మిట్ అయి ఉంది. ఒకవేళ దీనిక్రింద సమాధానం ఇప్పుడే చెప్పమంటే చెపుతాను. లేదు, మీరు షార్ట్ నోటీస్ క్రింద ఆల్‌రెడీ అడ్మిట్ అయింది కాబట్టి, దానిక్రింద సమాధానం చెప్పమంటే అలా సమాధానం చెపుతాను. మీరు ఎలా ఆర్డర్ ఇస్తే, దాని ప్రకారం ఫాలో అవుతాము.

మిస్టర్ ఛైర్మన్ : సుధాకర్ రెడ్డిగారు దీనిని షార్ట్ నోటీసు క్రింద తీసుకుందాము.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) అధ్యక్షా, ప్రశ్నలకు సంబంధించినంతవరకూ సమాధానం ఇస్తే సంతృప్తికరంగా ఉంటుంది కాబట్టి, మా మంత్రిగారు చాలా ఎఫిషియెంట్ మంత్రి అని భావిస్తున్నాము. కాబట్టి, తప్పనిసరిగా నా ప్రశ్నకు అప్రాప్రియేట్‌గా సమాధానం వస్తుందని నేను భావిస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అంటే, మళ్ళీ అందరూ అదే విషయాన్ని అడుగుతారు. అధ్యక్షా, నేను ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పేస్తాను.

అధ్యక్షా, ముఖ్యంగా మనకు కాకతీయులు, అసఫ్‌జాహీల నుంచి కూడా చెరువులను పెద్దఎత్తున త్రవ్వించడం జరిగింది. మనిషికి నీరు ఎలా ప్రాణం అవుతుందో, గ్రామాలకు చెరువులు అలాంటివి. మనం ఎప్పుడైనా ఆహారం లేకపోతే మరొక ఆహారం తిని మనిషి బ్రతుకగలుగుతారు. కానీ, నీరు లేకపోతే బ్రతకలేడు. అందుకనే మనం పాత రోజులు చూసినట్లయితే, నీరు ఎక్కడ ఉంటే, దాని చుట్టుప్రక్కలే మనిషి జీవన మనుగడ అనేది ప్రారంభమయింది. రానురాను మనిషి ఆ వర్షాలు పడ్డప్పుడు నీటిని ఎలా ప్రిజర్వు చేసుకోవాలి, ఆ నీటి ఆధారంగా పంటలను ఏ విధంగా పండించుకోవాలని ఆలోచన చేసిన క్రమంలో చెరువుల త్రవ్వకాలు అనేటటువంటిది ప్రారంభమయింది. దాదాపు మన తెలంగాణా ప్రాంతంలో సుమారు 46,000లకు పైగా చిన్న నీటి వనరులు ఉన్నాయి. అవి చెరువులు, కుంటలు, చెక్‌డ్యాములు ఏవైనా కావచ్చు. ఇది బహుశా ఈ దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని చిన్న నీటి వనరులు మన తెలంగాణా రాష్ట్రంలో ఉన్నాయి. అయితే, గత సీమాంధ్ర పరిపాలనలో వీటిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వలన ఆ చెరువులలో ఉండవలసిన నీరు వాగులలోకి, వంకలలోకి అక్కడ నుంచి పెద్ద వాగులలోకి, నదులలోకి, కృష్ణా డెల్టాకు, ఆ తరువాత సముద్రంలోకి వెళ్ళిపోయింది. ఇందులో కొంత ఉద్దేశ్యపూర్వకంగా జరిగిన నిర్లక్ష్యాన్ని కూడా మనం గమనించడం జరుగుతోంది. అయితే, ఈ భారీ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టే సమయంలో దేవాదుల, కల్వకుర్తి మొదలైన ప్రాజెక్టుల విషయంలో ఏళ్ళ తరబడి సమయం పోతోంది. దాని ప్రతిఫలాలు అందవలసినంత వేగంగా ప్రజలకు అందడం లేదు. అందువలన మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ చిన్న నీటి పారుదల ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన చేయడం ద్వారా రైతులకు వెంటనే మనం కొంత రిలీఫ్ ఇవ్వవచ్చు. మనకు బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డు ప్రకారంగా కృష్ణా, గోదావరి నదులలో సుమారు 265 టిఎంసిల నీటి కేటాయింపులు మనకు ఉన్నాయి. అంటే, దాదాపు 26 లక్షల ఎకరాలు డైరెక్టుగా చెరువుల క్రింద మనకు సాగు కావలసినవసరం ఉంది. కానీ, అది జరగడం లేదు. 26 లక్షలు కాదు కదా, ఈ రోజు కనీసం 7, 8 లక్షల ఎకరాలు కూడా సాగు కావడం లేదు. దానిని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఈ చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం వలన అనేక రకాలుగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలకు ఉపయోగపడే అవకాశం ఉంది. ఈ చెరువుల ద్వారా రైతులకు ప్రత్యక్షంగా సాగునీటి సౌకర్యాలు కల్పించడంతోపాటు, ఆ చెరువుల

క్రింద ఉండే బోరు బావులలో, బావులలో కూడా నీటి లభ్యత పెరగడం ద్వారా పరోక్షంగా ఆయకట్టు పెరగడానికి ఆస్కారం ఉంటుంది. చెరువుల నిండా నీరు ఉన్నప్పుడు మన బెస్తవాళ్ళకు చేపలు పట్టుకుని, తమ జీవనవృత్తిని కొనసాగించే అవకాశం ఉంది. అలాగే దోభీలకు బట్టలు ఉతకడం ద్వారా తమ జీవనాన్ని కొనసాగించే అవకాశం ఉంది. చెరువుగట్టు మీద ఈత, తాడి చెట్లను పెంచడం ద్వారా గీతకార్మికులకు కూడా వారి వృత్తిని బలోపేతం చేసే అవకాశం ఉంది. అదేవిధంగా, పశువులు, గొర్రెలు, మేకలు చెరువులో నీరు ఉంటే వాటికి ఉపయోగంగా ఉంటుంది. ఈ మధ్య చెరువులలో నీరు లేక మా యాదవ సోదరులు గొర్రెలను చాలా దూరం తోలుకుపోయే పరిస్థితి ఉంటోంది. గ్రామాలలోనే నీరు ఉంటే, వాటన్నింటికీ గ్రామాలలోనే నీరు దొరుకుతుంది. నీరు లేక మొత్తం చెట్లు అన్నీ ఎండిపోయి ప్రకృతి సమతుల్యత లోపిస్తోంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇది చాలా కీలకమైన అంశం. తెలంగాణా రాష్ట్రంలో అత్యంత ముఖ్యమైన అంశంగా మన ముఖ్యమంత్రిగారు ఈ అంశాన్ని గుర్తించి, ఈ కార్యక్రమాన్ని 'మిషన్ కాకతీయ' పేరు మీద నామకరణం చేయడం జరిగింది. ఎందుకంటే, కాకతీయుల కాలంలోనే ఈ చెరువుల త్రవ్వకం, వాటి పునరుద్ధరణ ప్రారంభమయింది కనుక మిషన్ కాకతీయ చెరువుల పునరుద్ధరణ కార్యక్రమంగా దీనిని రూపకల్పన చేసుకోవడం జరిగింది. అంటే, కాకతీయులను స్ఫూర్తిగా తీసుకుని ఈ చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాలనేది ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. తెలంగాణా లోగోలో మీ ఛైర్ పైన ఉన్నది, అందులో కాకతీయుల ముఖద్వారాన్ని మనం చూడగలుగుతాము. అంటే, ప్రభుత్వం యొక్క అధికారిక లోగోలోనే కేవలం ఒక సింబల్‌గా కాకుండా, ఆచరణలో కూడా కాకతీయుల యొక్క కార్యక్రమాలను మనం ఆచరించి, వాటిని పునరుద్ధరించాలనే ఆలోచనను ఈ ప్రభుత్వం చేస్తోంది. కాకతీయులు ఆ రోజున వేలాది చెరువులను త్రవ్వించి, ఈ ప్రాంతాన్ని శుభిక్షంగా చేసిన ఘనత వారికుంది. వాటన్నింటిని స్ఫూర్తిగా తీసుకుని, ఆ చెరువులన్నింటిని పునరుద్ధరించాలనే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తోంది. అందుకే, ఈ కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ఉన్న సుమారు 46,000 చిన్న నీటివనరులను 5దశలుగా, ప్రతి సంవత్సరం సుమారు 20 శాతం చొప్పున వచ్చే 5 యేళ్ళల్లో చెరువులు, కుంటలు అన్నింటినీ కూడా పునరుద్ధరించాలని ప్రభుత్వం ఒక ప్రణాళికను రూపకల్పన చేసింది. అందుకనే బడ్జెట్‌లో గతంలో ఎన్నడూ కేటాయించని విధంగా ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇన్ని డబ్బులు ఇవ్వలేదు. తెలంగాణా 10 జిల్లాలలకు గాను, అంటే హైదరాబాదులో తక్కువగా ఉంటాయి. మిగిలిన ఈ 9 జిల్లాలలో కూడా సుమారు రూ.2,000కోట్లను బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. మార్చి తరువాత మళ్ళీ కొత్త బడ్జెట్ వస్తుంది. అంటే, మన పనికాలం ఏమయిందంటే, డిశంబరు నుంచి మొదలు పెట్టి మే నెల వరకు చెరువులలో పని చేసుకునే అవకాశం ఉంటుంది. అందువల్ల, ఈ సంవత్సరం దాదాపుగా, 9,000 చెరువులను ఈ పునరుద్ధరణ కార్యక్రమంలో చేయాలని మేము జిల్లాలవారీగా చేసుకున్నాం. ఇంత పెద్ద కార్యక్రమం జరగాలంటే, ప్రస్తుత వ్యవస్థను పటిష్టపరచాలని ప్రభుత్వం గుర్తించింది. ఈరోజు ఉన్నటువంటి పరిస్థితులలో ఈ పనులు జరిగే అవకాశం లేదని దృష్టిలో పెట్టుకుని, అనేక రకాలైన మార్పులను ఈ వ్యవస్థలో తీసుకురావడం జరిగింది. మీరు గమనించినట్లయితే, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ ఈ నాలుగు జిల్లాలకు మొత్తం మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి ఒక సూపరింటెండెంట్ ఇంజనీర్ ఉన్నారు. అదే ఆంధ్రా ప్రాంతంలో చెరువులు తక్కువగా ఉన్నా జిల్లాకు ఒక ఎస్.ఇ.ని ఇచ్చారు. అదే తెలంగాణా ప్రాంతంలో ఒకరే ఎస్.ఇ. ఉన్నారు. ఇలా అయితే, ఏ రకంగా పనులు జరుగుతాయి? మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు 7,480 చెరువులు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో సుమారు 4,762 ; రంగారెడ్డి జిల్లాలో – 2,851 చెరువులు ఉన్నాయి. వీటన్నింటికీ ఒకరే ఎస్.ఇ. ఉన్నారు. అసలు ఈ పనులన్నీ జరగాలంటే, ఈ వ్యవస్థను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో 10 జిల్లాలకు 10ఎస్.ఇ.లను, 10 సర్కిల్ కార్యాలయాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అసలు కరీంనగర్ జిల్లాకు ఎస్.ఇ. లేరు. ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్‌లో ఉండే ఎస్.ఇ. గారు కరీంనగర్ జిల్లాలో ఉన్న చెరువులను, కుంటలను చూడాలి. కరీంనగర్ జిల్లాలో సుమారు 5,939 చెరువులు ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న 3,951 చెరువులతోపాటు, కరీంనగర్ జిల్లాలో ఉన్న చెరువులను పర్యవేక్షించాలంటే, ఎక్కడ ఆదిలాబాద్, ఎక్కడ కరీంనగర్ ఎలా సాధ్యమవుతుంది? అందువలన మన ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి, ఈ మొత్తం జిల్లాకు ఒక ఎస్.ఇ.ని ఇచ్చాము. ప్రతి 2 లేదా 3 నియోజకవర్గాలకు ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ని, ప్రతి నియోజక వర్గానికి ఒక డెప్యూటీ ఇంజనీర్‌ని, ప్రతి మండలానికి ఒక ఏ.ఇ.ని ఇచ్చాము. కొన్ని పెద్ద నియోజక వర్గాలకు అనగా ఆలేరులో 7 మండలాలు ఉన్నాయి. అక్కడ ఒక డెప్యూటీ ఇంజనీర్‌ని ఇచ్చాము. యాదగిరి గుట్టకు, ఆలేరుకు చెరొక డెప్యూటీ ఇంజనీర్‌ని ఇచ్చాము. అవసరమైతే అక్కడి నియోజక వర్గంలో పనిని, చెరువుల విస్తీర్ణాన్ని బట్టి ఇద్దరు డెప్యూటీ ఇంజనీర్లను ఇచ్చాము. ఈ రకంగా ముందు

వ్యవస్థను అంతా పటిష్టం చేసి, రెండురోజుల క్రితమే అందరికీ పోస్టింగులు కూడా ఇవ్వడం జరిగింది. ఇది యంత్రాంగం. అలాగే అందరికీ సరిపడా సర్వే ఎక్విప్‌మెంట్ లేదు. వాటిని కొనడానికి ప్రస్తుతం టెండర్లను కూడా పిలిచాము. లేటెస్ట్ సర్వే ఎక్విప్‌మెంట్లను ఈ ఇంజనీర్లు అందరికీ ఇవ్వడం జరుగుతోంది. ఏ.ఇ.లలో కొంతమందికి అనుభవం తెలియడం లేదని చెరువులు, కుంటల మీద అవగాహన ఉన్నటువంటి వారినీ, వారి యొక్క అవసరాలను తీర్చుకోవాలనే ఉద్దేశ్యంతో, దాదాపు 100 మంది రిటైర్డ్ ఇంజనీర్లను తీసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా అనుమతిచ్చింది. ప్రతి మండలంలో ఉన్న ఏ.ఇ.గారికి సర్వే ఎక్విప్‌మెంట్లతోపాటు ల్యాప్‌టాప్‌లను కూడా ఇస్తున్నాము. చెరువుల పనిని ప్రారంభించడానికంటే ముందు వాటిని ఫోటో తీసి వెబ్‌సైట్లో పబ్లిక్ డొమైన్‌లో పెడతాము. ఎవరు, ఎక్కడ ఉన్నా వాటిని చూసుకోవచ్చు. పని ప్రారంభించినప్పుడు ఎలా ఉంది? ప్రారంభమయ్యేటప్పుడు పనులు ఎలా జరుగుతున్నాయి? పూర్తయిన తరువాత ఏం జరిగింది? మొత్తం పబ్లిక్ డొమైన్‌లో ప్రతిపనిని పెడదామని అనుకున్నాము. అంటే, పారదర్శకతను పెంచాలనేది మా ప్రభుత్వం ఆలోచన. నామినేషన్ మీద ఒక్క పనిని కూడా ఇవ్వద్దని ముఖ్యమంత్రిగారి ఆలోచన. ప్రతిపనిని ఇ–ప్రొక్యూర్‌మెంట్ టెండర్ విధానంలోనే చెయ్యాలి. పాతపద్ధతిలో వలే బడా బడా కాంట్రాక్టర్లను ఎంకరేజ్ చేయకుండా, ఏ చెరువుకు, ఆ చెరువుకు సంబంధించి టెండర్లను ఇ–ప్రొక్యూర్‌మెంట్ విధానంలో పిలవాలని ఆలోచన చేస్తున్నాము. పెద్ద కాంట్రాక్టర్లు వచ్చి, వారు సబ్ కాంట్రాక్టు ఇచ్చి, కమీషన్ కోసం సబ్ టెండర్లు ఇవ్వకుండా, ఏ చెరువుకు, ఆ చెరువు కాంట్రాక్టర్లు పనిచేయాలనే ఉద్దేశ్యంతో ఇ–ప్రొక్యూర్‌మెంట్ విధానం తేవాలని ప్రభుత్వం ఆలోచన. అందుకని ఇన్ని టెండర్లు పిలవాలంటే, ఇవన్నీ చీఫ్ ఇంజనీర్ కార్యాలయానికి రావాలంటే, చాలా ఆలస్యమైపోతుందని, మైనర్ ఇరిగేషన్‌లో రెండు చీఫ్ ఇంజనీర్ పోస్టులను క్రియేట్ చేశాము. గోదావరి చీఫ్ ఇంజనీర్, కృష్ణా చీఫ్ ఇంజనీర్. చీఫ్ ఇంజనీర్ కృష్ణా క్రింద హైదరాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలను అని పెట్టాము. చీఫ్ ఇంజనీర్ గోదావరి క్రింద కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లాలను మైనర్ ఇరిగేషన్ కోసం ఇద్దరు చీఫ్ ఇంజనీర్లను పెట్టడమే కాకుండా, దీనిని సింప్లిఫై చేసేవిధంగా, సుమారు 50లక్షల వరకూ పనిని టెక్నికల్ శాంక్షన్ మరియు టెండర్ పిలిచే అధికారాన్ని ఈ.ఈ.గారికి ఇచ్చాము. కోటి రూపాయల వరకూ టెక్నికల్ శాంక్షన్, టెండర్ పిలిచే అధికారాన్ని ఆ జిల్లాలో ఉన్న ఎస్.ఇ. గారికి ఇవ్వడం జరిగింది. రెండు కోట్ల రూపాయల వరకూ చీఫ్ ఇంజనీర్‌గారికి ఇవ్వడం జరిగింది. అంతకుపైన ఉన్నటువంటి పనులను సిఓటికి పంపే విధంగా ఇందులో మార్పులు, చేర్పులు చేయడం జరిగింది. మనకు పనికాలం తక్కువ ఉంటుంది కనుక, వేగంగా పనులను పూర్తిచేయవలసి ఉంది కాబట్టి, ప్రస్తుతం టెండరు ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు రెండు నుంచి మూడు నెలలు పడుతోంది. పని కాలం డిశంబరు నుంచి మే నెల వరకూ అయితే, డిశంబరులో టెండర్లు పిలిచి, ఫిబ్రవరి, మార్చి నెలలో టెండరు ప్రక్రియ పూర్తి చేస్తే, సమయం చాలా వృధా అవుతుందనే ఉద్దేశ్యంతో దీనిని 15 రోజులకు కుదించడం జరిగింది. టెండర్లు అన్నీ 7 రోజులలో పిలవాలని, మిగిలిన రోజులలో అగ్రిమెంటు చేసుకునే విధంగా, ఈ కాల పరిమితిని కూడా తగ్గిస్తూ వారికి అధికారాలు ఇవ్వడం జరిగింది. అంటే, యుద్ధ ప్రాతిపదికన, పారదర్శకంగా పనులు జరగాలి. ఇ–ప్రొక్యూర్‌మెంట్ విధానంలోనే టెండర్లు పిలవాలి. ఏ చెరువుకు, ఆ చెరువు టెండర్లు పిలిచేవిధంగా ఈ ప్రక్రియనంతా ఏర్పాటు చేయడం జరిగింది. ఇకపోతే, మొదటి సంవత్సరం చేపట్టబోయే చెరువులలో గతంలో కేంద్రప్రభుత్వం నుంచి RRR క్రింద వచ్చిన చెరువులు, వరల్డ్ బ్యాంకు నుంచి కూడా కొన్ని చెరువులను చేపట్టడం జరిగింది. అయితే, RRR, World Bank లో కానీ, గతంలో ఏం చేసేవారమంటే, తూములు, అలుగునో మరమ్మత్తు చేసి, కట్ట మీద ఇంత మట్టి పోయడం తప్ప, పూడిక తీసే కార్యక్రమం జరగలేదు. పూడిక తీయకపోవడం వల్ల చెరువులన్నీ స్థంబాలాలుగా పళ్ళాలులాగా తయారయినాయి. ఆ చెరువుల నిండా మట్టి పేరుకుపోయింది. అధ్యక్షా, ఇవన్నీ గౌరవ సభ్యులకు తెలియడం వలన వారి నియోజకవర్గాలలో, వారి జిల్లాలలో ఇన్‌వాల్వ్ అయి పనులు బాగా చేయించడానికి అవకాశం ఉంటుంది. అన్ని విషయాలు అందరికీ తెలియాలనే ప్రయత్నం చేస్తున్నాను. నేను వేరే రాజకీయం చెప్పడం లేదు. పాత ముచ్చట్లకు పోవడం లేదు.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మంత్రివర్యులు శ్రీ టి. హరీష్‌రావు గారు చాలా వివరంగా చెపుతున్నారు. ఇంత టెక్నికాలిటీస్ ఎప్పుడు నేర్చుకున్నారు. ఆయన ఇంజనీర్ ఏమో మాకు తెలియదు. చాలా సంతోషంతో మాట్లాడుతున్నాము తప్ప, మిమ్మల్ని ఎవరూ ఏమీ అనలేదు. అందరూ మిమ్మల్ని అభినందిస్తున్నారు. Go ahead enlighten us.

(సభ్యుల చప్పట్లు)

డా. కె. నాగేశ్వర్ : మంత్రిగారు చాలా చక్కగా చెపుతున్నారు. ఇది అమలైతే తెలంగాణా రాష్ట్రరూపురేఖలే మారతాయి. అందువల్ల, తప్పనిసరిగా మంత్రిగారిని టోటల్ హౌజ్ యునానిమస్‌గా అభినందించాలి. అందులో ఎటువంటి అనుమానం లేదు. అయితే,

రెండు, మూడు జాగ్రత్తలు తీసుకోవలసినవసరం ఎంతైనా ఉంది. అవి చెరువుల నాణ్యత, కంట్రోలు నీటి గురించి కూడా బహుశా ఆయన చెపుతారనుకుంటాను. చెరువుల క్వాలిటీ కంట్రోల్ ఎలా మెయింటైన్ చేస్తారు? భవిష్యత్తులో చెరువులను మంత్రిగారు చెప్పినట్లుగా పూడిక రాకుండా ఎలా చేయగలుగుతారు? చెరువు చుట్టూ బండలు వేసి, చెట్లు పెంచడం ద్వారా అదనపు ఆదాయాన్ని స్థానిక ప్రజలకు కల్పించే ఏర్పాట్లు ఎలా చేస్తారు? చెరువులలో మత్స్యకారులకు, రజకులకు, ప్రత్యేకసదుపాయాలు కల్పించే ఏర్పాట్లు ఎలా చేస్తారు? కాంట్రాక్టర్లను ఎలా అకౌంటబుల్ చేస్తారు? ఈరోజున కాంట్రాక్టర్లు చెరువులు చేస్తారు, వెళ్ళిపోతారు. రెండేళ్ళ తరువాత ఆ చెరువులు మళ్ళీ అలాగే ఉంటాయి. ఈ ప్రభుత్వానికి చివరికి ఏం పేరు వస్తుందంటే, ఫైనల్‌గా ఈ చెరువుల కబ్జాకు సంబంధించి స్థానికంగా రాజకీయ నాయకులు కూడా ఉంటారు కాబట్టి, ఒత్తిళ్ళను ఎలా తట్టుకుంటుంది? ఉన్న కబ్జాలను ఎలా తొలగిస్తారు? భవిష్యత్తులో ఆ చెరువులు కబ్జాలకు గురికాకుండా ఏ విధంగా పటిష్టమైన చర్యలు చేపడతారో వివరించవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ టి. హరీశ్‌రావు : అన్నా, నాకు ఓపిక ఉంది. నేను ఎంత సేపు చెప్పమన్నా చెపుతాను.

మిస్టర్ ఛైర్మన్ : అందుకే నేను షార్ట్ నోటీసు క్రింద డిస్కషన్ తీసుకుందామని అన్నాను. ప్రస్తుతం ఉన్న ఒక గంట ప్రశ్నోత్తరాల సమయం ఇందులోనే పోయింది.

11.00 ఉ. టి. హరీశ్‌రావు:- అధ్యక్షా, మన ప్రభుత్వం యొక్క ఆలోచన ఏమిటంటే తూములు బాగా ఉంటే సరే. లేదంటే వాటిని మరమ్మత్తు చేయడం లేదంటే వాటి స్థానంలో కొత్త వాటిని నిర్మించడం, అలుగును బలోపేతం చేయడం, చెరువు కట్టకు ఏమైనా మరమ్మత్తు అవసరమైతే దానిని బలోపేతం చేయడం, చెరువునుండి పంటపొలాలకు నీళ్లువెళ్లే కాలువలను బాగుచేయడం, కాలువల నుండి చెరువులోకి నీళ్లు వచ్చే కొన్ని కాలువలను పునరుద్ధరించవలసి ఉంటుంది. మరో వైపు, చెరువులో ఉండే పూడిక మట్టినంతా యంత్రాల ద్వారా తీసి రైతుల పంటపొలాల్లో పోయాలి. ఈ విషయంలో గౌరవ సభ్యుల సహకారం కూడా కావాలి. ఏ గ్రామంలో అయితే రైతులు స్వచ్ఛందంగా పూడిక మట్టిని తమ పొలాలలో పోయమని వస్తారో అటువంటి చెరువులలో పూడికను తీసే కార్యక్రమాన్ని ముందుగా చేపట్టండని చెప్పడం జరిగింది. ఇందులో ప్రజల భాగస్వామ్యం ఉండాలి. ఇది కేవలం టి.ఆర్.ఎస్ పార్టీ కార్యక్రమంగానో, లేక ప్రభుత్వ కార్యక్రమంగానో కాకుండా, దీనికి అందరి సహకారం, అన్నివర్గాల, అన్ని కులవృత్తుల, అన్ని రాజకీయ పార్టీల జోక్యం, భాగస్వామ్యం అవసరం కాబట్టి దీని పేరు 'మిషన్ కాకతీయ' అని పెట్టడం జరిగింది. కాబట్టి మీరు కూడా భాగస్వాములు కండి అని నేను గౌరవ ప్రజాప్రతినిధులను కూడా కోరుతున్నాను. మీరు ఏదైనా చెరువు చూపిస్తే తీసుకోవడం జరుగుతుంది. ఈ చెరువే తీసుకోవాలి, ఆ చెరువే తీసుకోవాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. ఏ గ్రామంలో అయితే రైతులు స్వచ్ఛందంగా పూడిక మట్టిని తమ పొలాలలో పోయమని వస్తారో అటువంటి వాటికి ముందుగా ప్రాధాన్యత ఇద్దాం. ఏ చెరువులలో అయితే క్యాచ్‌మెంట్ ఎక్కువగా ఉండి, వర్షాలు పడ్డప్పుడు త్వరగా నిండి రైతులకు ఉపయోగపడతాయో అటువంటి చెరువులకు ముందుగా ప్రైయార్టీ ఇవ్వమని అధికారులకు చెప్పడం జరిగింది. అల్టిమేట్‌గా ప్రజలకు వీలైనంత త్వరగా ప్రయోజనం చేకూరాలి. ఏ చెరువులలో అయితే క్యాచ్‌మెంట్ తక్కువగా ఉంటుందో అటువంటివి పునరుద్ధరించినా ఫలితం ఉండదు కాబట్టి ముందుగా క్యాచ్‌మెంట్ ఎక్కువగా ఉండి, కొద్దిపాటి వర్షానికి కూడా చెరువు నిండేవిధంగా ఉండేదానికి ముందుగా ప్రాధాన్యం కల్పించాలి. నీరు తక్కువగా వచ్చే చెరువులను చివరిలో చేసుకోవచ్చు. చెరువులలో ఉన్న పూడికమట్టిలో ముందుగా ఒక లేయర్ పనికిరాదు, దానిని తీసివేసి దానికింద ఉన్న మట్టిని రైతులు స్వచ్ఛందంగా తమ ట్రాక్టర్లతో ఎంతమట్టి కావాలంటే అంతమట్టిని ఉచితంగా తీసుకుపోయే ఏర్పాట్లు చేస్తున్నాము. చెరువు మట్టి పంటపొలాలకు ఎంతో మేలు చేస్తుంది. వ్యవసాయ శాస్త్రవేత్తల రిపోర్టు ఆధారంగా చెరువు మట్టి తోలిన పొలంలో నాలుగు బస్తాల డి.ఎ.పి.,యూరియా చల్లే బదులు ఒక్కొక్క డి.ఎ.పి, యూరియా బస్తా సరిపోతుందని రుజువైంది. డి.ఎ.పి, యూరియాలలో ఉండే ఖనిజాలు,లవణాలు ఈ పూడిక మట్టిలో ఉంటాయి కాబట్టి రైతుకు పెట్టుబడి తగ్గుతుంది. ఒక్కసారి చెరువు మట్టి పొలానికి వాడితే దాని ప్రయోజనం నాలుగు నుండి ఐదు సంవత్సరాల వరకు ఉంటుంది. అదేవిధంగా దిగుబడి పెరుగుతుంది. ఇప్పటి వరకు శాస్త్రవేత్తలు చెప్పిన దాని ప్రకారంగా మొక్కజొన్నలు కాని, పత్తి కాని, వరి కాని 20 నుంచి 30 శాతం వరకు దిగుబడి పెరుగుతుంది.

శ్రీ అరికెల నర్సారెడ్డి : (స్థానిక సంస్థలు) గతంలో నీరు-మీరు పథకం ప్రవేశపెట్టినప్పుడు లోడింగ్ ఖర్చులు ప్రభుత్వమే భరించింది. రైతులు ట్రాక్టర్లు తెచ్చుకుంటే మట్టి ఇస్తామంటున్నారు. మరి మట్టిని ట్రాక్టర్లలో నింపే లోడింగు ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందా? లేక ప్రజలే చెల్లించాలా ఈ విషయంలో కొంచెం క్లారిటీ ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీ టి.హరీశ్‌రావు : అధ్యక్షా, చెరువు మట్టిని పంటపొలంలో వేయడం ద్వారా పంట దిగుబడి ఇరవై నుండి ముప్పై శాతం వరకు

పెరుగుతుంది. వర్షపాతం తక్కువగా ఉన్నప్పుడు చెరువుమట్టికి తేమను నిలుపుకునే శక్తి అధికంగా ఉంటుంది కాబట్టి వారానికి నాలుగు తడులు పెట్టే చోట మూడు తడులు పెట్టినప్పటికీ ఆ తేమను నిలుపుకునే శక్తి ఉంటుంది కాబట్టి పంటను కాపాడి ఎక్కువ దిగుబడి రావడానికి అవకాశం ఉంటుంది. గౌరవసభ్యులు శ్రీ నర్సారెడ్డి గారు అడిగిన విషయం గురించి ముందుగా చెప్పిన విధంగా తూములు, అలుగు, కట్ట మొత్తం మరమ్మత్తు చేస్తూ, పెద్ద కాలువలు, పిల్ల కాలువలు ఏర్పాటు చేస్తూ చెరువులో ఉండే పూడిక మట్టినంతా ప్రొక్లెయిన్ల ద్వారా ప్రభుత్వమే తీయిస్తుంది. రైతులు స్వచ్ఛందంగా తమ ట్రాక్టర్లతో ఎంతమట్టి కావాలంటే అంతమట్టిని ఉచితంగా తీసుకుపోయే ఏర్పాట్లు చేస్తున్నాము. అటువంటి వాటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. అలా రాని పరిస్థితులలో ప్రభుత్వమే చేస్తుంది. ఆ పనికూడా ప్రభుత్వమే చేయాలంటే సాంకేతికంగా కొన్ని సమస్యలున్నాయి. ఎక్కడో పది ఎకరాల దూరంలో ఉన్న పొలంలో పోయాలంటే చెరువు మరమ్మత్తుల కన్నా ట్రాక్టర్ల ద్వారా మట్టిని తీసుకెళ్లడానికి రవాణా ఖర్చులే అధికంగా ఉంటాయి.

శ్రీ అరికెల నర్సారెడ్డి : చెరువులలో మట్టిని తీయడానికి ప్రొక్లైనర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే రైతులు తమ సొంత ట్రాక్టర్లను తెచ్చుకుని తీసుకెళ్లడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, ప్రొక్లైనర్లను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది. మట్టిని తీసుకెళ్లడానికి అవసరమయ్యే ట్రాక్టర్లను మాత్రం రైతులను తెచ్చుకోమంటున్నాము. ఎంతమేరకు వీలైతే అంత వరకు రైతులే వస్తే ప్రభుత్వానికి కొంత వెసులుబాటుగా ఉంటుంది. ఎక్కువపని జరగాలి, నాణ్యత, పారదర్శకత ఉండాలి అనే ఉద్దేశంతో ఈ అవకాశం ఇచ్చాము. గౌరవసభ్యులు చెప్పినట్లుగా.. నిజామాబాదు జిల్లాలో ఆర్మూర్, బాల్కొండ గ్రామాలలో రైతులే ప్రతి సంవత్సరం స్వయంగా ప్రొక్లైనర్లను ఉపయోగించి మట్టిని తోలుకుంటారు. కాని ఇక్కడే ప్రభుత్వమే ప్రొక్లైనర్లను, మిషన్స్ ఏర్పాటు చేస్తుంది. ఏ గ్రామంనుండి అయినా రైతులు, సర్పంచ్‌లు, ఆయకట్టుదారులు ముందుకొచ్చి మా చెరువు పనులు చేయండి అంటే అటువంటి వాటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఎందుకంటే ఉన్న 56 వేల చెరువులలో మనం ఈ సంవత్సరం 9 వేల చెరువులనే తీసుకుంటున్నాం. ఈ 9 వేల చెరువులలో ఎక్కడ రైతులు ముందుకు వస్తే, ఎక్కడ ఉత్సాహం ఉంటే, ఎక్కడ నీటి లభ్యత ఎక్కువ ఉంటే, ఎక్కడ ఎక్కువగా ప్రయోజనాలు వస్తాయో వాటిని ముందుగా తీసుకోవాలనే కాన్సెప్ట్‌తో ప్రభుత్వం ఉంది. ఇకపోతే, ప్రతీనియోజకవర్గం కేంద్రంలో కూడా ఒక మినీ టాంక్‌బండ్‌లాగా చేద్దామనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది.

శ్రీ టి. భాను ప్రసాద రావు : (స్థానిక సంస్థలు) అధ్యక్షా, క్యాచ్‌మెంట్ ఏరియా ఎక్కడ ఎక్కువగా ఉన్న చెరువుల లిస్ట్‌ను ప్రకటిస్తే దానిని బట్టి ప్రయత్నం చేయడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, మేము మా ఇంజనీర్లకు ఏం చెప్పామంటే.. ప్రస్తుతం నీటిలభ్యత ఎక్కడ ఎక్కువగా ఉంది, ఇప్పటికే కొన్ని చెరువులు RRR ప్రోగ్రాం కింద కట్ట, తూము, అలుగు మరమ్మత్తు చేసి ఉన్నాయి, మరియు ప్రపంచ బ్యాంకు కింద చెరువులకు కట్ట, తూము, అలుగు మరమ్మత్తులు చేసి ఉన్నాయి. ఆ వివరాలు సేకరించి, గౌరవ ఎం.ఎల్.ఎలు, ఎం.ఎల్.సిలు మంత్రులవద్దకు తీసుకుపోయి, ప్రజల వద్దకు, మండల పరిషత్తులలో కూడా చర్చలు జరపాలి. ఇటువంటి చెరువులను ముందుగా ఎంపిక చేసుకున్నట్లయితే త్వరగా ప్రజలకు ఉపయోగపడుతుంది. ఇప్పటివరకు వెచ్చించిన ప్రజాధనం ఉపయోగించినట్లవుతుంది. ఆ లిస్ట్‌లు షార్ట్‌లిస్ట్ చేసి పెట్టాము. ఆ లిస్ట్‌లను గౌరవ ప్రజాప్రతినిధులకు కూడా చూపించి, వాళ్లను కూడా ఈ విషయంలో భాగస్వాముల్ని చేయమని చెప్పడం జరిగింది. ప్రజా ప్రతినిధులు కూడా సంబంధిత డెప్యూటీ ఈ.ఈ లను పిలిచి డిస్కస్ చేయండి. మరో రెండు రోజుల్లో ఏ చెరువులు ఎంపిక చేసిందీ, ఎందుకు ఎంపిక చేసిందీ అన్నీ వివరిస్తారు. ఇకపోతే, ప్రతి నియోజక వర్గంలోనూ ఒక మినీ ట్యాంక్‌బండ్ ను ఏర్పాటు చేద్దామనుకున్నాము.

పట్టణ ప్రాంతాలలో ఉండే చెరువులను మనం పట్టించుకోవడం లేదు. అవి కూడా ఊట చెరువులుగా ఉపయోగపడతాయి. అవికూడా పూడికతో నిండిపోయాయి. మనం కొన్ని పట్టణాలలో చూస్తూ ఉంటాం, 400 నుండి 500 ఫీట్లు లోపలికి బోర్లువేసినా నీళ్లు పడని పరిస్థితిలో ఉంది. కాబట్టి ఆ పట్టణానికి పైనున్న చెరువులు, మురికి కాల్వల్లోకి నీళ్లు రానటువంటి చెరువులను పూడిక తీసి బాగుచేసినట్లయితే ఉదయం పూట వాకింగ్‌కు వెళ్లడానికి, సాయంత్రం సమయంలో పిల్లలతో వెళ్లడానికి ఉపయోగపడుతుంది, కొంత గ్రీనరీ ఉంటుంది. అన్నింటికన్నా ముఖ్యంగా, ఆ చెరువు నిండా నీళ్లు ఉండడం ద్వారా ఆ పట్టణ ప్రజలకు బోరుల్లో, బావుల్లో కూడా నీటి లభ్యత పెరగడం ద్వారా కొంత ఆ ప్రజలకు కూడా ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో ప్రతీ నియోజకవర్గానికి ఒక మినీ ట్యాంక్‌బండ్ లాగా ఈ కార్యక్రమంలో చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ఇకపోతే గౌరవసభ్యులు నాగేశ్వర్ గారు చెప్పినట్లు, ముఖ్యంగా హైదరాబాదు జంటనగరాలలో కానీ, పట్టణ ప్రాంతాలలో చెరువులు కబ్జాకు గురవుతున్నాయి. భూముల విలువలు పెరగడం ద్వారా ఆ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారు. అందుకని ఈ కార్యక్రమంలో మేము ఒక జాగ్రత్త తీసుకున్నాము. ఇదేదో ఒక ఇరిగేషన్

శాఖ కార్యక్రమం లాగా కాకుండా రెవెన్యూ, వ్యవసాయ, పశుసంవర్థక శాఖలను కూడా దీనిలో భాగస్వాముల్ని చేశాము. ముఖ్యంగా రెవెన్యూశాఖను ఎందుకు భాగస్వామిగా చేస్తున్నామంటే.. వి.ఆర్.ఓలను తప్పనిసరిగా బాధ్యులను చేస్తున్నాము. చెరువు పనిని చేపట్టడాని కంటే ముందే ఆ చెరువులో ఎంత శిఖం భూమి ఉన్నది, అందులో పట్టా శిఖం ఎంత, దాని హద్దులేమిటో ముందుగా బందోబస్త్‌గా చేయమన్నాము. గుర్తుగా అక్కడ ఒక పిల్లర్‌ని కూడా పాతమన్నాము. కాబట్టి ఆ ప్రదేశంలోకి వేరే వాళ్లు రావడానికి అవకాశముండదు. అదేవిధంగా, ఆ చివరి సరిహద్దులలో చెట్లను నాటినట్లయితే రెండు ప్రయోజనాలుంటాయి. చెట్లు పెరిగాక హద్దుగా అందరికీ అర్థం అవుతుంది, భవిష్యత్తులో పూడిక కొట్టుకు రాకుండా ఆ చెట్లు కొంతవరకు నిరోధించగలుగుతాయి. కాబట్టి సరిహద్దులను నిర్ణయించి చెరువుల పునరుద్ధరణ పూర్తయిన తరువాత చుట్టూ చెట్లను కూడా పెంచాలని నిర్ణయించడం జరిగింది. మంచి చెట్లు పెడితే అందంగా ఉంటుంది, పూడికరాకుండా ఉంటుంది. కాబట్టి సిల్వర్ ఓక్ లాంటి చెట్లను పెంచడానికి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌తో కో ఆర్డినేట్ చేసుకుంటున్నాము. చెరువు పునరుద్ధరించిన తర్వాత చుట్టూ చెట్లు పెట్టే ఆలోచన చేస్తున్నాము. పట్టణ ప్రాంతాలలో, గ్రామీణ ప్రాంతాలలో కూడా ఉపయోగపడుతుంది. పట్టణ ప్రాంతాలలో ఇంకొంచెం ముందుకు పోయాము. హైదరాబాదులో ఈ మధ్య చాలా రిప్రజెంటేషన్‌లు వస్తున్నాయి. చాలా మంది కాలనీవాసులు, రిటైర్డ్ ఇంజనీర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, అక్కడ పనిచేసేవారు అందరూ మా చెరువును బాగుచేయండి, అందులో మొత్తం మురుగు నీరు చేరిపోయింది. మాకు బ్రీతింగ్ స్పేస్ లేదంటున్నారు. అప్పుడు బాగా ఆలోచించాము. మనము పోలీసులను చెరువు చుట్టూ పెట్టి కాపాడలేము. What is the best form to protect these lakes? అని చాలా మంది సూచనలు, సలహాలు తీసుకున్నప్పుడు Social fencing is the best fencing అనే ఒక సూచన వచ్చింది. ఉదాహరణకు, కాప్రా చెరువు కాని, శేరిలింగంపల్లిలో పటేల్‌చెరువు వాటి గురించి ఇలా చాల రిప్రజంటేషన్లు వచ్చాయి. మేము వాటి గురించి స్టడీ చేశాము. కబ్జా అయినటువంటి దాన్ని ఎంత మేరకు నిరోధించగలుగుతాము, ఎంతమేరకు కూల్చివేసి మరల పునరుద్ధరించగలుతామనేది ఒక విషయం అయితే, ఇప్పటికే మిగిలి ఉన్న వాటిని కబ్జాకు గురికాకుండా ఎలా కాపాడతామనేది మరో విషయం. ఈ రెండు విషయాల మీద దృష్టి పెట్టాలి. నాలాలు, చెరువులు అన్ని కబ్జా అయినవి. ఉన్న ఇండ్లను కూల్చగలుగుతామా, కూలిస్తే ఎంతమేరకు కరెక్ట్ అవుతుందనేది ఒక యాస్పెక్ట్. ఇంకోటేమో అయిందేదో అయింది, ఇంకా కాకుండా ఉండేందుకు ఏమి చేద్దాం? మేమేమి ఆలోచిస్తున్నామంటే ఈ చెరువును పూర్తి స్థాయిలో పునరుద్ధరించి, ఆ చెరువు చుట్టూ ఒక వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసి, ఆ కట్ట చుట్టూ రౌండ్‌గా వాకింగ్ చేసుకునేట్టుగా ఒక వాకింగ్ ట్రాక్‌ను పెడతాము. చుట్టూ చెట్లు పెడతాము. పైన నాలుగు లైట్లు కూడా పెట్టి, ఆ కాలనీ వాసులకు దాని బాధ్యతను అప్పగిస్తాము. దానిని కాపాడుకునే బాధ్యత మాత్రము ఆయా ప్రాంతములో ఉండే కాలనీ వాసులకి అప్పచెప్పితే, that will protect these tanks అనే ఆలోచన వచ్చింది. వాస్తవానికి పూడిక తీత అవసరం చాలా వచ్చింది. నిన్న హైదరాబాదులో మనం చూశాము. కనీసం రెండు గంటలు కూడా వాన పడలేదు. అయినా నాలాలో పడి ఒక అమ్మాయి చనిపోయింది. చాలా బండ్లు కొట్టుకుపోయాయి. చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాము, దానికి కారణం ఏమిటంటే మొత్తం నాళాలు మూసుకుపోయాయి. నాళాలన్నీ కబ్జాలయిపోయాయి. ఎక్కడికక్కడ ఎవరికి వారు గోడలు కట్టుకోవడం వల్ల చిన్న వర్షానికే హైదరాబాదు రోడ్లన్నీ కూడా జలమయం అయ్యే పరిస్థితులు ఉన్నాయి. అందువల్ల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని దీనిని చాలా serious గా తీసుకోవాలి. HMDA పరిధిని ఒక ప్రత్యేకమైన దృష్టితో పెడదామనుకుంటున్నాము. లేక్ ప్రొటెక్షన్ పేరు మీద ఒక వింగ్‌ను ఏర్పాటుచేసి, ప్రత్యేకంగా GHMC, HMDA, Irrigation ఈ మూడు శాఖల సమన్వయంతో, HMDA పరిధిలో ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని తీసుకుని చెరువులను పునరుద్ధరించి ఒక సోషల్ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేసి, ఏ కాలనీ వాళ్లయితే ముందుకు వస్తారో, గ్రామీణ ప్రాంతాలలో మట్టితీసుకుపోవడానికి ఎలా ముందుకు వచ్చారో, అదే విధంగా ఇక్కడ కూడా ఆయా పరిసర ప్రాంతాలలో, ఏ కాలనీ వాళ్లు ముందుకు వస్తారో, ముందు వాటిని చేస్తాము. అన్నీ చేస్తాము. కానీ, ఎవరైతే శ్రద్ధ చూపించి ప్రజల భాగస్వామ్యంతో మేము కాపాడు కుంటాము, బాగు చేసి అప్పచెప్పితే, we will utilize this, we will protect this అని ముందుకు వచ్చే కాలనీవాసులు, ఎక్కడ ముందుకు వస్తే అక్కడ ముందు దశలో మొదటి సంవత్సరంలో వాటిని చేపడితే, మిగతా ప్రజలలో కూడా ఉత్సాహం వస్తుంది, మిగతా వాళ్లు కూడా భాగస్వామ్యం అయ్యేటువంటి అవకాశం ఉంటుంది కనుక, ఈ పద్ధతిని అవలంబిద్దాం. హైదరాబాదు జంటనగరాలలో HMDA అనేటువంటిది లేక్ ప్రొటెక్షన్‌ల కోసం ఈ కబ్జాలు నిరోధించడం కోసం ఒక ఆలోచన చేయడం జరుగుతుంది. మొత్తంగా ఈ కార్యక్రమాన్ని ఒక యుద్ధప్రాతిపదికన జరిపించాలనుకుంటున్నాము. అయితే ఇది ఈ నవంబరు నెలలోనే నెలాఖరులోగా టెండర్లు పిలిచే ప్రక్రియ ప్రారంభమవుతుంది. మా ఆలోచన ప్రకారం డిసెంబరు మొదటి

వారంలో, రెండవ వారానికల్లా ఈ పనులు ప్రారంభం కావాలి. గౌరవ MLC లు అందరూ మీ మీ ఊర్లలో కొబ్బరికాయలు కొట్టి ఈ చెరువులను మీరంతా ప్రారంభించాలి. ఇందులో అందరూ కూడా భాగస్వామ్యం కావాలి. మేము ఎంత సీరియస్‌గా చేస్తున్నామంటే డేటుడే మానిటర్ చేస్తున్నాము. మీరు ఊహించి ఉండరు, మొత్తం డిపార్ట్‌మెంటును రీ ఆర్గనైజ్ చేసి, జిల్లా కో ఎస్.సి ని ఇప్పటికే పోస్ట్‌చేశాము. రెండు నియోజక వర్గాలకు ఈఈ ని, ప్రతి ఒక్క నియోజక వర్గానికి డిప్యూటీ ఈఈని, ప్రతి మండలానికి ఏ.ఈ ని ఇచ్చాము. మొత్తం రీ ఆర్గనైజ్ చేశాము. ఈఈ లకు ఎస్.సి లకు 50 లక్షలు , కోటి రూపాయలు టెండరు పిలిచే ప్రక్రియ ఇచ్చాము. ఈ ప్రొక్యూర్‌మెంటు వెబ్‌సైట్‌లో ప్లాట్‌ఫాంను మార్చివేశాము. ల్యాప్‌టాప్‌లు తెచ్చేశాము. సర్వే ఎక్విప్‌మెంట్స్ రేపోమాపో వచ్చేస్తాయి. సంవత్సరం, రెండు సంవత్సరాలలో జరిగే మార్పులను వార్‌ఫుటింగ్‌లో ఒక నెల, రెండునెలల్లోనే ఆ మార్పులు చేసుకోవడానికి మొత్తం డిపార్టుమెంటు సిద్ధపడుతుంది. MLA, MLC లను అందరిని కోరేది ఒక్కటే. మీరు కూడా ఇన్వాల్వ్ అయి మీ సూచనలు కూడా ఇవ్వండి, మీరు రెగ్యులర్‌గా మీ నియోజక వర్గంలో రెవ్యూ చేయండి. నిజంగా, కరెక్ట్‌గా ప్రజలకు ఉపయోగపడే చెరువులను ముందుగా చేద్దాం. ఎక్కువ రైతాంగాన్ని భాగస్వామ్యం చేసి, రైతులు ఎక్కువగా ఈ పూడికమట్టిని తీసుకుపోయేటట్లు ప్రోత్సహిస్తే, ఇటు ప్రభుత్వానికి అటు రైతులకు కూడా ఉపయోగం ఉంటుంది. మన పాత కాలాన్ని మళ్లీ తీసుకువద్దాం. వెనుకట మేము చూడలేదు కాని 30,40 ఏళ్ల కింద వర్షాకాలం వస్తే చెంబులతో బావులలోని నీళ్లు పట్టుకునే పరిస్థితి ఉండేది. కానీ ఈ రోజు నీళ్లులేక బావులన్నీ ఎండిపోయి పూడ్చుకునే పరిస్థితులు వచ్చాయి. కారణమేంటంటే 265 tmc ల నీళ్లంటే అంతా ఇంతా కాదు. 265 tmc ల నీటిని మనము బావులలో చెరువులలో నీళ్లు నింపినట్లయితే మన పాతకాలంలో లాగా బావులలో నీళ్లు చెంబులతో ముంచుకోవచ్చు.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అలా చేస్తామనే విశ్వాసం నాకు ఉంది.ఆ పరిస్థితి తెలంగాణా రాష్ట్రంలో ఖచ్చితంగా వస్తుంది. అటువంటి మంచి రోజులు రావాలి. మాపెద్దలు పోచారం శ్రీనివాసరావుగారు చెప్పినట్టు 265 tmc ల నీరంటే మరో నాగార్జున సాగర్ డ్యాం కట్టినట్టు. ఇది ఆచరణసాధ్యం అయ్యేదే. ఇందులో పెద్ద ఇబ్బంది ఏమి లేదు. ఎందుకంటే ఇందులో కొత్తగా లాండ్ అక్విజిషన్ చెయ్యడం గాని, కంపెన్సేషన్ ఇచ్చేది కాని లేదు. నెలలు, సంవత్సరాల తరబడి ఆగే పరిస్థితి లేదు. ఉన్న దాన్ని మనము పకడ్బందీగా, పారదర్శకంగా, టెక్నికల్‌గా చేయాలి. దీని నంతటిని ఆన్‌లైన్‌లో పెట్టమంటున్నాము. ఈ పాత చెరువులను తవ్వడంతోపాటు కొత్తగా ఎక్కడైనా చెరువులు తవ్వే అవకాశముంటే దానిని కూడా గుర్తించమని చెప్పాము. ఉన్న చెరువులలో కూడా ఒకపదిగాని, ఐదెకరాలుగాని తీసుకొమ్మని ముందుకు వచ్చి, మా పదెకరాలు తీసుకొని మాకు కంపెన్సేషన్ ఇచ్చి చెరువు కెపాసిటీని పెంచండి అంటే లాండ్ అక్విజిషన్‌కి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మినిమమ్ లాండ్ అక్విజిషన్ ద్వారా ఆచెరువు కెపాసిటి డబుల్ అయ్యేట్లుగా వుంటే అక్కడ మార్కెట్ వాల్యూని చెల్లించి చెరువు కెపాసిటీని పెంచాలని కూడా మేము నిర్ణయించాము. ఇవేగాక చెక్‌డ్యాంల పునరుద్ధరణ కూడా పెద్దఎత్తున చేపట్టాలనుకుంటున్నాము. ఉదాహరణకు, నా నియోజకవర్గంలోనే నంగనూరు మండలంలో పెద్దవాగు అని ఉంది. వాస్తవానికి ఒక 8 ఎళ్ల క్రితం ఆ నంగనూరు మండలంలో 24 గ్రామాలు 22 గ్రామాలు over exploited (o.e) villages గా డిక్లేర్ అయ్యాయి. అంటే అక్కడ బోర్లు నిషేధం. మేము దాని గురించి ఆలోచించి ఆ పెద్దవాగు మీద, సిద్దిపేట వాగుమీద 20 నుంచి 30 చెక్‌డ్యాంలు వేశాము. ఈరోజు మళ్లీ అదే గ్రౌండ్‌వాటర్ డిపార్ట్‌మెంటు సర్వే చేస్తే ఆ 24 గ్రామాలలో 2 గ్రామాలే over exploited (o.e) villages గా, మిగతా 22 గ్రామాల్లో గ్రౌండ్‌వాటర్ రిస్టోర్ అవుతుంది. మనము ఎంతసేపు ఉచిత కరెంటు ఇచ్చి బోర్లు, బావుల మీద దృష్టి పెట్టి ఉన్న గ్రౌండ్‌వాటర్‌ను ఎత్తుకుంటునాము తప్ప, గ్రౌండ్‌వాటర్‌ను రీ–ఛార్జ్ చేసే కార్యక్రమాన్ని తీసుకోవడం లేదు. ఇప్పటికే 300లు 400ల ఫీట్లు వేస్తే తప్ప బోర్లు పడడం లేదు. రానురాను 600ల ఫీట్లు వేస్తేనే బోరుపడే పరిస్థితి వస్తుంది. అంతా గందరగోళమయ్యే పరిస్థితి వస్తుంది. ఈ చెరువుల పునరుద్ధరణ, చెక్‌డ్యాంలు నిర్మించాలి. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ చెక్‌డ్యాంలు నిర్మిద్దాం. ఇప్పటికే నిర్మించినవాటికి అవసరమైన మరమ్మత్తులు చేద్దాం. మట్టికట్టలు నిర్మిద్దాం. సబ్‌సర్ఫేస్ డైక్‌లు నిర్మిద్దాం. ఎక్కడ అవకాశముంటే అక్కడ చేపట్టి పెద్దఎత్తున గ్రౌండ్‌వాటర్‌ను నిల్వచేయాలనే ద్విముఖవ్యూహంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఇటువంటి మంచి కార్యక్రమంలో సలహాలు, సూచనలు ఇవ్వండి. ఇంకాఏదైనా మేము మర్చిపోతే, మంచి ఆలోచన ఉంటే తెలియజేయండి. తప్పకుండా వాటన్నింటిని కలుపుకొని, ఒకమంచి కార్యక్రమంగా యావత్తు మన తెలంగాణా జాతికి ఉపయోగపడేవిధంగా ముందుకు తీసుకువెళ్దాం. ఇది అన్ని వర్గాలకు ఉపయోగపడుతుందని తెలియచేస్తున్నాను. అదేవిధంగా own your village, own your tank అని ఒకటి పెట్టాము. ఇప్పటికే ఒక ఎన్.ఆర్.ఐ , ఒక పారిశ్రామికవేత్త ముందుకు వచ్చారు. చెరువులను దత్తత తీసుకుని, పునరుద్ధరిస్తా అని ఎవరైనా ముందుకు వస్తే వారి తల్లిదండ్రుల పేర్లు, వారి పేర్లు కూడా చెరువులకు నామకరణం

చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఎందుకంటే.. ఇది మంచి కార్యక్రమం. అమెరికా నుండి ఒక డాక్టరు ఫోన్‌చేసి, కరీంనగర్ జిల్లాలో నేను ముందుకు వస్తానని అన్నారు. అలాగే మెదక్‌లో బాలరెడ్డి అనే ఆయన ముందుకు వచ్చారు, ఇలా నలుగురైదుగురు ముందుకు వచ్చారు, కాబట్టి ఎవరు ముందుకు వచ్చినా వారి భాగస్వామ్యం తీసుకుని, వారి పేర్లు మీద వారి తల్లిదండ్రుల పేర్లు మీద ఆ చెరువులకు నామకరణం చేస్తాము. ప్రజల భాగస్వామ్యంతో వ్యాపారస్తులు, ఎన్.ఆర్.ఐ లు ఎవరు ముందుకు వస్తే వాళ్ల భాగస్వామ్యాన్ని తీసుకొవడానికి ప్రభుత్వం ముందుకు వస్తుంది. Thank you.

**11.20 ఉ.** శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, వాళ్లు చెప్పినట్లుగా పని చేస్తే అభినందించడానికి సిద్ధంగా ఉన్నాం. సుదీర్ఘమైన జవాబు అనండీ, ఇంకేమైనా అనండి, this is so informative. అందులో ఎలాంటి అనుమానం అక్కర్లేదు. ఎంతో చక్కగా, ఎంతో ప్రేమతో, ఎంతో అభిమానంతో ఎమ్మెల్సీలందరినీ కలుపుకుని పోతామంటున్నారు. మీరు ఒప్పుకుంటారో లేదో గానీ, అసలు మమ్మల్ని నియోజకవర్గాలలో అడిగేవాడే లేడు. మీరేమో కొబ్బరి కాయలు కొట్టమని అంటున్నారు. అలా పరిస్థితి కనబడడం లేదు. గవర్నర్ ప్రసంగానికి రిప్లై ఇచ్చేటపుడు ముఖ్యమంత్రి గారు చెప్పారు, ఎమ్మెల్సీలది అప్పర్ హ్యాండ్, ప్రొటోకాల్‌వైజ్‌గా ఎమ్మెల్సీలు ఫస్ట్ వస్తారు, ఆ తేడా కనిపించేలా మీజీతాలు పెంచుతాం, సదుపాయాలు పెంచుతామన్నారు. నేను నెగెటివ్ యాస్పెక్ట్‌లో పోవడం లేదు. కానీ వాస్తవంగా ఆ రకంగా కనబడడం లేదు. It is totally different. I think everyone agrees with this. దీనికి రిప్లై చేయండి. అప్పర్ హౌస్ సభ్యుల గౌరవాన్ని కాపాడాలి. మీరు ప్రజాప్రతినిధులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని చేస్తే బాగుంటుంది. స్థానిక సంస్థలకు సంబంధించి యంపిపిలు, యంపిటిసిలు, జడ్పిటిసిలున్నారు. ఏ పార్టీలో ఎక్కడ ఉన్నా అందరికీ గౌరవం ఇవ్వండి. ప్రభుత్వ కార్యక్రమాలలో వారి ఇన్వాల్వ్‌మెంటు లేదు, వాళ్లు అసలు ప్రజాపనులకు సంబంధించి ప్రపోజల్స్ ఇచ్చే పరిస్థితి లేదు. మా జిల్లాలో జడ్పి ఫండ్స్ వస్తే, జడ్పిటిసి ల ప్రపోజల్స్ పక్కనబెట్టి ఎమ్మెల్యేలే తీసుకుంటున్నారు, అంతటా అలా జరడగం లేదు, కొన్ని చోట్ల మాత్రమే ఆవిధంగా జరుగుతోంది. శ్రీనివాసరెడ్డి గారికి తెలుసు . ఎమ్మెల్యే ఎఫీషియంటైతే ఇక్కడి నుంచి వందల కోట్లు తీసుకెళతారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు వచ్చే రూ.10లక్షలు, రూ.20లక్షల పనులలో మన ఇన్వాల్వ్ కావడం మంచిది కాదు. షేర్ పెట్టుకుందామంటే yes, we agree. షేర్ పెట్టుకునేటట్లయితే అన్ని మండలాలలో పెట్టండి, ఏ పార్టీ అయినా 50:50 తీసుకుందాం . అన్ని మండలాలలో పెట్టండి. మాకేమీ అభ్యంతరం లేదు. దానికి మీరు సిద్ధం కారు. మా జిల్లాలో మీరు 24మంది ఉన్నారు, మేము 12మందిమి ఉన్నాం. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన స్పిరిట్‌కి అనుగుణంగా ఎమ్మెల్సీలకు గానీ, లోకల్‌బాడీస్ రెప్రజెంటేటివ్స్‌కి గానీ ఆ గౌరవం ఇచ్చినట్లయితే, ప్రజాస్వామ్య విలువలపై ప్రభుత్వానికి గౌరవం ఉందని తెలుస్తుంది, మీకు మంచి పేరు వస్తుంది. మీకు సంబంధించిన శాఖ కాకపోయినప్పటికీ, మీరు లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్‌గా, ఈ గవర్నమెంటులో ఒక ముఖ్యమైన ప్రతినిధిగా ఉన్నారు కాబట్టి చర్యలు తీసుకోండి, మా జిల్లాలో ఈ సమస్యని రెక్టిఫై చేయించండి. ఎమ్మెల్సీలకు ఇచ్చే గౌరవం ఇస్తామన్నారు, ఇవ్వండి. ఇంకా మాకేమీ అక్కర్లేదు. ఈ సందర్భంగా నేనొక చిన్న ఉదాహరణ చెబుతాను. 1990లో పి. రామచంద్రారెడ్డి గారు స్పీకర్‌గా ఉన్నారు. నాతో వారేమన్నారంటే – ఏమయ్యా, మీరు ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారితో మాట్లాడండి, మా స్టేటస్, గౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని మాకు మినిస్టర్ల కంటె ఒక్క రూపాయన్నా పెంచమని చెప్పండని అన్నారు. స్టేటస్ అన్నదానికి తేడా ఎలా ఉండాలో చెప్పాను. మేము ఏమాట అడగకుండానే ముఖ్యమంత్రిగారే పెంచుతామన్నారు. ప్రొటోకాల్ వైజ్‌గా అప్పర్ హౌస్‌లో ఉన్న సభ్యులకి గౌరవం ఇచ్చేలా చూడండి. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల గౌరవాన్ని కాపాడి, వాళ్లు ఏదైనా ప్రపోజల్స్ ఇస్తే తప్పకుండా కన్సిడర్ చేయండి, వాటిని తీసి పక్కన పెట్టకండి. ప్రతిపక్షాలను భాగస్వాములను చేస్తామనే మాట అన్నారు, kindly stick to that, దాన్ని నిలబెట్టుకోండని కోరుతున్నాను.

శ్రీ యన్. రాజలింగం ః (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, ధన్యవాదాలు . సుదీర్ఘంగా ఉపన్యాసం చేసిన మన మంత్రివర్యుల ఇంటిపేరు తన్నీరు. నారు పోస్తున్నపుడు అది మురిగిపోకుండా, కుళ్లిపోకుండా మడిలో ఉన్న నీటిని తెంపడాన్ని తన్నీరు అని వ్యవసాయ పరిభాషలో అంటారు. వాళ్ల తాతల నుంచి వ్యవసాయంలో పరిపూర్ణ తగల వారనే విషయం మనకి అర్థమవుతోంది. మాకొక సమస్య ఉంది. యల్ఓపి గారు, సభ యావత్ వినవలసిన అవసరం ఉంది. మొన్న దసరా రోజు, చాలా పవిత్రమైన పర్వదినం, మన యువ కిశోరం, భారీ నీటిపారుదల శాఖా మంత్రి హరీష్‌రావు గారు పండగను వదులుపెట్టి మా నియోజకవర్గానికి వచ్చారు. వర్షాలు లేక బీడు భూములుగా మారుతున్న పరిస్థితుల్లో జనగామ, చేర్యాల ప్రాంతానికి దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేయడానికి వచ్చారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆ ప్రాంతమంతా తిరిగి చాలా శ్రమ పడ్డారు. ఆయన యువకుడు కాబట్టి తట్టుకున్నారు, నేనైతే తెట్టెగట్టుకపోయాను. ఆహారం లేదు, ఏమీ లేదు. ఆయన చాలా అనుభవం ఉన్న వ్యక్తి. అభివృద్ధి ధ్యాస ఉన్న అభివృద్ధి కాముక

మనస్తత్వం ఉన్న వారు. ప్రపంచంలో అభివృద్ధి కాముకులుంటారు, అభివృద్ధి నిరోధకులుంటారు. మా సమస్య ఆ సందర్భంగా వారి దృష్టికి తీసుకొచ్చాను. నేను చేర్యాలలో 40సంవత్సరాల నుండి ఉంటున్నాను, సమితి ప్రెసిడెంటుగా, ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎమ్మెల్సీగా ఉన్నాను. చేర్యాల టౌన్‌కి ఆనుకుని చారిత్రాత్మకమైన ఒక గుడి చెరువు 130 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దాని క్రింద 62 ఎకరాల ఆయకట్టుంది. నేను శాసన సభ్యునిగా, శాసన మండలి సభ్యునిగా ఉన్నా లెక్క చేయకుండా, ఈ ప్రభుత్వం వచ్చే ముందు, అప్పటి మంత్రివర్యులు, అప్పటి పాలక వ్యవస్థ వాళ్ల బంధువుల చేత రెండు లక్షలు, మూడు లక్షలకు ఎకరం కొనిపించి, మొత్తం 8 ఎకరాల వెడల్పు రౌతు గోడ కట్టించి ఆరు ఫీట్ల వరకు కాంట్రాక్టర్ల చేత ఆ చెరువును పూడ్పించారు. ఈ చెరువుకు ఒక ప్రత్యేకత ఉండేది. గతంలో నిజాం రాజు ఆ చెరువుకి వెనక ఉన్న సోమనాథ బావి నుంచి నీళ్లు తెప్పించుకుని తాగిన చరిత్ర కల చెరువు అది. దాన్ని మొత్తం తూము దాకా పూడ్చేసిన సంగతి తెలుసు. దాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకెళితే చూశారు. ఆ చెరువు ప్రాంతాన్ని ప్లాట్లు చేసి అమ్మే సమయంలో అసెంబ్లీ ప్రాంగణంలో గల గాంధీ విగ్రహం దగ్గర నేను నిరాహార దీక్ష చేస్తానని పట్టుబడితే తాత్కాలికంగా దాన్ని ఆపారు. అదృష్టం, మంచి రోజులు వచ్చాయి, పెద్దలు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ఆధిపత్యంలో ప్రభుత్వం ఏర్పడింది కాబట్టి అది ఆగిపోయింది. అక్కడ దాన్ని రూ.40కోట్లు, రూ.50కోట్ల టెండర్ పెట్టారు. మన వెంకన్న (శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు) కి కూడా తెలుసు, ఇద్దరమూ కలిసి ప్రశ్న కూడా వేశాం, నాలుగు సార్లు రాసినా అది రావడం లేదు. రూ.40కోట్లు, రూ.50కోట్లకు టెండర్ పెట్టి రియల్ ఎస్టేట్ వాళ్లని, ముఠాలను మామీదకి ఉసి గొల్పారు. ఈ విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాం. ఆ వ్యక్తులను ప్రాసిక్యూట్ చేయాలి. శిఖం నుంచి మినహాయింపు అని ఐబి డిపార్టుమెంటుతో లెటర్ తీసుకుని దాన్ని తహశీల్దార్‌కి పంపారు. అంత వ్యవస్థని వాడుకుని చెరువును కబ్జా చేయాలని ప్రయత్నం చేశారు కనుక మంత్రివర్యులు దాన్ని కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ యం. రంగారెడ్డి: (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, మంత్రివర్యులు శ్రీ హరీష్ గారు సైంటిఫిక్‌గా చెప్పారు, అది చాలా కరెక్టు. అయితే ఒక సమస్య ఉంది. ఫ్లడ్ ఫ్లో కెనాల్ నుండి వచ్చిన ఎక్సెస్ వాటర్‌ని చెరువుల కోసం తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉండదు. ఉదాహరణకి వరంగల్ నుంచి మహబూబాబాద్‌కి నీళ్లు పోతున్నాయనుకుంటే, ఎక్కువ వాటర్ వచ్చినా ఆ కెనాల్ నుంచి చెరువులకు లిఫ్ట్ చేయడానికి వీలు లేదు, ఆవిధంగా జీ.ఓ ఉంది. Any canal water can not be used for filling tanks. చిన్న చెరువులు లేకుండా పోవడానికి ఇదొక కారణం. చెరువుల్లోకి నీళ్లు వస్తాయని తెలిస్తే అక్కడ పూడిక తీసుకుంటారు, ఎవరి దయాదాక్షిణ్యాలు అవసరం లేదు. ఆ జీ.ఓ. ను మార్పు చేయడానికి అవకాశం ఏదైనా ఉందా? మార్పు చేస్తే ఏడు సంవత్సరాలలో ఒకసారి ఆ ఎక్సెస్ వాటర్‌తో చెరువులు నింపితే ఈ పూడికలు పోతాయి. నీళ్లు లేనందు వల్ల చెరువులను పట్టించుకోవడం లేదు. కెనాల్ నుంచి వచ్చే ఎక్సెస్ వాటర్‌ని చెరువులకు వాడుకోవడానికి అధికారికంగా ఆ జీ.ఓ.ని మార్పు చేస్తే అన్ని చెరువులను నింపడానికి అవకాశం ఉంటుంది .

శ్రీ బి. వెంకటేశ్వర్లు : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజలింగం గారు చేర్యాల చెరువు కబ్జా గురించి చెప్పారు. మేము చాలాసార్లు దీని మీద ఫిర్యాదులు చేశాం, మా ఇద్దరి పేర్ల మీద క్వశ్చన్స్ కూడా వేశాం, ఎందుకో ఆ క్వశ్చన్ అడ్మిట్ కావడం లేదు. ఆ చెరువుని కాపాడడానికి చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా మంత్రిగారిని కోరుతున్నాను. గౌరవ భారీ, మధ్య తరహా నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ గారు దసరా రోజు జనగామ నియోజకవర్గం, చేర్యాల ప్రాంతానికి వచ్చారు. దసరా సందర్భంగా సిద్ధిపేటకి వచ్చి మా ప్రాంతానికి రావడం జరిగింది. రాజలింగం గారు ఏదైతే చెప్పారో దాని ఫలితాలు మేము అనుభవిస్తున్నాం. వాటిని సభా దృష్టికి తీసుకరావడానికి ప్రయత్నం చేస్తున్నాం. రంగారెడ్డిగారు చెప్పినట్లు, ఎక్కడో ఏటూరి నాగారం దగ్గర, గోదావరి మీద చేపట్టిన దేవాదుల ప్రాజెక్టు నుంచి కొమరవల్లి దేవస్థానం ప్రక్కన ఉన్న తపస్సుపల్లి రిజర్వాయర్‌కి రెండు లిఫ్ట్‌ల ద్వారా చేస్తే బాగుంటుంది. చేర్యాల ప్రాంతం కరువుకి నిలయం, మంచి ఎండాకాలంలో చాలా ఇబ్బందులుంటాయి. గత 20, 30 సంవత్సరాల నుంచి అక్కడ వర్షం పడడం లేదు. అటువంటి పరిస్థితుల్లో గొలుసుకట్టు చెరువులను కెనాల్ ఎక్సెస్ వాటర్‌తో నింపితే సమస్య ఉండదు. మాదగ్గర చేర్యాల, బచ్చన్నపేట, నర్మెట్ట, మద్దూరు మండలాలోని చెరువులను ఫిలప్ చేసి అక్కడి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

డాక్టర్ కె. నాగేశ్వర్: అధ్యక్షా, నేను ఇంతకు ముందు చెప్పినట్లు, ఈ హౌస్ ఖచ్చితంగా మినిష్టర్ గారిని హృదయపూర్వకంగా అభినందిస్తోంది. అయితే రెండు, మూడు సలహాలు . ఒకటి – ఈ పథకం అమలుని పర్యవేక్షించడమే గాకుండా బాగు చేసిన చెరువులను భవిష్యత్తులో కాపాడుకునేందుకు రాష్ట్ర స్థాయిలో ఒక ట్యాంక్ ప్రొటెక్షన్ కమిటీని పెట్టి, గ్రామ స్థాయి వరకు సివిల్ సొసైటీని ఇన్వాల్వ్ చేయండి. రెండు – అర్బన్ ట్యాంక్స్ అంటే హైదరాబాదు లాంటి నగరాలలో ఉన్న ట్యాంక్స్‌లో నీరు కలుషితమైపోయింది. ఈ కాలుష్యాన్ని తొల

గించి, ఆ నీటిలోకి వదిలివేయ బడుతున్న వ్యర్థ పదార్థాలను నిలిపి వేసే చర్యలు తీసుకోండి.

శ్రీ పోట్ల నాగేశ్వరరావుః (స్థానిక సంస్థలు) అధ్యక్షా, మంత్రి గారిని అభినందించాలి గానీ ఇది క్వశ్చన్ అవర్ అయిపోయింది. గ్రామాన్ని యూనిట్‌గా చేసుకుని ఈ చెరువులను పునరుద్ధరిస్తున్నారు. అయితే ఈ చెరువుల్లో ఉన్న తూటికాడ వల్ల ప్రమాదం ఉంది. ఈ తూటికాడ మూలంగా ఆ చెరువులో ఉన్న మట్టిని తోలుకోరు. ఎందుకంటే అది రాక్షస జాతికి చెందింది. ఆ మట్టి తీసుకొచ్చి పొలాల్లో వేసుకుంటే పొలం కూడా తూటికాడ మయం అవుతుంది. ముందు దాన్ని క్లియర్ చేయకుంటే ఆ మట్టిని తోలుకోరు. ఎన రాష్ట్రం బాగా ఉండాలని కోరుకుంటున్న వాణ్ణి కాబట్టి. మహారాష్ట్రలోని రాలెగాంసిద్ధిని సందర్శించి రావాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే వఅక్కడ ఒక పెద్ద మనిషి అగ్రికల్చర్ ఇంప్రూవ్ కావడానికి గ్రామంలో ఉన్న వనరులన్నీ వాడుకుని, ప్రభుత్వ ప్రమేయం లేకుండా ప్రభుత్వ డబ్బు ఖర్చు కాకుండా ఆ గ్రామాన్ని స్వయంసమృద్ధి కావించారు కాబట్టి మీరెళ్లి చూసి రండి. వీలైతే తెలంగాణా ప్రాంతంలో కూడా అలాంటి కార్యక్రమాలు చేపట్టడానికి చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్ : (నామినేటెడ్) అధ్యక్షా, మేము గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వాళ్లం . ఈ చెరువులు 20 సంవత్సరాల క్రితం ఎలా వున్నాయి, భవిష్యత్తులో ఏవిధంగా తయారవుతున్నాయో మంత్రి హరీష్‌రావు గారు కళ్లకి కట్టినట్లు చెప్పారు. అయితే మంత్రి గారు తన ప్రసంగంలో అన్ని నివృత్తి చేసినా నాకు ఒక అనుమానం ఉంది. చెరువుల మరమ్మత్తు జరగాలి, at the same time, గతంలో నాలుగైదు లక్షల రూపాయలతో చెక్ డ్యాములు కట్టారు. వర్షాలు రాగానే అవి తిరిగి చెరువుల్లో కలిసిపోయేవి. నంగునూరు చెక్‌డ్యాము, తూఫ్రాన్ మండలంలో హల్దీవాగు మీద 10, 15 చెక్‌డ్యాములు కట్టారు. అటు పది కిలోమీటర్లు, ఇటు పది కిలోమీటర్లు హరితవనంలా కనిపిస్తుంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంలో నాలుగైదు లక్షలతో చెక్‌డ్యాములు నిర్మించడం గాకుండా, ఏవిధంగానైతే వ్యయ పరిమితి లేకుండా చెరువులను మరమ్మత్తులు చేస్తున్నారో, చెక్‌డ్యాములను కూడా క్యాచ్‌మెంటు ఏరియాని బట్టి రూ.40లక్షలు, రూ.50లక్షలు పెట్టి టేకప్ చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది, అలాంటి చెక్‌డ్యాముల గురించి కూడా ఆలోచించాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఫారూక్ హుస్సేన్ః అధ్యక్షా, మంత్రివర్యులు సిద్ధిపేట పెద్ద వాగు మీద, మందపల్లి వాగు మీద చెక్‌డ్యాములు కట్టారు. నవ తెలంగాణాలో యంపీలను, ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీ లను కలుపుకుని పనులు చేస్తామన్నారు. అదే మాదిరిగా మంత్రులు కూడా పని చేస్తే బాగుంటుంది. ప్రభుత్వానికి అందరూ సహకరిస్తారు. హరీష్ రావు గారి పద్ధతుల్లో మంత్రులు, ముఖ్యమంత్రి అందరూ ఆ పార్టీ, ఈ పార్టీ అనకుండా పనులు చేసుకుంటూ పోతే మా సహకారం వారికి ఉంటుందని తెలియజేస్తున్నాను. సిద్ధిపేటలో కుమ్మరి చెరువు, నర్సాపూర్ చెరువు, వల్సల్ చెరువు, ఎర్ర చెరువులున్నాయి. ఇందులో ఒకదాన్ని మినీ ట్యాంక్ చేస్తామన్నారు. ఒక దాన్ని చేస్తే సరిపోదు. సిద్ధిపేట చాలా పెరిగిన పట్టణం, రాబోయే రోజుల్లో అది జిల్లా అవుతుంది. కాబట్టి దానికి నాలుగు మినీ ట్యాంక్స్ కావాలని కోరుతున్నాను. ఎందుకంటే సిద్ధిపేట ముద్దుబిడ్డ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. అక్కడి నుంచే హరీష్‌రావు గారు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్నారు. నాలుగు చెరువులను మినీ ట్యాంక్స్‌గా చేయాలని కోరుతున్నాను. కుమ్మరి చెరువు ప్రక్కన బతుకమ్మ కోసం బతుకమ్మ పార్కును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. తెలంగాణాలో సిద్ధిపేట చాలా ప్రసిద్ధి చెందిన ప్రాంతం. బతుకమ్మ పండగ తెలంగాణ పండగ. ఈ ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే అక్కడ ఉన్న ఏడు ఎకరాలలో బతుకమ్మ పార్కును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. నిజాం కాలంలో దూరదృష్టితో తెలంగాణలో లక్షల చెరువులను ఏర్పాటు చేస్తే ఈరోజు రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు వాటిని కబ్జా చేస్తున్నారు, వాటిని కాపాడే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

11.40 ఉ. శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, అసలు అర్థమయితలేదు. కలుపుకుపోవడమంటే ముఖ్యమంత్రి గారు, హరీష్‌రావు గారు అదే విధంగా మాట్లాడారు. అంటే ప్రతిపక్షాలను తీసుకుని అభివృద్ధి చేయాలనుకుంటున్నారా? లేకపోతే ప్రతిపక్షాలను మీలో కలుపుకుని పోవాలనుకుంటున్నారా? అది కొంచెం కన్‌ఫ్యూజ్.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఎన్నిసార్లు ప్రశ్నలు అడుగుతారు?

(అంతరాయం)

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి : అధ్యక్షా, తెలంగాణ ప్రాంతం దక్కన్ పీఠభూమిలో ఉంది. దక్కన్ పీఠభూమిలో ఉన్నందుకు ఈ ప్రాంతంలో చెరువుల నిర్మాణానికి అనుకూలమైనటువంటి ప్రాంతం. అందుకొరకే శాతవాహనులు, కాకతీయుల నుంచి కూడా ఈ ప్రాంతంలో అత్యధికంగా చెరువుల నిర్మాణం జరిగింది. కానీ గత 60 సంవత్సరాల నుంచి కాకతీయులు నిర్మించినటువంటి చెరువులన్నింటికీ కూడా పూడిక తీయక మొత్తం చెరువులన్నీ పూడుకుపోయిన ఉదంతం

మనం చూశాము. అందుకొరకే ఈ ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున రూ.2000కోట్లతోటి ఇన్ని చెరువులను పునరుద్ధరించేటువంటి కార్యక్రమం చేస్తున్నందుకు సంతోషిస్తూ, అందులో ప్రత్యేకంగా మా మంత్రిగారు సవివరంగా, సంతృప్తికరంగా, అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేటటువంటి సమాధానం ఇచ్చినందుకు చాలా సంతోషిస్తున్నాం.

ఇందులో మంత్రిగారిని కోరేదేమంటే, చెరువులలో ఫుల్‌ట్యాంకు లెవల్ ఏదైతే ఉంటుందో, ఆ ఫుల్‌ట్యాంక్ లెవల్లో ప్రభుత్వ భూమితోపాటు ప్రైవేటు భూములు కూడా ఉన్నాయి. కాబట్టి మీరు ఎప్పుడైతే హద్దు పెడతారో అప్పుడు ప్రైవేటు వాళ్ళ లిటిగేషన్ వచ్చే సమస్య ఉంది. కాబట్టి అటువంటి లిటిగేషన్ లేకుండా దానిని ఏ విధంగా అతిక్రమించడానికి అవకాశముంటదో సవివరంగా వివరించవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

ఎఫ్.టి.ఎల్.లో ప్రైవేటు, ప్రభుత్వ భూములున్నాయి. కాబట్టి చెరువులను రక్షించడానికి, భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండడానికి, లిటిగేషన్ రాకుండా ఉండడానికి ప్రభుత్వ పరంగా ఎటువంటి చర్యలు తీసుకుంటారు?

ఇక రెండవది, హరీష్‌రావుగారి నియోజకవర్గం, నా నియోజకవర్గం కలిసి ఉంటుంది. వారి నియోజకవర్గంలో అక్కెనపల్లి గ్రామంలో పెద్ద చెక్ డ్యాం నిర్మాణం జరిగింది. ఆ నిర్మాణం వల్ల గ్రౌండ్‌వాటర్‌లో చాలా మార్పు వస్తుందనే మాట వారు చెప్పారు. కానీ అది స్వయంగా చూశాను గ్రామంలో గ్రౌండ్ వాటర్ పెరగడానికి తోడ్పడుతుంది. నేను ఊరికి పోతే మా రైతాంగమంతా కూడా హరీష్‌రావు గారు మంచి చెక్‌డ్యాం కడితే, ఆ చెక్‌డ్యాం వల్ల ఊర్లల్లో కూడా గ్రౌండ్‌వాటర్ పెరుగుతోంది. మన దగ్గరేమైంది సార్ చెక్‌డ్యాం అని అనేవాళ్ళం. నేను నాలుగు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్‌రెడ్డిగారి దగ్గర, కిరణ్‌కుమార్‌రెడ్డిగారి దగ్గర మా గ్రామంలో చెక్‌డ్యాం గురించి అడిగాం.

(అంతరాయం)

అంతమంది మాట్లాడవచ్చు కానీ దాని పూర్వాపరాలు చెప్పకుంటే ఎట్లా సార్? కాబట్టి ఆ చెక్ డ్యాం అనేదానికి ప్రతిపాదనలు నాలుగు సంవత్సరాల నుంచి......

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ప్రభాకర్‌గారూ కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : వారందరూ మాట్లాడారు. నేను ఒక్కడ్ని మాట్లాడకపోతే ఎట్లా సార్? నా గ్రామ ప్రజలందరూ కూడా టీ.విలకు అతుక్కుపోయి చూస్తారు సార్. కాబట్టి ఇవాళ నా గ్రామ ప్రజలు ఏమంటారు నన్ను.

(అంతరాయం)

ఎల్.ఓ.పిగారి గురించి కూడా చెప్తా. నాలుగు సంవత్సరాల నుంచి ప్రతిపాదన పెండింగ్‌లో ఉంది.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : అయిపోతుంది. కూర్చోండి. సుధాకర్‌రెడ్డిగారూ మీరు కంప్లీట్ చేయండి.

(అంతరాయం)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : నా నియోజకవర్గ సమస్య సార్ అది. నా ప్రజలందరూ కూడా ఎదురుచూస్తున్నారు. నా గ్రామంలో చెక్‌డ్యాం నిర్మాణంకొరకు ప్రతిపాదనలు నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్నవి. పెండింగ్‌లో ఉన్నాయంటే ఎందుకున్నాయని అడగరా?

(అంతరాయం)

శ్రీ ధర్మపురి శ్రీనివాస్: అధ్యక్షా, నేను మీతో ఒకటే కోరుతున్నాను. సభ్యులందరూ మాట్లాడుతున్నారు. అనుబంధ క్వశ్చన్స్ అడుగుతున్నారు. మంత్రిగారు జవాబు చెప్తున్నారు. ఒక ఇష్యూ ఉన్నది. ఆ ఇష్యూలో మీరిచ్చే సలహాలు, సూచనలు ఏమైనా ఉంటే ఇవ్వండి. అనుబంధ ప్రశ్నలు వేయండి ఏం అభ్యంతరం లేదు. ఒక ఇష్యూ డిస్కస్ చేస్తున్నప్పుడు ఆ గవర్నమెంట్, ఈ గవర్నమెంట్ అని మాట్లాడడం మంచిది కాదు. మేము మాట్లాడతా ఉంటే ప్రభుత్వ ఆలోచనను, అది ఇంకా ఇంప్లిమెంట్ కాలేదు సుమా. ఆలోచన పాజిటివ్‌గా ఉందని అభినందిస్తున్నాము. ఎందుకంటే మేము వెయిట్ చేయదలచుకున్నాము. మేము అనవసరంగా ఒక ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడడం సబబు కాదు. అధ్యక్షా, పనికిరానివన్నీ మాట్లాడుతున్నప్పుడు మీరు బెల్ కొట్టరు. కంట్రోల్ చేయకపోతే ఎలాగండి?

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి అందరూ కూర్చోండి. ఒక అనౌన్స్‌మెంట్ ఉంది. అందరిని కూర్చోమంటున్నాను.

(అంతరాయం)

## ప్రకటన

మిస్టర్ ఛైర్మన్: ఎల్.ఓ.పి డి.శ్రీనివాస్‌గారి నియోజకవర్గం నుండి సెయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థులు దాదాపు 200 మంది విద్యార్థులు మన సభ, మన క్రమశిక్షణ, ప్రభుత్వ తీరుతెన్నులూ పరిశీలించడానికి వచ్చి ఉన్నారు. విద్యార్థులందరికీ కూడా మన తెలంగాణ సభ ద్వారా స్వాగతం తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వంలో జరుగుతున్న పనితీరును, మనం చర్చిస్తున్న తీరుతెన్నులను పరిశీలించడానికి వచ్చారు కాబట్టి వారికి స్వాగతం.

శ్రీ టి.హరీష్‌రావు : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు డి.శ్రీనివాస్‌గారు మాట్లాడుతూ, ఎం.పి.టి.సిలు, యం.పి.పిలు, జడ్.పి.టి.సిలు, సర్పంచ్‌లు అందర్నీ కూడా ఇన్‌వాల్వ్ చేస్తే బాగుంటుందని అన్నారు. దీనితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. నేను ముందే చెప్పడం జరిగింది. ఇది ఒక పార్టీ కార్యక్రమంగా, ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ఒక ప్రజా ఉద్యమం లాగ, ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని మేము నిర్వహించాలను కుంటున్నాము. అందుకే ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రిగారిని కూడా కోరడం జరిగింది. ఒకరోజు ఈ కార్యక్రమంమీద అన్ని మండల పరిషత్‌లలో ఒక వీడియో కాన్ఫరెన్స్ ముఖ్యమంత్రిగారు ఇక్కడ్నుంచి ఒక రెండు, మూడు గంటలు పార్టీలకతీతంగా గౌరవ సర్పంచ్‌లు, యం.పి.టి.సిలు, యం.పి.పి.లు, జడ్.పి.టిసిలు అందరూ పాల్గొనేటట్లుగా చేసి గ్రామస్థాయివరకూ కూడా ప్రభుత్వం యొక్క ఉద్దేశాన్ని, ఈ కార్యక్రమం గురించి తీసుకుపోవడానికి సమయమివ్వాల్సిందిగా కోరినాం. బహుశా ఈ అసెంబ్లీ సమావేశాలయ్యేలోపు కానీ, ఒకటి రెండు రోజులు అటూ, ఇటుగా ఈ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తాం. మా ఆలోచన ఏంటంటే ఈ మధ్యన సాక్షి దినపత్రికవాళ్ళు ఈ చెరువులమీద ఒక ప్రోగ్రాం తీసుకున్నారు. వరుసగా ఒక పది కథనాలు వచ్చినాయి. మల్లేపల్లి లక్ష్మయ్యగారు ఇలా చాలామంది రాసినారు. మా ఊరు చెరువు ఇట్లా ఉంది, దీనిని పునరుద్ధరించండి అని రోజూ ఒకటి రెండు, మూడు లెటర్లు వచ్చినాయి. నేను వెంటనే మా ఛీఫ్ ఇంజనీర్‌ని పిలిచి చెప్పినాను. ఆ పత్రికలో ఏవైతో పాఠకుడు చదివి, ఇన్‌స్పైర్ అయ్యి తమ ఊరి చెరువును బాగుచెయ్యండని రాసినారు. మీరు అవన్నీ తెప్పించి అందులో నిజంగా ఆ అవసరముంటే యాడ్ చేయండి అని చెప్పి నేను మా ఛీఫ్ ఇంజనీర్‌కు ఇన్‌స్ట్రక్షన్ ఇవ్వడం జరిగింది. నా ఆఫీసుకు కూడా వందలాది దరఖాస్తులు వస్తున్నాయి. ఏ పార్టీ, ఎవరు రాసిండ్రు అనేది చూడకుండా ప్రతి దరఖాస్తును కూడా పరిశీలించి వాటిని వెరిఫై చేయించి ఒకవేళ నిజంగా నీటి లభ్యత ఉంటే ఫస్ట్ ఇయర్ ప్రోగ్రాంలో దానిని పెట్టండని చెప్పడం జరుగుతోంది. గౌరవ ప్రజా ప్రతినిధులు కూడా నాకు లెటర్స్ ఇస్తూ ఉన్నారు. ఏ పార్టీ అని కానీ, ఎవరని చూడకుండా నీటి లభ్యత, ఇమ్మిడియట్ రిజల్ట్స్ రైతులకు రావడం, చెరువు పూడిక తీసుకోవడానికి ఏ రైతులు ముందుకొస్తే దానిని ఫస్ట్ ప్రయారిటీలో పెట్టండని చెప్పినాం. నేను ఇప్పుడు మీకు మళ్ళీ మనవి చేస్తున్నాను. మీరు మీ గ్రామాల చెరువుల్లో ఎక్కడైనా చెరువు మట్టిని తీసుకుపోవడానికి ముందుకొస్తాం, అది వెంటనే సత్ఫలితాలను రైతులకు అందిస్తుందంటే ఇవ్వండి. తప్పకుండా ఈ సంవత్సరం వాటిని చెపడ్తామని కూడా నేను మనవి చేస్తున్నాను.

రెండవది గౌరవనీయులు పెద్దలు రాజలింగంగారు చెప్పినారు. వారి నియోజకవర్గానికి పోయినప్పుడు నాకు చూపించడం కూడా జరిగింది. చేర్యాల గ్రామం గుడిచెరువు గురించి. నేను వారికి హామీ ఇస్తా ఉన్నాను. అంటే ఇప్పుడు సభ వాయిదాపడి మళ్ళీ స్టార్ట్ అయ్యింది కనుక ఈ హౌజ్ ఈ సెషన్‌లో అంటే అయిపోయేలోపు దీనిమీద పూర్తిస్థాయి నివేదిక తీసుకొచ్చి మేము మీకు అందచేస్తాం. ఖచ్చితంగా ఆ చెరువును పునరుద్ధరిస్తాం. ఎవరైతే ఆ చెరువును పూడ్చే ప్రయత్నం చేసిండ్రో వారిమీద కఠిన చర్యలు తీసుకోవడం కూడా జరుగుతుందని మీకు తెలియచేస్తున్నాను.

అదేవిధంగా గౌరవనీయులు రంగారెడ్డిగారు చెప్పినదానికి కూడా నేను టెక్నికల్‌గా మా అధికారులతో చర్చించి దాంట్లో ఏమాత్రం అవకాశమున్నా దానిని కూడా చేసే ప్రయత్నం చేస్తాం. అంటే ఇప్పటికిప్పుడు చెప్పాల్సింది కాదు. టెక్నికల్‌గా ఒక్కసారి జీ.ఓనంతా కూడా చూసి అవసరమైన చర్యలు తీసుకుంటాము.

గౌరవనీయులు నాగేశ్వర్‌గారు మాట్లాడుతూ ట్యాంక్ ప్రొటెక్షన్ కమిటీ ఏదైనా వేస్తే బాగుంటుందని సూచన చేశారు. దానిమీద కూడా ప్రాథమికంగా ముఖ్యమంత్రిగారితో చర్చ చేసినాం. దీనిలో కొంత లోతైన చర్చ చేయాల్సిన అవసరముంది. మీ సూచన కూడా అవసరమున్నాయి. గతంలో మనం ఆయకట్టుదార్ల సంఘాలని వేసినాం. అవన్నీ కూడా ఒక కాంట్రాక్టర్ వ్యవస్థగా తయారై, ఆయకట్టు దార్ల సంఘాలు నామినేషన్‌మీద పనులు చేయడం, ఆ నామినేషన్ పనులలో నాణ్యత లేకపోవడం, ఇది కొంత జరిగి దాని మూలానా 70, 80 మంది ఇంజనీర్లను ఎస్.ఆర్.ఎస్.పి కింద సస్పెన్షన్ చేయడం జరిగింది. అంటువంటివి లేకుండా ఉండాలి. మళ్ళీ అక్కడ ఎన్నికలు, మళ్ళీ రాజకీయ వ్యవస్థ, మళ్ళీ ఓట్లు, పైసలు ఇటువంటి పరిస్థితి రాకూడదు. కేవలం నామినేటెడ్‌మీద కాంట్రాక్టు చేసే కమిటీగా కాకుండా సూపర్‌వైజర్ కమిటీగా, చెరువులు ప్రొటెక్ట్ చేసే కమిటీగా, ఆ చెరువులో భాగస్వామ్యమైనటువంటి ఒక ఫిషర్‌మెన్‌గాకానీ, ఒక రజకుల కమిటీగా కానీ, లేదా గౌడవర్గాల నుండి కానీ, రైతు సోదరుల

నుంచి కానీ ఆ బెనిఫిషిరీస్ నుండి మాత్రమే ఒక కమిటీ ఉంటే బాగుంటుందేమో. రియల్ బెనిఫిషిరీస్ ఉంటే వాళ్ళకి కడుపునొప్పి ఉంటుంది. ప్రేమ ఉంటుంది. కాపాడుకోవాలనే తన్నులాట, తపన ఉంటుంది. అటువంటిది ఏదైనా వేద్దామా అనే చర్చ ఒకటి ప్రభుత్వంలో ఉంది. మీ సూచనలు, సలహాలు ఇవ్వండి. దానిమీద ప్రభుత్వం తప్పకుండా ఆలోచన చేస్తుంది.

కాలుష్యం గురించి కూడా చెప్పినారు. హుస్సేన్‌సాగర్ నుండి మొదలుకుంటే అన్ని చెరువులు కూడా నాలాలతో నిండిపోయినటువంటి పరిస్థితి ఉంది. దానిమీద కూడా ఆలోచించి ఆ నాలాలన్నీ కూడా డైవర్ట్ చేయగలిగి ఒక ఫ్రెష్ వాటర్ లేక్సును ఉంచగలిగితే అద్భుతంగా ఉంటుందనే ఆలోచన ఉంది. అయితే అది చాలా పెట్టుబడితో కూడుకున్నటువంటిది. ఇప్పటికిప్పుడు అన్నీ చేయలేకపోయినా, దశలవారీగా భవిష్యత్తులో ఆ నాలాలతో నిండిపోకుండా ఉండే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలియచేస్తున్నాను.

పోట్ల నాగేశ్వరరావుగారు చెప్పింది వాస్తవం. అది ప్రభుత్వం దృష్టిలో కూడా ఉంది. చెరువుమట్టిని వెంటనే తీసుకుపోండి అంటే మీరే తీసుకుపోరు. మేము అందుకే ఏం చేసినామంటే ఇనీషియల్‌గా ఒక కిలోమీటర్ లీడ్ కూడా మా ఎస్టిమేట్‌లో ఇచ్చినాం. బాగా చర్చ చేసినాం దానిమీద. అక్కడ పైన ఉండే చెట్లు కానీ, లేయర్ మట్టినంతా తీసి పక్కకు వేయాలి. అది పనికిరాదు. రైతులు పొలాలలో పోసుకోరు. దాన్నంతా కూడా పక్కకు వేసి ఎప్పుడైతే మంచి మట్టిరైతులు పొలాల్లో పోసుకోగలుగుతారో దానికి మాత్రమే రైతుల్ని ముందుకు రమ్మంటున్నాం. ముందుగా ఎస్టిమేట్లో పొందుపరచుకోమని మా ఇంజనీర్లకు చెప్పినాం. ఆ చెట్లు, ఆ పైన ఉన్న లేయరంతా కూడా తీసి పక్కకు ప్రభుత్వమే వేస్తుంది. అందుకే అగ్రికల్చరల్ డిపార్టుమెంట్‌ను కూడా ఇన్‌వాల్వ్ చేస్తున్నాం. ఏదో లేనిపోని మట్టిని పోసి ఉన్న పొలాన్ని ఖరాబు చేయకూడదని అక్కడ సాయిల్ టెస్టు చేసి అది పనికివస్తదా, పనికిరాదా బాగా చూసి ఆ లేయర్ వచ్చినప్పుడు మాత్రమే దానిని పంట పొలాల్లో పోయండి అనేటటువంటి విషయాన్ని కూడా మేము చెప్పడం జరిగింది.

మా మిత్రులు కర్నె ప్రభాకర్‌గారు కూడా చెక్‌డ్యాములు మూడు లక్షలు, ఐదు లక్షల ఖర్చుతో కట్టారు. అరపై, డెబ్బైలక్షలతో పెద్దవి కడితే ఫలితాలొస్తాయనే సూచన వారు చేశారు. దాంట్లో మేము ఎటువంటి రెస్ట్రిక్షన్ పెట్టలే. ఆ వాగును బట్టి, ఆ వంకనుబట్టి, దాని సైజును బట్టి ఎంత ఎస్టిమేట్‌వేస్తే అంత ఇస్తాం. అది యాభైలక్షలు కానీ, కోటి రూపాయలు కానీ, రెండు కోట్ల రూపాయలైనా ఫరవాలేదు. అక్కడ నీటి లభ్యత ఉండాలి. దానివల్ల రైతులకు, ప్రజలకు ప్రయోజనం కలుగుతుందంటే కాస్ట్‌తో నిమిత్తంలేకుండా ఎంత డబ్బు అవసరమైతే అంత మనం పొందుపరచుకొని ముందుకు పోతామని తెలియచేస్తున్నాను.

గౌరవనీయులు నర్సారెడ్డిగారు అన్ని పార్టీలు కలుపుకుని పోతామంటే ఎట్లా కలుపుకుపోతామని ఒక మాట అన్నారు. కలిసొచ్చేవారందర్నీ కలుపుకుపోతాం. నర్సారెడ్డిగారు కలిసొస్తే వారిని కూడా కలుపుకుపోతాం. మాకేమీ అభ్యంతరం లేదు.

(సభ్యుల నవ్వులు)

ఇకపోతే సుధాకర్‌రెడ్డిగారు ఎఫ్.టి.ఎల్ గురించి ప్రస్తావించారు. ఎఫ్.టి.ఎల్‌లో పట్టాభూములు కూడా ఉంటాయి. వాళ్ళు పని చెయ్యనియ్యరు, కొంత టెక్నికల్‌గా ఇబ్బంది వస్తుంది ఎట్లా అనే మాట వారు అడిగిండ్రు. దీనిని కూడా బాగా చర్చ చేసినాం. ఎఫ్.టి.ఎల్‌లో వచ్చే పట్టా భూముల్లో, శిఖం భూముల్లో ఏం ఉంటుంది? శిఖం పట్టా అంటాము మనం. శిఖం పట్టాలో వాళ్ళకి వ్యవసాయం చేసుకునే హక్కు ఉంటుంది తప్ప అక్కడ ఈ చెరువు మీద, భూమి మీద వాళ్ళకి హక్కుండదు. అందువల్ల ఈ కార్యక్రమం చేయడంలో యాస్ పర్ రూల్ అయితే శిఖంపట్టామీద వాళ్ళు అడ్డుకోవడానికి వీల్లేదు. అయినప్పటికీ ఎక్కడైనా ఇబ్బందులొస్తే శిఖం పట్టాకానీ, ఒరిజినల్ పట్టాకూడా ఉంటాయి. నేను ముందుగానే ప్రస్తావించినట్లు అవసరమైతే ప్రభుత్వమే దానిని ఎక్వైర్ చేయడానికి సిద్ధంగా ఉంది. అంటే ఒక ఐదు ఎకరాలు, పది ఎకరాలు ఒక చెరువుమీద ఎక్వైర్ చేస్తే, లీగల్ లిటిగేషన్ లేకుండా స్వచ్ఛందంగా ఇవ్వడానికి ముందుకొస్తే దానిని ఎక్వయర్ చేసి, ఆ చెరువు కెపాసిటీని పెంచాలీ అని ఆలోచన కూడా ప్రభుత్వంలో ఉందని తెలియచేస్తున్నాను.

అదే విధంగా, కరీంనగర్ జిల్లా బస్వాపూర్, అంటే నా నియోజకవర్గం అక్కినపల్లి ఒక ఒడ్డు అయితే, ఆ పెద్దవాగుకు ఇంకొక ఒడ్డుమీద బస్వాపూర్ గ్రామం ఉంటుంది. అయితే మా నియోజకవర్గంలో మేము, చెక్ డ్యాంను కట్టినప్పుడు బస్వాపూర్ గ్రామస్థులు కూడా ఇంకొక చెక్‌డ్యాం కావాలని అడిగినారు. నేను మొన్ననే దీని గురించి చెప్పినాం. దాదాపు నాలుగున్నర కోట్ల రూపాయలతో ఎస్టిమేట్ అయిపోయి ఇప్పుడు హైడ్రాలజీ క్లియరెన్స్‌లో ఉంది. ఒకసారి హైడ్రాలజీ డిపార్టుమెంట్ వారు నీటి లభ్యత మీద ఓ.కె. చేస్తే ఈ సంవత్సరమే, ఈ సీజన్‌లోనే బస్వాపూర్ చెక్‌డ్యాంను తప్పకుండా శ్యాంక్షన్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఇంకొకటి, రెండు ఇష్యూలు కూడా ఇందాక మిస్ అయ్యాయి. అవి కూడా యాడ్ చేసి రెండు, మూడు నిమిషాల్లో నేను కంక్లూడ్ చేస్తాను. మా ఫారూక్‌హుస్సేన్ సాబ్ మా సిద్దిపేట గురించి ఒకసూచన

చేశారు. ఒకటి తీసుకుంటే ఎట్లా? నాలుగు తీసుకోవాలన్నారు. ఫారూక్‌సాబ్ ఎప్పుడూ సిద్ధిపేట కోసం తనకలాడతాడు. ఏడ ఛాన్స్ ఉంటే అక్కడ తనకలాడతాడు. అయితే ఆలోచన ఏందంటే సిద్ధిపేటలో నాలుగు తీసుకుంటే మా పోచారం శీనన్న మా బాన్సువాడ నాలుగంటారు. మా కర్నె ప్రభాకరన్న నాలుగంటాడు. డి.శ్రీనివాస్‌గారు నిజామాబాద్ నాలుగంటారు. కానీ మనకు బేసిక్ కాన్సెప్ట్ రైతులు. రైతులకు లాభం చేయాలనేది. ఎట్ ది సేమ్ టైం ఒక్కటి చేద్దాం టౌన్‌కు మోడల్‌గా. దాని ఫలితాలను బట్టి భవిష్యత్తులో ప్రతి మండలానికి ఒక్కటి చేద్దామని ప్రభుత్వంలో ఆలోచన ఉంది ఒకవేళ మంచి ఫలితాలొస్తే ముందు నియోజకవర్గ కేంద్రంలో చేయమందాం. నెక్స్ట్ ఇయర్ ఇంకొక మండలం. ఆ తరువాతి సంవత్సరం ఇంకొక మండలం. అయిదేళ్ళలో ఈ ప్రోగ్రాం చేస్తున్నాం కనుక అయిదేళ్ళలో అయిదంటే దాదాపు ప్రతి మండల కేంద్రానికి ఒకటి వచ్చేటటువంటి అవకాశముంటది. అట్లా దశలవారీగా పోదామనుకున్నాం. అయితే మీరన్నట్లుగా మన కోమటి చెరువుకు ఇప్పటికే రు.4.50కోట్లు మంజూరయి ఉన్నాయి. అది అయిపోయింది. అందుకనే ఈ సంవత్సరం ప్రతి నియోజకవర్గానికి ఒకటిచ్చే దాంట్లో ఎర్ర చెరువును ఈ సంవత్సరం చేపట్టాలని చెప్పి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎందుకంటే ఇది పట్టణానికి పైభాగంలో ఉంది కనుక ఎర్రచెరువు నిండా నీళ్ళుంటే మన పట్టణంలో బోర్లన్నిటికీ నీళ్ళుంటాయని చెప్పి ఈ సంవత్సరం ఎర్ర చెరువును తీసుకోవాలని చెప్పి నిర్ణయించడం జరిగింది. మీరు కోరినట్లు బతుకమ్మ ప్లాట్‌ఫాంను కూడా టూరిజం చెరువుద్వారా రెండు కోట్ల రూపాయల ప్రతిపాదనలు ఈ సంవత్సరం టూరిజం శాఖ ద్వారా పెట్టినాం. తప్పకుండా దానిని శాంక్షన్ తీసుకుంటామని కూడా గౌరవ సభ్యులు ఫారూక్ హుస్సేన్‌గారికి తెలియచేస్తూ, అలాగే, చెప్పిన నర్సాపూర్ చెరువుకానీ, వలసకుంట చెరువుకానీ వీటన్నింటిని పునరుద్ధరణ కార్యక్రమంలో, చెరువు పూడిక తీసే కార్యక్రమంలో పెడుతున్నాము. మినీ ట్యాంక్‌బండ్ లాగా ఉండట్లేదు కానీ, చెరువును పునరుద్ధరించేటటువంటి కార్యక్రమంలో ఇవన్నీ కూడా ఇంక్లూడ్ అవుతున్నాయని గౌరవనీయులు ఫారూక్ హుస్సేన్‌గారికి తెలియచేస్తున్నాను.

ఇంత పెద్ద కార్యక్రమం జరిగినప్పుడు ఎక్కడో లోపాలు జరుగుతూ ఉంటాయి. మరి ఆ లోపాలను మినిమైజ్ చేయాల్సిన అవసరముంది. క్వాలిటీని ఎన్స్యూర్ చేసుకోవాల్సిన అవసరముంది. తప్పులు జరగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాం. ఇప్పుడున్న క్వాలిటీ వ్యవస్థ ఎట్లా ఉందంటే, జిల్లాకు ఒక డిప్యూటీ ఈ.ఈ. గారు, ఈ.ఈ. గారు ఉంటున్నారు. నేను కొత్తగా మంత్రి అయ్యాక **మన ఊరు–మన ప్రణాళిక** కార్యక్రమంలో భాగంగా మెదక్‌జిల్లా పటాన్‌చెరువు నియోజకవర్గం, లకుడారం గ్రామానికి పోయినాను. అక్కడ చర్చ జరుగుతోంది. మొదలేదో పంచాయితీరాజ్ అయినాక ఓటన్నారు. అయ్యాక ఇరిగేషన్ చర్చ వచ్చింది. ఆ ఇరిగేషన్ ఎ.ఇ వచ్చి ఈ ఊర్లో మేము పన్నెండు కుంటలు చేసినామని లిస్ట్ చదివిండు. చదవంగానే ఊరంతా గయ్యిమని లేచింది. ఏడ చేసినావయ్యా? ఏ కుంట? అసలు కుంట ఎక్కడిదని లొల్లి పెట్టారు. సరే అప్పటికప్పుడు నేనేం చెయ్యాలో అర్థం కాకుండా సరే నేను ఎంక్వయరీ చేపిస్తా రెండు, మూడు రోజుల్లో ఒక ఎస్.ఇ గారిని పంపిస్తా మీరు కూర్చోండని సముదాయించి ఒక ఎస్.ఇని ఎంక్వయరీ ఆఫీసర్‌గా పంపించాను. పంపిస్తే కుంటనే లేదు బిల్లు రాబట్టారని తెలిసింది. రాబడితే రాబట్టిండ్రు. క్వాలిటీ కంట్రోలర్ కూడా సంతకాలు పెట్టిండ్రు. క్యూసి ఎ.ఇ సంతకముంది. క్యూసి డిప్యూటీ ఈ.ఈ., క్వాలిటీ కంట్రోల్ ఈ.ఈ. సంతకముంది. సరే దాన్ని ఎంక్వయరీ చేసినాం. రిపోర్టు చేసినాం. మొత్తం ఎ.ఇ, డిప్యూటీ ఈ.ఈ., ఈ.ఈ. అందర్నీ సస్పెండ్ చేసినాం. ఇప్పుడు రేపో, మాపో క్యూసి వాళ్ళది ఫైలు వస్తుంది . మమ్మల్ని ఎట్లా సస్పెండ్ చేస్తారు సార్? మాకు ఇంతే ఏరియా ఉంటదంటారు. మరి నువ్వు సర్టిఫై చేసినావు కదా? ఇప్పుడు ఆ ఇష్యూ ప్రభుత్వ పరిశీలనలో ఫైనల్ దశలో ఉంది.

**12.00 మ.** దీని నుంచి మేము అర్థం చేసుకున్నది ఏమిటంటే...

శ్రీ వి. భూపాల్ రెడ్డి : (స్థానిక సంస్థలు) అధ్యక్షా, నిన్న బడ్జెట్‌మీద మాట్లాడేటప్పుడు కూడా ఈ విషయాన్ని నేను ప్రస్తావనకు తీసుకువచ్చాను. నేను ఏమంటున్నానంటే, మీరు అధికారుల మీద చర్యలు తీసుకోగలిగారు కానీ, రికవరీ కోసం మీరు చర్యలు తీసుకోలేదు. రికవరీ పెట్టించినట్లయితే, ఇకముందు ఎవరూ చేయకుండా ఉంటారు. సుమారు రూ.90 లక్షల వరకూ కాంట్రాక్టర్లు లబ్ధి పొందారు. అధికారికి కూడా ఐదో, పదో చొప్పున డబ్బులు ఇచ్చి ఉంటారు. వీళ్ళకి శిక్ష పడింది కానీ, కాంట్రాక్టర్లకు పడలేదు. ఇది జరిగిననాడు ఇక ముందు ఎటువంటివి జరగవనేది నా అభిప్రాయం. నేను ఎందుకన్నానంటే, ఈసారి మీరు పెట్టిన కోట్ల రూపాయలు ఆ విధంగా జరుగుతుంది కనుక, ముందే మీరు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. వీటికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : పెద్దలు శ్రీ వి. భూపాల్ రెడ్డిగారితో నేను పూర్తిగా ఏకీభవిస్తూ, తప్పకుండా నేను ఈ రోజు ఆ ఫైలు తెప్పించుకుని, చూసి, ఆ రికవరీకి కూడా ఆదేశిస్తానని గౌరవ సభ్యులకు హామీ ఇవ్వడం జరుగుతుంది.

అధ్యక్షా, అయితే, ఈ క్వాలిటీ కంట్రోలుకి సంబంధించి రెండు సూచనలు వచ్చాయి. అవి ఫిక్స్‌డ్ ఏ.ఈ., డెప్యూటీ ఏ.ఈ., ఉండేసరికి ఏమవుతోందంటే, సభ్యులు శ్రీ సుధాకర్ రెడ్డి గారికి సంబంధించి హైడ్రాలజీ క్లియరెన్సు రెండు రోజుల క్రిందటే వచ్చింది. ఇక సభ్యులకు సంబంధించింది శాంక్షన్ అయిపోయినట్లే.

అధ్యక్షా, నాకు తెలుసు, అందుకే నేను దీనిని షార్ట్ డిస్కషన్‌లోకి అనుమతించమని అడిగాను. త్వరగానే ముగిస్తాను. ఈ క్వాలిటీ కంట్రోలుకు సంబంధించి ఫిక్స్‌డ్ సిస్టం కూడా సెటిల్ అయిపోయి, ఏం చూడకుండానే అందరూ సంతకాలు పెట్టారు. వీటికి సంబంధించి మేము ఒక ఆలోచన చేస్తున్నాము. ఈ క్వాలిటీ కంట్రోలుకు సంబంధించి హైదరాబాదులోనే ఒక సి.ఇ., ఎస్.ఇ.లతో ఒక టీం ఏర్పాటు చేసి, ఎవరు ఏ చెరువును ఇన్‌స్పెక్ట్ చేయాలని వారు నిర్ణయించరు. రెగ్యులర్‌గా ఉండే సిస్టం కాకుండా, ఈఎన్‌సి గారు ప్రతి వారం ఆ క్వాలిటీ టీంను మీరు ఫలానా జిల్లాలోని చెరువును చూసి ఇన్‌స్పెక్షన్ చేసి రమ్మని ఆదేశిస్తారు. ఎవరు ఎక్కడికి, ఎప్పుడు ఎలా పంపిస్తారో ఎవరికీ తెలియదు. తెలిస్తే, సిస్టం అంతా సెటిల్ అయిపోతుంది కాబట్టి, మేము 8, 9 మందితో ఒక స్క్వాడ్‌లాగా పెట్టుకుని, ఇన్ని వేల చెరువులు చేస్తున్నాం కనుక, కొన్ని విభాగాలను ఇక్కడ పెట్టుకుని, ఏ విభాగం, ఏ జిల్లాలో, ఏ మండలంలో ఏ చెరువును ఇన్‌స్పెక్ట్ చేస్తుందో, ఈఎన్‌సి గారు నిర్ణయిస్తే, ఆ బృందం అక్కడికి వెళ్ళిపోవలసిందే. ఎవరు ఎటు వెడతారో తెలియదు. ఒకవేళ తెలిస్తే సెటిల్డ్ సిస్టంలో మళ్ళీ పాత పద్ధతే అవుతుందేమోననే ఆలోచన చేస్తున్నాము. ఇది ఇంకా తుది నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. పెద్ద కార్యక్రమం జరుగుతోంది కాబట్టి, ఒక పటిష్టమైన వ్యవస్థను పెట్టేందుకు తగిన ఆలోచన చేస్తున్నాం. దానితోపాటు, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు తెలంగాణా ఉద్యమంలో ఏ విధంగానయితే కవులు, కళాకారులు పెద్ద ఎత్తున ప్రజలను చైతన్యపరచారో, అదేవిధంగా ఈ చెరువుల పునరుద్ధరణ కార్యక్రమంలోనూ, పూడిక తీసే పనులలోనూ, కుల వృత్తుల భాగస్వామ్యంలో అందరినీ అనుసంధానం చేయడానికి వీరందరినీ భాగస్వాములను చేసి, కళా జాతరలను ఊరూరా మండలాలలో ఏర్పాటు చేసి, ప్రజలను భాగస్వాములను చేయాలనే ఆలోచనను ప్రభుత్వం చేస్తోంది. అంటే, చిన్న చిన్న షార్ట్ ఫిలిమ్స్, చెరువుల పూడికతీత వలన ఏం జరుగుతుందో చూపించేలా జింగిల్స్ మొదలైనవాటిని టి.వి.లలో ప్రసారం చేయడం, వాల్‌రైటింగ్స్ మొదలైన కార్యక్రమాలను చేపట్టి, ప్రజల వద్దకు ఈ సమాచారాన్ని తీసుకువెళ్ళి, వారిలో చైతన్యం కలిగించి, వారిని భాగస్వాములను చేయాలనే ఆలోచనలు ప్రభుత్వం చేస్తోందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పూల రవీందర్ : (వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) అధ్యక్షా, మంత్రివర్యులు సమగ్రమైన సమాచారం ఇచ్చారు, వారికి నా ధన్యవాదాలు. మా గ్రామం నల్గొండ జిల్లా, కేతపల్లి మండలం, చెరుకుపల్లి, డెప్యూటీ ఛైర్మన్‌గారిది కూడా అదే గ్రామం, దయచేసి ఆనాడు నిజాం కాలంలో మా గ్రామంలో సుమారు 2, 3 వేల ఎకరాలు ఉన్నటువంటి దొరవారు ఆ చెరువులోకి మూసి కెనాల్ వస్తే, ఆ చెరువు చాలా పెద్దది, సుమారు వెయ్యి ఎకరాల విస్తీర్ణం సాగులో ఉంది. ఆ నాడు మూసీ కాలువని కనుక, చెరువు కట్టకు 10 మీటర్ల పక్క నుండే మూసీ కెనాల్ వెడుతుంది. ఆ కెనాల్‌ని ఆ నాడే చెరువులోకి మళ్ళించి ఉంటే, వారిది 2, 3 ఎకరాల భూమి మునిగిపోతుందని చెప్పి, స్వార్థంతో ఆ కెనాల్‌ను 10 మీటర్లు క్రిందకు తగ్గించి, చెరువు కట్ట క్రింద నుంచి తీసుకువెళ్ళడం జరిగింది. ఆ చెరువును 100 మీటర్లు కెనాల్ చేస్తే, సుమారు వెయ్యి ఎకరాల భూమి సాగులోకి వస్తుందని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే మరొక సూచన ఏమిటంటే, ఎం.ఎల్.ఏ.లు, ఎంఎల్‌సి.లు, జడ్‌పిటిసిలు, ఎంపిపిలను ప్రతి ఊరికీ, రైతులను స్వచ్ఛందంగా ప్రోత్సహించి తీసుకువచ్చి, తీసుకుపోయే కార్యక్రమంలో ఇన్‌వాల్వ్ చేస్తే మనం కూడా బాధ్యత తీసుకుని, అందులో పాలు పంచుకున్నట్లు ఉంటుందని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు : గౌరవనీయులు శ్రీ పూల రవీందర్ చెప్పినట్లుగా వాటిని వ్రాతపూర్వకంగా, తప్పకుండా మీరు చెప్పిన విధంగా ఆ చెరువును వెంటనే ఈ సంవత్సరమే చేపడతామని తెలియజేస్తూ, చివరిగా వారు చెప్పినట్లుగా ప్రజలను ఇన్‌వాల్వ్‌మెంట్ చేయమన్నారు. ముఖ్యమంత్రిగారయితే, స్వయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేటప్పుడు తాను కూడా తట్ట పట్టి, మట్టి మోస్తానని చెప్పారు. అంటే ముఖ్యమంత్రి గారు, మంత్రులు, ఎం.ఎల్.ఏ.లు, ఎంఎల్‌సీలు, జడ్‌పిటిసిలు, ప్రతి ఒక్కరు ప్రారంభం చేసే మొదటి రోజున రెండు గంటల సేపు శ్రమదానం చేసి, దాని ప్రాముఖ్యతను పెంచి, విద్యార్థులకు, ఈనాటి తరానికి తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఇందులో ఇన్‌వాల్వ్ చేయాలనే ఆలోచన ఉంది. ఎందుకంటే, ఈ తరం పిల్లలకు చెరువులు, అందులో చేపలు పట్టడం, అందులో ఈత కొట్టడం మొదలైనవి ఏమీ తెలియకుండా పోతున్నాయి కాబట్టి, వాటి ఇంపార్టెన్స్‌ను పెంచడం కోసం ముఖ్యమంత్రిగారితోపాటు అందరం కూడా ఒక రోజు చెరువుల పనిని ప్రారంభం చేసినప్పుడు శ్రమదానం చేసి, ప్రజల

భాగస్వామ్యాన్ని, చెరువుల ప్రాముఖ్యతను తెలిపే విధంగా కార్యక్రమాల రూపకల్పన ఉంటుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**చెరువులు, కుంటల అనుసంధానం**

ప్రశ్నసెం. 111 (52)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) చెరువులు, కుంటల అనుసంధానం కోసం తీసుకుంటున్న చర్యలు ఏమిటి;

(ఆ) ఈ విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందా;

(ఇ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన సాగునీరు, మార్కెటింగ్, గనులు, భూగర్భ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్‌రావు)

(అ) అవసరతను బట్టి, పూడికలను తీసి, పునర్నిర్మించడం ద్వారా చెరువుకు పిల్ల కాలువలను పునరుద్ధరించడం వల్ల వాస్తవ గొలుసుకట్టు చెరువులన్నింటిని పునరుద్ధరించడానికి ప్రతిపాదించడమయింది. గొలుసుకట్టు చెరువు విధానం వర్తింపు అయ్యే విధంగా దశల వారీగా 5 సంవత్సరాలలో 46,531 చెరువులన్నింటిని పునరుద్ధరించడానికి ప్రణాళికను కూడా రూపొందించడమయింది.

(ఆ) అవునండీ.

(ఇ) చెరువుల భారీ పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టడం కోసం దాదాపు రూ.20,000కోట్ల వ్యయాన్ని తాత్కాలికంగా అంచనా వేయడమయింది. చిన్నతరహా సాగునీటి క్రింద 2014-15 సంవత్సరానికి రూ.2,016 కోట్ల బడ్జెటును కేటాయించడమయింది. డిసెంబరు-2014 నుండి జూన్-2015 వరకు పని కాలాన్ని ప్రతిపాదించడమయింది. చెరువులను గుర్తించడంలో స్థానిక ప్రజాప్రతినిధులకు, ఇతర వాటాదారులకు ప్రమేయం కల్పించడమవుతుంది.

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర్ గౌడ్ః (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, మంత్రిగారు సవివరమైన సమాధానం ఇస్తారని ఆశిస్తున్నాను. నిజాం సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి నిజాముల కాలం నాడు వారు నిర్మించిన ప్రాజెక్టులలో అతి ముఖ్యమైనది.

మిస్టర్ ఛైర్మన్ః మీరు ప్రశ్న అడిగిన తరువాత, మంత్రిగారు సమాధానం చెపుతారు. ఆ తరువాత మీరు మళ్ళీ అడగండి.

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర్ గౌడ్ః మంత్రిగారు సవివరంగా జవాబులు చెపుతారనే పూర్తి నమ్మకం నాకు ఉంది. కాబట్టి, ఈ ప్రాజెక్టు సుమారు 10,000 టిఎంసిలకే పరిమితమైపోయింది. నిజాంసాగర్‌లో పూడిక అంతా నిండిపోయింది. సుమారు 2,50,000 ఎకరాల పారుదల గల నిజాం సాగర్ ప్రాజెక్టు రాను రాను 1,50,000 ఎకరాలు కూడా నీరు పారనటువంటి పరిస్థితి మనకు కనిపిస్తోంది. వాటి క్రింద ఉన్న ప్రాజెక్టులలో స్టెబిలైజేషన్ కొరకు లిఫ్టులు ఏర్పాటుచేసుకునే పరిస్థితి ఈ జిల్లాలలో ఉంది. వీటికొరకు 2008లో రూ.550కోట్లతో కాంక్రీట్ కెనాల్స్ నిర్మించాలని, సిమెంటు లైన్ చేయాలని మంజూరు ఇచ్చి, దాదాపు 6 సంవత్సరాలు పూర్తి అవుతున్నా, ఇంకా ఆ పనులు పూర్తికానటువంటి పరిస్థితి ఉంది. ఆ విషయంలో మంత్రిగారు ఈ ప్రాజెక్టులలో లిఫ్టులు నడుస్తున్న సందర్భంలో ఇక్కడ కూడా ప్రభుత్వం సోలార్ ద్వారా వీటికి మంజూరు ఇచ్చి, సోలార్‌తో లిఫ్టులు పనిచేసేవిధంగా చేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అంతేగాకుండా, ఈ ప్రాజెక్టులకు సంబంధించి తరువాత సుమారు రూ.75 కోట్లు మంజూరు చేయడం కూడా జరిగింది. ఇవన్నీ పూర్తికానటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఈనాడు ఎక్కువగా వర్షాభావ పరిస్థితులున్నాయి. కేవలం ఒకటిఎంసి నీరు మాత్రమే నిజాంసాగర్ ప్రాజెక్టులో ఉంది. ఈ సంవత్సరమన్నా పూర్తిస్థాయిలో కాలువల నిర్మాణం చేసి, రాబోవు రోజులలోనైనా వానదేవుడు కరుణించి పూర్తిస్థాయిలో ఈ ప్రాజెక్టులలో నీరు వస్తే, కెనాల్ ద్వారా ఆయకట్టు చివరివరకూ నీరు అందించే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం తీసుకుంటుందని తెలియజేసుకుంటూ, ఈరోజు జవహర్‌లాల్ నెహ్రూగారి పుట్టినరోజు సందర్భంగా మా జిల్లా నుంచి విద్యార్థులు అందరూ శాసన మండలికి వచ్చి....

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డిః (శాసనసభ నియోజకవర్గం) గౌరవ సభ్యులు సభా సాంప్రదాయాలను పాటించాలి. మీరు అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెప్పిన తరువాతనే, సప్లిమెంటరీలు ఉంటాయి. ముందుగా సప్లిమెంటరీలు ఉండవు. సభలో పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌కి ఒక పద్ధతి ఉంటుంది.

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర గౌడ్ః నేనేమీ మిమ్మల్ని అబ్జక్ట్ చేయలేదు...

మిస్టర్ ఛైర్మన్ః ప్రశ్న మీదే. మంత్రిగారు చెప్పిన తరువాత మీరు అడగండి.

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర గౌడ్ః మంత్రిగారు రాబోవు రోజులలో నీటికి సంబంధించి ఏం చర్యలు తీసుకుంటారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, ఇటువంటి అబ్జక్షన్స్ మీరు ముందు చెప్పాలి.

మిస్టర్ ఛైర్మన్ : అబ్జక్షన్స్ కాదు, మీరు పుట్ ది క్వశ్చన్ అన్న తరువాత మంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత, మీరు మాట్లాడండి.

**నిజాంసాగర్ ప్రాజెక్టు యొక్క కాలువల పనులు**

ప్రశ్న నెం.2 (53)

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర గౌడ్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన సాగునీటిపారుదల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) నిజామ్‌సాగర్ ప్రాజెక్టు కాలువ పనులు నాణ్యతా లోపంతో ఉన్నాయన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఈ విషయంలో తీసుకొన్న చర్య ఏమిటి;

(ఇ) కాలువలను ఆధునీకరించడానికి ఖర్చు చేసిన వ్యయమెంత?

గౌరవనీయులైన సాగునీటిపారుదల శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్ రావు)

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ప్రధాన కాలువలు మరియు పిల్లకాలువల ఆధునీకరణ కోసం రూ.353.774 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, ఈ నిజాంసాగర్ మోడర్నైజేషన్‌లో భాగంగా జీ.వో. నెం. 110, తేదీ. 04.06.2008 ద్వారా సుమారు రూ.549.60కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఈ పనిని 15 ప్యాకేజీలుగా డివైడ్ చేసి రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలని అగ్రిమెంట్ చేయడం జరిగింది. వరుసగా, వర్షాలు పడి కాలం గడవడం వల్ల, రెండు పంటలకు నీళ్ళు ఇవ్వడం వల్ల, వర్కింగ్ పిరియడ్ కేవలం రెండున్నర, మూడు నెలలకు మించి వారికి పని సమయం దొరకలేదు. తక్కువ సమయంలో పనిచేయాలనే ఉద్దేశ్యంతో పూర్తిస్థాయిలో వారు పనిచేయలేకపోయారు. అదేవిధంగా సబ్సిక్వెంటుగా కూడా మళ్ళీ జీ.వో.నెం.52 ద్వారా తేదీ. 07.06.2013 ద్వారా మరో రూ.83.77కోట్లు మంజూరు కావడం జరిగింది. ఈ పనులు కూడా ప్రారంభమయి వివిధ దశలలో కొనసాగుతున్నాయి. అయితే, పెద్దలు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిగారు వారి నియోజకవర్గంలో ఎక్కువగా ఉండడం వల్ల, వారు దీనిమీద ప్రత్యేకంగా దృష్టిపెట్టి, దీనిని సిమెంటు లైనింగ్ చేస్తే, నాణ్యత లోపం ఉంటుందని, అవి ఎన్ని సంవత్సరాలు అయితే పని చేస్తాయో, అన్ని సంవత్సరాలు ఉండడం లేదు కనుక, పిల్లకాలువలను గైడ్ వాల్స్‌గా మార్చి చేయడం ద్వారా వాటి కాస్ట్ 10, 20 శాతమే పెరుగుతుంది కానీ, 30 40 యేళ్ల పాటు పకడ్బందీగా ఉండే కార్యక్రమం ఉంటుంది కాబట్టి, ఈ అంశాన్ని వారు మా దృష్టికి తీసుకువచ్చినప్పుడు దానిని కూడా మేము అలా చేశాము. ఆ రకంగా పనులు జరుగుతున్నాయి. ఈ సంవత్సరం గౌరవ సభ్యులు శ్రీ ఉల్లోళ్ళ గంగాధర గౌడ్ చెప్పినట్లుగా వర్షాలు తక్కువ పడి, మొదటి పంటకు నీరు ఇచ్చి, రెండవ పంటకు నీరు ఇచ్చే అవకాశాలు దాదాపుగా నిజాంసాగర్ ప్రాజెక్టులో లేవనే చెప్పవచ్చు. ఈ సంవత్సరం మనకు వర్కింగ్ పిరియడ్ ఎక్కువగా దొరికితే, యుద్ధ ప్రాతిపదికన పనులు ఎక్కువగా జరిపించి, పూర్తిస్థాయిలో మొదటి, రెండు దశలలో శాంక్షన్ అయిన పనులు సైమల్‌టేనియస్‌గా నడిపించి, పూర్తిస్థాయిలో ఈ సీజన్‌లో పనులు చేయడానికి ప్రయత్నిస్తాము. రెండవ దశలో పనులను కూడా పూర్తిచేయాలని గౌరవ సభ్యులు కోరగా, గతంలోనే వ్యవసాయ శాఖా మంత్రులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిగారు కూడా నా దృష్టికి తీసుకురావడం జరిగింది. గైడ్ వాల్స్ పెట్టడం వలన కొంత షార్ట్ ఫాల్ ఉంటుంది కాబట్టి, వాటిని చూసి, మిగిలిన డబ్బులు ఎంత అవుతాయో, ఆ డబ్బుని కూడా మంజూరు చేసి, పూర్తిస్థాయిలో ఆధునీకరించడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర గౌడ్ : అధ్యక్షా, ఇందులో చాలా మంది కాంట్రాక్టర్లు హైదరాబాదు నుంచి, ఇతర జిల్లాల నుంచి వచ్చి, 2008లో టెండర్లు పిలిస్తే, 2010, 2011 సంవత్సరం వరకూ అగ్రిమెంట్లు కాలేదు. కాబట్టి, ఇప్పటికైనా కనీసం కొంతమంది 2010 నుంచి పనులు ఆపేశారు. 2013లో కొన్ని అగ్రిమెంట్లు అయిన సందర్భంలో అవి కూడా ఆగిపోయాయి. ఇందులో కొన్ని ప్యాకేజీలు పూర్తయ్యాయి. ప్రాణహిత, చేవెళ్ళ ప్రాజెక్టులలో ఏవైతే ఉన్నాయో, 2010-11, 12, 13 లలో ఉన్న మూడు ప్యాకేజీలు, 20, 21, 22 ఈ ప్యాకేజీలను కూడా ఆపేసి, ప్రాణహిత, చేవెళ్ళ ప్రాజెక్టులను చేపడతామని అన్నారు. మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమిటంటే, ఈ ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్న సందర్భంలో ఈ నిజాం సాగర్ ప్రాజెక్టు పూర్తిగా మట్టితో కూడుకున్న పరిస్థితిలో, చాలా తక్కువ టిఎంసిలకే పరిమితమైన సందర్భంలో దానిమీద సింగూరు ప్రాజెక్టును గతంలో నిర్మించారు. అధిక వర్షాలు రావడం వలన కొన్ని టిఎంసీల వరకే నీటిని నిల్వచేసుకునే అవకాశం ఉంది కాబట్టి, ఈ ప్రాజెక్టులకు కూడా త్వరితగతిన మట్టిని తీసే కార్యక్రమం చేపట్టడం వలన నిజామాబాద్ జిల్లా సస్యశ్యామలం అవడానికి ఆస్కారం ఉంది. ఎందుకంటే, ఆ జిల్లాలో రైతులు పూర్తిగా పంపుసెట్లమీద ఆధారపడి, పంటలు పండిస్తున్న సందర్భంలో నిజాం సాగర్‌లో మట్టి తీయడం ద్వారా రైతాంగానికి మేలుచేసిన వారవుతారని తెలియజేస్తున్నాను. అలాగే

లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి పవర్ కట్ సమస్య ఉంది కాబట్టి, వాటికి కూడా సోలార్ పద్ధతిలో చేయడం వలన కొంత ప్రయోజనం చేకూరుతుందని తమ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అంతేగాకుండా, ఆ ప్రాంతంలో ఉండే గ్రావెల్‌లో చాలా అవకతవకలు జరిగి ఈ రోజున ఆ గ్రావెల్స్ కనిపించకుండా పోయాయి. కాబట్టి, ఇప్పటికైనా క్రొత్త ప్రభుత్వం రావడం వలన నాణ్యమైన పనులు జరిగేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే సిమెంటు లైనింగ్‌కు సంబంధించి ఇప్పుడు తక్కువ టిఎంసి నీరు ఉంది కాబట్టి, రబీలో నీరు ఇచ్చే పరిస్థితి లేదు కనుక మే నెల వరకూ ఈ కాలువలను ఆధునీకరణ చేసుకోవడానికి అవకాశం ఉంది కాబట్టి, మా జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాలకు నీరు వచ్చే అవకాశం ఉందని, ఆ దిశగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, నిజాంసాగర్ ప్రాజెక్టు నిజాములు కట్టిన అగ్రగామి ప్రాజెక్టు. ఇది ఆ జిల్లాకే గర్వంగా ఉంటుంది. సుమారు 2,50,000 ఆయకట్టు ఉండేది. గతంలో ఈ ప్రాజెక్టుకు అనుబంధంగా సింగీతం, కళ్యాణి, ఆలీసాగర్ మొదలైన ప్రాజెక్టులను తీసుకురావడం వల్ల ఖచ్చితంగా అంత ఆయకట్టుకు పూర్తిగా నీరు పారించుకోవడానికి అవకాశం ఉంది. వాస్తవానికి 27 టిఎంసీల నిజాం సాగర్ ప్రాజెక్టు ప్రస్తుతం 16 టిఎంసిలకే రావడమే కాకుండా, లిఫ్టును కూడా తీసుకురావడం జరిగింది. కాబట్టి, ఈ కెనాల్స్‌ను పూడికలు తీయడం వలన ఆర్మూర్ ఆయకట్టు చివరి ప్రాంతం వరకూ నీటిని పారించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఎందుకంటే, ఇప్పటివరకూ సుమారు రూ.500కోట్లు ఈ ప్రాజెక్టులకు పెట్టడం జరిగింది. మంత్రిగారు చెప్పినదానితో నేను పూర్తిగా ఏకీభవిస్తూ, ప్రస్తుతం ఆ ప్రాంతంలో వర్షాలు పడుతున్నాయి. ప్రస్తుతం పని సమయం దొరకకపోవడం వలనవారు పనులు త్వరగా పూర్తిచేయలేకపోతున్నారు. వాస్తవానికి ఎవరైతే కాంట్రాక్టు తీసుకున్నారో, వారు కాకుండా, గతంలో చేసిన కాంట్రాక్టర్లకు మౌళిక సదుపాయాలు ఉంటాయి కాబట్టి, పనులు చేయవచ్చు. కానీ, చాలామంది సబ్ కాంట్రాక్టు ఇవ్వడం వలన వారు standards maintain చేయక, వారికి మౌళిక సదుపాయాలు లేవు. ఎందుకంటే, ఇరిగేషన్ డిపార్టుమెంటులో మౌళిక సదుపాయాలు ఉన్న కాంట్రాక్టర్లే తక్కువ సమయంలో వారికి ఉన్న మౌళిక సదుపాయాలను ఉపయోగించుకుంటూ, క్వాలిటీతో పనులు పూర్తిచేస్తారు. ఆ క్వాలిటీల ఆధారంగానే మనం టెండర్లను పిలుస్తాము. కానీ, వారు సబ్‌కాంట్రాక్టర్లకు టెండర్లను ఇవ్వడం వలన క్వాలిటీగా చేసే శక్తివారికి లేదు, అలాగే ఎక్విప్‌మెంట్లు కూడా లేకపోవడం వల్ల, సమయం వృధా అవడమే కాకుండా, డబ్బులు ఎక్కువ అవుతున్నాయి. మేము డిడిఆర్‌సి మరియు జిల్లా పరిషత్తులు, ఇక్కడి సమావేశాల్లో ఈ అంశాలను చెపుతున్నాము. గౌరవ సభ్యులు శ్రీ ఉల్లోళ్ళ గంగాధర గౌడ్ అడిగింది కూడా వాస్తవమే. ఎందుకంటే, అక్కడ క్వాలిటీ పనులు జరగలేదు. ఇప్పటివరకూ ఏ ప్రభుత్వం వీటి గురించి ఒప్పుకోకపోవచ్చు. ఎందుకంటే, క్రింద ఉన్న అధికారులు వాస్తవానికి ఇందులో అవినీతి జరిగిందనే నివేదికలు ఇవ్వకపోవచ్చు. ఎందుకు క్వాలిటీ పనులు జరగలేదంటే, తక్కువ సమయంలో పనులు చేయాలి కాబట్టి, హడావిడిగా చేయాలంటే, అందుకు సంబంధించిన ఎక్విప్‌మెంట్లు వీరిదగ్గర లేవు కాబట్టి, ఆ క్వాలిటీ పనులు జరగడం లేదు. మిగిలిన ప్యాకేజీలు ఏవైతే పూర్తి కాలేదో, వాటికి సంబంధించి కూడా ప్రస్తుతం మనకు వర్షాలు లేక, రెండవ పంటకు నీరు ఇవ్వలేకపోతున్నాం కాబట్టి, కనీసం ఈ నాలుగైదు నెలలలోనన్నా ఇరిగేషన్ మంత్రి శ్రద్ధ వహించి, ఖచ్చితంగా ఆ పనులను వేగంగా పూర్తి చేయించి, పెండింగులో ఉన్న ప్యాకేజీ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తారని నేను ఆశిస్తున్నాను. అవే కాకుండా, పిల్ల కాలువలకు కూడా మరమ్మత్తులు చేసి, ఆయకట్టుకు నీరు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

**12.20 మ.** శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, వాస్తవంగా కూడా తెలంగాణలో ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో, నిజాం హయాంలో ఈ నిజాంసాగర్ ప్రాజెక్టు కట్టడం జరిగింది. నాకు బాగా గుర్తుంది, మా ఊరిలో బాల్కొండ నియోజకవర్గం, బేల్పూర్ అనే ఊరిలో వస్తుంది, కాలువ ఎంత పెద్దగా పారేదంటే మేము అందులో స్నానంచేసేవాళ్లం అటువంటిది 20 సంవత్సరాలనుంచి, మూడు లక్షల ఎకరాల ఆయకట్టు 60,70 వేలకి పడిపోయింది. ఆ తరువాత మేము ప్రభుత్వంలో ఉన్న కాలంలో ఆ నాటి ముఖ్యమంత్రిగారిని అభ్యర్థించి రాజారాం ఎత్తిపోతల పథకం, ఆలీసాగర్ ఎత్తిపోతల పథకం మంజూరు చేయించుకోవడం జరిగింది. దాని ద్వారా 9599 వేలఎకరాలకు నీటిసౌకర్యం లభించింది. ఆ తరువాత లిఫ్ట్‌ఇరిగేషన్ చేపట్టడం జరిగింది. కానీ ఫలితాలు అనుకున్నవిధంగా రాలేదు. కానీ, వీటిని ఆధునీకరణ చేసినట్లయితే, ప్రాణహిత చేవెళ్లగాని, ఆయకట్టు పెరిగే అవకాశం వుంది. అన్నీ అనుకుంటాం, మాట్లాడుకుంటాం, అసెంబ్లీలో, కౌన్సిల్‌లో చర్చిస్తాం గాని అనుకున్న రీతిలో ఫలితాలు రావడంలేదు. ఈసారి కొంచెం ఇబ్బందికరంగా వుంది. కనుక వాటిని పూర్తిచేసుకుంటే బాగుంటుంది. నిజామాబాద్‌కు ఒకప్పుడు "తెలంగాణ రైస్ బౌల్" అని పేరుండేది కాని ఈనాడు ఎక్కడికోవెళ్లిపోయింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఈజిల్లాలోఉంది గాని

నీళ్లు ఇతర జిల్లాలకుపోతోంది, ఎందుకు పోతున్నాయని అడగడంలేదు. కానీ, ఈ ప్రాంతంలో ఇరిగేషన్ సౌకర్యాలు ఏర్పాటుచేయడానికి గట్టిచర్యలు తీసుకోవలసిన అవసరంఉన్నది. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో మునుపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం అంటే ఎత్తిపోతల పథకం ద్వారానే చేపట్టే అవకాశం వుంది. అన్నిక్లియరెన్సులు వచ్చాయి, అది చివరిదశలో వుంది, చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకం దుబ్బాకలో 300 ఎస్.సి.ల పథకానికి ప్రాసెస్ జరిగిపోయింది. దయచేసి వాటిని టేకప్ చేసి, పూర్తిచేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. రాజేశ్వరరావు: (నామినేటెడ్) వ్యవసాయము మరియు ఇరిగేషన్ శాఖల మంత్రులకు దగ్గర సంబందము కాబట్టి శ్రీ పోచారం శ్రీనివాస్‌గారెడ్డిగారు ఎప్పుడూ నిజాంసాగర్ గురించే మాట్లాడతారు. ఎందుకంటే ఇన్ని సంవత్సరాలు అవకాశం దొరకలేదు కాబట్టీ చెరువులో నీళ్లులేవు కాబట్టి ఈ సంవత్సరము పనిచేసే అవకాశంవుంది దీనికి బడ్జెట్ ఎక్కువగా కేటాయించి, కెనాల్‌లో నీళ్ల పారేటట్లు చూడాలి. సమయం వుంది కాబట్టి పని ఎక్కువగా చేసుకునే అవకాశం వుందికాబట్టి మంత్రిగారికి ఒకటే విజ్ఞప్తి. దీనిని త్వరగా పూర్తిచేయించాలి. ప్యాకేజి నెం. 1 లో పని ఎక్కువగా జరగడంలేదు వాటిని కుడా సమీకించి మంత్రిగారు త్వరగా పూర్తిఅయ్యేలా చూడాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవసభ్యుడు శ్రీ రాజేశ్వర్‌గారు చెప్పినట్లు పాకేజ్ నెం 1 లో హార్విన్స్ కన్‌స్ట్రక్షన్ కంపెనీవారు కొంత పనులు చేయని మాట వాస్తవమే. రూ. 49 లక్షలకి రికవరి ప్రతిపాదించడం జరిగింది. ఆ తరువాత వెంటనే వారు సంప్రదించడం జరిగింది. పనులు పూర్తిచేయడానికి తగు యంత్రసామాగ్రి,వగైరా సిద్దంగా ఉంచారు. వెంటనే పనులు ప్రారంభమవుతాయి. ఈ సంవత్సరం వర్షాలు లేవుకాబట్టి, పూర్తిస్థాయిలో బడ్జెటుపెట్టాలని వ్యవసాయశాఖమంత్రి శ్రీ పోచారంశ్రీనివాస్‌రెడ్డిగారు కోరారు. ఇంకా ఎంతడబ్బు కావాలో చూసుకుని, ఈ సంవత్సరం పూర్తిస్థాయి బడ్జెటును ప్రతిపాదించడం జరిగిందని తెలియచేస్తున్నాను. అదేవిధంగా, అధ్యక్షా గుప్తా అలీసాగర్ ప్రాజెక్టులకి సోలార్ విద్యుత్తు ఏమైనా వినియోగిస్తారా అని గౌరవసభ్యుడు గంగాధర్‌గౌడ్‌గారు అడిగారు. దానిగురించి సోలార్‌ద్వారా అంత పవర్ దొరకడం ఇప్పటికిప్పుడు కష్టము వాస్తవానికి అలీసాగర్‌కు 25 మెగావాట్లు, గుప్తాకు 18 మెగావాట్లు అవసరం వుంది. ఇప్పుడైతే గ్రిడ్‌ద్వారా ఆ అవసరాన్ని మీట్ అవుతున్నాం. ఇంతపెద్ద ఎత్తున ఇన్ని మెగావాట్లు సోలార్ విద్యుత్తును రాత్రింబవళ్లు అందించడం కొంత ఇబ్బంది అవుతుంది దీనికి విద్యుత్తులో ఎటువంటి ఇబ్బందికూడా లేదు. ఈ మధ్యకాలంలో ఒక్కరోజు బిల్లులు కట్టలేదని విద్యుత్తు కట్టయితే, నా దృష్టికి రాగానే బిల్లులు పేమెంటు చేయించి, కనెక్షన్ ఇప్పించి, నడిపించిన విషయంకూడా బహుశా గౌరవ సభ్యులందరికి తెలిసిన విషయమే అదేవిధంగా నాణ్యత విషయంలో గౌరవసభ్యుడు శ్రీ నర్సారెడ్డిగారు పెద్దలు శ్రీ డి. శ్రీనివాస్‌గారు చెప్పినట్లు కొంత ఇబ్బంది ముందుదశలో జరిగిన మాట వాస్తవమే. ఈ మధ్యలో అధికారులకి అసలు బిల్లు ఇచ్చేటప్పుడు, ఫైనల్ బిల్లు అప్పుడు కాకుండా, క్వాలిటి కంట్రోల్ సర్టిఫికెట్టు ఉంటేనే చెల్లింపులు చేయండి అని మేము అధికారులకు ఆదేశాలు జారి చేయడం జరిగింది. బిల్ టు బిల్ కూడా క్వాలిటి కంట్రోల్ సర్టిఫికెటు ఉంటేనే చేయండి, ఇదివరకైతే ఫైనల్ బిల్ సమయంలో చూసుకునేవారు. ఆ విషయంలో కూడాకొన్ని మార్పులు చేయడం జరిగింది పనులు కూడా ఈసారి వీలైనంత వేగంగా జరిపిస్తాము అదృష్టమో దురదృష్టమో ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నాయి కుక, పూర్తిస్థాయిలో సద్వినియోగ పరచుకుని, మొదటి దశ మరియు రెండవ దశ క్రింద శాంక్షన్ అయిన మొత్తం పనులని ప్రత్యేక దృష్టిపెట్టి, త్వరగా పూర్తిచేయడం జరుగుతుంది.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా ప్రాణహిత చెవెళ్ల 20వ ప్యాకేజ్‌లో ఒక 250 కోట్ల రూపాయలు ఖర్చుచేసినట్లయితే పూర్తి అవుతుంది అది పూర్తిఅయ్యేలా చూడమని మంత్రిగారికి నా విన్నపం

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మునుపల్లి దుబ్బాక ఎత్తిపోతల పథకం చాలా చివరి దశకి వచ్చేసాయి వాటిని మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ కె.హరీష్‌రావు : అధ్యక్షా, అందుకు సంబంధించి ప్రస్తుతం నా దగ్గర సమాచారం లేదు. ఈరోజు సాయంత్రం సమీక్షించి తెలియచేస్తాను.

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం 173 సభ్యుడికోరిక మేరకు వాయిదావేయడం జరిగింది.

ప్రశ్న నెం 164 (55)

డా. కె. నాగేశ్వర్, ఎం.ఎల్. సి.

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెల్తియజేస్తారా;

అ) సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లోని కేంద్ర వాటాను తిరిగి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా :

ఆ) అయితే ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి ?

గౌరవముఖ్యమంత్రిగారి తరపున ఇరిగేషన్ శాఖామంత్రి
(శ్రీ టి. హరీష్‌రావు)

అ) అవునండి.

ఆ) 2282014 తేదీగల లేఖ ద్వారా ప్రతిపాదనను పరిశీలించవలసిందిగా కేంద్రప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖకు వ్రాయడమయింది. కేంద్ర ప్రభుత్వం నుండి సమాధానం రావలసి ఉంది.

డా.కె.నాగేశ్వర్: రాష్ట్రప్రభుత్వం ఈ ప్రతిపాదన చేసిన తరువాత, సుప్రీంకోర్టు బొగ్గుగనుల కేటాయింపులపైన ఒక తీర్పు చెప్పింది. ఆ తీర్పులో స్టేట్ లెవల్ అండర్‌టేకింగ్స్ బొగ్గుగనులు చేపట్టకూడదు. చిన్న లెవెల్లో చేయవచ్చు కానీ, పెద్ద ఎత్తున కమర్షియల్ మైనింగ్ చేపట్టకూడదు అని సుప్రీంకోర్టు తీర్పుచెప్పినట్లు నేను ఎకనామిక్ టైమ్స్‌లో చదివాను. జడ్జిమెంటు పూర్తికాపి ప్రభుత్వం ప్రరిశీలించిందా, మరి ఇలాంటివి ఉంటే సింగరేణి టేక్ఓవర్ తరువాతనే అధ్యక్షా ఉన్న స్టేక్ఓవరే ప్రమాదంలో పడుతుంది ప్రభుత్వం పరిశీలించాల్సిందిగా కోరుతున్నాను.

جناب سید امین الحسن جعفری (Sri Syed Aminul Hasan Jafri): صاحب! مکہ مسجد میں پہلا جو حیدرآباد میں بم بلاسٹ ہوا تھا، اور وہ ہو کر ساڑھے سات سال ہو چکے ہیں، اور اس واقعہ کے سلسلہ میں جو لوگ، ان میں پولیس فائرنگ میں پانچ لوگ مرے تھے۔ پہلے آپ نے CBI سے انکوائری کرائی، اس کے بعد NIA کو سونپی گئی تھی، اس کا status کیا ہے اور اس کیس میں ultimately کتنے لوگوں کو جو ملوث ہیں، ان کے خلاف کیا کاروائی ہو رہی ہے؟ اور اگر عدالت میں وہ کیس ہے تو وہ کس stage میں ہے؟ دوسری چیز یہ ہے کہ جو پولیس فائرنگ ہوئی تھی، اس پولیس فائرنگ میں ایک پولیس کمیشن بٹھایا گیا تھا، وائی بھاسکر راؤ کمیشن۔ وائی بھاسکر راؤ کو تین مہینے میں رپورٹ دینا تھا، ان کو extension دیا گیا، ان کی رپورٹ آ کر بھی کئی برس ہو گئے، وہ جو کمیشن کی رپورٹ آئی، اس کو آ کر almost پانچ برس ہو گئے۔ پچھلی کانگریس حکومت اس رپورٹ کو باہر نہیں لانا چاہ رہی تھی، اور آج تک وہ رپورٹ باہر نہیں آئی۔ پچھلی حکومت نے Cabinet میں اس رپورٹ پر کچھ discuss کی تھی۔ اس کے بعد جو بھی Judicial Enquiry Commission رہتی ہے، اس کو public کرتے ہیں اور پھر دوسری چیز یہ ہے کہ اس کو ایوان میں table کرتے ہیں۔ تو میری گزارش یہ ہے کہ آپ بھاسکر راؤ کمیشن انکوائری رپورٹ کو ATR کے ساتھ اس ایوان میں اس کو table کریں، اور دوسری چیز یہ ہے کہ مکہ مسجد کے بم بلاسٹ کے کیس کا کیا status ہے؟ شکریہ۔

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవనీయులు నాగేశ్వర్‌గారు చెప్పినట్లు సుప్రీంకోర్టు కొట్టివేసిన తరువాత ఆ సమస్య వచ్చిన మాట వాస్తవం. కానీ, ఇటీవలే కేంద్రప్రభుత్వం ఒక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. దానిప్రకారం రాష్ట్రప్రభుత్వాలు యదావిధిగా కొనసాగించడానికి మనకు వెసులుబాటు కలిగింది కాబట్టి దానివలన ఎలాంటి ఇబ్బంది మనకు కలగదని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అదేవిధంగా, గౌరవ ఎం.ఐ.ఎం. సభ్యుడు అడిగినట్లుగా ఈ కోల్ లింకేజ్ అనేటటువంటిది

Coal linkage اپنے ہاتھ میں نہیں رہتا ہے، جو کچھ بھی linkage ہے مرکزی حکومت کو ہی دینا پڑے گا، لیکن ابھی تک جو اپنی ریاست کا allotment ہے اس سے تھوڑا زیادہ ہی پیدا کر رہے ہیں۔ جو بھی اپنے thermal generating stations ہیں، جو کچھ بھی اپنی industries ہیں، ان کو پوری طریقے سے اپنی طور پر حل کر ابھی طریقے سے پیدا ہو رہا ہے اس کے لئے آئندہ بھی کوشش کریں گے۔

డా. కె. నాగేశ్వర్: అధ్యక్షా, మంత్రిగారికి నా అప్పీల్ ఏమిటంటే, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం టేక్‌ఓవర్ చేయాలనుకుటుంది గనుక, సింగరేణిలో 1990-91 లో 1,60,000 మంది ఉండేవారు. వారికి వేతన ఒప్పందం అమలుకావడంలేదు. యాజమాన్యం సంతకం చేసింది ఆల్‌ఇండియా బోనస్‌యాక్ట్ అమలుకావడంలేదు. సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగులపైన ఒక సమీక్ష పెట్టండి. దానికి మేముకూడా వస్తాం, మా దగ్గర ఉన్న సమాచారం ఇస్తాం. వారంతా తెలంగాణ ఉద్యమంలో వీరోచితంగా పోరాడారు అధ్యక్షా వారికి న్యాయంచేయమని కోరుతున్నాను.

శ్రీ టి. భానుప్రసాద్ రావు: అధ్యక్షా మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే కేంద్ర ప్రభుత్వం బొగ్గుకేటాయింపులు క్యాన్సిల్ చేసిన టెండర్స్ ఏవైతే ఉన్నాయో, వాటిని మళ్లీ రీటెండర్సుకి పిలిచినప్పుడు రాష్ట్రప్రభుత్వం పార్టిసిపేట్ చేయబోతుందా అని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ టి హరీష్‌రావు: తప్పకుండా. కేంద్రప్రభుత్వం వేసే ఆక్షన్‌లో ఈ రాష్ట్రప్రభుత్వం పాల్గొంటుంది ఆ దిశగా ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఎందుకంటే సింగరేణికి ఉన్న టెక్నాలజి, కోల్‌ఇండియాకంటే ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇంకా వీలైనన్ని ఎక్కువ కోల్ బ్లాక్స్ తీసుకోవాలనే ఆలోచనలో ఉంది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకి అలాట్‌మెంటులో ఇచ్చే పరిస్థితి ఉంది కనుక, అలాట్‌మెంటుద్వారా చేసే ప్రయత్నం చేద్దాం. ఎందుకంటే, సింగరేణి 1200MW విద్యుదుత్పత్తి కేంద్రం ఆదిలాబాద్ మంచిర్యాలలో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి మరో 600MW కూడా అదనంగా రావడానికి ప్రభుత్వం కృషిచేస్తోంది. అధ్యక్షా, మన రాష్ట్ర విద్యుత్ అవసరాల దృష్ట్యా ఈ 600MW అదనపు విద్యుత్ ఉత్పాదన సింగరేణి పరిశీలనలో ఉంది దానికోసంకూడా మనకు బొగ్గు అవసరం ఉంది. ఈ ప్రొక్యూర్‌మెంటులో పాల్గొనాలని సింగరేణి భావిస్తోందని ఈసందర్భంలో నేను తెలియచేస్తున్నాను. గౌరవనీయులు

డా. నాగేశ్వర్‌గారు చెప్పినట్లు సింగరేణిలో మినిమం వేజెస్ రావడంలేదు, తెలంగాణ ఉద్యమంలో బ్రహ్మాండంగా పనిచేసారు. మేము గతంలో గౌరవ ప్రధానమంత్రిగారిని కలవడానికి వెళ్లినప్పుడు కూడా రెండు అంశాలు వారు చెప్పగా విన్నాను. ఒకటి, సమ్మెకాలంలో ఆర్టీసి స్థంభించిపోయింది. రెండవది, సింగరేణిలో బొగ్గు బందు కావడం వల్ల NTPC లో విద్యుత్తు నిలిచిపోయింది. దానివల్ల పక్కరాష్ట్రాలకి కూడా విద్యుత్తు నిలిచిపోయింది. ఆ వత్తిడి గౌరవ ప్రధానమంత్రిగారి నోటి నుంచి కూడా వినడం జరిగింది. ఇది మనమందరం ప్రశంసించదగిన విషయం. ఆ విధంగా వారి కనీస వేతనాల గురించి ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తోంది. ప్రస్తుతం బ్యాంకుల ద్వారానే కాంట్రాక్టు ఉద్యోగులకి జీతాలుచెల్లిస్తున్నారు. అయితే, అందులో చాలా అంశాలు ఉన్నాయి. ఇప్పటికిప్పుడు ఈ వేదికమీద అవి పరిష్కారం కాకపోయినా, సింగరేణి అధికారులు, మన ఎం.ఎల్.సి.లతో చర్చలు జరిపి సానుకూలంగా పరిష్కరిస్తుంది.

శ్రీ పూల రవీందర్: అధ్యక్షా, ఇది అనుబంధ ప్రశ్న కాకపోయినా, మీ ద్వారా మనవిచేసుకుంటున్నాను. 2001వ సంవత్సరంలో సింగరేణి కాలరీస్‌లో, ఆ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారు వారు సమ్మెచేశారు. వారి 22 రోజుల సమ్మెకాలం గురించి గతంలో ప్రభుత్వాలకి కూడా విన్నవించడం జరిగింది. కానీ, కాలేదని మీ ద్వారా గౌరవమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రావు : (నామినేటెడ్) అధ్యక్షా, సింగరేణిలో 60,000 మంది పర్మనెంటు ఉద్యోగులు పనిచేస్తున్నారు. సుమారు 20 వేల మంది కాంట్రాక్ట్ వర్కర్స్ పనిచేస్తుఉన్నారు. ఈ ఇరవైవేల మంది కాంట్రాక్ట్ వర్కర్స్ కుడా పర్మనెంటు పెరినీయల్ పోస్టులలో పనిచేస్తున్నారు అటువంటి వారందరినీ పర్మినెంటుచేయాలని అగ్రిమెంట్సు ఉన్నాయి. అయినా కూడా వారిని పర్మినెంటు చేయకపోవడంతోపాటు అయిదు జాతీయ కార్మిక సంఘాలు నేషనల్ వేజ్ బోర్డుతో చేసుకున్న ఒప్పందాలు అమలుకావడంలేదు. అమలుచేయవలసిన భాధ్యత సింగరేణి యాజమాన్యం మీద ఉంది. కానీ, వారు విఫలమయ్యారు. ఈ సంస్థలో రాష్ట్రప్రభుత్వ వాటా 51శాతం, కేంద్రప్రభుత్వ వాటా 49 శాతం ఉంది కాబట్టి, రాష్ట్రప్రభుత్వం వారిని పిలిచి మాట్లాడి, కాంట్రాక్ట్ ఉద్యోగులకు అగ్రిమెంటు ప్రకారం వేజెస్ ఇప్పించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సింగరేణి యాజమాన్యం వారు ఎప్పుడు ఏదో ఒక వంక చెబుతుంటారు. అగ్రిమెంట్సుని అమలుచేయడం లేదు. సింగరేణి యాజమాన్యంవారితో మాట్లాడేటప్పుడు కోల్‌బెల్ట్‌వారిని, ప్రజాప్రతినిదులని పిలిచి మాట్లాడితే బాగుంటుంది. ఆరకంగా చేయాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

12.40 ని. శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, సింగరేణి కాలరీస్ హెడ్ క్వార్టర్ ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం. కొత్తగా రాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో ఈ సింగరేణి కాలరీస్ విషయంపై ప్రజాప్రతినిధులను పిలిచి రెవ్యూ చేస్తామని మంత్రిగారు చెప్పిన దాన్ని ఆహ్వానిస్తున్నాం. నర్సింగరావుగారు ఎం.డి. గా ఉన్నపుడు ఈ సంస్థ బాగా పని చేసింది. వారు తర్వాత కోల్ ఇండియాకి వెళ్లారు. వారికి అనుభవం ఉంది. వారు ప్రస్తుతం సియంఓ లో ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్నారు. మనం స్పెషల్‌గా కోల్ ప్రొడ్యూస్ చేస్తున్నా అది జాతీయ సంపద. కోర్టు డైరెక్షన్‌ని పరిగణనలోకి తీసుకుని కొత్త రాష్ట్రానికి అడ్వాంటేజియస్‌గా, విద్యుత్ సమస్యని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం కూడా సముచితమైన ప్రాధాన్యతని ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇది ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ జాతీయ సంపదే.

అధ్యక్షా, అక్కడ ఎంప్లాయిస్ సమస్య ఉంది. అనేక స్కాములు వెలుగులోకి వచ్చాయి. సత్తుపల్లి కోల్ స్కాము విషయంలో అధికారులు ఏమి చేశారో తెలియదు. ఒక డి గ్రేడ్‌ని యఫ్ గ్రేడ్‌గా చూపించారు. అక్కడ ప్రమోషన్స్‌లో వివక్షత జరిగిందని అన్నారు. ఒక డేట్ ఫిక్స్ చేసి, సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులు, యూనియన్ లీడర్స్‌తో డీటెల్డ్‌గా మీటింగు పెడితే బాగుంటుందని, అది చాలా హెల్ప్‌ఫుల్‌గా ఉంటుందని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, ఇక్కడ వాస్తవంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు కేవలం సివిల్ వర్క్స్ మరియు ఓవర్ బర్డెన్ రిమూవల్ వర్క్స్‌లో పని చేస్తున్నారు. ఓవర్ బర్డెన్ రిమూవల్ పనులను కాంట్రాక్ట్‌కి తీసుకున్న కాంట్రాక్టర్ దగ్గర పని చేస్తున్న ఉద్యోగులు వీళ్లు. వారికి ఖచ్చితంగా కనీస వేతనాలు ఇచ్చేలా కాంట్రాక్టర్‌కి చెప్పి, దాన్ని ensure చేసి ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు చెప్పినట్లుగా చాలా ఇష్యూస్ ఉన్నాయి. మేనేజ్‌మెంటుతో ఖచ్చితంగా మీటింగ్ ఏర్పాటు చేయించాలని సభ్యులు వెంకట్రావ్‌గారు అడిగారు. త్వరలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయించి, అందులో భాగస్వామ్య పక్షాలను ఇన్వాల్ చేస్తే బాగుంటుందనే సూచన చేశారు. ఆవిధంగానే సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం . గతంలో ఎప్పుడూ లేని విధంగా ముఖ్యమంత్రిగారు యూనియన్ నాయకులను పిలిచి ఒక సమావేశం ఏర్పాటు చేశారు. ఆ నిర్ణయాలను వేగంగా అమలు చేయడానికి మరొక సమావేశం ఏర్పాటు చేయమన్నారు. తప్పకుండా ఆ సమావేశాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలియజేస్తున్నాను.

డాక్టర్ కె. నాగేశ్వర్: అధ్యక్షా, అధికారులు మంత్రిగారిని మిస్ లీడ్ చేస్తున్నారు. మంత్రిగారి కమిట్‌మెంటుని మేము అప్రిషియేట్

చేస్తున్నాం . వీళ్లు కాంట్రాక్ట్ కాదు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులని అంటున్నారు. నాకన్నా పెద్దలు వెంకట్రావ్ గారికి ఎక్కువ విషయాలు తెలుసు. Joint by-partite committee on coal industry, అన్ని ట్రేడ్ యూనియన్స్ కుదుర్చుకున్న ఒప్పందంలో కాంట్రాక్ట్ కార్మికులకు కూడా వేతన సవరణ అమలు కావాలని ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆల్ ఇండియా బోనస్ యాక్టుని అమెండ్ చేస్తూ అందులో కూడా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా అమలు చేయాలని చెప్పింది. అధికారులు లేనపుడు మమ్మల్ని పిలవండి, మేము చెబుతాం . తర్వాత అధికారులను పిలవండి. లేకపోతే మిమ్ములను వాళ్లు మిస్‌లీడ్ చేసే అవకాశం ఉంది. ఈ రూలు, ఆ చట్టం, అక్కడ ఉంది, ఇక్కడ ఉందని చెప్పే ప్రమాదం ఉంది. అందరూ అధికారులు అలా ఉండకపోవచ్చు.

శ్రీ టి. హరీష్ రావు: గౌరవ సభ్యులు నాగేశ్వర్ గారు ఇచ్చిన సూచనని పరిగణన లోకి తీసుకుని ముందుగా వారితో చర్చిస్తాం .

ప్రశ్న నెం. 254....

సర్వశ్రీ కొంపల్లి యాదవరెడ్డి, శ్రీ కె.ఆర్. ఆమోస్, శ్రీ యస్. జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు .

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి(రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది విషయాన్ని తెలియజేస్తారా?

అ) రంగారెడ్డి జిల్లా, వికారాబాదు మండలం, గిర్గెట్‌పల్లి గ్రామ కొత్త చెరువు భూములను ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, తీసుకున్న చర్యలేమిటి?

గౌరవ ఉప ముఖ్యమంత్రి(రెవెన్యూ)(శ్రీ మహమ్మద్ మహ్మూద్ అలీ):

అ) అవునండీ.

ఆ) అక్రమాలను తొలగించడానికి చర్యలు ప్రారంభించడమైంది.

శ్రీ కె. యాదవరెడ్డి: అధ్యక్షా, భూముల విషయంలో ఈరోజు వచ్చిన క్వశ్చన్ చాలా చిన్నది. అధికారులు ఎటువంటి చులకన ఆన్సర్ ఇచ్చారంటే – అవునండీ అన్నారు. ఏమి యాక్షన్స్ ఇనీషియేట్ చేశారు, ఆ యాక్షన్స్ ఏ స్టేజిలో ఉన్నాయి, వీళ్లను ఎప్పుడు సస్పెండ్ చేశారు, దాని పరిణామం ఏమిటి అన్నది ప్రక్కన పెడదాం . ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో కొన్ని వేల ఎకరాల భూములకు సంబంధించి స్కాములు జరిగాయి. ఈ మధ్య నమస్తే తెలంగాణ అనే ప్రముఖ దిన పత్రిక సర్వే చేసి ఆ స్కాములను వెలుగులోకి తీసుకరావడం జరిగింది. ఇక్కడే లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్ గారున్నారు, 16వ తేదీ నుంచి మనకి సెషన్ ఉండదు కాబట్టి ఆరోజుల్లో ఒక దినం ప్రత్యేకంగా కేటాయించి రెవెన్యూ మంత్రి గారితో ఈ స్కాములపై చర్చించడానికి, డిబేట్ టేకప్ చేస్తే బాగుంటుందని, దాని మీద స్పందించాలని కోరుతున్నాను.

దీనిపై రెవెన్యూ అధికారులు యాక్షన్ తీసుకున్నారంటే కుదరదు. ఎందుకంటే చాలా మంది రెవెన్యూ అధికారులే దీనికి పార్టీగా ఉన్నారు. వాళ్ల ప్రమేయంతోటే ఈ స్కాములు జరిగాయి. వాళ్లతో ఎంక్వైరీ కుదరదు. ప్రభుత్వానికి నా సూచన ఏమంటే – ఒక హౌస్ కమిటీ వేయండి లేకపోతే అన్నింటి కంటే ముఖ్యమైన సిబిఐ ఎంక్వైరీ వేస్తారా వేయండి. వీటన్నింటి కంటే నా దృష్టిలో ఒక కమిషన్ వేస్తే తప్ప న్యాయం జరగదు. లక్షల కోట్ల విలువైన స్కాములు జరిగాయి. రెవెన్యూ మినిష్టర్ మరియు లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్‌లను రిక్వెస్ట్ చేస్తున్నాను, ఈ సూచనలను ఒప్పుకుంటారా? దయచేసి స్పందించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. ఆర్. ఆమోస్: (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ఇక్కడ చర్యలు తీసుకుంటామంటే సరిపోదు. రంగారెడ్డి జిల్లాలో జరిగినంత ల్యాండ్ గ్రాబింగ్ వేరే ఏ జిల్లాలో జరగ లేదు. వేల కోట్ల విలుమైన ల్యాండ్ గ్రాబింగ్ అయింది కాబట్టి దాని మీద తప్పకుండా కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ వేయండి. హౌస్ కమిటీ వేస్తే ఇది బయటకి రాదు. ఏదో మేము రెవెన్యూ స్టాఫ్ సస్పెండ్ చేశామంటే suspension is not a punishment. మళ్లీ ఆరు నెలల తర్వాత వాళ్లు వస్తారు. ఇంతకు ముందు ఎన్నో కేసులు జరిగాయి. రెవెన్యూ స్టాఫ్‌ని సస్పెండ్ చేసినంత మాత్రాన ఈ స్కాములు ఆగవు. కాబట్టి దీని విషయంలో సమగ్రమైన నిర్ణయం తీసుకుని, ఇందులో ప్రమేయం ఉన్న వారందరినీ బయటికి తీసి, అన్యాక్రాంతమైన మన భూమిని restore చేసుకోవడానికి ఒక కమిషన్ ఆఫ్ ఎంక్వైరీని వేస్తే బాగుంటుంది, ఆమేరకు చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఇది చాలా relevant question. ఇది కొత్త ప్రభుత్వం, తెలంగాణ మొట్టమొదటి ప్రభుత్వం . Statutory authority తో ఒక కమిషన్ ఏర్పాటు చేసి, అనేక అంశాలు దీని పరిధిలో పెడితే ప్రభుత్వానికి చాలా వెసులుబాటుగా ఉంటుంది. చెరువులు, కుంటల అంశం కూడా ఉంది. మా దగ్గర లకారం చెరువు 70శాతం వరకు ఆక్రమణకి గురైంది. రిక్రియేషన్ క్లబ్బుల పేరుతో కబ్జా పెట్టారు. జూబ్లీ హిల్స్ కోఆపరేటివ్ సొసైటీలో అనేక అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. ఫిల్మ్‌నగర్ సొసైటీలో కూడా అదే విధంగా ఉన్నాయి. అన్యాక్రాంతమైన వేల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల విషయాన్ని ఎంక్వైరీ చేయడానికి ఒక స్పెషల్ కమిషన్‌ని statutory authority తో వేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది, మీరు న్యాయం చేసిన వాళ్లవుతారనేది

మా ఉద్దేశ్యం . రంగారెడ్డి జిల్లాలోని గిర్గిటేపల్లి అంశమే గాకుండా ఇంతకు ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు మరికొన్ని అంశాలు కూడా చెప్పారు. ప్రభుత్వం చొరవ తీసుకుని Entire State లో ఇలాంటి అంశాలను తేల్చడానికి ఒక కమిషన్‌ని statutory authority తో వేయడానికి పూనుకోవాలి. అవసరమైతే చట్టం తేవాలి. జూబ్లీ హిల్స్ కోఆపరేటివ్ సొసైటీ, ఫిల్మ్ నగర్ సొసైటీ విషయాలను షార్ట్ డిస్కషన్ క్రింద చేపట్టాలని అడిగాం . ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే సర్టెన్ ఇండివిడ్యువల్స్ శిక్షార్హులు కాబట్టి ఈ విషయాలలో రెవెన్యూ శాఖ అన్ని రకాలుగా అప్రమత్తమై చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది కాబట్టి statutory authority ఉన్న కమిషన్‌ని ఎపాయింట్ చేయమని కోరుతున్నాను.

శ్రీ పట్నం నరేందర్ రెడ్డి: (స్థానిక సంస్థలు) అధ్యక్షా, హైదరాబాదు పరిసరాలలో ఉన్న ప్రభుత్వ భూములను, రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్, ఉప్పల్ తదితర మండలాలలోని విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారు. ముఖ్యంగా గత సమైక్యాంధ్ర మంత్రుల అండదండలతో అధికారులు కుమ్మక్కై వేల కోట్ల రూపాయల విలువ చేసే భూముల కుంభకోణం జరిగింది. దీనిపై విచారణ చేయడానికి సభా హక్కుల కమిటీ కానీ, స్పెషల్ ఎంక్వైరీ కమిషన్ గానీ వేయండి. పత్రికలలో చూశాం, అల్మాస్‌గూడ 138 సర్వే నెంబర్‌లో 30 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులు ప్లాట్లు చేసుకుని అమ్మారు. వీటన్నింటిపై విచారణ చేయడానికి స్పెషల్ ఎంక్వైరీ కమిషన్ లేదా సభా హక్కుల కమిటీనైనా వేయాలని కోరుతున్నారు.

శ్రీ టి. భానుప్రసాదరావు: అధ్యక్షా, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఇదే హౌస్‌లో నేను, ఆమోస్ గారు కలిసి అడిగిన ఒక ప్రశ్నకి అప్పటి రెవెన్యూ శాఖా మంత్రి గారు సమాధానం చెబుతూ– హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో దాదాపు 86వేల ఎకరాలకు సంబంధించిన రికార్డులు ప్రభుత్వం దగ్గర లేవనే విషయాన్ని, అన్యాక్రాంతమైన పరిస్థితులున్నాయని స్వయంగా అప్పటి రెవెన్యూ మినిస్టర్‌గారు ఆరోజు యాక్సెప్ట్ చేశారు. 86వేల ఎకరాల భూమి అంటే తెలంగాణ ప్రజల ఎంత ఆస్తి అన్యాక్రాంతమైందో గౌరవ మంత్రివర్యులు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఎంక్వైరీ కమిషన్ వేయడమా లేక హౌస్ కమిటీ వేయడమా, దీనిపై ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్: అధ్యక్షా, తిలా పాపం తలా పిడికెడు అన్న చందంగా రెండు ప్రాంతాలు కలవడమే దోచుకోవడానికి అన్నట్లు గత 58 సంవత్సరాలూ దోచుకోవడానికి మాత్రమే సరిపోయింది. ఆరోజు జరిగిన రెండు అక్రమాలకు రెండు ఉదాహరణలు చెబుతాను. సేరిలింగంపల్లి మండలంలో దాదాపు 55ఎకరాల భూమి డ్రైల్యాండ్, గ్రైన్ ల్యాండ్ ని ప్రైవేటు వ్యక్తుల పేర్ల మీద గతంలో ఉన్నా తహశీల్దార్లు , డెప్యూటీ కలెక్టర్లు చేసినట్లుగా అధికారికంగా ఉంది. భీమవరానికి చెందిన రాజులకి దీన్ని కట్టబెట్టారు. ఇవి రూ.200కోట్ల విలు వైన భూములు. ఈ భూములను కట్టబెట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కి చెందిన మంత్రిగారి బిడ్డ పెళ్లిని శంషాబాదు ఎయిర్‌పోర్టులో ఘనంగా చేశారు. ఇది on record ఉన్న విషయం. అధికారులు ఎవరైనా సరే, తెలంగాణాకి చెందిన వాళ్లయినా, ఖచ్చితంగా వాళ్ల మీద చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

ఇటువంటిదే మరొక ఉదాహరణ చెబుతాను. ప్రభుత్వ భూములను కాపాడాలనే ఆలోచనతో మాట్లాడుతున్నాను సార్. శేరిలింగంపల్లి మండలం, గచ్చిబౌలి గ్రామంలో సర్వే నెం. 15, 91, 121, 129, 130, 136 లలో కోర్టు ఆర్డర్ ద్వారా స్టేటస్ కో ఉన్నప్పటికీ అప్పటి డెప్యూటీ కలెక్టర్, తహశీల్దార్ ఈ భూమిని ప్రైవేటు వ్యక్తులకి ఆనాడు ధారాదత్తం చేయడం జరిగింది. దాదాపు 85వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైంది. నిజాంలు, అసఫ్‌జాహీలు ఇచ్చిన ల్యాండ్ బ్యాంకుని ఇష్టమొచ్చినట్లు చేశారు. ఈ అంశం మీద హౌస్ కమిటీని వేయాలని ఈ హౌసంతా ఏకగ్రీవంగా తీర్మానించిందని నేను భావిస్తున్నాను. గత ప్రభుత్వానికి అనుకూలంగా పని చేసిన అధికారులు గాకుండా, తెలంగాణ పునర్నిర్మాణం కోసం కసితో పని చేసే సమర్థులైన అధికారులను నియమించాలి. అటువంటి తహశీల్దార్లు, డెప్యూటీ కలెక్టర్లను నియమించాలి. గతంలో పని చేసిన అధికారులను తప్పించేలా ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తున్నాను.

جناب محمد علی شبیر (Sri Md.Ali Shabbir): چیرمین صاحب! میں آپ کے ذریعہ ڈپٹی چیف منسٹر، ریونیو منسٹر صاحب سے میرا ایک سوال ہے کہ رنگاریڈی ضلع میں خاص طور پر نظام یا آصفیہ دور کے زمانے میں جاگیر، انعام، اوقاف، مسلم جائیدادیں جس طریقہ سے تباہ ہوئے، آپ بھی جانتے ہیں، اور آپ حکومت میں آنے سے پہلے کافی بار انکی جائیدادوں کو واپس دے دیں گے چاہے وہ سرکار قابض ہو، چاہے وہ ریکارڈ میں District Collector اپنی رپورٹ میں بتائے ہوں، اپنے قبضہ میں بتائے land grabbers جو ان کے بارے میں ہو تو میں آپ کے ساتھ ساتھ خاص طور پر جو حسین شاہ ولیؒ کی 1600 گز زمین ہے، APIIC کہتا ہے کہ زمین ہمارے ریونیو کی ہے، کلکٹر کہتے ہیں کہ ہماری ہے، وقف بورڈ ساتھ میں کہتا ہے کہ وہ زمین ہماری ہے، وقف بورڈ نے 2007 میں جب کہا کہ زمین ہماری ہے، یہ dispute سپریم کورٹ تک ہے، اگر آپ لوگ چاہیں تو اس زمین کو APIIC کو کہہ کر اپنے claims withdraw کرلیں تو ساری جائیداد اوقاف کو آسکتی ہے، اس کے اوپر آپ جو ہمارے Respected Members ہیں، وہ ہاؤز کمیٹی کو ڈالنے کے لئے یا Judicial Committee جو آپ مناسب سمجھیں، لیکن اس کے اوپر ایک مکمل انکوائری ہونا۔ میں بھی ممبروں کی خواہش پر مطالبہ کررہا ہوں، میں بھی آپ سے گزارش کررہا ہوں کہ ممبروں کی ایک کمیٹی ڈالیں گے۔

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): Sir, the House is unanimous as far as the House Committe on Lands on concerned, اس سے پہلے کی حکومت کو بھی Legislative Council میں مطالبہ کیا تھا House Committee on Land Issues ڈالی جائے اور پچھلی حکومت نے کن وجوہات سے ان کو نہیں کیا، میں چاہتا ہوں کہ تلنگانہ بن چکا ہے نئی حکومت ٹی آر ایس کے under میں چندر شیکھر راؤ کے under میں اچھا کام کرنے کے وعدے کرکے آگے بڑھے ہیں تو میں چاہوں گا کہ خاص طور پر lands جیسا کہ شبیر صاحب کہہ رہے تھے کہ رنگا ریڈی میں 3,500 ایکڑ illegal allotments ہوئے ہیں صرف wakf lands پر wakf lands کو allotment کرنے کی ذمہ دار previous Government ہے تو میں آپ سے یہ چاہوں گا آپ کے ذریعہ ہمارے ڈپٹی چیف منسٹر صاحب Revenue portfolio بھی hold کرتے ہیں، یہ مطالبہ کروں گا کہ یہ جو گورنمنٹ اور وقف بورڈ کے ساتھ dispute ہے wakf land پر صاحب، اس کو فوراً آپ Courts کے اندر جیسا حسین شاہ ولی کا matter ہے بیگلو بلز کا matter ہے، یہ سارے illegal matters ہیں یہ سارے illegal allotments جانتے بوجھتے جگہ یہ اوقافی زمین ہے اس کو allot کیا گیا، آپ ان کیسوں سے withdraw ہو جائیے تا کہ وقف بورڈ کو اس کا جائز حق مل سکے اور یہ wakf lands کو واپس وقف بورڈ کو دیا جائے، وقف بورڈ کی revenue بڑھے گا۔ اس سے ہٹ کے آج ہاؤزنگ کے لئے غریب لوگ پریشان ہیں صاحب، Government lands غریبوں کو ہاؤزنگ کے لئے دی جا سکتی ہیں، یہ land grabbers اپنے ذاتی مفاد کے لئے اپنے کام کے لئے officials collude ہو کر ان زمینوں کو لے رہے ہیں اور اس پر illegal قبضے ہو رہے ہیں، میں strongly ایم آئی ایم پارٹی کی طرف سے۔۔۔

I strongly demand from MIM party to utilize the Government lands for housing poor people and on wakf lands, I demand that a House Committee should be constituted immediately and I want specific answer from our Hon'ble Minister for Revenue.

శ్రీ సబావత్ రాములు నాయక్ః (నామినేటెడ్) అధ్యక్షా, సుధాకర్ రెడ్డి గారు అన్నట్లు బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్ కోఆపరేటివ్ సొసైటీలలో ఎన్నో అక్రమాలు జరిగాయి. బంజారాహిల్స్ అంటే బంజారాలుండే ప్రాంతముని అనుకున్నాను. కానీ అక్కడ ఒక బంజారా కూడా లేడు, ఒక ఎకరం భూమి కూడా లేదు. బంజారాలకి కనీసం ఐదు వందల గజాలలో ఇళ్లు ఏదైనా ఉందేమో చూద్దామంటే లేదు. సమైక్య రాష్ట్రంలో క్లబ్బుల పేర్ల మీద, రెండు ఎకరాలు, నాలుగు ఎకరాలు ధారాదత్తం చేశారు. కనీసం మా పిల్లలతో కలిసి ఒక పూట భోజనం చేద్దామంటే మాకు ఆ క్లబ్బులలో మెంబర్‌షిప్ ఇవ్వరు. గచ్చిబౌలి ప్రాంతంలో తండాలున్నాయి. 60, 70 సంవత్సరాల నుంచి జరుగుతున్న ల్యాండ్ గ్రాబింగ్‌పై విచారణ జరిపించాలని మంత్రివర్యులను కోరుతున్నాను. ఇక్కడ కూర్చున్న సెక్రటరీ గారు కూడా ఒక ట్రైబలే. వారితో ఒక కమిటీ వేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

1.00 మ. శ్రీ ఎస్.జగదీశ్వర్ రెడ్డిః (స్థానిక సంస్థలు) అధ్యక్షా, ప్రశ్న కూడా సిమిలర్ ప్రశ్ననే ఉంది. అందులో మంత్రి గారి సమాధానం, ఒక స్పెషన్ గ్రేడ్ డెప్యూటీ కలెక్టర్, ఇద్దరు డెప్యూటీ కలెక్టర్ల ప్రమేయం ఉంది, మొత్తం ముగ్గురు అధికారులను సస్పెండ్ చేయడం జరిగిందని అన్నారు. ఇందులో చాలామంది ప్రమేయం ఉంది. మంత్రి గారు ఇందులో ఇంకోటి చెప్పలేదు. ఏ కేసులో ప్రమేయం ఉందనేది? ఏ కేసులో కుంభకోణం జరిగింది? ఆ కుంభకోణం జరిగినటువంటి భూమిని మీరేమైనా తిరిగి తీసుకున్నారా? ఎందుకొరకు కుంభకోణం జరిగిందనే విషయం మీద సమగ్రమైన ఎంక్వైరీ జరిపించారా? మొదటి నుండి సభ్యులు భానుప్రసాద్ రావు గారు చెప్పినట్లుగా పోయిన సమావేశంలో కూడా రంగారెడ్డి జిల్లా భూముల విషయంలో చాలాసార్లు విషయాన్ని లేవనెత్తడం జరిగింది. అవి చాలా విలువైన భూములు. హైదరాబాద్ చుట్టుప్రక్కల ఉన్న భూములపైన చాలా కుంభకోణాలు జరిగినట్లుగా రోజూ వార్తా పత్రికల్లో చూస్తుంటాం. కాని వాటిమీద చర్య ఏమి తీసుకున్నారనే విషయం ఇంతవరకు తెలియరాలేదు. కాబట్టి Unanimous గా, ఈ House ఒక House Committee ని వేసి దీనికి బాధ్యులైన వారిని, ఎక్కడెక్కడ కుంభకోణాలు జరిగాయి? Illegal గా ఏమేమి చేశారు? మొత్తం ఎంత భూమి ఇందులో involve అయి ఉంది? ఆయొక్క భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకొనేట్లుగా చేస్తే బాగుంటుందని ఈ హౌజ్ యొక్క అభిప్రాయం. ప్రభుత్వం కూడా ఎక్కువ ప్రెస్టేజీకి పోకుండా, దీనికి అంగీకరించి ఒక House Committee ని Constitute చేయడానికి ముందుకు రావాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పూల రవీందర్ ః అధ్యక్షా, సమాఖ్యాంధ్రాలో అధికారం, అవకాశం ఉందని దొరికినంత మేరకు కబ్జాలు చేశారు. 14సంవత్సరాలు ఉద్యమం చేసి, కేసిఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ తెచ్చుకున్నాం. జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, గచ్చిబౌలి ప్రాంతంలో తెలంగాణ వారికి ఎవరికీ భూమి లేకుండా మొత్తం కబ్జా చేసి పెట్టారు. ఖచ్చితంగా కబ్జాదారులు ఎవరున్నారో, వారందరి మీద ఒక డేటా సేకరించి తెలంగాణ ప్రజలకు న్యాయం చేయాల్సిందిగా

తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం. రంగారెడ్డి ః అధ్యక్షా, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సొసైటీలు ఏవైతే ఉన్నాయో, సొసైటీకి పర్పస్ కొరకు భూమి ఇచ్చామో వాటన్నింటిని డీవియేట్ చేశారు. అన్నింటినీ violate చేశారు. ఏ ఒక్కటి కూడా కరెక్ట్ లేదు. ఇంతకు ముందు క్రిమినల్ కేసులు పెడితే కూడా దానిని manage చేసి బయటకు పోయిన మాట వాస్తవం. ప్రభుత్వాలు ఏవైనా వారికి అంత influence ఉంది. నిజంగా కూడా ఏ, ఏ సొసైటీలకు ఏ, ఏ purpose కి అయితే ఇచ్చారో, దానిమీద House Committee వేసి తప్పకుండా పరిశీలించాల్సిన అవసరం ఉంది. మా మిత్రుడు అన్నట్లు బంజారా హిల్స్‌లోని క్లబ్బులలో

బంజారా వారికి membership ఇవ్వాలన్నట్టు తప్పకుండా ఇవ్వాలి. వీటన్నింటిని హౌజ్ కమిటీ పరిశీలించాలి.

శ్రీ వి.భూపాల్‌రెడ్డి : అధ్యక్షా, ఈ జూబ్లీ హిల్స్ సొసైటీలో ఒక Bus Depot కి ఇచ్చిన భూమిని కూడా మళ్లీ జూబ్లీహిల్స్ సొసైటీకి ఇచ్చి, జూబ్లీహిల్స్ సొసైటీ ఇంకొక సొసైటీకి ఇచ్చి. నిజంగా పేద ప్రజలకు, ప్రభుత్వానికి కాకుండా ఎవరో ఒకరిద్దరు వ్యక్తులకు ఈయొక్క భూమిని అంటగట్టిన విషయం వాస్తవమా? కాదా అనేది తెలపాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి : అధ్యక్షా, శాసన పరిషత్తులో గతంలో కూడా ఎన్నో పర్యాయాలు హైదరాబాద్, రంగారెడ్డి పరిసర ప్రాంతాల్లో భూములన్నీ కూడా అన్యాక్రాంతం అవుతున్నాయనే విషయం పలు పర్యాయాలు ప్రస్తావనకు వచ్చింది. అలా వచ్చిన సందర్భాల్లో రెవెన్యూ మంత్రి స్వయంగా శ్రీ ధర్మాన ప్రసాద రావు గారు వేలాది ఎకరాలకు రికార్డులు లేవనే మాట కూడా చెప్పారు. అయినప్పటికీ కూడా ఎవరూ ఎటువంటి చర్య తీసుకోలేదు. మేము శాసన పరిషత్తులో ఏ విషయాన్ని ప్రస్తావించినా అరణ్య రోదనగానే ఉంటుంది తప్ప, దానిమీద ఒక నిర్దిష్టమైన చర్య తీసుకున్నామనే మాట ఎక్కడా కూడా జరగలేదు. ఇప్పటికైనా మీ ఆధ్వర్యంలో ఒక హౌజ్ కమిటీని ఏర్పాటు చేసేట్లుగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : (స్థానిక సంస్థలు) అధ్యక్షా, ఈరోజు అన్ని పార్టీలదారు పార్టీలకు అతీతంగా వారందరు కూడా గంటాపథంగా ఒక హౌజ్ కమిటీ వేయాలని చెప్పడం జరిగింది. చాలా సంతోషం. గతంలో కూడా రాజీవ్ రహదారి పైన ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని ఒక హౌజ్ కమిటీ వేశారు. ఆయొక్క హౌజ్ కమిటీ అనేక సమావేశాలు ఏర్పాటు చేసింది. ఏర్పాటు చేసి ఒక మంచి రిపోర్టు తయారు చేసి ఒక final findingsలో కూడా ఎన్నో అక్రమాలు జరిగాయని ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. కానీ, ఇప్పటివరకు Action taken report లేదు. మనం ఎన్ని హౌజ్ కమిటీలు వేసినా కూడా హౌజ్ కమిటీకి ఒక sanctity ఉంటుంది కదా, ఈరోజు ఇన్ని అక్రమాలు జరిగాయని ఇన్ని గంటలసేపు చెప్పారు. కనీసం దీనికైనా ఎన్ని సూచనలు ఇచ్చినప్పటికీ, దానికి ఫలితం రాకపోతే లాభం లేదు. Some concrete resultఅనేది రావాలి కదా. కాబట్టి దయచేసి దీనిమీదనైనా ఒక హౌజ్ కమిటీ వేసి, దానిమీద Action taken report త్వరగా ఇవ్వాలని మీరు ఆదేశాలివ్వాలని తమరిని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : (బాన్సువాడ) అధ్యక్షా, గౌరవ సభ్యులు జూబ్లీహిల్స్ హౌజింగ్ సొసైటీలో జరిగినటువంటి అవకతవకలపైన మాట్లాడడం జరిగింది. శాసనసభలో కూడా దాని సందర్భం వచ్చింది. Co-operative Department వారు ఈయొక్క అవకతవకలన్నింటి పైన పరిశీలన చేస్తున్నారు. ఆహౌజ్‌లో, ఈ హౌజ్‌లో దానిపైన ప్రశ్నలున్నాయి. త్వరలోనే దానిపైన చర్య తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : ఇందులో 254 మరియు 255 రెండు ప్రశ్నలు కలిసి ఉన్నాయి.

Sri Mohd. Mahmood Ali - (Assembly Constituency)

جناب محمد محمود علی (Sri Mohd.Mahmood Ali): چیرمین صاحب! یہ واقعی صحیح بات ہے کہ رائلسیما کے بہت سے لوگ جو وشال آندھرا میں خاص طور سے رنگاریڈی ضلع، جوبلی ہلز، بنجارہ ہلز، مادھاپور میں بہت جگہ land grabbing کئے، ہاؤز میں کافی بحث ہوئی، یقیناً وہ بہت ضروری ہے، ہمیں اس کے لئے بہت سنجیدہ ہونا پڑے گا۔ پہلے جو سوال کیا گیا تھا، Question No.1 کا جواب دینے کے بعد جس کے اندر ہمارے معزز یادو ریڈی صاحب، آموس صاحب اور جگدیش ریڈی صاحب نے پوچھا تھا کہ رنگاریڈی ضلع میں گرگٹ پلی ولیج میں وقارآباد میں جو land occupy کریں ہیں، اس کے بارے میں، اس کا جواب دینے کے بعد میں detailed سب کو جواب دوں گا۔

Land sy.no. 5 admeasuring 25.24 acres situated at Grigatepally (V) of Vikarabad Mandal of Ranga Reddy District is covered by Kothapet Cheruvu Shikam tank bed land. Out of the above, an extent of 1.20 acres has been encroached by an adjacent pattadar i.e. Sri Bandi Reddy and Sri Patlolla Rangapathi who is also a pattadar under survey nos. 276 and 271. Action is being taken to get the land surveyed and get it back by the local Tahasildar, to fix up the boundaries to the Kothapeta Cheruvu Irrigation sources. Further, necessary instructions have also been given to the Executive Engineer, Irrigation Department to fix up the full tank level to the State Tank and to report compliance. Soon after the receipt of the report from the officials concerned, further action will be taken accordingly.

శ్రీ కె.యాదవ రెడ్డి : అధ్యక్షా, ఆ విషయంలో ఎప్పుడు ఆదేశాలిచ్చారు? అది ఏ స్టేజిలో ఉందనే విషయం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు మొత్తం హౌజ్ total unanimousగా ఉంది. రాయదుర్గ్‌లో ఉన్నటువంటి ఎనిమిది ఎకరాల స్కామ్ విషయం మొత్తం ఈరాష్ట్రాన్ని కదిలించింది. అదే అధికారులు ప్రక్కనే ఉన్నటువంటి గచ్చిబౌలిలో దాదాపు 42ఎకరాల్లో రూ.1000కోట్ల స్కాం చేశారనేది వార్తా పత్రికల్లో వచ్చిన తరువాత, అదే కాకుండా ఇంకా 192 ఎకరాల భూమి ఉన్నటువంటి గచ్చిబౌలిలో 35,36, 37, 40, 42, 47 సర్వే నెంబర్లతో సహా. ఇట్లా వందల కొద్ది స్కాములున్నాయి. కాబట్టి, ఎంక్వైరీ చేయాలంటే House Committe లేకపోతే ఒక Commission of Inquiry గాని వేస్తే తప్ప, ఇది రాదు. కాబట్టి, మంత్రి గారు, ప్రభుత్వం ప్రతిష్టలకు పోకుండా, గౌరవ ముఖ్యమంత్రి గారు zero graft state గా తీర్చిదిద్దుతామని promise చేశారు. కాబట్టి, ఈ స్కాములన్నింటిని అరికట్టాలంటే ఒక Commission of Inquiry or House Committee is very important. మంత్రి గారు దానిమీద స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మెహమూద్ అలీ : మీరు చెప్పింది కరెక్టు ఉంది. ఈ land grabbing inquiry మీద తప్పకుండా ముఖ్యమంత్రి గారితో మాట్లాడుతాను. ఈ భూముల విషయంలో చాలా లొసుగులున్నాయి. అందుగురించి నేను కూడా సీరియస్‌గా పనిచేస్తున్నాను. సొసైటీలు ఫాం చేశారు. కబ్జా చేశారు. తరువాత డూప్లికేట్ డ్యాకుమెంట్ తయారు చేశారు. సుప్రీంకోర్టుకు వెళ్లారు. అలాగే ఇటువంటివి చాలా భూములున్నాయి. గనుక, కొత్త సంవత్సరం మొదలైనాక జనవరి తరువాత ఆర్డీవో, ఎమ్మార్వో, కలెక్టర్ గారికి ఎక్కడెక్కడ భూములు కబ్జాకు గురవుతున్నాయో వాటిని కంట్రోల్ చేయమని చెబుతాను.

( సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, శ్రీ ఎం. రంగారెడ్డి గారు మరియు ఇతర సభ్యులు తమ, తమ స్థానాల నుండి మాట్లాడుతూ ఇది రొటీన్ సబ్జక్టే కదా, హౌజ్‌లో అందరు unanimous గా చెప్పారు. హౌజ్ కమిటీ వేస్తున్నారా? లేదా తెలపండని, ప్రభుత్వాన్ని కోరారు.)

శ్రీ మహమ్మద్ మెహమూద్ అలీ : ఇది రొటీన్ జవాబు కాదండి. ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చింది. ఐదు మాసాల్లో చాలా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. చాలామంది అధికారులను సస్పెండ్ చేయడం, ట్రాన్స్‌ఫర్స్ చేయడం జరిగింది. corruption ని కంట్రోల్ చేశాం. ఇప్పుడు ఇట్లా లేదు. ఈ భూ కబ్జాలన్ని గతంలో జరిగినవే.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మంత్రి గారితో ఒక రిక్వెస్టు చేయదలచుకున్నాను. ప్రశ్నల మీద సుదీర్ఘమైన చర్చలు జరుగుతున్నాయి. అదేవిధంగా ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. Mood of the House, including the Hon'ble Minister కూడా అవకతవకలు జరుగుతున్నాయనేది ఒప్పుకుంటున్నారు. హౌజ్‌లో రెండు డిమాండ్స్ వచ్చాయి. ఒకటి హౌజ్ కమిటీ, రెండవది కమీషన్. దీనిలో ఆలోచించాల్సిన అవసరం లేదు. మీరు హౌజ్ కమిటీ వేస్తామని ఒప్పుకుంటే సంతోషం లేదా Commission of Inquiry వేస్తామంటే ఇంకా సంతోషం. ఏదో ఒకటి మీరు అనౌన్సు చేస్తే బాగుంటుంది. ఇంకో విషయం చెబుతున్నాను. ముఖ్యమంత్రి మీద ఉన్న గౌరవంలో ఏమాత్రం తేడా లేదు. కానీ, హౌజ్‌లో issues వచ్చినప్పుడు. దానిపైన, you are ah independent minister. Total powers ఉన్నవి. కనుక, వారు రెండింట్లో ఏదైనా అనౌన్స్ చేస్తే issue closed.

శ్రీ మహమ్మద్ మెహమూద్ అలీ : అధ్యక్షా, మీ సూచనలని, సలహాలని వంద శాతం accept చేస్తున్నాను. అందరూ House Committee or Commission of Inquiry అని చెబుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చి కమీషన్ పెడితే బాగుంటుంది.

جناب ڈی سرینواس (Sri D.Srinivas): محترم منسٹر صاحب! ایسے جب issues آتے ہیں تو آپ اس پر decision
لیا اور کرے جاتا۔

جناب محمد محمود علی (Sri Mohd.Mahmood Ali): Decision لیں گے صاحب۔ اس پر چیف منسٹر کی decision ہے مگر ابھی سی
ایم صاحب آنے والے تھے۔
(

( అంతరాయం )

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, నేను మీ అందరి తరఫున మాట్లాడుతున్నాను. నాకు వేరే స్వార్థం ఏమి లేదు. opinion of the House is unanimous including the Minister. అలా ఉన్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను అగౌరవ పరచమని అనడం లేదు. ఇక్కడ సీనియర్ సభ్యులు, గౌరవ మంత్రి వర్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి గారు ఉన్నారు, కొత్తేమి కాదు. హౌజ్ కమిటీ వేసేది సంబంధిత మంత్రి గారే చేస్తారు. ముఖ్యమంత్రి గారు ఖచ్చితంగా హౌజ్‌లో ఉంటే, మర్యాద కాదు కనుక ఆయనతో ప్రస్తావించి చేస్తారు. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఈ కుంభకోణాలు బయటకు తేవాలని ప్రతి సమావేశంలో చెబుతూనే ఉన్నారు. Opinion అంత క్లియర్ ఉన్నప్పుడు,

آپ announce کیجئے کیا ہوا ہے، آپ hesitate کیوں کر رہے ہیں؟

جناب محمد محمود علی (Sri Mohd.Mahmood Ali): آپ senior leader ہیں صاحب، کون کون سے decisions ہیں جو چیف منسٹر صاحب کے لئے گئے ہیں، دس سال سے آپ حکومت کے صاحب، اس طرح کے decisions آپ نے کب کب لیا؟ ضروری ہے سی ایم صاحب کا involvement رہنا، صاحب ایک بات ہے کہ please Sir, بہت serious ہے صاحب، ایسی بات نہیں ہے۔ اس پر ہم serious ہیں۔ اب ہماری حکومت بننے کے بعد بہت سی چیزوں پر بہت control کرتے، law and order پر بھی آج کنٹرول کر رہے ہیں۔ تمام ایم ایل سیز بھی بول رہے ہیں، سی ایم صاحب رہے وقت بات کریں گے۔

(అంతరాయం)

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, విషయం ఏమంటే, శాసన పరిషత్తుకు సంబంధించిన విషయం. వారి పార్టీ కాబట్టి ముఖ్యమంత్రిని అడగాలనేది అది వారి internal issue. వాస్తవానికి గతంలో జరిగినటువంటి రాజీవ్ రహదారి హౌజ్ కమిటీ విషయం ఇక్కడ వచ్చింది. రాజీవ్ రహదారి విషయం చర్చకు వచ్చినప్పుడు అందరూ మాట్లాడి unanimous గా ఒక opinion కు వచ్చినప్పుడు ఛైర్మన్ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రశ్న కూడా వారి పార్టీకి సంబంధించిన సభ్యులైన సభావత్ రాములు నాయక్ గారి, కర్నె ప్రభాకర్ గారి, భానుప్రసాద రావు గారి కాని లేవనెత్తడం జరిగింది. అందుగురించి ఛైర్మన్ గారు హౌజ్ కమిటీ వేయడానికి నిర్ణయం తీసుకోవచ్చని తెలుపుతున్నాం. ఒకవేళ నిర్ణయం తీసుకోవాలన్నా కూడా, మంత్రి గారు ప్రపోజ్ చేయాలి, ఛైర్మన్ గారు నిర్ణయం తీసుకోవాలి. ఒక ప్రక్క ఉప ముఖ్యమంత్రి గారు అవినీతి జరిగిందని ఒప్పుకున్నప్పుడు ఇంకా ఏముంది.

(అంతరాయం)

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): صاحب! میں نے پچھلی بھی کہا کہ پچھلی Congress کی جو حکومت تھی، ہم نے اس وقت بھی مطالبہ کیا تھا کہ ایک ہاؤز کمیٹی ہونا ہے تو میں اب کی بات کر رہا ہوں کہ اب ہم ہاؤز کمیٹی کے لئے جو مطالبہ کر رہے ہیں، آپ ہاؤز کمیٹی دیجئے تاکہ جس طریقے سے تلگو دیشم نے آئی ایس بی کو زمین کی allot کی، وہ وہ زمین allot کی، اور وہ تمام Software Companies کو وقف کے lands جو رنگا ریڈی ضلع میں allot کئے، اس کے بعد کانگریس کی حکومت نے تیلگو بلڈرز کو مختلف multi national companies کو کیسے illegally دئے، یہ land scam، تمام کا سب پر سے نقاب اٹھے گا۔ ہم چاہتے ہیں کہ انکوائری ہونا کہ اس سب پر سے نقاب اٹھ سکے، وہ بھی ہاؤز کمیٹی کے ذریعہ کمیشن کے ذریعہ تاکہ موجودہ تلنگانہ حکومت کو ایک اچھا نام آئے اور یہ تمام جو پچھلی حکومتوں کے یہ کالے کارنامے ہیں، وہ سارے عوام کے سامنے آئیں، ہم یہ مطالبہ کرتے ہیں۔

1.20 మ.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి: అధ్యక్షా, ఇది ఎందుకంటే ప్రభుత్వ నిర్ణయం కాబట్టి, వారు నిర్ణయం ప్రకటించే ముందు ముఖ్యమంత్రిగారితో సంప్రదించిన తరువాత వారి నిర్ణయం ప్రకటిస్తారు.

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి సభ్యులందరూ గమనించాలి. మంత్రులు, మంత్రివర్గంలో ఉన్నవారు ఎవరికీ కొత్త కాదు. మనమందరం ఒకటే. ముఖ్యమంత్రిగారి ఆదేశాలకనుగుణంగా పరిపాలన జరుగుతుంది. ఇది కొత్త ఏమీ కాదు. అయితే, మీరడిగినటువంటి సమస్య కొత్తది. వారికి సభా సంఘం వేయాలా, లేదా అనేది మరియు మీకు అధికారం ఉంది కాబట్టి, మీరు వేయమని ప్రతి సభ్యులు చెప్పవచ్చు. కానీ, వారికి అనుభవం లేదు కాబట్టి, ఆయన ముఖ్యమంత్రిగారి సలహా మేరకు రేపు సాయంత్రానికల్లా సభలో తప్పకుండా ఆ విషయాన్ని ప్రకటించేటట్లు నేను చర్యలు తీసుకుంటానని, సభకు నేను హామీ ఇస్తున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, సభ గౌరవాన్ని కాపాడవలసినవసరం ఉంది. ముఖ్యమంత్రిగారితో మాట్లాడాలి అనేది ఇంటర్నల్ సబ్జెక్ట్. దీనిని అనవసరంగా మనకు ఆ పవర్ లేదనే అంశం బయటకు రావద్దు. అది సభకు కూడా మంచిది కాదు. అది ఛైర్ గౌరవానికి సంబంధించిన విషయం. నా రిక్వెస్టు ఏమిటంటే, మీ ఛైర్ నుంచి అలా మాట్లాడడం కూడా కరెక్టు కాదు.

మిస్టర్ ఛైర్మన్ : రేపు నేను సభలో చెప్పే ప్రయత్నం చేస్తాను. నేను ఏదైనా సభలో చెప్పినా, బయట చెప్పినా, ఖచ్చితంగా దానిమీద పని చేస్తాను.

శ్రీ మొహమ్మద్ మహమూద్ ఆలీ : ఈ అంశం పైన నేను చాలా సీరియస్‌గా ఉన్నాను. ఈ అంశంపై తప్పకుండా హౌస్ కమిటీ పెట్టినా, పెట్టకపోయినా, నేను ఈ అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంటున్నాను.

**భూ కుంభకోణంలో రెవిన్యూ అధికారుల పాత్ర**

ప్రశ్న నెం. 255(58)

సర్వశ్రీ కె.ఆర్. ఆమోస్, ఎస్. జగదీశ్వర్ రెడ్డి,

కొంపల్లి యాదవ రెడ్డి, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (రెవెన్యూ శాఖ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రంగారెడ్డి జిల్లాలోని, రాయదుర్గ్, గచ్చిబౌలి భూకుంభకోణాలలో కొంతమంది రెవెన్యూ అధికారుల ప్రమేయం ఉందన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

(ఆ) అయితే, వారిపై తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (రెవెన్యూశాఖ) (శ్రీ మొహమ్మద్ మహమూద్ ఆలీ)

(అ) అవునండీ, ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, ఇద్దరు డిప్యూటీ కలెక్టర్లకు ప్రమేయం ఉంది.

(ఆ) మొత్తం ముగ్గురు అధికారులనూ సస్పెండ్ చేయడం జరిగింది. ప్రభుత్వం వారిపై క్రమశిక్షణా చర్యలను ప్రారంభించింది.

శ్రీ కె.ఆర్ ఆమోస్ : (అధ్యక్షా, ఈ ప్రశ్న కూడా ఇప్పటివరకూ జరిగిన సమస్యను దృష్టిలో పెట్టుకునే వచ్చినట్లు అనిపిస్తున్నది. అందువలన ఇక్కడ డెప్యూటీ చీఫ్ మినిస్టర్ గారు చాలా డీసెంట్‌గా దీనిమీద డీల్ చేసేవారు. మాకు వారి మీద పూర్తి నమ్మకం ఉంది. వారు స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ కలెక్టర్, ఇద్దరు డెప్యూటీ కలెక్టర్లు ఇందులో ఇన్‌వాల్వ్ అయి ఉన్నారని చెప్పారు. అసలు ఈ మొత్తం ప్రశ్నలో లాండ్ ఎంత ఇన్‌వాల్వ్ అయి ఉన్నది? ఇది స్కాం అని మీరే ఒప్పుకుంటున్నప్పుడు ఇందులో ఉన్న భూమి ఎంత? ఆ భూమికి వీరిని సస్పెండ్ చేసినంత మాత్రాన సొల్యూషన్ వస్తుందా? సస్పెన్షన్ అనేది పనిష్మెంట్ కాదు. కాబట్టి, దీనిమీద వంద శాతం ఎంక్వైరీ చేయవలసి వస్తుంది. కాబట్టి, దీనిని కూడా హౌస్ కమిటీతో టై అప్ చేస్తే బావుంటుంది కాబట్టి, మీరు ముఖ్యమంత్రిగారితో సంప్రదించి, అన్నీ ఆలోచన చేసిన తరువాత ఛైర్మన్‌గారు చెప్పినట్లు రేపటిలోగా దీనికి ఒక నిర్ణయం ఇస్తే బాగుంటుంది. వీరిని సస్పెండ్ చేసినంత మాత్రాన సొల్యూషన్ రాదని తమద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ మొహమ్మద్ మహమూద్ ఆలీ : సభ్యులు చెప్పిన మాట కరెక్ట్ సార్. అధికారులను సస్పెండ్ చేసిన తరువాత పని ఏమీ అవడం లేదు. పనిష్మెంట్ తప్పకుండా ఇవ్వాలి. ఇందులో అధికారులు ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు, ఆయనను 2 సంవత్సరాల పాటు సస్పెండ్ చేశారు, ఆ తరువాత కేసులు నడుస్తున్నాయి, ఆ తరువాత ఏం ప్రూవ్ అవడం లేదు, నిర్ణయాలు తీసుకోలేక బేకార్ అవుతున్నారు. ఈ అంశంపై తప్పకుండా లైన్‌లో ఎవరెవరైతే ఉన్నారో, వారందరూ సపోర్టు చేస్తే, వారందరిమీద చాలా టైట్ యాక్షన్ తీసుకుని, వారిలో కొన్ని మార్పులు తీసుకురావాలి. దీనికి మీరందరు సభ్యుల సహకారం తీసుకుని, మాకు ఒక సంవత్సరం ఛాన్స్ ఇస్తే, మొత్తం లైన్ గ్రాఫ్ అంతా క్లియర్‌గా వస్తుంది. డిపార్టుమెంటులో ఏ అధికారులు వచ్చినా, వీటిని కంట్రోల్ చేయమని, చాలా ఎఫెక్ట్‌గా ఉంటోందని, రెవెన్యూ డిపార్టుమెంటు కూడా బలోపేతం అవుతుందని, వారు కూడా కంట్రోల్ చేస్తున్నారు. ఆ భూములన్నీ రిటన్ వస్తే, మనకే లాభం ఉంటుంది. తప్పకుండా మీ అందరి సహకారంతో ఇవన్నీ చేస్తాము.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మంత్రిగారి ఆవేదనను అర్థం చేసుకుంటున్నాము. ఆయన ఈ విషయంపై చాలా సీరియస్‌గా ఉన్నారు. మాకయితే, ఇప్పుడు హౌజ్ కమిటీ కంటే ఇంకా పెద్ద ఎంక్వైరీ కమిటీ వేసే రకంగా కనపడుతున్నారు. కేవలం ముఖ్యమంత్రిగారిని సంప్రదించి ఆయన యొక్క సలహా తీసుకోవాలనేది ఆయన ఆలోచన. మరొక అంశం ఏమిటంటే, ఆయన పెద్ద మనిషి అయినప్పటికీ ఆయనకు ఎక్కువ ఎక్స్‌పీరియన్స్ లేదన్నప్పుడు ఒక కమిట్‌మెంట్ తప్పనిసరిగా ఇదో, అదో వేస్తామని అన్నారు. ఓ.కె. లీవ్ ఇట్. వీటికి మీరు ఒక డైరెక్షన్ ఇచ్చేస్తే, రేపు ఉదయం సభలో అనౌన్స్ చేస్తామని మీరు ఒక డైరెక్షన్ ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : నేను చెప్పాను.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి: అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రిగారి చిత్తశుద్ధిని మేము శంకించడం లేదు. ఆయన చాలా పట్టుదలతో ఉన్నారు. కానీ, ఇక్కడ ఉన్న విషయం ఏమిటంటే, రెవెన్యూశాఖ అనే దాని గురించి చెప్పాలంటే, రోజులు సరిపోవు. వారి మీద డిపెండ్ అయి, వారు ఇచ్చిన సమాధానం తీసుకుని, ఇప్పటిదాకా నడుస్తున్నాం. అందుకొరకే మేము కోరేది ఏమిటంటే, ఏదన్నా డిపార్టుమెంటల్ ఎంక్వైరీ అనడం కంటే ఏం లేకుండా ఉంటేనే బెటర్. అది వేస్ట్. కాబట్టి, మేము వారిని కోరేదేమిటంటే, రేపటిలోపల తప్పకుండా ఏదో విషయం చెప్పమనండి. అది సభ సాంప్రదాయం. తప్పకుండా ముఖ్యమంత్రిగారిని consult చేయాలి. వీటికి సంబంధించి చాలా లోతుగా వెళ్ళి, అన్ని తవ్వి లక్షల కోట్ల కుంభకోణాలను బయటపెడితే, ప్రభుత్వానికి చాలా లాభం జరగడమే కాకుండా, ప్రజలలో మన ప్రభుత్వం పట్ల నమ్మకం పెరుగుతుంది కాబట్టి, వారు తప్పకుండా దానిపట్ల నిర్ణయం తీసుకోవాలని మరొకసారి తమ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం. 50 సభ్యుల రిక్వెస్టు మేరకు వాయిదా వేయడం జరిగింది. అదేవిధంగా ప్రశ్న నెం. 107 కూడా సభ్యుల రిక్వెస్టు మేరకు వాయిదా వేశాం. ప్రశ్న నెం. 175 కూడా సభ్యుల సూచన మేరకు వాయిదా వేశాం. ఇప్పుడు ఎల్ఓపి గారు ఇచ్చిన స్పెషల్ మెన్షన్ అలౌ చేస్తూ వారిని చెప్పవలసిందిగా రిక్వెస్టు చేస్తున్నాను.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మన రాష్ట్రంలో బీ.డి. కార్మికులు ఆందోళన చెందుతున్నారు. నేను ఏదో పత్రికలలో వార్తలు చూశాను, చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ప్రభుత్వం వారియొక్క మానిఫెస్టోలో నెలకు వెయ్యి రూపాయల స్పెషల్ భృతిగా ఇతర కార్మికులకు ఏ విధంగా ఇస్తున్నారో, అలాగే బీడీ కార్మికులకు కూడా ఇస్తామనే అనౌన్స్‌మెంటును పొందుపరచడం జరిగింది. దాని గురించి ఇంతవరకూ ఎటువంటి ప్రస్తావన లేదు కనుక, వారు కొంత

ఆందోళన పడుతున్నారు కనుక, వీటికి సంబంధించి ప్రభుత్వ ఆలోచన ఏం ఉందో దయచేసి ప్రభుత్వం స్పందించాలని నేను రెక్వెస్టు చేస్తున్నాను. ప్రభుత్వం తప్పకుండా దానిని కన్సిడర్ చేయాలని రెక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: గౌరవ పెద్దలు ఎల్ఓపి గారు చెప్పిన సమాచారం మేరకు ప్రభుత్వ పరిశీలనలో ఈ అంశం ఉంది. ఇది ముఖ్యమంత్రిగారి హామీలో ఉంది. ఇంతవరకూ ప్రభుత్వం ఏ హామీలయితే ఇచ్చిందో, ఏ ఒక్క హామీ కూడా మిస్ అవడం లేదు. ఈ హామీ కూడా ఇచ్చాం కాబట్టి, దీనిని కూడా తప్పనిసరిగా అమలుచేస్తాము.

మిస్టర్ ఛైర్మన్ : సభను టీ విరామం కొరకు అరగంట సేపు వాయిదా వేస్తూ, తిరిగి రెండు గంటలకు సమావేశమవుదాము.

(Then, the House, adjourned at 01.29 p.m. for 30 Minutes Tea Break)

2.20 మ.

(After tea break, the House reassembled at 02.20 p.m. with the Hon'ble Chairman in the Chair)

## 2014-2015వ సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై ఆరవ రోజు సాధారణ చర్చ

శ్రీ ఎస్. రాజలింగం : అధ్యక్షా, నవ తెలంగాణా ప్రభుత్వంలో ఈ బడ్జెట్ పైన మాట్లాడడానికి అవకాశం కల్పించిన అధ్యక్షుల వారికి ప్రప్రథమంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దీని కన్నా పూర్వం తెలంగాణా ఆవిర్భావం కోసం జరిగిన పోరాటాలలో రెండు కళ్ల సిద్ధాంతం అని చెప్పిన వారు తప్ప ఈ ప్రాంతంలో మిగిలిన వారందరూ పార్టీలకు అతీతంగా పోరాటం చేసిన వాళ్లే అని మనవి చేస్తున్నాను. 1999వ సంవత్సరంలో శాసనసభ సభ్యుడిగా ఎన్నికైన నేను, ఆ రోజుల్లో జరుగుతున్న వివక్షతను గుర్తించిన శాసనసభ్యుడిగా, 2000 సంవత్సరంలో ఒక ఓటు వేస్తే రెండు రాష్ట్రాలు ఇస్తామన్న నాటి BJP ప్రభుత్వం, ఎటువంటి డిమాండ్స్ లేని మూడు రాష్ట్రాలు ఇచ్చి, తెలంగాణాను పక్కకు పెట్టడంతో వేదనకు గురైన నేను, మాసోదరులు సారయ్య, వీరయ్య, వరంగల్ కు చెందిన ప్రకాష్ అనే లాయరు గారు మేమందరం కలిసి తెలంగాణా ప్రభుత్వ ఏర్పాటుకు గల ఆవశ్యకతను, మరియు నాటి ప్రభుత్వం చేస్తున్న తెలంగాణా అభివృద్ధి నిరోధక చర్యల గురించి ఒక నోట్ తయారు చేసి, 6th September, 2000వ సంవత్సరంలో ప్రతిపక్షనాయకురాలి హోదాలో సోనియా గాంధీ గారు హైదరాబాదుకు వచ్చిన సందర్భంలో ఆమెకు ఇచ్చాము. దానిలో మొదటి సంతకం నాదే.

అలాగే తెలంగాణాకు సంబంధించి కాంగ్రెస్ అభ్యర్థులు మొత్తం 41 మంది ఉంటే, వాళ్లలో శ్రీ నర్సింహులు గారు సస్పెండ్ అయ్యి, అసోసియేట్ మెంబర్ గా తెలుగుదేశం పార్టీలోకి వెళ్లారు. మిగతా 40 మందిమి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అందరం కలిసి సంతకాలు చేశాము. అందులో మొదటి సంతకం నాదే. సంతకాలు చేసిన పేపర్లు కూడా 6th September, 2000వ సంవత్సరంలో సోనియా గాంధీ గారు హైదరాబాదుకు వచ్చిన సందర్భంలో ఆమెకు ఇచ్చాము. తరువాత సోనియా గాంధీ గారు ఢిల్లీకి రమ్మని చెప్పడం జరిగింది. 17th September, 2000 వరకు సెషన్ జరిగింది. 18th September, 2000 న మొత్తం 37 మంది ఎం.ఎల్.ఏలు ఢిల్లీకి వెళ్లి అక్కడ ప్రసిడెంట్ గారికి, ప్రధానమంత్రి గారికి మరియు ప్రతిపక్షనాయకురాలు సోనియాగాంధీ గారికి ఇచ్చి, తెలంగాణా యొక్క ప్రాముఖ్యం, ప్రాశస్త్యం గురించి విన్నవించడం జరిగింది. తరువాత రెండురోజులు టైం తీసుకుని, తెలంగాణా ఏవిధంగా దోపిడీకి గురవుతోంది, తెలంగాణాలో విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలు, జలవనరులు మొదలైనవాటి గురించి సోనియాగాంధీ గారికి వివరించడం జరిగింది. సోనియాగాంధీ గారు మొత్తం విని, అర్థం చేసుకుని, నాడు ఇందిరాగాంధీగారే ఇచ్చి ఉండాల్సింది, ఏది ఏమైనా, మనం ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం, మనం బిల్లు ప్రవేశపెట్టినా, అది పాస్ అవ్వదు కాబట్టి మనకూ మంచి రోజులు వచ్చిన తరువాత తెలంగాణను తెచ్చుకుందాం అనే అభిప్రాయం ఆనాడే వెల్లడించడం జరిగింది. తరువాత మేము ఇక్కడకు వచ్చిన తరువాత నిరంతర నిర్విరామ ప్రక్రియగా మంజీరా నీటి పారుదల కార్యక్రమం కోసం కూడా పోరాటం చేయడం జరిగింది. తరువాత ఖమ్మం జిల్లాలో పవర్ ప్లాంట్ ఉన్న కిన్నెరసాని దగ్గర కూడా 20 మంది ఎం.ఎల్.ఏలు వెళ్లి నిరాహారదీక్ష చేయడం జరిగింది. కిన్నెరసాని ప్రాజెక్టునుండి గోదావరి డెల్టాకు నీరు తక్కువపోతే అక్కడి నుండి నీటిని తరలించుకుపోయే పరిస్థితి, వివక్షత గురించి పోరాటం చేయడం జరిగింది. అనేక పోరాటాల తరువాత అప్పటి అసెంబ్లీలో డెప్యూటీ స్పీకర్ గా పనిచేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారు స్పందన ఎలా ఉందని అడిగారు. స్పందన బాగానే ఉందని చెప్పడం జరిగింది. కె.సి.ఆర్ గారు కూడా తెలంగాణా ఆవశ్యకతను గుర్తించి, తన శాసనసభత్వానికి, డెప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి తెలంగాణా

రాష్ట్రసమితి అనే పార్టీని రూపొందించారు. ఆ సమయంలో మేము కాంగ్రెస్ సభ్యులుగా అసెంబ్లీలో ప్రతిపక్షంగా ఉండి, ప్రధాన భూమికను పోషించడం అసాధ్యమని భావించి, కెసిఆర్ గారి గెలుపు అవసరమని భావించి, మా చుట్టుప్రక్కల ఇరవై గ్రామాలు కలిసే ఉంటాయి, మేమందరం పోయి, ఆయన గెలవాలనే ఆలోచనతో ప్రతిపక్షంగా చట్టసభలలో వేదిక ఉండాలని భావించాము. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే- ఒక్క వర్గం తప్ప మిగతావారందరూ ప్రభావితమై పార్టీలకతీతంగా కృషి చేసినవారే కనుక మీ దృష్టి కి తీసుకురావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఒక పొరపాటు ఉంది. పిట్టలు పట్టే వేటగాడు ముందుగా ఒక పిట్టను మచ్చిక చేసుకుని దానిని ఒక బుట్టలో వేసుకుని తినడానికి గింజల్ని వేసి ఒక అడవికి తీసుకువెళతాడు. ఆ పిట్ట తమ భాషలో ఇక్కడ మంచి ఆహారం ఉంది రండి సోదరులారా అని పిలుస్తుంది. మిగతా పిట్టలన్నీ కూడా నిజమేనని నమ్మి ఆ ఆహారం కోసం అక్కడికి వెళ్లి ఆ వేటగాడి ఉచ్చులో పడిపోతాయి. అదే విధంగా, ఆంధ్రపాలకులు కూడా తెలంగాణాలోని కొంత మందిని మచ్చిక చేసుకుని, పప్పిట గాళ్లను చేసుకుని, తెలంగాణా ఆస్తులను కొల్లగొట్టే ప్రయత్నం మొదటినుండి కొనసాగిస్తున్నారు. ఎవరైనా తెలివిగలవాళ్లు ఉంటే వాళ్లకూ,వాళ్లకూ తగాదా పెట్టి గొర్రెపోతుల పందెంలాగా తయారు చేస్తున్నటువంటి పరిస్థితులు మొదటినుండి అర్థం చేసుకున్నాం. మరి ఇటువంటి పిట్టల ఏజెంటు బాపతిగాళ్లు చాలామంది పోరాటాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తారు కాబట్టి అటువంటి పరిస్థితులలో కె.సి.ఆర్ గారు పార్టీ పెట్టిన తరువాత ప్రప్రథమంగా కె.సి.ఆర్గారు, ఇప్పుడున్న టిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కె.కె గారు హెలికాప్టర్లో మా నరిమెట్ల మండలానికి రావడం జరిగింది. నేను కూడా వారిని రిసీవ్ చేసుకోవడానికి, ఆ కార్యక్రమానికి పోయాను. నేను ఆ సందర్భంలో ఉపన్యాసం చేస్తూ కె.సి.ఆర్ గారూ.. మీరు చాలా వాక్చాతుర్యం, పట్టుదల గల వ్యక్తి. వెనుతిరగని వ్యక్తివి కనుక మిమ్ములను భగవంతుడు దేవదూతగా తెలంగాణా విముక్తికోసం పంపించినట్లుగా ఉంది కాబట్టి మేము మీతో సహకరిస్తాం, మీ పోరాటానికి మద్దతునిస్తున్నామని ఉపన్యాసం చేయడంతో అది నాకు శాపం అయింది. మా కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి వ్యక్తులు ఆ ఉపన్యాసాన్ని విన్న వాళ్లు రాజశేఖర్రెడ్డిగారి చెవిలోవేస్తే అప్పటి నుంచి నాకు కంటక పరిస్థితులు ఏర్పడి, దేవదూత అన్నావంట కదా అని అడిగి 2004లో జరిగిన ఎన్నికల్లో టి.ఆర్.ఎస్తో ఏర్పడ్డ అలయన్స్లో మా వరంగల్ నుంచి ఆరుగురు సిట్టింగ్ ఎం.ఎల్.ఎలు ఉంటే నన్ను ఒక్కడినే టి.ఆర్.ఎస్కు అప్పజెప్పి ఐదుగురు పాతోళ్లే శాసనసభ టిక్కెట్లు తీసుకొని గెలిచారు. నా ఒక్కన్ని అగాధం చేశారు. అప్పటి నుంచే నాకు ఇబ్బందికరమైన పరిస్థితి స్టార్ట్ అయింది. మూడేళ్ళ తరువాత రాజశేఖర రెడ్డి గారు నీవు నిజాయితీ గల వ్యక్తివి, నిజంగా పోరాటం చేసి, సొంత ఓటు మీదగెలిచావు. నీకు అన్యాయం జరగడానికి బాధ్యత నాది కాదని, దానికి మీ తెలంగాణాకు సంబంధించిన పెద్దమనుషులే అలయన్స్ కోసం ఒప్పుకున్నారని చెప్పడం జరిగింది. తొందరలో కౌన్సిల్ని తెస్తా, కౌన్సిల్లో నిన్ను ఐదు పైసలు లేకుండా మెంబరుగా చేస్తా అని ఆయన చెప్పడం జరిగింది. నా గురించి కేంద్రంలో ఉన్న పెద్దమనిషి వాయిలాల రవి గారి ముందు హామీ ఇవ్వడం జరిగింది. మూడు సంవత్సరాలు గడిచాయి. కౌన్సిల్ వచ్చింది, నిజంగానే, ఐదు పైసలు లేకుండా, టీ కూడా ఇవ్వకుండానే శాసనమండలి సభ్యుడుని అయ్యాను. చాలా సంతోషం. అయినా అప్పటి నుండి నేను ఏ మంత్రి దగ్గరకి ఎక్కడికి పోయినా తెలంగాణ పోరాటానికి పుల్ల పెట్టింది ఈయనే. దేవదూత అన్నది ఈయనే అని, అట్లా ఇట్లా అని అనడం మొదలుపెట్టారు. పాలకపక్షంలో ఉండి ఎందుకు పనికి రాని వ్యక్తిగా, ఏ అభివృద్ధి చేయకుండా, ఏమి లేని బాపతిలో నేను రాజకీయంలోకి తెచ్చిన వ్యక్తి, నా మిత్రుడు, క్యాబినెట్లో ఉన్న వ్యక్తి, నేను గెలిపించిన వ్యక్తి ఈ కార్యక్రమాలు చేసి నన్ను మనోవేదనకు గురి చేస్తే, నేను ఎన్నో వందల నిదురలేని రోజులు గడపడం జరిగింది. అటువంటి దుర్భర పరిస్థితులలో నేను కాలం గడుపుతుంటే పెద్దలు సుధాకర్రెడ్డి గారు ఓదార్చేవారు. అన్నా మీరు బాధపడకండి, తొందరపడకండి అనేవారు. కౌన్సిల్ ఆవరణలో ఎవరూ ఉండరు. రెవెంజ్ తీర్చుకోవడానికి ఏదైనా మార్గం ఉంటుంది. నేను తెగించి నష్టం కలిగే విధంగా ఏదైనా చేసే పరిస్థితుల్లో మిత్రులందరూ కలిసి, మీరు తొందరపడకండి, మంచి రోజులు వస్తాయంటే ఆగినా. లేకపోతే చాలా పోరాటం ఉండేది. ఇవన్నీ గడిచిపోయాయి. తుదకు మన కె.సి.ఆర్ గారి ఆధిపత్యంలో ఎన్నో పోరాటాలు జరిగాయి. ఎన్నో వంచనలను తట్టుకుని ఆయన తన పోరాటాన్ని కొనసాగించిండు. ఎన్నో ఎత్తుగడలు, పన్నాగాల ద్వారా తెలంగాణా పోరాటాన్ని కొనసాగించిండు. 2009లో 11 సంవత్సరాలు నిండిన పరిస్థితులో ఈ పోరాటాన్ని దృష్టిలో పెట్టుకుని సోనియాగాంధీగారు తమ పుట్టినరోజు సందర్భంగా 9 డిసెంబరు, 2009 లో కేంద్ర హోం మినిస్టర్తో ప్రకటింపచేశారు. కాని దురదృష్టం. ఆంధ్రపాలకులందరూ ఒక్కటై A to Z ఏ పార్టీ లేకుండా, రాజీనామా పెట్టి సోనియా గాంధీని విభ్రాంతి పాలు చేస్తే అప్పుడు శ్రీ కృష్ణకమీషన్ పేరుతో పెండింగ్ పెట్టారు. నాటి నుండి తెలంగాణా పోరాటం చేసిన విద్యార్థులు, యువకులు అందరు నిస్పృహకు గురై తెలంగాణా

వస్తదా, రాదా అనే బాపతులో ఆత్మహత్యల పర్వం మొదలు అయింది. ఆ ఆత్మహత్యల పర్వంలో సుమారు 1000 మందికి మించి ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆ పరిస్థితులను అర్థం చేసుకున్న పరిస్థితిలో ఇంత పోరాటం జరిగినా పెద్దలు కె.సి.ఆర్ గారు ఎప్పుడూ కూడా సోనియాగాంధీని నిందించలేదు. నేను ఈ ఉద్యమం కొరకు తెలంగాణాకొరకు, గజ్జికుక్కతోనైనా పొత్తు కలిసి తెలంగాణా కోసం పోరాటం చేస్తాననే దీక్షతోటి కెసిఆర్ గారు నిరుత్సాహపడకుండా ఆయన తన ఉద్యమాన్ని కొనసాగించే స్థితిలో విప్లవ జ్యోతిని, పోరాట జ్యోతిని వెలిగిస్తూ, పోరాటం చేయడం జరిగింది. 2013 అంతిమంలో సోనియాగాంధీగారు ఒక నిర్ణయానికి వచ్చి, ఏది ఎలా ఉన్నా, ఈ పరిస్థితులు బెడిసి పోయే పరిస్థితులు ఉన్నాయని, జులై 2 వ తేదీన జనం సాక్షిగానే తెలంగాణను ఇచ్చారు. తెలంగాణా కోసం వీరోచిత పోరాటం చేసి, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని రెండు కండ్ల బాపతులో రెండు నాయుళ్ల ధ్వజంలో, వెంకయ్య నాయుడు గారు రాజ్యసభలో దీనిని నీరు కార్చడానికి ఏమి మందం చేసారనేది అందరికి తెలిసిన విషయమే. ఆ పరిస్థితులను అన్నింటిని తట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యంలో తెలంగాణా ఇవ్వడం జరిగింది. అది కండిషనల్ తెలంగాణా. హైదరాబాద్‌ను పది సంవత్సరాలు ఉమ్మడి రాజధానిగా పెట్టడమే కాకుండా మనకు చాలా ప్రకృతి సౌందర్యం కలిగి, ఎన్నో ఖనిజ వనరులున్నటువంటి ఖమ్మం జిల్లాకు సంబంధించిన ఏడు మండలాలను ఫణంగా పెట్టినట్టు, తరువాత వచ్చిన ప్రభుత్వం వెంకయ్యనాయుడు దుష్టబుద్దితోటి దానిని మళ్లీ చట్టంలో పెట్టించి మన ప్రాంతానికి అన్యాయం చేసే ప్రయత్నం చేస్తుండు. అప్పటినుండి వెంకయ్యనాయుడు గారు ఇక్కడ వుండే ఇంకో నాయుడు గారు కలిసి ఇచ్చిన తెలంగాణాను అయోమయం చేసి, అస్థిరత్వం చేసి అబాసుపాలు చేసే ప్రయత్నంలో ఈ పది సంవత్సరాలు గవర్నరుని ఒక్కరినిపెట్టి ఇవన్నీ చేసే దానిలో ఈ సంపదను ఇంకా దోచుకు తినే పద్ధతిలో వీరు కుట్రలు కుతంత్రాలు కొనసాగిస్తున్నారు. నిన్న కాక మొన్న ఒకపెద్ద మనిషి ఏమి చెయ్యమంటావయ్యా? 15 మంది ముఖ్యమంత్రులు మాదాంట్లో ఈయన ముఖ్యమంత్రి ఆయన ముఖ్యమంత్రి, లేసినోడు, లేవనోడు, ఇన్ని ముఖ్యమంత్రుల పోరాటంలో నేను ఎవరితోని పంచాయితీ పెట్టుకోవాలని నిస్పృహ పడినట్టు పేపర్లో వచ్చింది. రాజ్యసభలో ఉండి మళ్లీ ఎం.ఎల్.ఏగా ఒకరు పోటీచేశారు. కౌన్సిల్‌లో ఉండి ఎం.ఎల్.ఎ గా పోటీచేశారు. మూడు మాట్లు తిరస్కరించారు. ఇంకోలు ఇంకోలు సినిమా యాక్టర్లను తెచ్చి ముఖ్యమంత్రిని చేస్తున్నారు. ఈ ముఖ్యమంత్రుల బెడద ఎక్కువైపోయాయి. చంద్రశేఖర్‌గారును ఎవరితోటి కలువవమంటారు. పరిస్థితి ఆరోగ్యంగా లేదు. బహుళమైన ముఖ్యమంత్రుల పరిస్థితి ఉన్నది. ఇంకా ఈ వచ్చిన తెలంగాణా అయోమయంలో పడితే, చంద్రబాబు నాయుడు అయోమయం చేస్తాడనే దృష్టితోటి, ఆయన స్వంత ఆలోచన మీద పార్టీని కొనసాగించడం వల్ల కొంతమందికి మేలు జరిగింది. దాని వల్ల కొంత మేలు జరిగింది. ఎందుకు పనికిరాని 10, 15 మంది చంద్రబాబు నాయుడు వారసలు చట్ట సభలలోకి వచ్చారు. వారు ఇంకా కొంచెం పొరపాటు జరిగితే ఇంకా నష్టపోయే పరిస్థితి ఉన్నది. తెలంగాణా కొరకు 14 సంవత్సరాలు పోరాటం చేసి, 2009వ సంవత్సరంలో ఆమరణ నిరాహార దీక్షచేసినటువంటి చంద్రశేఖర్‌గారు, చాలా మంది విద్యార్థులను, ఉద్యోగులను, మేధావులను మమేకం చేసి, ఎన్నో పోరాటాల తరువాత సకల జనుల సమ్మె ద్వారా ఉత్తేజపరచి, గ్రామాలలో వంట వార్పు కార్యక్రమం, బతుకమ్మల కార్యక్రమం ద్వారా, వివిధ తంతుల ద్వారా తెలంగాణా ప్రభుత్వం తెచ్చిన మన ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ఎన్నోవిధాల యోగ్యుడు. గ్రామీణ ప్రాంతాన్ని అర్థం చేసుకున్నవారు. ఇక్కడున్న ఏ జిల్లాకు ఎక్కడ ఏనది పుడతది, ఏ భూమి ఎటువంటిది, ఇక్కడ నుంచి ఎటుపల్లం, ఎటు వంపు అని, జియోఫిజికల్‌గా అర్థం చేసుకున్న ముఖ్యమంత్రిగారు. నిజంగా ఆనాడు నేను అన్నట్లు దేవుడు పంపిన దేవదూత లాసే ఆయన ముఖ్యమంత్రి కావడం వల్ల ఈ కార్యక్రమాలు నడుస్తున్నాయి. ఆంధ్రులు తలపెట్టే ఈ పదిసంవత్సరాల ఉమ్మడి పరిపాలనలో దేశభక్తి ఉన్నవాళ్లు, తెలంగాణాకు సంబంధించిన వారు ఎవరూ ద్రోహం తలపెట్టద్దు. ఏదున్నా మనసు మార్చుకుని ఈ తెలంగాణా ప్రభుత్వం సాఫీగా నడవడానికి తెలంగాణ తొలి ప్రభుత్వానికి, నవ ప్రభుత్వానికి అందరం సహకరించే పద్ధతిలో ఉండాలి. పాలకపక్షంలో కూడా ఇప్పుడు హరీశ్‌రావుగారు చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా అందరి పోరాటం వల్లనే ఈ తెలంగాణా వచ్చింది కాబట్టి పార్టీలకతీతంగా సహకరించుకుందామని పదేపదే యాద చేస్తున్నారు. అయోమయ పరిస్థితిలో పార్టీ పూర్తిగా అబాసుపాలు కాగా, రాష్ట్రం అబాసుపాలు కాగా ఈ పది సంవత్సరాల ఉమ్మడి పరిపాలనలో మరింత దోపిడీకి గురవుతుందనే ఆలోచనతో సాహసోపేతంగా ఒక నిర్ణయం తీసుకున్నాము. ఆ నిర్ణయం మీకు తెలిసిందే. కె.సి.ఆర్ గారు తమ నాయకత్వంలో పార్టీల కతీతంగా నవ తెలంగాణా నిర్మాణం కొరకు చాలా ప్రయత్నం చేస్తున్నారు. చాలా సాహసోపేతంగా లక్షఆరు వందల ముప్పై ఎనిమిది కోట్ల బడ్జెటును పెట్టారు. అందులో 51 వేల కోట్ల రూపాయలు ప్లాన్, 48 వేల కోట్ల రూపాయల పై చిల్లరతోటి నాన్-ప్లాన్‌తో బడ్జెటును పెట్టారు. గ్రామీణ ప్రాంత పరిస్థితులను

అర్థం చేసుకొని తెలంగాణా అభివృద్ధి కొరకు అన్నీ ఆలోచించి బడ్జెటులో చాలా కార్యక్రమాలు రూపొందించడం జరిగింది.

2.40 మ. తెలంగాణ ప్రభుత్వ కేబినెట్‌లో ఉన్న ఆర్థిక మంత్రిగారు అనుభవం ఉన్న వారు, గ్రామీణ వ్యవస్థను బాగా అర్థం చేసు కున్న వ్యక్తి. పీడిత వర్గాల నుంచి వచ్చిన వ్యక్తి. అన్ని విషయాలను ఆయన బాగా ఆలోచించే ఈ బడ్జెటుని ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిది జిల్లాలను వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించినందున మన మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ప్రణాళికాబద్ధంగా ఈ తెలంగాణాను నవ తెలంగాణ, అభివృద్ధి తెలంగాణగా చేస్తూ, దోపిడీ తెలంగాణాకు దూరం చేయాలనే ఆలోచనతో ఆగస్టు 19వ తారీఖున చారిత్రాత్మకమైన సర్వే చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో అవసరం లేని వాళ్ళు లబ్ధి పొందడం, అవసరమైన వాళ్ళకి దొరకక పోవడం జరిగింది. ఈ అవకతవకలు సరిచేయడానికి, నవ తెలంగాణ నిర్మాణం కొరకు డీటైల్స్ అన్నీ సేకరించడం జరిగింది. ప్రపంచంలో ఎక్కడా లేనిది ఒకేరోజు ఈ పదిజిల్లాల నవ తెలంగాణలో విజయవంతంగా సర్వే జరిగిందంటే మన చంద్రశేఖర్‌గారిమీద ప్రజలకున్న నమ్మకమేంటో దీనిద్వారా అర్థమవుతోంది. ఆ సర్వేద్వారా మన గ్రామం-మన ప్రణాళిక, మన మండలం-మన ప్రణాళిక, మన జిల్లా-మన ప్రణాళిక ద్వారా మన రాష్ట్ర ప్రణాళికను విజయవంతం చేయడానికి దోపిడీలేని అభివృద్ధి నిరోధకులను అంటగట్టి అణగదొక్కే సుపరిపాలన అందించే చంద్రశేఖర్‌గారి నాయకత్వంలో చాలా కార్యక్రమాలు చేస్తుండ్రు.

అప్పటి ప్రభుత్వంలో నవ తెలంగాణ రాష్ట్రం సాధించడానికి అమరులైనటువంటి దాదాపు 1200 మంది అమరులలో అప్పుడు తయారైన రిపోర్టు ప్రకారం 459 మంది అమరులకు పది లక్షల రూపాయల చొప్పున మంజూరు చేయడానికి నిర్ణయం చేశారు. దీనికొరకు వంద కోట్ల రూపాయలు పెట్టారు. దీనిని అర్హులైన అందరికీ ఇచ్చే పరిస్థితి ఉన్నది. మంత్రులందరూ చెప్తుండ్రు. ఇంకెంతమందైనా ఉన్నా వారితోపాటు 1969నాటి తెలంగాణ పోరాటంలో అమరులైన 390 మందికి కూడా ఇచ్చే ఏర్పాటు చేస్తామంటుండ్రు. తెలంగాణాలోకి ఇప్పుడే అడుగుపెట్టినాం కనుక నిస్పృహ, నిరాశ పడపాల్సిన అవసరంలేదు. గోరంతలు, కొండంతలు చూపించి అభాసుపాలు చేసే ప్రయత్నం చేసేవాళ్ళకు తగినబుద్ధి చెప్పే పద్ధతిలో ఇక్కడి జనమున్నారు. చట్ట సభలలోనూ ఉన్నారు. పంట నష్టాలకి సంబంధించి పేరుకుపోయి ఉన్న నిధులను ఇయ్యలేకపోతే, దాదాపు రు.400 కోట్ల రూపాయలు బ్యాంకులకు పంపించి విడుదల చేయడం జరిగింది. అలాగే అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతాంగాన్ని బ్యాంకుల రుణాల నుండి విముక్తి చేయడానికి ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన విధంగా ఇన్‌స్టాల్‌మెంట్‌లో రు.4250 కోట్లు బ్యాంకులకు జమ చేయడం జరిగింది. లక్ష రూపాయలలోపు ఉన్న అప్పుదారులందరూ లబ్ధిపొందిండ్రు. మిగిలినది కూడా గ్రాడ్యుయల్‌గా వస్తది. దానిద్వారా మరలా రీషెడ్యూల్ అయ్యి మరలా అప్పు పొందడానికి ఆస్కారం ఏర్పాటు చేసిండ్రు. సరైన టైములో చాలా ఊరట కలిగించుండ్రు. ఇప్పటికి ఏ.పి ప్రాంతములో కూడా చాలా వాగ్దానాలు చేసిండ్రు. కాని, ఏ ఒక్కటీ అమలుకాలేదు. మిగిలిన పధ్నాలుగు, పదిహేను కోట్ల బాపతు కూడా తప్పకుండా రిలీజ్ చేసే ప్రయత్నముంది. మన ముఖ్యమంత్రిగారు తప్పకుండా మాట నిలుపుకునే వ్యక్తి. ఆయన స్థితప్రజ్ఞుడు. స్థితప్రజ్ఞత అంటే అర్థం చేసుకోవాలి. ఇక్కడ నోటి నుండి ప్రశ్నరాగానే వెంటనే దానికి ఆన్సర్ చెప్పే ప్రజ్ఞా పాటవం కలిగినటువంటి గొప్పవ్యక్తి మన చంద్రశేఖర్‌రావుగారు. ఆయన ఏ మాటాకూడా మాటలగారడీలాగా కాకుండా దానిని క్రియాశీలంగా జరుపడానికి అహర్నిశమూ ఆలోచించే గొప్ప వ్యక్తి కనుక ఆయన ఈ ఋణాల రీషెడ్యూల్ కార్యక్రమంతోపాటు ఇంకా ఏ వృత్తివారినీ విడిచిపెట్టలేదు. గొర్రెలకాపలాదార్లను, కోళ్ళ పెంపకందార్లను, వ్యవసాయదార్లను అందర్నీ ఆదుకుండు.

ఆసరా కార్యక్రమంద్వారా దాదాపు వందలాది కోట్ల రూపాయలు కేటాయించిండు. రు.200 ఉన్న వితంతువులు, వృద్ధుల పింఛనును ఇప్పుడు రు.1000కు, రు.500 ఉన్న అంగవైకల్య పింఛనును రు.1500కి పెంచింది ఈ ప్రభుత్వం. గీత కార్మికులకు, చేనేత కార్మికులకు, బీడీ కార్మికులకు, తుదకు సమాజ ఆదరణకు దూరంగా ఉంచబడిన ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులకు కూడా పింఛన్ ఇచ్చే పరిస్థితి మన చంద్రశేఖర్‌రావుగారి ప్రభుత్వం చేసిందంటే హర్షించదగిన విషయంగా భావిస్తున్నాను. మన సమాజంలో 50 శాతం కన్నా ఎక్కువగా బి.సి వర్గాలున్నాయి. 15.4 శాతం ఉన్న ఎస్.సిలకు రు.700 కోట్లపైచిలుకు, 9 శాతం ఉన్న ఎస్.టిలకు రు.500 కోట్ల పైచిలుకు కేటాయించారు. 50 శాతం కన్నా ఎక్కువ ఉన్న బి.సిల గురించి ఎలాంటి కేటాయింపులు చేయలేదు. ప్లాన్, నాన్‌ప్లాన్ తోటే లబ్ధి పొందాలనే పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉంది. ముఖ్యమంత్రిగారే కానీ, మంత్రిగారే కానీ రిప్రజెంటేటివ్ ఎవరున్నా కానీ ఈ పరిస్థితిని...............

శ్రీ యం. రంగారెడ్డి: ఒక్క మంత్రి కూడా హౌస్‌లో లేరు సార్.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధికార పార్టీ సభ్యులం మేము ఉన్నాం, నోట్ చేసుకుంటున్నాం, మేము ప్రభుత్వానికి తెలియజేస్తాం.

(అంతరాయం)

శ్రీ ఫారూక్ హుస్సేన్ : ప్రతీదానికీ లేవకయ్యా సుధాకర్ రెడ్డీ. అర్థం కాదు. మీకోసం మీ సభ్యుడు చెప్తే అర్థంకాదు. మంత్రి లేకపోవడమనేది కరెక్టు కాదు అధ్యక్షా. కనీసం ఒకళ్ళో, ఇద్దరో ఉంటే సభకు గౌరవం. మాకేమీ అభ్యంతరం లేదు. సుధాకర్‌రెడ్డే రాసుకుంటాడు, సుధాకర్ రెడ్డే రిప్లై ఇస్తాడు. సుధాకర్‌రెడ్డే ముఖ్యమంత్రంటే మాకేం అభ్యంతరం? పాపం సభ్యుడు మాట్లాడుతున్నాడు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మెసేజ్ పంపించాను. పది నిమిషాల్లో మంత్రి గారు వస్తారు.

(అంతరాయం)

శ్రీ ఎస్.రాజలింగం : హమారే బాయిసాబ్ ఫారూక్‌జీ, మీరూ మేము బాల్యమిత్రులం. చంద్రశేఖర్, మీరూ ఎలా క్లాస్‌మేట్సో, మనిద్దరం అంతకంటే ఎక్కువ సన్నిహితంగా ఉన్నవాళ్ళం. మన సమస్యను చంద్రశేఖర్‌గారికి పర్సనల్‌గా చెబ్దాం. కానీ నా దురదృష్టం ఏందంటే మన గౌరవ అధ్యక్షులవారు నిన్న చెప్పంగా కూడా నన్ను ఇప్పుడే బోనులోకి తోలిండు. అయినావారు ఇప్పుడేదో హౌస్ కమిటీ వేస్తామనడానికి మంత్రిగారు ముఖ్యమంత్రిగారిని అడిగి చేస్తామంటే రెవెన్యూ మంత్రిగారు నేన బాధ్యత తీసుకుంటానంటే మీరు బి.సిల కొరకు కూడా బాధ్యత తీసుకుంటే సంతోషమే.

నాకు ఆందోళన పెద్దగా ఏముండదు. సబ్‌ప్లాన్ ముచ్చటే లేదు దాంట్లో. తెలంగాణ పోరాటంలో సకల జనుల సమ్మెల్లో విద్యార్థి, ఉద్యోగులు, ఉపాధ్యాయులందరిలో కూడా బి.సిల పోరాటమే ఎక్కువ. ఆ పోరాటాలు విజయవంతమవడానికి పనిచేసినోళ్ళు నిరుత్సాహపడే పరిస్థితి ఉండకూడని వారితోటి విన్నవించుకుందామనుకున్నాను తప్ప పోరాటం చేసే స్టైల్ కాదు. ఆ భాగ్యంలేకుండా పోయింది. ఆ బాధ్యత మీరు తీసుకుంటే సంతోషం. అలానే మన స్థితప్రజ్ఞుడైన ముఖ్యమంత్రిగారు ఈ గ్రామీణ వ్యవస్థను అర్థం చేసుకున్న వ్యక్తిగా, రైతుబిడ్డగా, స్వతహాగా ఫామ్ హౌజ్‌లో కూరగాయలు అవీ పండించి మంచి ఎక్స్‌పరిమెంట్ చేస్తుండ్రు. ప్రతీ వృత్తికి సంబంధించినవాళ్ళు, వ్యవసాయానికి సంబంధించినవాళ్ళు, సిటీ పరిసరాలలో ఆ క్షేత్రాలు పెట్టి మంచి పంటలు పండించి కూరగాయలు వేరే రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవడం తప్పించే మందం చాలా కార్యక్రమాలు చేస్తుండ్రు. చాలా సంతోషం.

కళ్యాణలక్ష్మి కార్యక్రమానికి కూడా చాలా డబ్బులు కేటాయించడం జరిగింది. షాదీ ముబారక్ అని ముస్లిం వనితలకు కూడా కార్యక్రమాలున్నాయి. బి.సిలలో నికృష్ట జీవితం అనుభవించేవాళ్ళున్నారు. ముదిరాజ్‌లు 8, 9 శాతముంటారు. ప్రస్తుతం ఈ బడ్జెట్ ప్రణాళిక రాసిన రాజేందర్ కూడా ముదిరాజ్ వర్గానికి సంబంధించిన వాడే. వాళ్ళకి ఏ పింఛన్ లేదుసార్. గౌడ కులాలకు, పద్మశాలీలకు, గీత పారిశ్రామికులకు పింఛన్లున్నాయి. స్వాతంత్ర్యం తరువాత ముదిరాజ్‌లు వృత్తి కోల్పోయారు. ఏ చెరువులో నీళ్ళు లేవు, చేపలు పట్టడంలేదు, కాయ కసువు లేదు. వరి అన్నం పోయింది. వాళ్ళకైనా కనీసం ఎలాంటి లబ్ధిపొందే పరిస్థితి లేదు. ఇంకా చాలా వర్గాలు కురుమోళ్ళు, గొల్లోళ్ళున్నారు. అన్నివర్గాలవాళ్ళు పేదరికంతో నికృష్ట జీవితం అనుభవించే పరిస్థితిలో ఉన్నారు. ఈ విషయాలను పెద్దల సభ దృష్టికి తీసుకొచ్చేది, మన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుగారు విడిచిపెడతారని కాదు. తప్పకుండా అమలుచేస్తారనే విశ్వాసమున్నది. చాలా కార్యక్రమాలు చేస్తుండ్రు. రు.51,116 ఆడపిల్లలకిచ్చి, వాళ్ళందరికీ సోదరుడుగా, తండ్రిగా దీవెనలు పొందుతున్నారంటే అది చాలా గొప్ప విషయమే. బీద వర్గాల వారందరికీ సహాయం చేసే పరిస్థితి ఉంది. అలానే గొర్రెల కాపర్లకి కూడా. కిలో రు.500 మటన్ ఉంది. దానిని ఎక్స్‌పోర్టు చేయాలంటే ఎక్కడో ఉంటుంది. మార్కెటింగ్ సదుపాయాలు లేవు. వాళ్ళకు కూడా ఉపాధి కల్పించే ప్రయత్నం చేయాలి. ప్రత్యేకంగా మార్కెటింగ్ సరిగ్గా జరగడానికి రు.400 కోట్లు కేటాయించి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ గురించి కూడా ఆలోచించారంటే రైతాంగం గురించి ఆలోచన చేసినట్లుగా భావిస్తున్నాను. అలానే రైతాంగానికి అన్నివిధాలా ఏలాంటి లోటుపాట్లు రాకుండా చేస్తారనే విశ్వాసమున్నది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, సభంటే గౌరవం. మీరంటే గౌరవం. వ్యవస్థంటే గౌరవం. ఇప్పుడు ఇది ఏడవ రోజు సెషన్. ఇప్పటికి కంటిన్యూగా ఆన్ రికార్డు కూడా పెట్టాను. రెండు, మూడుసార్లు మీ దృష్టికి కూడా తీసుకొచ్చాను. సభ అనేది ఒక పద్ధతి ప్రకారం నడవాలి. ఒక్క మంత్రిగారు లేరు. ఈ రోజు ఏడవరోజు. ఇప్పటివరకూ ముఖ్యమంత్రిగారు కూడా రాలేదు. వస్తే సభకి గౌరవముంటుంది. ఇందులో రాజకీయం లేదు. మాకు వేరే రకమైన బాధలేదు. మేము బాధతో నలుగురైదుగురం కూడా మీ ఛాంబర్‌లో కూర్చుంటాము. వాళ్ళ మాట్లాడనివ్వండి.

(సభ్యులు సర్వశ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డితోబాటు మిగతా కాంగ్రెస్ పార్టీ సభ్యులు, టిడిపి సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ టి. భానుప్రసాదరావు : ఈ సభలో నేను ఐదున్నర సంవత్సరాలుగా ఉంటున్నాను. ఐదున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్‌పార్టీ

ప్రభుత్వంలో ఎన్నో సందర్భాల్లో మేము అడిగినప్పటికీ కూడా మంత్రుల విషయంలో మేము అడిగినప్పటికీ ఏ రోజు లేనటువంటి పరిస్థితి మేము చూశాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చూసినట్లయితే ఈరోజు మొట్టమొదటిసారి కొద్దిగా లేకపోయిన పరిస్థితి ఉంది కానీ, రెగ్యులర్‌గా, కంటిన్యూయస్‌గా ఇక్కడ మంత్రులు హాజరవుతున్నారు. ఉదయం నుంచి మనతోపాటు ఉన్న మంత్రులు కొంతమంది లంచ్‌కి పోయి వాళ్ళ డిపార్టుమెంట్‌కు సబంధించిన వ్యవహారాలు చూస్తుండి ఉండవచ్చు. కానీ ఈ మాత్రం దానికే ప్రతిపక్ష పార్టీలు ఈ విధంగా చేయడం సరైంది కాదు.

శ్రీ ఎన్.రాజలింగం : అధ్యక్షా, అలానే ఫారెస్టును అభివృద్ధి చేయడానికి చాలా ప్రణాళికలు వేసి నియోజకవర్గానికి 40 లక్షలు చెట్ల చొప్పున 230 కోట్ల చెట్లను పెంచి, వాతావరణ సమతుల్యాన్ని పెంచి తద్వారా వర్షపాతం పెంచడానికి పునాదులు వేసింద్రు. ఈ చెరువులు, కుంటలకన్నా మొదలు వాతావరణ సమతుల్యత ద్వారా వర్షపాతం పెంచితేనే ఇవన్నీ జరుగుతాయని వీటికి పునాదులు వేశారు. చాలా సంతోషం. ఈ పరిస్థితి ఏర్పడతది. వాతావరణ సమతుల్యం వస్తుంది. వర్షపాతం పెరుగుతది. 45 వేల చెరువులకుగాను ప్రతి సంవత్సరం 9000 చెరువుల చొప్పున పూడికలు తీసి బలోపేతం చేయడంవల్ల దానిలోని మట్టిద్వారా రైతాంగానికి ఫెర్టిలిటీ పెంచడం వంటి కార్యక్రమాలు రైతుల కోసం నిర్వహించడం చాలా సంతోషం.

ఆ కార్యక్రమంతోపాటు రోడ్ల పరిస్థితి కూడా సుమారు రు.10 వేల కోట్లతో హైదరాబాద్ కేంద్రంగా ఈ నవ తెలంగాణ హెడ్‌క్వార్టర్స్ కేంద్రంగా ప్రతిజిల్లాకు నాలుగులైన్ల రోడ్లను పెట్టించి, ప్రతి మండలానికి డబుల్ రోడ్లను పెట్టించి రోడ్లను అందుబాటులో ఉంచి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని, స్వతహాగా గ్రామీణ ప్రాంతాన్ని అర్థం చేసుకున్న వ్యక్తిగా మన చంద్రశేఖర్‌రావుగారి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు చాలా సంతోషం. దానికిగాను ఈ సంవత్సరం రు.4000 కోట్లు బడ్జెట్‌లో చూపించారు. ఈ రోడ్ల విషయంలో వివక్షతకు గురై 56 సంవత్సరాల నుంచి ఆంధ్రా పాలకుల అభివృద్ధి నిరోధక చర్యలతోటి అన్ని తీరులా నష్టపడిన మనకు క్రమ క్రమంగా ప్రణాళికాబద్ధంగా అవసరాన్ని బట్టి ఇవి సమకూర్చుకునే పద్ధతిలో రు.4000 కోట్లు పెట్టినందుకు చాలా సంతోషం. తద్వారా ప్రాబ్లమ్స్ సరియైతాయి.

అలానే విద్యుత్ విషయం అందరికీ తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సింగరేణి కాలరీస్ ఆదిలాబాద్, కరీంనగర్ బెల్టులో ఉన్న బొగ్గుతో కరెంటు ఉత్పత్తి చేసే కర్మాగారాని ఇక్కడ పెట్టకుండా ఆంధ్రా ఏరియాలో లక్షలాది టన్నుల బొగ్గును తరలించుకొనిపోయి అక్కడ పెట్టి కరెంటుకు ఇబ్బంది వచ్చే పరిస్థితి తెచ్చారు. తద్వారా మనం చాలా అన్యాయానికి గురవుతున్నాం. ఆ బొగ్గు మనది. ఇప్పుడు మనకు ఇబ్బంది ఉన్నది. తుదకు నాగార్జునసాగర్‌లో తయారయ్యే విద్యుత్తులో కూడా మన వాటా మనకు రాకున్నా, ఇప్పుడు పవర్‌లాంటి క్లిష్టపరిస్థితుల నుంచి బయట పడదామనుకున్న పరిస్థితుల్లో వెంకయ్యనాయుడు కేంద్రంలో ఉండడం, ఆయన మోడీగారికి అత్యంత సన్నిహితుడుగా నటించుకుంటూ కేవలం మన తెలంగాణ ప్రాంతానికే గుదిబండగా తయారయ్యారు. దానిని మనమందరమూ అర్థం చేసుకోవాలి. ఇక్కడ ఆంధ్రులు పది సంవత్సరాలుంటారు. ఈ రాష్ట్రాన్నే కాదు వేరే పక్క రాష్ట్రాన్ని కూడా దోచి వందల వేల లక్షల కోట్ల ఆస్తులు పెట్టుకుని ఇక్కడున్నారు. వీళ్ళ కుట్రలు, కుతంత్రాలు కొనసాగకుండా పార్టీలకతీతంగా వాళ్ళకి తగిన గుణపాఠం చెప్పే పరిస్థితులు వస్తాయి. కరెంటు క్లిష్టపరిస్థితిని వారే తయారుచేస్తున్నారు. మన గౌరవ ముఖ్యమంత్రిగారుంటే ఏలాంటి ఇంధనం లేకుండా, ఛత్తీస్‌గఢ్ నుండి 1000 మెగావాట్ల కరెంటు తెచ్చుకోవాలంటే ఎంతో శ్రమ పడాల్సి వస్తోంది. దాదాపు రు.200 కోట్లు ఖర్చుపెడుతున్నాము. ఖర్చు వృధాపోయే దానికి బదులు మనకిక్కడ 20 వేల పంపుసెట్లు ఉన్నదానికి కేంద్రం కూడా సబ్సిడీ ఇస్తుంది. మనం కూడా కొంచెం సబ్సిడీ ఇచ్చి ఈ సోలారు బాపతు పెడితే రైతులయొక్క కడగండ్లు తగ్గిపోతాయి. మిగతా కరెంటు సమస్య గురించి బజారులో విమర్శించే పరిస్థితి ఉండదని వారి దృష్టికి తీసుకొద్దామనుకున్నాం. సోలార్ వల్ల మన ప్రతిష్ట నిలుస్తది. రెండు నెలల క్రితం జనగాం నియోజకవర్గంలో చేర్యాలకు ఆరు కిలోమీటర్ల దూరంలోనే ఒకసంస్థ వచ్చి ఒక యాభై ఎకరాలలో సోలార్ పెట్టి నెలా పదిహేను రోజుల్లో మొత్తం పూర్తిచేసి సబ్‌స్టేషన్‌కు పది మెగావాట్ల కరెంటు అందించింది. ఇట్లా సబ్ స్టేషన్లు ఉన్న దగ్గర పదో, ఇరవైయ్యో మెగావాట్లను ఉత్పత్తిచేయడానికి అనుమతిస్తే సోలార్ విద్యుత్తును తయారుచేసే వాళ్ళు చాలామంది ఉన్నారు. ఈ కరెంటు సమస్య నుంచి శాశ్వత పరిష్కారమయ్యే పరిస్థితి ఉంటది.

ఈ స్థితప్రజ్ఞుడైనటువంటి, ఈ తెలంగాణ ప్రాంతంయొక్క అణువణువుని అర్థం చేసుకున్న గొప్ప వ్యక్తి, పేదలకు అండదండగా ఉండి, అహర్నిశమూ ఆలోచించే వ్యక్తి యొక్క సుపరిపాలన బాగుంటుంది. ఈ కార్యక్రమంలో నన్ను ఇన్‌వాల్వ్ చేసి, భాగస్వామ్యం చేసి ఈ బడ్జెట్‌మీద నన్ను ప్రసంగించడానికి అనుమతించిన మీకు ధన్యవాదాలు చెప్తూ నా ఆందోళనను కొంచెం

మీరు గుర్తించైనా మీకుండే సాన్నిహిత్యంతోటి మీరు వారి దృష్టికి తీసుకుపోయి ఈ తెలంగాణ ప్రాంత సమస్యలను సరిచేయాలని కోరుకుంటూ ఈ అవకాశాన్ని కల్పించిన మీకు ధన్యవాదాలు చెప్తూ, శెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

3.00 మ. శ్రీ బలసాని లక్ష్మీనారాయణ : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత మొదటిసారి జరుగుతున్నటువంటి శాసన మండలిలో బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు నాయొక్క ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. సభ అనేది అందరికీ సంబంధించినటువంటిది. మీరు కూడా గతంలో సభలో ఉన్నారు. మన పక్కనున్నటువంటి మిత్రులు పాలకవర్గంలో ఉన్నారు. గౌరవ మంత్రి జగదీశ్‌గారు ఇప్పుడే సభలోకి వచ్చారు.

(గౌరవ మంత్రి వర్యులు శ్రీ ఎస్.జగదీశ్‌రెడ్డి గారు సభలోకి వచ్చారు.)

అనేక సందర్భాలలో సభలో మంత్రులు లేకపోవడం జరిగేది. కానీ అదృష్టమో, దురదృష్టమో సభ్యులు రాజలింగంగారు లంచ్ తరువాత స్పీచ్‌మొదలు పెట్టిన తరువాత మంత్రిగారు సభలో లేరు. దీనికే నిన్నటిదాకా అధికారంలో ఉన్నటువంటి మన సోదరులు వాకౌట్ చేసి వెళ్ళిపోయారు. చాలా సంతోషం. వాళ్ళు ఎటు తిరిగీ ప్రజలకు సంబంధించిన బడ్జెట్‌ను ఎప్పుడూ రూపొందించిన సందర్భాలు లేవు. వాళ్ళ అవసరాలకనుగుణంగా, కాంట్రాక్టర్లు చెప్పినటువంటి బడ్జెట్‌ను రూపొందించేవాళ్ళు. లేదంటే పారిశ్రామికవేత్తలు ఎవరైతే ఉన్నారో వాళ్ళు చెప్పినటువంటి బడ్జెట్ తయారుచేసి ఇస్తే చదివినటువంటి వ్యక్తులు వాళ్ళు. ఈరోజు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత తెలంగాణ పేద ప్రజలు కోరుకున్నటువంటి, వాళ్ళ ఆశలు నెరవేర్చే విధంగా ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్‌గారు, గౌరవనీయులు మన ఆర్థికమంత్రి రాజేందర్‌గారు, మన శాసన మండలిలో ఆర్థిక శాఖ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినటువంటి డిప్యూటీ ముఖ్యమంత్రి రాజయ్యగారికి నేను అభినందనలు తెలియజేసుకుంటున్నాను. ఇప్పుడు మంత్రిగారు వచ్చారు కాబట్టి మా సోదరులందర్నీ రావలసిందిగా కోరుతున్నాను.

స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర్నుంచి అనేక బడ్జెట్‌లు మనం చూస్తున్నాము. కాంగ్రెస్‌పార్టీ వారికి, ప్రతిపక్ష పార్టీలవారు ఈ బడ్జెట్ ప్రసంగాలు వినలేక, లేకపోతే ప్రజలకు సంబంధించినటువంటి ప్రజా రంజకమైన బడ్జెట్ పెట్టినటువంటి ప్రభుత్వంయొక్క గొప్పతనాన్ని వినలేక వాళ్ళు పక్కకు పోయినటువంటిదిగా నేను భావిస్తున్నాను. అందుకని సోదరులు ఇప్పటికైనా రావలసిందిగా నేను కోరుతున్నాను.

ఈసారి బడ్జెట్ కూడా తెలంగాణ ప్రజల ఆశయాలకు అనుగుణంగా రు.1,00,637 కోట్ల బడ్జెట్‌ను ఈ రాష్ట్రంలో ఈయొక్క పది నెలలకే ప్రవేశపెట్టినటువంటి పరిస్థితి ఉంది. దీంట్లో అనేక రకాలుగా అణగారిన వర్గాలు లేకపోతే ఆసరా లేనటువంటి వాళ్ళకోసం మొన్న 8వ తారీఖునాడే ఆసరా పథకాన్ని కూడా ముఖ్యమంత్రిగారు, మంత్రులు, శాసన సభ్యులు అందరూ కూడా వారి వారి నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగింది. ఒక రూ.2000/ ఇచ్చే ఈ పింఛను పథకాన్ని ఈరోజున రూ.1000 చేశారు. వృద్ధులకు కానీ, వితంతువులకు కానీ, అణగారిన వర్గాలలో ఉన్నటువంటి ఆదుకునేవారెవరూ లేక కొడుకులుండీ, కూతుర్లుండి వాళ్ళని ఆదరించని సందర్భంలో ప్రభుత్వం ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నది. వికలాంగులకు కూడా ఆనాడు రూ.500 ఉంటే ఈనాడు రూ.1500 చేసిన అంశాన్ని కూడా మనమందరమూ చూసినాం. అందుకని నేను ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. మంచి కార్యక్రమం తీసుకుని వారి కాళ్ళమీద వారు నిలబడేలాగ, ఎవరీ మీదనో తాము భారంగా ఉన్నామని వారు భావించకుండా, వాళ్ళ పిల్లల్ని కూడా వాళ్ళు ఆదుకునే విధంగా ఈరోజు ప్రభుత్వం ఆసరా అనే పథకాన్ని తీసుకువచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

ఈరోజు కులవృత్తులు క్షీణించి పోతున్నాయి. ఇవాళ చేతివృత్తులు, కులవృత్తులు, బలహీనవర్గాల ప్రజల కోసం బడ్జెట్‌లో మంచి కార్యక్రమాలు తీసుకున్నారు. ఎవరైతే ఈ రాష్ట్రంలో, దేశంలో జనాభాలో సగం కన్నా ఎక్కువున్నటువంటి బలహీన వర్గాలు, కులవృత్తులు, చేతివృత్తులు, సంచార జాతుల వారిని మనం ఆదరించాల్సిన అవసరముంది. ఎస్.సి, ఎస్.టిలకోసం ప్రభుత్వం పెట్టిన సబ్‌ప్లాన్ మాదిరిగానే బి.సిలకు కూడా పెట్టాల్సిన అవసరముంది. అందులో 150 కులాలున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా, ఇంత ఎక్కువ జనాభా ఉన్నా కనీసం బలహీన వర్గాలకు సంబంధించినటువంటి శాఖ కూడా కేంద్రప్రభుత్వంలో లేకపోవడం దురదృష్టకరం. మాకు స్వాతంత్ర్యం రావాలంటే తెలంగాణ ప్రభుత్వం రావాలనీ, ప్రత్యేక రాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేసి, సుమారు 4000 మంది విద్యార్థులు ప్రాణదానం చేసినటువంటి పరిస్థితిని మనమందరమూ చూశాం. కనుక బి.సి సబ్‌ప్లాన్‌ను కూడా ఏర్పాటు చేసి వాళ్ళందర్నీ ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కొన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ఓటు బ్యాంకుగా వాడుకుని ఏదైతే కూడా మనకు అనుకూలంగా లేవనే పరిస్థితులను మనం చూశాం. గీత కార్మికుల కోసం 767 జీ.ఓను తీసుకొచ్చి వాళ్ళ వృత్తిపైనే దెబ్బ కొట్టినటువంటి విధానాన్ని చూశాం. వారికి కావలసినటువంటి వృత్తి చేసుకునే వృత్తిని కూడా లిక్కర్ లాబీకి, వైన్ షాపు డీలర్ల యొక్క లాబీకి తలవొగ్గి బలహీనవర్గాలైన గీత కార్మికులకు అన్యాయం చేసిన పరిస్థితిని గమనించి, ఎన్నికలలో హామీ ఇచ్చిన దానికనుగుణంగా ముఖ్యమంత్రిగారు మొన్న 767 జీ.ఓను రద్దుచేసి, హైదరాబాద్ కార్పొరేషన్, మిగిలన కార్పొరేషన్లకు 50 కి.మీల పరిధిలో చెట్లు ఉన్నా, లేకపోయినా దూర ప్రాంతాలనుంచి తీసుకొచ్చి కల్లు అమ్ముకునే దానికి ఇవాళ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రిగారిని, ఆ శాఖమంత్రిగారిని ప్రత్యేకంగా మీద్వారా అభినందిస్తున్నాను. కానీ ఈ జీ.ఓ వచ్చిన తరువాత పూర్తి స్థాయిలో ఇంకా అమలు జరగకముందే, షాపులు పెట్టకముందే ఇది కల్తీ కల్లు అనీ, లేకపోతే మనుష్యుల ప్రాణాలు తీసేదనే ఆరోపణలు చేస్తున్నారు. దానిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇవాళ బి.సిల కోసం రూ.2000 కోట్ల బడ్జెట్ పెట్టినందుకు ముఖ్యమంత్రిగారిని, సాంఘిక శాఖ మంత్రిగారిని అభినందిస్తున్నాను.

మనకు సాగునీటికంటే కూడా ముఖ్యంగా త్రాగునీరు ప్రధానమైనటువంటిది. ఇవాళ గిరిజన ప్రాంతాలలో మలేరియా, డయేరియా, డెంగ్యూ వస్తోందంటే కారణం త్రాగడానికి వాళ్లకు మంచినీళ్ళు లేకపోవడంవల్లనే. పరిశుభ్రమైన నీళ్ళు లేకపోవడం, ఫిల్టర్ నీళ్ళు తాగకపోవడం, తాగడానికి ప్రభుత్వాలు మంచినీళ్ళు ఇవ్వలేని పరిస్థితుల్లో కొండల్లో, కోనల్లో ఉన్నటువంటివాళ్ళు చెరువుల్లో, కుంటల్లో చెలిమలు తీసుకుని నీళ్ళు తాగడంవల్ల వారి ఆరోగ్యాలు పాడవుతున్నాయి. భద్రాచలం, చితూరు, వాజేడు, గుండాల, ఏటూరు నాగారం, ఆదిలాబాద్ జిల్లాలో త్రాగడానికి నీరులేని గిరిజన ప్రాంతాల్లోనే ఈ వ్యాధులు వస్తున్నాయనే విషయాన్ని ఈ ప్రభుత్వం గ్రహించినందుకు కూడా నేను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

రు.25,000 కోట్లతో పెట్టిన వాటర్ గ్రిడ్‌కోసం ఈ సంవత్సరం రు.2000 కోట్లు కేటాయించారు. ప్రతీ ఇంటికి కుళాయి నీరు ఇవ్వాలని ఈ ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమం. 60 సంవత్సరాల తరువాత ఈ ప్రభుత్వం త్రాగునీటికోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ముఖ్యమంత్రిగారికి, ఆ శాఖ మంత్రిగారికి అభినందనలు తెలియజేసుకుంటున్నాను. ఇది అమలుచేయాల్సినటువంటి అవసరముంది. ప్రతీ పేదవాడికీ కనీసం త్రాగడానికి నీళ్ళివ్వాల్సిన అవసరముందని గుర్తించిన మన ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

సాగునీటికి రు.6500 కోట్లు కేటాయించారు. కానీ గతంలో జలయజ్ఞం పేరుతో కొన్ని వేల లక్షల కోట్లు దుర్వినియోగమాయ్యాయి. దీనిమీద విచారణ చేయాల్సినటువంటి అవసరమున్నది. జలయజ్ఞం పేరుచెప్పి దోచుకున్నటువంటి కాంట్రాక్టర్ల దగ్గర ఆర్.ఆర్ యాక్టు కింద రికవర్ చేయాల్సిన అవసరముంది. వేలకోట్ల రూపాయలు జలయజ్ఞానికి కేటాయించి ఎక్కడా ఒక్క ఎకరానికి కూడా నీరిచ్చినటువంటి పరిస్థితిలేదు. మా జిల్లాలోనే వెంకటాపురం మండలం పాలెంవాగు ప్రాజెక్టుకు మొట్టమొదట రూ.50 కోట్లు కేటాయించగా, అంచనాలు పెరిగి రూ.120 కోట్లయ్యింది. కానీ ఈరోజు వరకూ ఒక్క ఎకరానికి కూడా నీళ్ళిచ్చినటువంటి పరిస్థితి లేదు. అది రెండుసార్లు ప్రాజెక్టు తెగిపోయింది. మేము అనేక సందర్భాలలో ఆ ప్రభుత్వానికి చెప్పినా పట్టించుకోలేదు. దీనిని విచారణ చేయాలని ఇప్పుడు మంత్రిగారిని కోరుతున్నాము. భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావుగారిని అభినందించాల్సిన అవసరముంది. మేము అన్ని రాజకీయపార్టీలు పాలకపక్షంతోపాటు ఆనాడు ప్రభుత్వంలో ఉన్న శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులందరూ ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చి నాగార్జునసాగర్ టేల్‌పాండ్ వల్ల నష్టం జరుగుతుంది, రద్దుచేయండని, ఇప్పటికే దానికి రూ.500 కోట్లు కేటాయించారని చెప్తే, ఆ ప్రభుత్వాలు ఇద్దరు ముఖ్యమంత్రులు ఎవరూ కూడా చెవిన పెట్టిన పరిస్థితి లేదు. కానీ ఈ ప్రభుత్వం వస్తూనే ఈ ప్రాజెక్టును మేము రద్దుచేస్తున్నామని మొన్ననే మంత్రిగారు చెప్పారు. కానీ దానిమీద సుమారు రూ.800కోట్లు ఖర్చుపెట్టినట్లు నాకున్నటువంటి సమాచారం. దానిని కూడా రికవరీ చేయాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనితోపాటు దుమ్ముగూడెం దగ్గర ఒక లిఫ్ట్ ఇరిగేషన్, ఇందిరాసాగర్ దగ్గర రెండు లిఫ్ట్ ఇరిగేషన్‌లున్నాయి. ఇందిరాసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ అనేది మా సోదరుడు సుధాకర్ రెడ్డిగారు కానీ, మేము కానీ దీనికి ఫీజుబులిటీలేదు, ఇది వయబుల్‌కాదని అనేకసార్లు శాసనమండలిలో చెప్పాము. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ ఈ రోజున దీనికి వయబులిటీలేదని మంత్రిగారు చెప్పారు. దానిని రద్దుచేసి అక్కడున్న పరికరాలను వేరే ప్రాజెక్టుకు పంపించాల్సిందిగా నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఈ విధంగా అనేక అవకతవకలు జరిగినాయి. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో కోట్ల రూపాయలు చేతులు మారిన పరిస్థితిని చూశాం. వాటన్నింటిమీద కూడా ప్రభుత్వం సమగ్రమైన రిపోర్టును తీసుకొని, ఏ ప్రాజెక్టయితే ఆగిపోయిందో, నిధులు కేటాయించాలనుకున్నారో వాటికి ప్రాధాన్యతా ప్రకారంగా, ఏ ప్రాజెక్టుకైతే ముందుగా నీళ్ళు వచ్చి రైతులకు ఉపయోగపడుతుందో దానికి ప్రాధాన్యతను ఇచ్చి క్రమ పద్ధతిలో డబ్బును పద్ధతిగా ఇవ్వాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా, దీపం పథకం గురించి అనేకమంది చెప్పారు. మన ఆర్థికమంత్రిగారు కూడా ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ ఇవాళ పది లక్షల గ్యాస్ కనెక్షన్‌ల కోసం ఇప్పటికే రూ.100 కోట్లు కేటాయించామని చెప్పారు. వారిని అభినందిస్తున్నాం. కేటాయించిన ఈ రూ.100 కోట్లు ఖర్చు పెట్టగలిగితే మనం మహిళలకు కావలసిన దీపం పథకంలో ప్రతి ఒక్కరికీ గాస్ కనెక్షన్ సమకూరుతుందని భావిస్తున్నాము.

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడడానికి కారణమైన అమరువీరుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షలు కేటాయించినట్లు బడ్జెట్‌లో చూశాం. కానీ నేను కోరేది ఏమిటంటే ఇంకా సమగ్రమైనటువంటి సమాచారం తీసుకొని ఎవరైతే ఈ ఉద్యమంలో పాల్గొని అమరులయ్యారో వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన పరిస్థితి ప్రభుత్వానికీ, ప్రజా ప్రతినిధులందరికీ ఉంది. అందుకని మానవతా దృక్పథంతో, విశాల దృక్పథంతో ప్రభుత్వం ఇంకా బాగా సర్వే జరిపించి, సమాచారం తెప్పించుకుని ఏ ఒక్క అమరుడి కుటుంబాన్ని వదిలిపెట్టకుండా ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, రూ.10 లక్షలు శ్యాంక్షన్ చేసినందుకు ముఖ్యమంత్రిగారికి నేను అభినందనలు తెలియచేసుకుంటున్నాను.

ఇన్‌పుట్ సబ్సిడీ అనేది ఇవాల్టిది కాదు. 2010-11 సంవత్సరం నుంచి అనేక సందర్భాల్లో ఒక పక్క రైతుల ఉద్యమాలు, రాజకీయ పార్టీల ఉద్యమాలు చేసినా గత ప్రభుత్వానికి కనీసం కనివిప్పు కలగలేదు. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు సుమారు రూ.480 కోట్లు విడుదల చేసి రైతులను ఆదుకున్నందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియచేసుకుంటున్నాను.

ఎర్రజొన్నల విషయంలో కూడా సుమారు రూ.11.50 కోట్లు కూడా విడుదల చేశారు. మార్కెట్‌లో అసమానతలు ఉన్నప్పుడు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ కోసం సుమారు రూ.400 కోట్లు కేటాయించినందుకు కూడా అభినందిస్తున్నాను. అదేకాదు ఈ ప్రభుత్వ వాగ్దానంలో ప్రధానమైనటువంటిది దళితులు, భూమి లేనటువంటివారు ఎక్కడా ఏ ఆసరా లేని కుటుంబాలేవైతే ఉన్నాయో వారికి మూడు ఎకరాలు ఇవ్వాలనే నిర్ణయం తీసుకుని మొన్న ఆగస్టు 15వ తేదీనే దీనిని ప్రారంభించడం జరిగింది. ఇంతపెద్ద ఎత్తున ఈ కార్యక్రమం జరుగుతుంది ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున చేయలేదు. ఒక ప్రయత్నం చేయడమే కాకుండా మొన్న కొంతమందికి ఇవ్వడం జరిగింది. ఈ అయిదు సంవత్సరాలలో ప్రతీ పేదవాడికీ 3 ఎకరాల భూమిని ఇవ్వాలనే లక్ష్యముంది. కానీ ఇవాళ భూముల రేట్లు పెరిగినటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం దానిని కూడా దృష్టిలో పెట్టుకుని, ఇంకా చాలా మంది ఆక్రమణలలో ఉన్న ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే జరిపించి ఈ ప్రభుత్వ భూములెక్కడైతే ఉన్నాయో వాటిని తీసుకుని ఖచ్చితంగా ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది కాబట్టి ఇది ఖచ్చితంగా సాధ్యమయ్యేపనేననీ, ఈ ప్రభుత్వం చేస్తుందనీ, ముఖ్యమంత్రిగారు దీనిని అమలుచేస్తారనే విశ్వాసంతో వారిని అభినందిస్తున్నాను.

మన ముఖ్యమంత్రిగారు మానస పుత్రిక కళ్యాణలక్ష్మి అనే పథకానికి కూడా ఎన్నికల మేనిఫెస్టోలో లేకపోయినా ఇక్కడున్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఎస్.సి, ఎస్.టిలు, మైనారిటీలను దృష్టిలో పెట్టుకుని సుమారు రూ.330 కోట్లు కేటాయించినందుకు వాళ్ళని అభినందిస్తున్నాం. భవిష్యత్తులో దీనిని ఇంకా ఎక్కువ పెంచే కార్యక్రమాన్ని చేయాల్సిన అవసరముంది.

నియోజకవర్గ అభివృద్ధి ప్రోగ్రాం కింద శాసనసభ సభ్యులకు, మండలి సభ్యులకు నియోజకవర్గానికి ఒక కోటి నుండి రూ.1.50 కోట్లకు పెంచినందుకు కూడా అభినందిస్తున్నాము. పెంచమని అనేక సందర్భాలలో మనం అడిగాం. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన వెంబడే అడిగీ, అడగకముందే ఇప్పుడు కోటిన్నర రూపాయలిస్తున్నాం, మార్చిలో రెండు కోట్ల రూపాయలిస్తామనేటటువంటి అనౌన్స్‌మెంట్ చేసినందుకు వారిని కూడా అభినందిస్తున్నాం.

మనకున్న సమస్య ఒక్కటే. కరెంటు సమస్య. ప్రభుత్వం వచ్చి అయిదు నెలలవుతోంది. మాట్లాడిన ప్రతి ఒక్కరూ కూడా కరెంటు విషయంలో అనవసరంగా మాట్లాడుతున్న పరిస్థితి ఉంది. కరెంటు అనేది ఒక్కరోజులోనే తీసుకొచ్చే పరిస్థితి కాదు. లేదూ డబ్బు పెట్టి కొనాలన్నా దానికి సంబంధించిన గ్రిడ్ లేకుండా, లైన్లు లేకుండా తాళ్ళతో, స్టోరేజి చేసి తీసుకొచ్చేది కాదు. ప్రభుత్వం ప్రయత్నం చేస్తా ఉంది. దీనికి కారణమేంటి అనే విషయాన్ని మనమందరమూ కూడా గమనించాలి. బొగ్గు ఇక్కడ ఉత్పత్తి అవుతోంది. అటు

గోదావరి, ఇటు కృష్ణా ప్రవహిస్తోంది. మధ్యలో మనమున్నాం. మనకు కరెంటు లేదు. మన బొగ్గుపై తయారయ్యే విద్యుత్తు వేరే ప్రాంతానికి పోతోంది. మనకు లేదు. అక్కడ గ్యాస్ తయారవుతోంది. ఆ గ్యాస్‌తో ఇక్కడ ఒక ప్లాంటు పెట్టాలనే ఆలోచన కూడా గత పాలకులకు రాలేదు. కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలే ఇక్కడ కొనసాగిన పరిస్థితి ఉంది. ఆ ప్రభుత్వంలో మనం కూడా ప్రజా ప్రతినిధులుగా ఉన్నాం. మనం కరెంటుకు ఇబ్బంది పడడానికి ఇవాళ తెలంగాణ ప్రజలు కరెంటుకు ఇబ్బంది పడేదాంట్లో పాత్ర కూడా ఉన్నటువంటి పరిస్థితి. మనమెప్పుడూ ఆ ప్రభుత్వాన్ని నిలదీసి మీరెందుకు ఇక్కడ పవర్‌ప్లాంట్లు పెట్టడంలేదు? తెలంగాణాలో 18 నుండి 19 లక్షల మోటార్లుంటే, ఆంధ్రాలో 6 లక్షల మోటార్లే ఉన్నాయి. కరెంటు ఉత్పత్తి అంతా ఆ పక్కనే జరుగుతోంది. ఇక్కడ కరెంటు కావలసిన పరిస్థితి ఇక్కడుంది. విద్యుత్తు ఉత్పత్తి అంతా కూడా అక్కడ జరుగుతోంది. కానీ విద్యుత్తు కావాల్సిన పరిస్థితి ఇక్కడ ఉంది. ఈ ప్రభుత్వం తీసుకునేటువంటి నిర్ణయాలల్లో బాగంగా చత్తీస్‌ఘడ్ రాష్ట్రంతో ఒప్పందం చేసుకున్నా విద్యుత్తు ఇప్పటికిప్పుడు రాదు. ఒక సంవత్సరమో, ఒకటిన్నర సంవత్సరమో పట్టవచ్చు.

3.20 మ. అలాగే, కరెంటు ఉత్పత్తి అంతా ఆ ప్రక్కే జరుగుతోంది. ఇక్కడ మనకు కరెంటు కావలసిన పరిస్థితి ఉన్నది. ఇందులో మనందరం కూడా ఈ ప్రభుత్వానికి సహకారంగా ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలలో ఈ రోజు చత్తీస్‌ఘడ్ నుంచి అడిగితే, ఈరోజు ఒప్పందం చేసుకున్నా, ఈరోజుకీ రోజు మాత్రం కరెంటు రాదు. అది సుమారు సంవత్సరం, సంవత్సరంన్నర పట్టవచ్చు. ఈరోజు మణుగూరు దగ్గర సుమారు 4,000 మె.వా. పెట్టినా, మరొక దగ్గర పెట్టినా, సంవత్సరం, రెండు సంవత్సరాల ప్రణాళిక తప్ప, ఆరునెలల్లోనో, మూడు నెలల్లోనో వచ్చే అవకాశం లేదు. అందుకని ఆంధ్రప్రభుత్వం కూడా మనకు రావలసిన షేర్ ఇవ్వాలి. అందుకోసం పోరాడవలసిన అవసరం ఉందని, దీనిని అందరూ గుమనించాలని కోరుతున్నాను. ఈ రోజు అన్ని రకాలుగా అంటే నీటిలో, కరంటులో గాని వివక్ష జరిగింది కాబట్టి, ఈ రోజున తెలంగాణా ఉద్యమం రావడంతో, ఈ తెలంగాణా ప్రభుత్వం ఏర్పడింది. దీనిని ప్రజలందరూ గుమనించే, ఈరోజు తెలంగాణా ప్రభుత్వం రావడమే కాకుండా, కేసిఆర్ గారికి పట్టం కట్టిన పరిస్థితిని మనం గుమనించాల్సిందిగా కోరుతున్నాను. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ రోజున చెరువులు, కుంటలకు సంబంధించి ఆ శాఖ మంత్రి శ్రీ టి. హరీష్‌రావు గారు కూడా చాలా సమయం తీసుకుని, చక్కగా అందరికీ విశదీకరించి చెప్పారు. ఇవన్నీ ఏ విధంగా నిర్లక్ష్యం చేయబడ్డాయో, వీటిని ఏ విధంగా ప్రభుత్వం తీసుకోబోతోంది? రేపు తీసుకోబోయే నిర్ణయాలలో మీరందరూ భాగస్వాములు కావాలని చెప్పిన విషయాలు మనందరం గుమనించాలి. అందుకని రాజకీయాలు ఏ విధంగా ఉన్నా, ప్రభుత్వం చేసే కార్యక్రమాలలో మీరందరూ కలిసి అన్ని కార్యక్రమాలలో అందరం కలిసి భాగస్వాములు కావాలంటే పార్టీలో కలుపుకుంటారా అని కొంతమంది సభ్యులు అడిగారు. ఇది వాస్తవం. ఈ విషయాన్ని పెద్దలందరూ చెప్పాలి. ఈరోజు ఆంధ్రా వాళ్లు ఎక్కడున్నా కలిస్తే, ఏ ఊరంటే, మాది తెనాలి అంటే, మీది తెనాలి, మాది తెనాలి అని అనుకుని కలిసి పనిచేస్తూ ఉంటారు. ఈ రోజు తెలంగాణా ప్రభుత్వం, కొన్ని వేలమంది అమరులైనవారితోనూ, కొన్ని సంవత్సరాల పాటు అందరితో పోరాడి, కొట్లాడి సాధించుకున్న ప్రభుత్వం ఇది. కాబట్టి, ప్రతి తెలంగాణా బిడ్డకు ఈ బంగారు తెలంగాణా కోసం కలిసి పనిచేసే భాగస్వామ్యం ఉందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. నేనేమీ గొప్పగా చెప్పలేదు, గౌరవ సభ్యులు అరికెల నర్సారెడ్డిగారు అన్న మాటలే చెప్పాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా ఆవేశంతో మాట్లాడుతున్నారు. నేనేమంటున్నానంటే, ఒకవేళ బాలసాని లక్ష్మీనారాయణగారు కేసిఆర్‌గారిని, తెలంగాణా ఉద్యమాన్ని చూసి అందులో పాల్గొంటే సంతోషించేవాళ్ళం. అధికారం వచ్చాక వారు పార్టీలోకి వెళ్ళి, మేము ఏదో వెళ్ళాం, మిగిలిన వారి గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి ఎలా ఉంటుంది? ఒక రాజకీయ పార్టీ, నాయకుడు, ఎవరు ఏ పార్టీలో ఉండాలనేది తన వ్యక్తిగత నిర్ణయం. దాని గురించి నేను ఎలాంటి కాంట్రవరిస్‌లోకి వెళ్ళదలచుకోలేదు, మాట్లాడదలచుకోలేదు. ఎందుకంటే, మనం ఒక రాజకీయ పార్టీలో ఉండి, అందులో గెలిచి, నిన్నటిదాకా తెలంగాణా ఉద్యమం నడిపింది. అనేకమంది తెలంగాణా ఉద్యమకారులంతా, మీరు ఉద్యమంలో పాల్గొనండి, ఉద్యమ రాజకీయపార్టీలలోకి రమ్మని పిలుపు ఇచ్చినప్పుడు మనం ఎక్కడికి పోయాం? మనం అప్పుడు ఎందుకు పోలేదు? ఈరోజు వారు మాట్లాడుతుంటే, దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. మీరు పార్టీలోకి వెళ్ళారు, సంతోషం. ఇంక దాని గురించి మాట్లాడివాటి గురించి నైతికతను మీరు సమర్ధించుకుంటారో మాకు అర్థం కావడం లేదు. ఎన్నికల ముందు వెడితే మేము సమర్ధించేవాళ్ళం, కానీ, మీరు ఎన్నికల తరువాత వెళ్ళారు.

శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ: అధ్యక్షా, నేను ఏమంటానంటే, ఉద్యమంలోనూ, తెలంగాణా పోరాటంలో ఉన్నానని నేను చెప్పలేదు.

కానీ, బంగారు తెలంగాణా సాధించేందుకు మరియు రాష్ట్ర పునర్నిర్మాణంలోనైనా మా పాత్ర కొంచెమైనా ఉండాలని ఇందులో చేరాము.

శ్రీ ఎం. రంగారెడ్డి: అధ్యక్షా, గతంలో కేసిఆర్‌గారు టిడిపి పార్టీలో డెప్యూటీ స్పీకర్‌గా ఉన్నప్పుడు తన సభ్యత్వం నుండి రాజీనామా చేసి, ప్రజలలోకి వెళ్ళారు. ఆ విధంగా చేస్తే, నిజంగా గౌరవిస్తాము.

శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ: రంగన్నా, అవసరం వచ్చినప్పుడు అన్ని రకాలుగా మనం చేద్దాం. విషయం ఏమిటంటే, ఇది టెక్నికల్ సబ్జక్టు కాబట్టి, నువ్వు మాట్లాడినట్లుగా నేను మాట్లాడను, తరువాత చెపుతాను. మీరు అన్న సందర్భానికి మేము కట్టుబడి ఉన్నాము. అది టెక్నికల్ సబ్జక్టు కాబట్టి, నేను మాట్లాడదలచుకోలేదు. మంత్రి శ్రీ టి. హరీష్‌రావుగారు మాట్లాడేటప్పుడు కూడా ప్రొద్దున అరికెల నర్సారెడ్డిగారు ఈ విషయం మాట్లాడారు. అందరం కలిసి ప్రయాణం చేయండి, ఈ చెరువులు, కుంటలలో చేసే కార్యక్రమంలో అందరూ భాగస్వాములుకమ్మని వారు కోరితే ఇలా భాగస్వామ్యమా అని వారు అడిగారు కాబట్టి, నేను ఎందుకన్నానంటే, ఆంధ్రాప్రాంతంలో ఇది ఒక సామెత, మీది తెనాలి, మాది తెనాలి అని అంటారు. ప్రక్క ప్రక్క మిత్రులు ఎవరైనా ఆ ప్రాంతం వాళ్ళు అయితే, ఇలా అనుకుని, మనమధ్య గొడవలు ఎందుకు, అందరం కలిసిపోదాం అనుకునే సందర్భంగా ఈ సామెతను వాడతారు. ఇప్పుడు నేనేమంటున్నానంటే, మీది తెలంగాణా, మాది తెలంగాణా, అందరం కలిసి ఉందాం, మనకెందుకు కొట్లాటలు.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, మాకు నవ్వు వస్తోంది. బాలసాని మా గ్రూపులో ఎలా అనేవారంటే, అసలు తెలంగాణా....

(అంతరాయం)

శ్రీ జి. జగదీష్ రెడ్డి: (సూర్యాపేట) గౌరవ సభ్యులు మంచి విషయాలే మాట్లాడుతున్నారు. అయితే, మేము ప్రభుత్వంగా ఏ పార్టీలో ఉన్న ప్రజాప్రతినిధులమైన అందరం కలిసి పనిచేసి, అభివృద్ధిలో భాగస్వాములమవుదాము అనేది మా ప్రభుత్వ స్ఫూర్తి. ఎందుకంటే, గత ప్రభుత్వాలను చూసినట్లయితే, అధికార పార్టీకి సంబంధించిన శాసన సభ్యులు, శాసన పరిషత్తు సభ్యులు ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెడితేనే పనులు జరిగేవి, మిగిలినవారికి పనులు జరిగేవి కావు, వారందరూ ఇవన్నీ అనుభవించారు. గత ప్రభుత్వంలో మంత్రుల దగ్గరకి వెళ్ళినప్పుడు మా ఆర్థికశాఖామంత్రి గారు సుమారు లక్షకోట్లతో బడ్జెట్ పెట్టామని, గతంలో వారి నియోజకవర్గంలో రెండు రోడ్లకు సంబంధించి అప్పటి మంత్రి జె.సి. దివాకర్ రెడ్డిగారి దగ్గరకు వెళ్ళినప్పుడు ఆ పేపర్లను వారి ముందే చెత్తబుట్టలో పడేసిన బాధాకరమైన సన్నివేశాలను చూశాము. అటువంటి సన్నివేశాలను చూశాము కాబట్టే, ఇక అది పీడకలలాగా మరచిపోయి, ఆ పాత ప్రాక్టీసును కొనసాగించవద్దని, ఏ పార్టీ ప్రజాప్రతినిధులైనా అభివృద్ధిలో భాగస్వాములమవుదామని, మీ నియోజక వర్గాలలో ఉన్న చెరువులను మీ ప్రాంతాలలో ఎం.ఎల్‌సి. నియోజకవర్గాలు లేకపోయినా, మీ మీ ప్రాంతాలలో ఉండే ఇతర పనులనైనా అందరం కలిసి అభివృద్ధి చేద్దామనే ప్రతిపాదనను మా మంత్రిగారు చెప్పారు. అదే పద్ధతిలో బాలసాని లక్ష్మీ నారాయణ గారు కూడా ఈ రోజు ఉదయం అరికెల నర్సారెడ్డిగారు ప్రస్తావించిన విషయాలనే చెపుతూ, అభివృద్ధిలో భాగస్వాములు కమ్మంటే, మీ పార్టీలోకి రమ్మనా అని అడిగినందుకు, ఇప్పుడు వారు కూడా ఆ విషయాన్ని తెస్తూ, అది కూడా తప్పేమీ కాదు, మీది తెనాలి, మాది తెనాలి అని అనుకునేటప్పుడు మనం కూడా ఒకటైతే తప్పేమిటని అంటున్నారు. మేము చాలా స్పష్టంగా, చాలా ఓపెన్‌గా పారదర్శకంగా ఉన్నాము. మీరు ప్రభుత్వ అభివృద్ధిలో భాగస్వాములైనా తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము, మీరు ఆ నాడు ఉద్యమంలో పార్టిసిపేట్ చేయకపోయినా, ఈ రోజు పునర్నిర్మాణంలో టిఆర్‌ఎస్ పార్టీతో కలిసి పని చేయడానికి వచ్చినా సిద్ధంగానే ఉన్నాము. మేము ఎవరినీ కాదనడం లేదు. మీరు ఎందుకు చేస్తున్నారు? ఎందుకు వస్తున్నారు, ఎందుకు రావడం లేదు పాత విషయాలు, ట్రస్టు భవన్‌లో మీరు ఏమేమి మాట్లాడారు మొదలైనవన్నీ ఎవరూ చెప్పొద్దనే అందరినీ కోరుతున్నాం. గతం గతమే, వాటిని అక్కడే వదిలేసి రండి. పాతవాటిని పెట్టుకుని, వాటిని త్రవ్వుకుని, వ్యక్తిగత విమర్శలు చేసుకోనక్కరలేదు. తప్పకుండా అందరం కలిసి పనిచేసుకుందాం. రాజకీయాలకు సంబంధించి ఎవరి అభిప్రాయాలు వారివే. ఇక అందులో వారి నాయకులు చెప్పినప్పుడు వారు అలా మాట్లాడతారు. దానికివారు ఏం చేస్తారు? తప్పదు. నర్సన్న కూడా ఎన్ని రోజులంటారో, ఏం చేస్తాం, అది వారి ఇష్టమే. ఇప్పటివరకూ మేము ఎవరినీ బలవంతపెట్టలేదు, ఆశ పెట్టలేదు. మేము ప్రత్యేకంగా ఎవరికైనా ఇచ్చేది ఏమి ఉంది? బాలసాని గారు ఆల్‌రెడీ ఎం.ఎల్.సీ.నే. వారికి మేము క్రొత్తగా ఇచ్చేది ఏమి ఉంది? ఏ పార్టీ సభ్యులూ ఆశపడి మా దగ్గరకు రాలేదు. ప్రభుత్వం ఒక మంచి చేస్తోంది, దానిని అభినందించాలని, కలిసి పనిచేద్దామనే ఆలోచనతో వస్తున్నారు. గతంలో ఆ కండువా కప్పుకోలేక నష్టపోయాము, ఇప్పుడు అది

కప్పుకుని సంతోషపడదామని వస్తున్నారు కాబట్టి, దానిని స్వాగతిస్తున్నాం. దయచేసి వ్యక్తిగత విమర్శలకు ఎవరూ పోనక్కరలేదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు గతం ఏమయినా, అందరూ కలిసి పనిచేద్దామంటున్నారు, చాలా సంతోషం, అందులో ఎటువంటి డిస్ప్యూట్ లేదు. మీరు అధికారంలో ఉన్నారు. ముఖ్యమంత్రిగారికి ఒక నిముషం పట్టదు. గత 10 సంవత్సరాలలో పనుల వివరాలు బయటకు తీసేస్తే, అసలు వారు చెప్పినదాని ప్రకారం అపోజిషన్ పనులే కాదు. జే.సి. దివాకర్ రెడ్డిగారి సబ్జెక్టు అయిపోయింది, అది ప్రక్క రాష్ట్రం, ఆయన ముచ్చట ఎందుకు? దానికి తెలంగాణా బిడ్డలుగా మేమందరం బాధపడుతున్నాం. అది ఎవరు చేసినా తప్పే. కానీ, అపోజిషన్ వాళ్లు ఏ పనులు చేయలేదనడం మాత్రం నాకు తెలిసినంతవరకూ మీరు రికార్డులను పరిశీలించి, ఏ డిపార్టుమెంటు చూసినా, ఎన్ని రిప్రజెంటేషన్లు ఉన్నాయో, అన్నీ పరిశీలించండి. మనమందరం కలిసి పనిచేద్దాం, గతంలో అయిపోయినాయి, ఉద్యమాలలో పార్టిసిపేట్ చేయకపోయినా, పునర్నిర్మాణంలో పార్టిసిపేట్ చేయమని అనడం సరికాదు. మేము ఉద్యమంలో పార్టిసిపేట్ చేయలేదా? చరిత్ర అంతా తెలిసి ఎందుకు మాట్లాడుతున్నారు? ఉద్యమం అంటే, మీరు ఒక ఫాంలో చేశారు, మేము ఒక ఫాం లో చేశాం. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీలో సెక్రటరీగా ఉండి, ఎం.ఎల్.సి. పదవికి రాజీనామా చేశాం. అందరి సపోర్టుగా, విద్యార్థుల ఉద్యమ కేసులను విత్‌డ్రా చేయమని ఖమ్మం రోడ్ల మీద కూర్చున్నాం. కాబట్టి, మేము ఉద్యమంలో పార్టిసిపేట్ చేయలేదని, ఇప్పుడు కలిసి రండి.... ఇవన్నీ వద్దు. అందరం కలిసి ప్రయాణం చేద్దాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం. మీరు ఈ ఉద్యమం గురించి మాట్లాడి, మాకు చెపితే ఎలా? ఈ పేటెంట్లన్నీ మీరే చేశారు, అసలు శ్రీమతి సోనియా గాంధీగారు ఇవ్వబట్టే ఈ తెలంగాణా రాష్ట్రం వచ్చింది. ఆన్ రికార్డు మన ముఖ్యమంత్రిగారే చెప్పారు. దయచేసి పాతవిషయాల జోలికి పోకుండా, మీరు అధికార పార్టీలో ఉన్నారు కాబట్టి, కొంత సంయమనం, సమన్వయం ఉండాలి. ఈ రెండు పదాలకు చాలా తేడా ఉంది. మీరు విద్యా శాఖ మంత్రి. మీకు చాలా నాలెడ్జ్ ఉంది. మీకు ఆ రెండు పదాలలో సంయమనం అంటే, కొద్దిగా బ్యాలెన్స్. సమన్వయం అంటే కో-ఆర్డినేషన్. ఈ రెండింటికి అధికార పార్టీ చాలా బాగా తెలుసుకునుంటే బాగుంటుంది.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, మేము ఏది మాట్లాడినా మంత్రిగారు లైట్‌గా తీసుకుంటారు. సభ అంటే, ఇది పెద్దల సభ. గౌరవంగాను, స్పోర్టివ్‌గాను తీసుకోవాలి. గతంలో ఒక నాయకుడు ఇలాగే టిఆర్ఎస్ పార్టీలో గెలిస్తే, 24 మందిలో అందరినీ తీసేసుకుని, మొత్తం పార్టీ లేకుండా చేస్తామనే ఆలోచనను ఆ పార్టీ నాయకుడు చేశాడు. అందుకని ఆ పార్టీ ఏమయిందో, మీకు తెలుసు. మనందరం కూడా ప్రతిపక్షం ఉండాలని కోరుకోవాలి. ఎందుకంటే, ప్రతిపక్షం వలన ఈ ప్రభుత్వానికి మంచి సూచనలు రావడంతో, వాటి మీద మనం పరిపాలన చేసుకోవాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉండాలి. లేకపోతే, ప్రతిపక్షాలు లేకుండానే పరిపాలన చేస్తాం, సభలు పెట్టుకుంటాం అనుకుంటే, నష్టపోయేది మీ పార్టీనే కానీ, మాకేం కాదు. మేము లేకపోతే వేరే వాళ్లు ఉంటారు. టిఆర్ఎస్ పార్టీలో ఈ రోజున దాదాపు 63మంది గెలిచారు. రాజకీయంలో ఎప్పుడూ ఎవరూ శాశ్వతం కాదు, ఎవరి స్వంతం కాదు. ప్రతిపక్షాలు లేకుండా రాజకీయం నడిపించడం కరెక్టు కాదు. ఈరోజు ఉదయం మంత్రిగారు మంచి సలహా ఇచ్చారు. ఎందుకంటే, ప్రతిపక్షాలను కలుపుకుంటూ, అందరూ ఈ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. వాటితరువాత పరిణామాలు ఏ విధంగా మారాయో, మనమందరం చూశాము. అందరినీ కలుపుకోవాలంటే, అందరినీ పార్టీలోకి మార్చేస్తున్నారా, మాకు అర్థం కావడం లేదని అన్నాము. ప్రతిపక్షాలను కలుపుకుని, పరిపాలన నడిపిస్తామని అనండి తప్ప, ప్రతిపక్షాలను కలిపేసుకుంటామనే ఆలోచన మంచిది కాదని ఆ పార్టీకి సలహా ఇస్తున్నాను.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ పెద్దలు శ్రీ సుధాకర్ రెడ్డిగారు సంయమనం, సమన్వయం రెండింటి గురించి చెప్పారు. ఈ ప్రభుత్వానికి సంయమనంగాను, సమన్వయంగాను పనిచేస్తుందనే విషయమే కాకుండా, అందరం కలిసి పనిచేసుకుంటున్నామనేది మీకు అర్థమయింది. మరొక మాట అదనంగా సమ్మిళితంగా పనిచేసుకుంటామని కూడా ఆఫర్ చేస్తున్నాం. ఇందులో ఏం లేదు. సభ్యులు శ్రీ అరికెల నర్సారెడ్డి చెప్పినట్లు గతంలోలాగా మేము ఎవరినో భయపెట్టించో, ఫలానా పనులు చేయమని, ఎవరినీ భయపెట్టించి మేము పనులు చేయలేదు. ఏ సభ్యులైనా రాజకీయాలను వారి అభిప్రాయాలకు అనుగుణంగా మార్చుకునే హక్కు ఉందనేది అందరికీ తెలుసు. ఉదాహరణకు నర్సారెడ్డిగారు తమ పార్టీలో ఏం చేస్తాం, ఇందులో అనవసరంగా వృథా ప్రయాస అవుతోందని, ప్రజలకు సేవ చేయలేకపోతున్నామని, మీతో నేను వస్తానంటే, మేము ఎలా వద్దు పొమ్మంటాము? అలా అనగలమా? అది ఏ సభ్యులైనా కావచ్చు. నాకు నచ్చడం లేదు, నేను ఇంకొకరి దగ్గరకు వెడతానంటే, దానిని

ఎవరైనా ఆపుతారా? లేక బలవంతం చేసి ఎవరైనా తీసుకుపోతారా? గతంలో తీసుకుపోవచ్చు. నేను ఎవరికి చెప్పినా, గతంలో ఒకటి కాదు, వందల వేల సందర్భాలు ఉన్నాయి, టిఆర్ఎస్ ఎం.ఎల్.ఏ.లే కాదు, ఇతర ప్రతిపక్ష పార్టీల ఎంఎల్ఏ.లు, ఎం.ఎల్.సి.లు ఎన్ని విజ్ఞప్తులు తీసుకువెళ్ళినా స్పందించని సందర్భాలు వందలు, వేలు, కోకొల్లలుగా ఉన్నాయి. మరొక మాట చెపితే, మీకు ఆశ్చర్యం వేస్తుంది, గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణా రాష్ట్రం ఏర్పడడానికి కొద్ది రోజుల ముందు విద్యుచ్ఛక్తి, ఇన్‌పుట్ సబ్సిడీల విషయంలో శ్రీ ఈటెల రాజేందర్ గారి నాయకత్వంలో వెళ్ళి కూర్చుంటే, తొక్కుకుంటూ వెళ్ళారు తప్ప, ఆ సమస్యలని అడ్రస్ చేశారా? గౌరవ సభ్యులు నీతులు చెప్పడం కరెక్టు కాదు. చరిత్రలో ఒక్కటంటే, ఒక్కటి చూపించగలరా? ప్రస్తుత సభలో ఉన్న సభ్యులకు ఆ అనుభవం ఉంది. ఇదేదో దాచిపెట్టుకోవాలంటే కరెక్టు కాదు, సంయమనంతోనూ, సమన్వయంతోనూ, సమ్మిళితంగాను వెడుతున్నాం.

శ్రీ ఎం. రంగారెడ్డి: అధ్యక్షా, కేసిఆర్‌గారు పాటించిన నియమాలే పాటించండి. మీకు మేము నోటీసులు ఇచ్చామని, అవి ఏమయినాయని, అనేదానికన్నా వారికి మెజారిటీ ఉంది, ఆ విధంగా చేస్తే బావుంటుందేమో, వాటి గురించి మంత్రులు చెపితే బావుంటుంది. ఇందుకు మాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ: అధ్యక్షా, ఇంతకుముందు గౌరవ సభ్యులు మాట్లాడినప్పుడు గత ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిగారు సాక్షాత్తు శాసన సభలో టి. హరీష్ రావుగారి విషయంలో ఒక్క రూపాయి కూడా మీ నియోజకవర్గానికి, మీ ప్రాంతానికి ఇవ్వనని చెప్పిన విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తుంచుకోవాలని ఈ వేదికద్వారా కోరుతున్నాను. అలాగే యాదగిరి గుట్ట నరసింహస్వామి దేవాలయానికి ఈ బడ్జెట్‌లో సుమారు రూ.100కోట్లు కేటాయించారు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఆ ఒక్క రూపాయి వారికి లాభం అయిపోయి, ఓట్లు ఎక్కువ వచ్చాయి. వారికి కావలసింది సెంటిమెంటు. ఈ రకంగా చేసి, దానిని రెచ్చగొట్టి మాట్లాడుతున్నారు. గత ముఖ్యమంత్రులు మాట్లాడిన మాటలలో అవి ఎలా ఉంటాయంటే, మాటలు మహా మాంత్రికులలాగా జనాలలో సెంటిమెంటును తీసుకువస్తారు. దయచేసి ఆ ఇష్యూస్ అన్నీ అయిపోయాయి. ఒక్క రూపాయి అయినా, మీకు అధికారం వచ్చింది.

(అంతరాయం)

శ్రీ జి. జగదీష్ రెడ్డి: అధ్యక్షా, పెద్దలు శ్రీ సుధాకర్ రెడ్డిగారే పాత ప్రభుత్వాలు చాలా పనులు చేశాయని అన్నారు. ఎవరం కూడా మేము ఆ సబ్జెక్టును లేవనెత్తలేదు. పెద్దలు ఆ విషయాన్ని చిన్నది చేసి మాట్లాడడం కరెక్టు కాదు. ఆ మాటలు తెలంగాణా ప్రజల హృదయాలను ఎంత గాయపరిచాయో, ఒక్క రూపాయి కూడా నీకు ఇవ్వను పొమ్మన్నప్పుడు, రాజేంద్రా నీ తలకాయ ఎక్కడ పెట్టుకుంటావు అని నిండు సభలో మాట్లాడిన మాటలు కానీ, తెలంగాణా ప్రజలను మామూలుగా గాయపరచలేదు. మీరు అన్న మాట నిజమే. ఆ మాటలే తెలంగాణా ఉద్యమానికి ఊతమిచ్చాయి. వాటిని నేను కాదనడం లేదు. వారు ప్రభుత్వాన్ని ఏలుతున్న పాలకులు బయటకి దుర్మార్గంగా కనిపించరు, మామూలుగానే కనిపిస్తారు. కానీ, ఎక్కడో ఒకచోట వారి మనసులోని మాటలు, అంతరంగాలలో ఉన్నవి బయటకు వస్తాయి. అలా వచ్చాయి. వారి అంతరంగాలు అంత దారుణంగా, దుర్మార్గంగా ఉన్నాయన్న విషయానికి అవి కేవలం మచ్చుతునకలు మాత్రమే. వాటిని అంత చిన్నగా తీసుకోవద్దు. ఆ మాటలే ఉద్యమానికి ఊతమిచ్చాయి, వాటిని మేము వాడాము. ఇవన్నీ చాలా తీవ్రమైన విషయాలు.

**3.40 మ.**

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ: అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని 7 మండలాలు అటుపోయినా భద్రాచలం పట్టణాన్ని పట్టుబట్టి మన రాష్ట్రంలో ఉంచుకున్నాము. భద్రాచలం దేవాలయానికి జనవరి మొదటివారంలో ఒకటో తారీఖు ముక్కోటి ఉత్సవాలున్నాయి. దయచేసి ఛైర్మన్‌గారు, అధ్యక్షుల వారు మంత్రిగారికి చెప్పి అక్కడకు కూడా నిధులు కేటాయించి అభివృద్ధి చేయవలసినదిగా కోరుతున్నాను. రెండవది, 2015, జూన్‌లో గోదావరి పుష్కరాలు కూడా వస్తున్నాయి. దానికి 100 కోట్లు కేటాయించారు. పనులు మొదలు పెట్టి కార్యక్రమాలు చేపట్టవలసినదిగా మీ ద్వారా కోరుకుంటున్నాను. ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రావు: అధ్యక్షా, తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి బడ్జెటు మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారి నేపథ్యంలో గౌరవ ఆర్థిక మంత్రి ఈటెల రాజేంద్రగారు ప్రవేశపెట్టిన బడ్జెటు 2014 15సంవత్సరానికి పది నెలలకు గాను ప్రవేశపెట్టినటువంటి బడ్జెటు రూ.1,00637.96 కోట్లుగా వుండడం సంతోషంగా వుంది. ఇందులో రూ.51,989.49 కోట్లు ప్రణాళికేతర వ్యయం గాను, రూ.48,648.47 కోట్లు ప్రణాళికా

వ్యయంగా పేర్కొనడం చాలా సంతోషంగా వుంది. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఉద్యమంలో పాల్గొని, అశువులు బాసినటువంటి అమర వీరులకు నివాళులు అర్పిస్తూ, ఆ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన దానికి అణుగుణంగా ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకొని ఈ బడ్జెటులో రూ.100కోట్లు పెట్టడవము సరైనటువంటి చర్య. ఇది అభినందనీయము. రాష్ట్ర జనాభాలో ఎక్కువ మంది బి.సీలున్నారు. మన రాష్ట్రంలో ఎక్కువ శాతం మంది ప్రజలు వ్యవసాయ రంగం మీద ఆధారుడి ఉన్నారు. ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని వ్యవసాయం మీద జీవించే వాళ్ళే ఎక్కువగా ఉన్నారు. అటువంటి వ్యవసాయ రంగానికి, దాని అనుబంధ రంగానికి ఈ బడ్జెటులో రూ.8,511.17కోట్లు కేటాయించడం చాలా సంతోషంగా వుంది. తెలంగాణా రాష్ట్రంలో 7 జిల్లాలలో తలసరి ఆదాయం జాతీయ సగటు కన్నా తక్కువగా ఉండడం, దానికి తోడు భారత ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రంలోని 9 జిల్లాలను BRGF క్రింద చేర్చడము, ఇటువంటి పేదరికం, వెనుకబడినతనము నుండి బయటపడి మెరుగైన జీవన ప్రమాణాలను అందుకోవడమే నిజమైన అభివృద్ధిగా భావిస్తున్నాము. తెలంగాణా ప్రాంతములోని 60 శాతము వ్యవసాయ భూములకు 1960 సంవత్సరం వరకు చెరువుల క్రిందనే నీరు అందేది, భూములు సాగయ్యేవి. అటువంటిది గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వల్ల చాలా చెరువులు అన్యాక్రాంతము అయినవి, కబ్జాలకు గురైనవి. అంతేగాక పూడికలు తీయకపోవడం వల్ల అనేక చెరువులు పూడుకు పోయాయి, కుమురుగయ్యాయి. దీనివల్ల ఈనాడు తెలంగాణలో చెరువుల క్రింద సాగు అయ్యే భూమి కేవలం 9 శాతానికి లోపే ఉందంటే ఈ నాడు వ్యవసాయం ఏ విధంగా ఉందో సభ్యులందరూ అర్థం చేసుకోవలసినదిగా కోరుతున్నాను. తెలంగాణాలో 45,600 చెరువులను పునరుద్దరించాలని, ఆ చెరువుల ద్వారా వ్యవసాయం మంచిగా జరిగేటట్లు చూడాలనే ఉద్దేశ్యంతో ఈ రాష్ట్రంలో 45,600 చెరువులను 5 సంవత్సరాలలో పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకోవడం, దానికి అనుగుణంగా ఈ సంవత్సరం 9000 చెరువులు బాగు చేయడానికి ఈ బడ్జెటులో 2000కోట్ల రూపాయలు ప్రతిపాదించడం చాలా సమంజసంగా ఉంది.

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి అయితే ఏడు జిల్లాలు సస్యశ్యామలం అవుతాయి. ఈ ఏడు జిల్లాలలో త్రాగునీరు, సాగునీటికి ఏ మాత్రం కొదవ వుండదు. దీనిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ గత సమైక్య రాష్ట్రంలో ఈ సభలో తీర్మానము చేయడం జరిగింది. అది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంది. కాబట్టి దీని యొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించి గౌరవనీయ ముఖ్యమంత్రిగారు అఖిల పక్షాన్ని తీసుకొని ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి గారిని కలిసి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టుగా గుర్తించే ప్రయత్నం చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కరవు పీడిత ప్రాంతమైన మహబూబ్‌నగర్ జిల్లాలో కోయలసాగర్, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును ఈ సంవత్సరంలో పూర్తి చేసి దాదాపు 2,97,550 ఎకరాలకు అదనంగా నీరు అందించాలనే నిర్ణయించడం హర్షించదగిన విషయం. నీటిపారుదల రంగానికి 6,500 కోట్ల రూపాయలు ఈ బడ్జెటులో పెట్టడము సంతోషంగా వుంది.

రైతుల రుణమాఫీ విషయానికి వస్తే పంటలు పండక నష్టపోయి బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను తీర్చే పరిస్థితులు లేక కొత్త వ్యవసాయానికి పెట్టుబడులు లేక రైతులు బాధపడుతూ ఉంటే మన ముఖ్యమంత్రిగారు బ్యాంకుల ద్వారా తీసుకున్నటువంటి పంట రుణాలలో లక్ష రూపాయలలో వున్నటువంటి దానిని రద్దు చేస్తామని ప్రకటించడంతోబాటు ఎన్నికల వాగ్దానము కాకపోయినప్పటికి బంగారం గిర్వి పెట్టి తీసుకున్న పంటరుణాలను రద్దు చేయడానికి నిర్ణయం తీసుకోవడం హర్షించదగిన విషయం. ఇందుకోసం మొదటి విడతగా 4,250 కోట్ల రూపాయలు బ్యాంకుల్లో జమ చేయడం ఒక మంచి పరిణామము. ఇన్‌పుట్స్ సబ్సిడీ గా 480.43 కోట్ల రూపాయలు చెల్లించడం, వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్‌లో ధరలను స్థిరీకరించడానికి 400 కోట్ల రూపాయలను ప్రతిపాదించడం చాలా సంతోషంగా ఉంది.

వాటర్‌గ్రిడ్ ఏర్పాటు విషయానికి వస్తే స్వాతంత్ర్యం వచ్చి 67 సంవత్సరములు అయినప్పటికి అటు పల్లెల్లోగాని, ఇటు పట్టణాలలో గాని ఏడాది పొడుగునా త్రాగునీరు అందించడానికి ఎటువంటి ఏర్పాట్లు కూడా లేవు. ఇప్పటికి మారుమూల ప్రాంతాలలో సోదరీమణులు బిందెలతో మంచినీటి ని తీసుకువచ్చే పరిస్థితులు ఉన్నాయి. ఈ పరిస్థితికి స్వస్తి చెప్పాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషం. వచ్చే ఐదు సంవత్సరాలలో తెలంగాణా ప్రాంతములోని అన్ని ఇళ్లకు పైపులైను ద్వారా మంచినీరు అందిస్తామని వాగ్దానము చేయడం, దానికి అనుగుణంగా సాగు నీరు ప్రాజెక్టులన్నింటినుండి కూడా10 శాతము త్రాగునీటికి కేటాయించడం చాలా సంతోషించదగ్గ విషయం. వాటర్‌గ్రిడ్‌ని ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలనే నిర్ణయం చాలా మంచిది ఇందుకోసం ఈ ఐదు

సంవత్సరాలలో తెలంగాణాలో ఉన్నటువంటి అన్ని ఇళ్లకు కూడా పైపులైను ద్వారా మంచినీటి సౌకర్యం కలుగచేయడానికి 25 వేల కోట్ల రూపాయలు కావాలని అంచనా వేసి ఈ సంవత్సరం బడ్జెటులో 2000 కోట్ల రూపాయలు కేటాయించడం సంతోషించదగ్గ విషయం.

పరిశ్రమల విషయానికి వస్తే మన రాష్ట్రంలో పారిశ్రామికీకరణ వెనుకబడి ఉంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ మంచిగా అభివృద్ధి చేస్తే పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టడానికి పెట్టుబడిదారులు ముందుకు వస్తారు. అందుకోసమే రాష్ట్రప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ బాగా అభివృద్ధి చేయడానికి నిర్ణయం తీసుకోవడం సంతోషించవలసిన విషయం. తెలంగాణా రాష్ట్రంలో అతి ముఖ్యమైన పరిశ్రమ సింగరేణి కాలరీస్. దక్షిణ భారతదేశంలో బొగ్గును ఉత్పత్తి చేసే ఏకైక సంస్థ సింగరేణి కాలరీస్. ఈ సంస్థ తెలంగాణాలో వున్న 4 జిల్లాలైన ఖమ్మం, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్‌లో వుంది. దీనిలో ప్రత్యక్షంగా 60000 మంది పర్మినెంటు ఉద్యోగులు, 20,000 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పని చేస్తున్నారు. ఈ బొగ్గు పరిశ్రమ మీద ఆధారపడి నడుస్తున్న 100 లాది పరిశ్రమల్లో లక్షలాది కార్మికులు పనిచేస్తున్నారు. అటువంటి పరిశ్రమను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. సింగరేణి సంస్థ గత పదిహేను సంవత్సరాలుగా లాభాలలో నడుస్తుంది. ఎక్కడా లేనటువంటి విధంగా ఈ లాభాలలో సింగరేణి కార్మికులకు సంస్థ వాటా ఇస్తుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. సింగరేణి కాలరీస్‌కి కొత్త బావులు ప్రారంభించడానికి పర్మిషన్స్ కావాలి, Environment clearance కావాలి. ఈ Environment clearance ని కేంద్రప్రభుత్వం ఇవ్వడంలో జాప్యం చేస్తోంది. దీన్ని రాష్ట్రప్రభుత్వం pursue చేసి త్వరగా ఇప్పించేటువంటి ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. అంతేగాక, ఇటు రాష్ట్రప్రభుత్వానికి, అటు కేంద్ర ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం వేలాది కోట్ల రూపాయలు సింగరేణి యాజమాన్యం వివిధ పన్నుల రూపంలో కడుతూ వుంది. అయినప్పటికి కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి సరైనటువంటి సహకారం దొరకడం లేదు. కొత్త గనులు వెలికితీయాలంటే పర్మిషన్ కావాలి. ల్యాండ్ అక్విజిషన్ కావాలి. ఈ ల్యాండ్ అక్విజిషన్ పూర్తిగా రాష్ట్రప్రభుత్వం ఆధీనంలో ఉంది. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో RDO కలెక్టరు గారి సలహా తీసుకొని తేదీని నిర్ణయిస్తారు. ఇది చాలా జాప్యం అవుతుంది. కాబట్టి దీనిని వెంట వెంటనే ఏర్పాటు అయ్యేలాగా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఏదేమైనప్పటికి సింగరేణి కాలరీస్‌లో ఇంకా బొగ్గు ఉంది. ఈ బొగ్గు సుమారు వంద సంవత్సరాలకు సరిపోతుంది. ఈ పరిశ్రమను మంచిగా అభివృద్ధి చేసి కాపాడుకోవలసిన బాధ్యత ఉందని మనవి చేస్తున్నాను. అదే రకంగా సింగరేణి కార్మికులు కష్టపడి అటు దేశానికి, ఇటు రాష్ట్రానికి కావలసిన బొగ్గును ఉత్పత్తి చేస్తున్నారు. ఎన్నికల వాగ్దానం మేరకు రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులతో బాటు సింగరేణి కార్మికులందరికి కూడా తెలంగాణా స్పెషల్ ఇంక్రిమెంటు ఇవ్వమని ముఖ్యమంత్రిగారు ఆదేశించిన మేరకు సింగరేణి యాజమాన్యం ఇచ్చింది. అంతేగాక సింగరేణికి వచ్చినటువంటి లాభాలలో గత సంవత్సరానికి మించి 20 శాతం లాభాల బోనస్ ఇప్పించినందుకు ముఖ్యమంత్రిగారిని సింగరేణి కార్మికుల తరుపున అభినందిస్తున్నాను. సింగరేణి కార్మికులు voluntary retirement on medical groundsను కోరుకుంటున్నారు. వాళ్ల భాషలో తండ్రీ కొడుకుల ఉద్యోగమంటారు. ఇదేమి కొత్తది కాదు. ఇదివరకు ఉంది. 1981 జనవరి 29 న INTC union మరియు వేరే రెండు యూనియన్లతో చేసుకున్న ఒప్పందం మేరకు ఆనాటి నుంచి 2000 సంవత్సరం వరకు కూడా ఇటువంటి ఉద్యోగాలు ఇస్తూనే వచ్చారు. కొత్త గనులు రావడం లేదు కాబట్టి కొత్త ఉద్యోగాలు ఇవ్వడం కష్టమనే ఉద్దేశ్యంతో 2000 సంవత్సరంలో ఆపివేశారు. సింగరేణి కార్మికులు ఆ తండ్రీకొడుకుల ఉద్యోగం, వాలంటరీ రిటైర్‌మెంట్‌ను మళ్లీ కొనసాగించాలని కోరుకుంటున్నారు. ముఖ్యమంత్రిగారు దీనికి సానుకూలంగా స్పందించి సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించి సింగరేణి కాలరీస్‌లో కార్మికులందరికి కూడా ఈ వాలంటరీ రిటైర్‌మెంట్ ఆన్ మెడికల్ గ్రౌండ్ తండ్రీకొడుకుల ఉద్యోగాలను ఇప్పించే ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాము.

విద్యుత్ రంగం విషయానికి వస్తే.. గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వల్ల తెలంగాణాలో విద్యుత్ కొరత ఏర్పడింది. తెలంగాణాలో కావలసినంత బొగ్గు, నీళ్లు ఉన్నాయి. అయినప్పటికి కూడా ఇక్కడ పరిశ్రమలు స్థాపించకుండా రాయలసీమ, ఆంధ్ర ప్రాంతములోనే ఎక్కువగా స్థాపించారు. ఖమ్మం జిల్లా మణుగూరులో 600 మె.వా విద్యుత్ ప్లాంట్ పెడతానికి నిర్ణయం తీసుకుని రాష్ట్రప్రభుత్వం అన్ని చర్యలు పూర్తి చేసి అక్కడ పని ప్రారంభించే దశలో దానిని రద్దు చేసి విజయవాడకు తరలించడాన్ని బట్టి చూస్తే ఆనాటి ప్రభుత్వాలకు ఎటువంటి ఆలోచన ఉందో, తెలంగాణాలో విద్యుత్ ఉత్పత్తిని ఏరకంగా నిర్లక్ష్యం చేశారో అర్థం చేసుకోవలసినదిగా కోరుతున్నాను. సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా జైపూర్‌లో రెండు 600 మె.వా పవర్‌ప్లాంట్స్ కన్‌స్ట్రక్షన్‌లో ఉన్నాయి. త్వరలోనే కన్‌స్ట్రక్షన్ పూర్తి అవుతుంది. వచ్చే సంవత్సరం నవంబరు నాటికి ఈ రెండు

పవర్ ప్లాంట్స్ నుంచి దాదాపు 1200 మె.వా విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఇది మన రాష్ట్రానికి ఉపయోగపడుతుందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అంతేకాకుండా, ఇంకొక 600 మె.వా. విద్యుత్ ప్లాంట్‌ను అక్కడే నిర్మించాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుని, పనిమొదలు పెట్టే దశలో వుంది. ఇది కూడా ఒక మంచి పరిణామము. కొద్ది నెలలోనే భూపాల్‌పల్లి ఏరియాలో ఉన్నటువంటి 600 మె.వా పవర్‌ప్లాంట్ నిర్మాణం కూడా పూర్తయి ఉత్పత్తి ప్రారంభమవుతుందని తెలియజేస్తున్నాను. ఈనాడు మన తెలంగాణాలో ఇంత పవర్ క్రైసిస్ ఉందంటే దీనికి కారణం.. గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి, పక్షపాత వైఖరి అని ఈ సభ దృష్టికి తీసుకువస్తునాము.

(గౌరవ సభ్యులు శ్రీ ఎం. రంగారెడ్డి గారి నుండి అంతరాయం)

ఆదిలాబాద్ జిల్లా జైపూర్‌లో పెట్టిన రెండు 600 మె.వా ప్లాంట్‌లకి సింగరేణి యాజమాన్యమే డబ్బులు పెట్టుబడి పెట్టింది, పర్మిషన్ తీసుకుంది, కన్‌స్ట్రక్షన్ మొదలు పెట్టింది. రేపు ఉత్పత్తి అయ్యేది రాష్ట్రానికి పనికి వస్తుంది. దాంట్లో గత ప్రభుత్వాల సహాయం ఏమాత్రం లేదని గౌరవ సభ్యులు రంగారెడ్డి గారికి విజ్ఞప్తిచేస్తున్నాము. రంగారెడ్డి గారు చెప్పినట్లు.. సింగరేణి కాలరీస్‌లో 51 శాతం వాటా రాష్ట్రప్రభుత్వానికి, 49 శాతం కేంద్రప్రభుత్వానికి ఉంది. 120 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో సింగరేణి కాలరీస్ రాష్ట్రప్రభుత్వ ఆధీనంలో ఉన్నా సింగరేణికాలరీస్‌కు క్రైసిస్ వచ్చినప్పుడు ఆర్థికంగా ఒక్క రూపాయి కూడా ఏనాడూ రాష్ట్రప్రభుత్వం ఇచ్చి సింగరేణి యాజమాన్యాన్ని ఆదుకోలేదని సవినయంగా మనవి చేస్తున్నాను. కాని, సింగరేణి కార్మికులు ప్రాణాలకు తెగించి ప్రకృతికి విరుద్ధంగా బొగ్గు ఉత్పత్తి చేసినందుకు వచ్చేటువంటి లాభంలో ప్రతి సంవత్సరం కూడా పన్నుల రూపంలో వేలాది రూపాయలు ప్రభుత్వానికి కడుతున్నామని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

**4.00 సా.** సింగరేణి కాలరీస్‌లో రాష్ట్రప్రభుత్వానికి 51శాతం వాటా ఉంది. 49శాతం వాటా కేంద్ర ప్రభుత్వానికి ఉంది. ఈ సింగరేణి కాలరీస్‌కి 120 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉంది. సింగరేణి కాలరీస్ సంస్థ క్రైసిస్‌లో ఉన్నప్పటికీ గతంలో రాష్ట్రప్రభుత్వం ఒక్క రూపాయి కూడా యాజమాన్యానికి ఇచ్చి ఆదుకోలేదని సవినయంగా మనవి చేస్తున్నాను. మా కార్మికులు ప్రాణాలకు తెగించి, ప్రకృతికి విరుద్ధంగా పని చేసి బొగ్గు ఉత్పత్తి చేసి, వచ్చే లాభాలలో ప్రతి సంవత్సరమూ కూడా పన్నుల రూపంలో వేలాది రూపాయలు కట్టుతున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఆసరా పథకం క్రింద ఈ ప్రభుత్వం పెద్ద మొత్తంలో పెన్షన్స్ ఇస్తోంది. గత ప్రభుత్వాలు పెన్షన్లు ఇచ్చినప్పటికీ చాలీచాలని పెన్షన్లు ఇచ్చారు. ఇచ్చే పెన్షన్ డబ్బులతో ఒక్క పూట కూడా తిండి తినే పరిస్థితులు లేవు. దీన్ని గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుగారు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు రెండు పూటలా తినడానికి తిండికి సరిపోయే డబ్బులు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఇచ్చే మొత్తాన్ని పెంచారు. 65ఏళ్లు నిండిన వృద్ధులకు, అదే విధంగా వితంతువులకు నెలకు రూ.200లున్న పెన్షన్‌ని ఐదు రెట్లు పెంచి రూ.1000లు ఇవ్వడం చాలా సంతోషించదగ్గ విషయం. అలాగే వికలాంగులకు ఇచ్చే రూ.500లను మూడు రెట్లు పెంచి నెలకు రూ.1500లు ఇవ్వడం కూడా చాలా సంతోషించదగ్గ విషయమే. అంతేగాకుండా భూమిలేని యస్సీ యస్టీ నిరుపేదలకి మూడెకరాల భూమి ఇస్తామని ప్రకటన చేసి ఇప్పటికే కొంతమందికి ఇవ్వడం, ఇక ముందు ప్రతి ఒక్క భూమిలేని యస్సీ కుటుంబాలకు ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం. ఇళ్లు లేని నిరుపేదలకు ముఖ్యంగా యస్సీ, యస్టీలకు రెండు పడక గదులు, ఒక వంట గది, ఒక టాయిలెట్‌తో కూడిన ఇళ్లు కట్టించి ఇవ్వడానికి నిర్ణయించారు.

విద్యా రంగానికి కానీ, వైద్య రంగానికి కానీ, మిగతా అన్ని రంగాలకు కూడా తగిన రీతిలో ఈ బడ్జెటులో నిధులు కేటాయించబడ్డాయి. యస్సీ యస్టీ సబ్‌ప్లాన్‌కి కూడా ఎన్ని నిధులైతే అవసరమో అన్ని నిధులు సమకూర్చడం జరిగింది. బలహీన వర్గాలకు కూడా సబ్‌ప్లాన్ ఉంటే బాగుంటుందనే అభిప్రాయం ప్రజలందరికీ ఉంది. కాబట్టి బిసిలకు కూడా ఈ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు మరొకసారి ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఈ బడ్జెట్ సమావేశాలలో బడ్జెట్ ముగింపు ప్రసంగం శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు గారు చేయవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు: అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. నూతనంగా ఏర్పాటైన రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా బడ్జెట్ ప్రవేశపెట్టడం, ముఖ్యంగా మన మండలి సభలో బడ్జెట్‌ని ప్రవేశపెట్టిన డాక్టర్ టి.రాజయ్య గారిని అభినందిస్తున్నాను.

నూతన రాష్ట్రాన్ని తీసుకురావడానికి మనం ఎంతో కష్టపడ్డాం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కష్టపడ్డాం . ఎన్నో ఉద్యమాలు చేశారు.

20సంవత్సరాల పాటు చేసిన ఉద్యమం కాదు ఇది, దాదాపు 50, 60 సంవత్సరాల నుం। అనేక పెద్ద మనుష్యులు తమ ప్రాణాలు త్యాగం చేసిన ఫలితంగా ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఇందులో భాగంగా-సకల జనుల సమ్మె అంటే స్వామిగౌడ్, స్వామిగౌడ్ అంటేనే సకల జనుల సమ్మె అన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తు న్నాను. ఆ సమయంలో మీరు ఒక రోజు ధర్నా చేసినపుడు ఎంతో భయంకరమైన పరిస్థితి ఉండేది, పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నారు, మీ పైన అనేక అక్రమ కేసులు పెట్టారు. అయినా ఎలాంటి రాజీ లేకుండా ఒక మంచి ఉద్యమ స్ఫూర్తితో మీరు కృషిచేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అదే విధంగా కవులు, కళాకారులు, విద్యార్థులు, యువకులు, రాజకీయ నాయకులు, ధూం ధాం కార్యక్రమాలు, అంద రమూ కలిసికట్టుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. ఇవన్నీ ఒకవైపైతే మరొకవైపు యుపిఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారు బాధ్యత తీసుకుని, అక్కడ ఉన్న అన్ని రాజ కీయ నాయకులందరినీ పిలిపించి, ఒప్పించి, మాట్లాడి తెలంగాణ రావడంలో వారెంతో గొప్ప నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ప్రజల తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అనేకసార్లు చెప్పారు, but for Sonia Gandhi మాకు తెలంగాణ వచ్చింది, లేకపోతే వచ్చేది కాదని. అయితే గవర్నర్‌గారి ప్రసంగంలో గానీ, బడ్జెట్ ప్రసంగంలో గానీ ఆమె గురించి ఎక్కడా కూడా ప్రస్తావన లేదు. ఎడ్యుకేషన్ మినిష్టర్ గారు ఇక్కడే ఉన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి గురించి పాఠ్యాంశాలలో ఒక చాప్టర్ పెడతామన్నారు. దయచేసి సోనియా గాంధీగారి పేరు కూడా దీంట్లో ప్రస్తావించాలని మనవి చేస్తున్నాను.

ఇక బడ్జెట్ విషయానికి వస్తే – This budget is totally disappointing. This budget is anti-people. This budget is anti-poor and completely out of focus and without any direction. Plan and Non-plan budget లో రూ.100637కోట్లు పెట్టారు. నా వ్యక్తిగత అభిప్రాయం ఏమంటే – 13 జిల్లాలున్న పొరుగు రాష్ట్రంలో లక్షకోట్ల బడ్జెటు పెట్టినపుడు మేము కూడా తక్కువ పెట్టకూడదనే పోటీతో పెట్టినట్లుగా ఇది కనబడుతోంది గానీ వాస్తవం కనబడడం లేదు. వీళ్లు ఎన్ని లక్షలు పెట్టినా, this budget is meant for only ten months. We have already passed six months and we are left with only four months. Revenue generation ఇంకా రాలేదు, అది ఎప్పుడు వస్తుంది, ఈ ఆరు మాసాలలో ఎంత ఖర్చు పెట్టారు, మిగిలిన నాలుగు మాసాలలో ఎంత ఖర్చు పెట్టబోతున్నారో వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఎన్ని కోట్లు ఇచ్చినా, డబ్బును ఖర్చు చేయకపోతే దాని ఫలితాలు జీరో, that is why I said 'without focus'. సరైన ప్లానింగ్ లేదని చెబుతున్నాను. రూ.17,000కోట్ల డెఫిసిట్ చూపిస్తున్నారు. ఈ డెఫిసిట్‌ని ఎక్కడి నుంచి ఫిలప్ చేస్తారు? ఈరోజు ప్రజలు భయంతో ఉన్నారు. ట్యాక్స్ రూపంలో ఏమైనా భర్తీ చేస్తారా, లేక సంక్షేమానికి కేటాయించిన నిధుల్లో కోత విధిస్తారా, యస్సీ యస్టీ, బిసి వెల్ఫేర్ నిధులలో కోత కోస్తారా? క్లారిటీ లేదు, అందుకే ప్రజలు భయపడుతున్నారు.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, ప్రభాకార్ గారు whole of the session లో ఒక ప్రత్యేకమైన స్పీచ్ చేస్తున్నారు. ఎంత efficienగా ఇస్తున్నారంటే, నాకు తెలిసినంత వరకు సమర్థవంతంగానే ఇస్తున్నారు. Winding up అన్నది ఒక statutory requirement. అసలు Winding up అనడం కరెక్టు కాదు, చివరి స్పీచ్ అనాలి. ఫైనాన్స్ మినిష్టర్ గారు సభకి వస్తున్నారు, may be ముఖ్యమంత్రి గారు కూడా రావాలని కోరుకుంటున్నాం . మీరు మాట్లాడుతున్నపుడు మేము అడ్డు తగలడం లేదే. ఒకవేళ మా వాళ్లు వచ్చినా నేను అప్రిషియేట్ చేయను. ఎవరి ప్రజెంటేషన్‌ని వాళ్లు చేయనీయాలి. అందులో ఇది Winding up, last speech. దీని తర్వాత ఇక ఎవ్వరికీ మాట్లాడే అవకాశం లేదు, ఫైనాన్స్ మినిష్టర్ రిప్లై ఇవ్వాలి. కనుక వారికున్న అనుమానాలు, ఏమి ఫీలింగ్స్ ఉన్నాయో let him express, for that we should all co-operate. ఫైనాన్స్ మినిష్టర్ గారు వచ్చి జవాబు చెప్పమ నండి, మేము వింటాం . ఏమైనా అభ్యంతరాలుంటే రాసుకుంటాం, తర్వాత అడుగుతాం . మధ్యలో ఇంటరప్ట్ చేయడం భావ్యం కాదు. నేను రెండు వైపుల ఉన్న సభ్యులందరిని ఉద్దేశించి మాట్లాడుతున్నాను.

శ్రీ కె. యాదవ రెడ్డి: అధ్యక్షా, ఎవరు మాట్లాడే పద్ధతి వాళ్లకి ఉంటుంది. లోటు బడ్జెట్ ఫిలాసఫీ ఏమిటి, లోటు బడ్జెటు ఎందుకు పెట్టారు, లోటు బడ్జెటుని ఎలా పూడుస్తారని ప్రశ్నించడంలో తప్పు లేదు. లోటు బడ్జెట్ వద్దా? ఈ విషయంపై మీ పార్టీ స్టాండ్ ఏమిటి? లోటు బడ్జెట్ వద్దనుకుంటే అది అభివృద్ధి నిరోధక ఆలోచన, లోటు బడ్జెట్ పెట్టడమన్నది ప్రగతిశీల ఆలోచన. మీ అప్రోచ్ ఏమిటో చెప్పండి.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, నేను నిష్పక్షపాతంగా మాట్లాడే వ్యక్తిని. యాదవరెడ్డి గారు చాలా తెలివైన వారు.అందులో ఎటువంటి అను మానం లేదు. మమ్మల్ని బయట కూర్చోబెట్టి క్లాస్ తీసుకోమనండి. ఎవరి prerogative ఏమిటి, ఎవరు ఏమి చేయాలో చెప్పడానికి,

క్లాసులు పెట్టుకోవడానికి ఇక్కడ లేము. మాట్లాడే వాళ్లు మాట్లాడుతారు, దానికి జవాబు చెప్పే వాళ్లు చెబుతారు. ఆయన మాట్లాడుతూ చెప్పాలనుకున్నది చెబుతున్నారు, అందులో పొరపాట్లుంటే ఫైనాన్స్ మినిస్టర్‌గారు తన రిప్లై ఇచ్చేటపుడు అడుగుతారు.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు: సార్, నేను పెద్ద economist ని కాదు. మేధావులు, పెద్దలు యాదవరెడ్డి గారు అడుగుతున్నారు. మీరు సర్క్యులేట్ చేసిన ఫిగర్స్ మీద మాట్లాడడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. ఎన్నికల సమయంలో ఈ నూతన ప్రభుత్వం తెలంగాణ ప్రజానీకానికి కొన్ని వాగ్దానాలు చేసింది. టిఆర్‌యస్ అధ్యక్షులు శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు మొత్తం పది జిల్లాలు రాత్రి అనకుండా, పగలు అనకుండా తిరిగి అనేక ప్రసంగాలు చేశారు, వాగ్దానాలు చేశారు. మొట్టమొదటి వాగ్దానం ఏమి చేశారంటే – అయ్యా, మాకు ఓటు వేయండి, నూతనంగా ఏర్పడుతున్న రాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా ఒక దళితుణ్ణి చేస్తాం అన్నారు. అయ్యా, మాకు ఓటు వేయండి...

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: ప్రభాకర్ గారూ, బడ్జెట్ మీద మాట్లాడండి.

శ్రీ మహ్మద్ మహమ్మూద్ అలీ : బడ్జెట్ మీద మాట్లాడమంటే ఎలక్షన్స్‌లో మాట్లాడినట్లు మాట్లాడుతున్నారు సార్.

శ్రీ డి. శ్రీనివాస్: చంద్రశేఖర్ రావుగారు అన్న మాట యావత్తు రాష్ట్రానికి, ప్రపంచానికీ తెలుసు . ఈ కమిట్‌మెంట్ ఆయనదని అందరికీ తెలుసు . ఒకసారి కాదు, వందల సార్లు అన్నారు. మరెందుకు మారిపోయారో మేము అడగదలుచుకోలేదు. It is upto him. ప్రజలు ఆయన్ని గుర్తించారు, ఓటు వేశారు. ఆయన అనని మాట అన్నాడని చెప్పడం లేదు కదా. Whatever may be the reason, ఆయన ఇచ్చిన కమిట్‌మెంటును ప్రక్కన పెట్టారు.

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారు చేసిన కమిట్‌మెంటు గురించి మా సభ్యుడు మెన్షన్ చేశారు. దానికి ఇంత అభ్యంతరం ఎందుకు? ఏదైనా ఆరోపణ చేస్తే, తప్పుడు మాట మాట్లాడితే, Yes, I can understand. సభ్యుడు మాట్లాడిన దానికి ముఖ్యమంత్రిగారు సభకి వచ్చినపుడు జవాబు చెప్పుకుంటారు. దీన్ని అనవసరంగా వివాదాస్పదం చేయకుండా చూడండి.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ యల్‌ఓపి గారు ఒక నిముషం ముందు మంచి మాట చెప్పారు. ఎవరైనా మధ్యలో వెళ్లకండి, మంచిగా, ఆరోగ్యకరమైన వాతావరణంలో సభను నడుపుకుందామన్నారు, అలాగే నడుస్తుందని నేను సంతోషపడ్డాను. కానీ వాళ్ల సభ్యుడు లేవగానే, బడ్జెటుకి సంబంధం లేని విషయాన్ని, మేము అనని విషయాన్ని ప్రస్తావించారు. జనరల్‌గా బడ్జెట్ దేనికి ప్రవేశపెడతారో గౌరవ యల్‌ఓపి గారికి తెలుసు. బడ్జెట్‌కి గానీ, ప్రభుత్వం నడపడానికి గానీ అందరికీ ఎన్నికల మేనిఫెస్టోనే ప్రామాణికం. ఈ బడ్జెటులో ఎక్కడా ప్రస్తావించని అంశాన్ని తీసుకొచ్చి ప్రక్కన ఉన్న సభ్యులను రెచ్చగొట్టి, అవమానించే విధంగా మాట్లాడడం బాగుండదు. గౌరవ యల్‌ఓపి గారు చెప్పిన దాన్ని పాటిస్తాం, సమర్థిస్తున్నాం. మా సభ్యులు కూడా అడ్డగోలుగా మాట్లాడే వాళ్లు కాదు. వారు చెప్పింది వాళ్ల సభ్యులే పాటించకపోవడం న్యాయం కాదు.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, బడ్జెటులో లేని విషయాల గురించి మాట్లాడకూడదని చెప్పారు, సంతోషం . మీ సభ్యులు బడ్జెటులో లేని అనేక విషయాలను కోట్ చేశారు కదా! సభ్యులు ఏదైనా మాట్లాడితే రిసీవ్ చేసుకోవాలి, రాసుకోవాలి. మనకు అవకాశం వచ్చినపుడు దాన్ని కౌంటర్ చేయాలి. ఇంతకు ముందు రాజలింగం గారు ఎన్నో మాట్లాడారు. మేము ఏమైనా అన్నామా? ఆయన అభిప్రాయం చెప్పారు. తమ అభిప్రాయాలు చెప్పడానికి ప్రతి ఒక్క సభ్యునికీ ఈ సభలో అవకాశం ఉంటుంది. వారికి ఆవేదన, ఆలోచన ఉండవచ్చు. మీరు దానికి కౌంటర్ ఇవ్వగలిగితే ఇవ్వండి. మాట్లాడిన సభ్యులందరూ బడ్జెట్‌కే పరిమితమయ్యారా? ఎవరేమి చేశారో చెప్పలేదా? దాన్ని రిసీవ్ చేసుకునే ఓపిక, సహనం ఉండాలి తప్ప, మేము అందరినీ అంటాం కానీ మమ్మల్ని ఎవ్వరూ ఏమీ అనకూడదంటే కరెక్టు కాదు. అభ్యంతరకరమైన విషయాలు మాట్లాడితే అడ్డుకోవాలే తప్ప ఈ విధంగా ప్రతి దానికి లేచి అడ్డుపడడం మంచిది కాదు.

శ్రీ మహ్మద్ మహమ్మూద్ అలీ: బడ్జెట్‌కి పరిమితమై మాట్లాడితే బాగుంటుంది, ఉల్టా పల్టా మాట్లాడడం మంచిది కాదు.

**4.20 సా.** శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, దయచేసి ఒకటి క్లారిఫై చేయదలచుకున్నాను. బడ్జెట్‌కు, మ్యానిఫెస్టోకు సంబంధం లేదని కానీ, ఆ విషయాలు ఇక్కడ రావద్దని గాని ఏమీ లేదు. బడ్జెట్ అనే అంశంలో ఏదైనా వస్తుంది. ఈ ప్రభుత్వం వారు మొదటి బడ్జెట్ ప్రజెంట్ చేస్తున్నారు గనుక, ఖచ్చితంగా మ్యానిఫెస్టోకు సంబంధం ఉంటుంది. బడ్జెట్ ప్రసంగం, it's a general speech. You can go into any matter of public interest. దానిలో ఏమాత్రం తప్పు లేదు. Unconstitutional గానీ తప్పుడు ల్యాంగ్వేజి

మాట్లాడితే తప్పు గాని, Issues raise చేసినప్పుడు you should welcome. If that is wrong, మీరు దానిమీద మాట్లాడండి. బేసిక్‌గా మ్యానిఫెస్టోతో చాలా లింక్ అయి ఉంటుంది. ఎన్నికలు అయిన తరువాత మొదటి బడ్జెట్ గనుక, మనం ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ఉంటుంది. ఏమైనా if there is any un parliamentary please object to that. There is nothing wrong in that కానీ, వారికున్న ఆలోచనలు చెబితే, ఆలోచనలకు బడ్జెట్‌లో ఫర్ అనేది ఉండదు. పార్లమెంటులో గాని, ఇక్కడ గాని ఎన్నో మంచి ప్రసంగాలు చేశాం. ఆయనకు కూడా బడ్జెట్ మీద మాట్లాడడానికి మొదటిసారి అవకాశం వచ్చింది. వినాలి, సహకరించాలి. ఎంకరేజ్ చేయాలి.

మిస్టర్ ఛైర్మన్ ః గతంలో జరిగినటువంటి బడ్జెట్ సమావేశాలు పరిశీలించిన తరువాత నేను గమనించినటువంటి అంశం. wind up చేసేటువంటి బడ్జెట్ ప్రసంగానికి చాలా ప్రాముఖ్యత ఉంటుంది. మంత్రి దగ్గర నుండి రాబట్టే సమాధానాలు వాటిమీద చాలా ఆధారపడి ఉంటాయి. నిన్న, మొన్న జరిగినటువంటి సమావేశాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడాల్సి ఉంటుంది. కాబట్టి, ఆ ప్రాముఖ్యతను సభ్యుడు గుర్తించాలి. ఆయనకు అడ్డుపడకుండా మిగతా సభ్యులు కూడా సహకరించాలని రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ జి.జగదీష్‌రెడ్డి ః అధ్యక్షా, గౌరవ ఎల్‌ఓపి గారు ఏదైతే చెప్పారో, ముందు నేను కూడా అదే చెప్పాను. ఎప్పుడు కూడా బడ్జెట్ అనేది ఎలక్షన్ మ్యానిఫెస్టోను చూసుకొనే పెడతారు. మొదటి బడ్జెట్ తప్పకుండా దానిమీద ఆధారపడి ఉంటుంది. గెలిచిన పార్టీ యొక్క మ్యానిఫెస్టో ప్రతిబింబించకపోతే డీవియేషన్ అయినప్పుడు దానిని విమర్శ చేయాల్సిందే, దానిలో ఎలాంటి సందేహం లేదు. దానిని మేము స్వాగతిస్తాం. At the same time. వారు, వారి గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటికి వంద కాదు, రెండు వందలు కాదు. వెయ్యిసార్లు మా సోనియా గాంధి గారు ఇచ్చారని చెప్పారు. మావాళ్లు ఎక్కడైనా అభ్యంతరం చెప్పారా అధ్యక్షా. ఎవరం కూడా కాదనలేదు వారు చెప్పుకోవచ్చు. పార్టీ గురించి, వారి గురించి ఎవరైనా చెప్పుకోవడంలో తప్పు లేదు. కాని ఇప్పుడు సభ్యులు శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్‌రావు గారు మాట్లాడుతూ, anti people budget, ఆరు నెలల్లో ఎంత ఖర్చు చేశారన్నారు, రూ.17000కోట్లు లోటు ఎలా వచ్చింది అని అన్నారు, ఎస్సీ/ ఎస్టీ వెల్ఫేర్‌లో కోత విధిస్తారా? అన్నారు. అవన్నీ నేను బాధ్యతగా వ్రాసుకుంటున్నాను. వారు ఎప్పుడో మాట్లాడిన అంశాన్ని నేను ఎలా నోట్ చేసుకోవాలి. అది కరెక్ట్ పద్ధతి అవుతుందా? ఒక మంచి అవకాశం వచ్చింది. దానిని ఉపయోగించుకోండి. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడానికి, ఇరుకున పెట్టడానికి అందులో ఏమేమి తప్పులున్నాయో బ్రహ్మాండంగా వెతకండి. ఎక్కడెక్కడ ఇబ్బందులున్నాయో, ఎక్కడెక్కడ పొరపాట్లున్నాయో, అంచనాలకు మించి ఎక్కడ ఉందో, చేయలేనిది ఎక్కడ ఉందో ఉత్తగానే హామీ ఇచ్చినట్టు ఎక్కడుందో అన్ని విషయాలను చెప్పండి. ఆర్థికమంత్రి గారు వివరణ ఇచ్చేటప్పుడు తప్పకుండా వాటికి వివరణ ఇస్తారు. కాని ఇట్లా వ్యక్తిగతమైనవాటికి పోయి, సమయాన్ని వృథా చేసుకోకండి, మీకు వచ్చిన మంచి అవకాశాన్ని పోగొట్టుకోవద్దు.

(శ్రీ నేతి విద్యాసాగర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర రావు ః అధ్యక్షా, నేను ఒక పేద దళిత కుటుంబం నుంచి వచ్చాను. దళితుల గురించి కనీసం మాట్లాడే స్వేచ్ఛ కూడా లేదా? ఇంత అన్యాయం నేను ఎప్పుడూ చూడలేదు. నేను పొరపాటు ఏమైనా మాట్లాడితే, దేనికైనా సిద్ధంగా ఉన్నాను. మ్యానిఫెస్టో గురించి మీరు ఏమన్నారు? 7 hours uninterrupted power ఇస్తామన్నారు. రైతులకు మొత్తం రుణమాఫీ చేస్తామన్నారు. ఇంటింటికి ఉద్యోగం అన్నారు. ప్రతి జిల్లాకు నిమ్స్ తరహా ఆసుపత్రి అన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక లక్ష ఎకరాలకు నీరిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక స్టేడియం అన్నారు. ఇవన్నీ కూడా చాలా బాగున్నాయి. ప్రజలు కూడా చాలా సంతోషపడ్డారు. మీ మ్యానిఫెస్టో చదివి టిఆర్ఎస్ రావాలని కోరుకొని తెచ్చుకున్నారు. కాని ప్రభుత్వం వచ్చాక ఏమైంది అధ్యక్షా? ఈరోజు తెలంగాణలో రైతుల పరిస్థితి ఏమైంది?. 400మంది రైతన్నలు చనిపోయారు. 400 మంది రైతన్నలు చనిపోతే, దానిలో హాస్యాస్పదం ఏమిటంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గమైన గజ్వేల్‌లో 65మంది చనిపోవడం చాలా శోచనీయం. ముఖ్యంగా ముఖ్యమంత్రులు ఏ నియోజకవర్గానికైతే ప్రాతినిధ్యం వహిస్తారో అక్కడ ఆ ప్రాంతమంతా రోడ్లు, లైట్లు, డ్రైనేజీ అన్ని బాగా ఉండి, ఆ ప్రాంతం సశ్యశ్యామలంగా, సుభిక్షంగా ఉంటుంది. కాని ఈ ప్రాంతంలో చనిపోతున్నారు. ఈ ప్రాంతం స్మశానవాటిక క్రింద మారిపోతుంది. ఇది ఎంత అన్యాయమో చూడండి. ఇంతమంది చనిపోతూ ఉంటే ఈ రాష్ట్రానికి సంబంధించిన వ్యవసాయ శాఖ మంత్రి గారు ఎలా కామెంట్ చేస్తారు? చనిపోయిన వారి గురించి వెటకారం చేస్తారా? సానుభూతి ఉండదా? వారి స్వంత నియోజకవర్గంలో కనీసం వారిని పరామర్శించరా? వారికి భరోసా ఇవ్వరా? ఏమి లేకున్నా మేము

ఉన్నాం, ప్రభుత్వం ఉంది, మీరు ఆత్మహత్యలు చేసుకోవద్దనే భరోసా ఇవ్వరా?

శ్రీ జి. జగదీశ్‌రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రభాకర్ గారు మీరు ఒక అబద్ధాన్ని చెప్పుకుంటూ పోతే, దానిని మేము వినుకుంటూ పోతే అట్లనే చెప్పుకుంటూ పోతారు. దానిమీద ఉపన్యాసం ఇస్తామంటే కరెక్ట్ కాదు. అసలు మీరు మాట్లాడిందే పూర్తి అసత్యమైన, నిరాధారమైన మాట. ఎక్కడ తెచ్చారండి మీరు ఆ లెక్క, ఎక్కడ చూపిస్తారండి. ఇక మేము వింటున్నామని చెప్పి మీరు ఏదో కథలు చెప్పి, ఏదో స్టోరీలు చెప్పుకుంటూ పోతే అలానే కూర్చుంటామా? మీ ఉపన్యాసం మీ ఇష్టం వచ్చిన ధోరణిలో ఇచ్చుకుంటూ పోతామంటే, మీరు అసత్యాలు మాట్లాడకండి. మీకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోండి.

( సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, శ్రీ సబావత్ రాములు నాయక్, శ్రీ ఉల్లోల్ల గంగాధర్ గౌడ్, శ్రీ జి జగదీష్‌రెడ్డి(మంత్రి) తదితరులు 'స్మశానవాటిక' అనే పదాన్ని withdraw చేసుకోవాలని తమ, తమ స్థానాల నుండి కోరసాగారు.)

శ్రీ జి.జగదీశ్ రెడ్డి : అధ్యక్షా, వాళ్లు చెప్పే అసత్యాలన్ని వినుకుంటూ కూర్చుంటామా ఇక్కడ? ఏదైనా ఆధారంతో మాట్లాడమనండి. ఒక లిమిట్స్‌లో మాట్లాడమనండి. మా ఓపికకు పరీక్ష పెట్టడం అనేది కూడా కరెక్ట్ కాదు.

(అంతరాయం)

( సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, శ్రీ సబావత్ రాములు నాయక్, శ్రీ ఉల్లోల్ల గంగాధర్ గౌడ్, శ్రీ జి.జగదీష్‌రెడ్డి(మంత్రి) తదితరులు 'స్మశానవాటిక' అనే పదాన్ని records నుండి తొలగించాలని తమ, తమ స్థానాల నుండి తెలియజేశారు)

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : కూర్చోండి సార్, అందరు కూర్చోండి. అందరికి అవకాశం ఇద్దాం. అందరు కూర్చోండి ప్రభాకర్ గారు మీరు మాట్లాడండి.

(సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, శ్రీ సబావత్ రాములు నాయక్, శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, శ్రీ ఉల్లోల్ల గంగాధర్ గౌడ్, శ్రీ జి.జగదీష్‌రెడ్డి(మంత్రి) తదితరులు **'స్మశానవాటిక'** అనే పదాన్ని records నుండి తొలగించాలని తమ, తమ స్థానాల నుండి తెలియజేశారు)

శ్రీ జి. జగదీశ్‌రెడ్డి : అధ్యక్షా, స్మశానంగా తయారవుతుందనే మాట ఏదైతే ఉందో అది కరెక్టే అవుతదా? గౌరవ ఎల్‌ఓపి గారు చెప్పాలి. స్మశానంలాగా తయారయిందనే మాట అది మంచి సమాచారం పోతుందా రేపు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : కూర్చోండి సార్, అందరు కూర్చోండి. దయచేసి అందరు కూర్చోండి

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, నేను మా సభ్యుల్ని కూర్చోమంటాను. ప్రభాకర్ గారికి కూడా నేను విన్నవించుకుంటా, దయచేసి మీరు ప్రసంగం రాసివ్వండి. మీరు వ్రాసిచ్చిన ప్రసంగాన్ని మాసభ్యులు చదువుతారు. ప్రతిపక్షం వారికి తోచింది మాట్లాడుతారు. దానికి ప్రభుత్వాన్ని జవాబు ఇవ్వమనండి. ఇచ్చేప్పుడు కండెమ్న్ చేయండి. కానీ,.........................

(అంతరాయం)

Don't interrupt me. ఎవరైనా అసభ్యకరమైన మాట గానీ, un parliamentary words గానీ మాట్లాడితే దయచేసి మీరు ఆ మాటలని తొలగించండి. కాదని అనం. దానికి మీకు అధికారం ఉన్నది. పొరపాటు అయితే మీ దృష్టికి తీసుకురమ్మనమండి. దానికి మీరు యాక్షన్ తీసుకోండి. అంతే గాని, మేం ఏమి మాట్లాడాలో మీరే వ్రాసిస్తామంటే చదువుతాము అట్లనే. కాని, శ్రీ ఎస్.జగదీశ్ రెడ్డి గారికి నేను మనవి చేస్తున్నాను, ఆయన మహా తెలివైన వారు, I admire him and I appreciate him. ఎవరైనా మాట్లాడుతున్నప్పుడు పొరపాట్లు ఉంటే దయచేసి నోట్ చేసుకోండి. నోట్ చేసుకొని జవాబు ఇచ్చేప్పుడు ఇది కరెక్ట్ కాదు, తెలియకుంటె సరిచేసుకోమని చెప్పండి. ప్రతిపక్షంలో ఉన్నవారు ఏమి చేస్తారండీ, కావాలని కొన్ని, కొన్ని తప్పులు మాట్లాడుతారు. మీరు దానిని కరెక్ట్ చేస్తారా? లేదా అని నేనంటున్నాను.

శ్రీ జి. జగదీశ్‌రెడ్డి : అధ్యక్షా, గౌరవ ఎల్‌ఓపి గారు అన్నట్లుగా, మ్యానిఫెస్టోకి సంబంధించి వారు వరుసగా ప్రస్తావించారు. వ్యంగంగా మాట్లాడినా, ఇంకోరకంగా మాట్లాడినా, అక్కడ మేము ఏమి అనలేదు. వాస్తవానికి వారికి ఆ హక్కు ఉంది. మాట్లాడవచ్చు, మాట్లాడిల్సిందే మేము వ్రాసి ఇచ్చింది కాదు. మీరు వ్రాసుకుందే. కాని, ముఖ్యమంత్రి గారి నియోజకవర్గం స్మశానవాటిక అయిపోతుందన్న మాటను మేము ఎట్ల bare చేయచ్చు. ఆ పదాన్ని రికార్డ్సు నుండి తొలగించాలని మేము అభ్యంతరం చెప్పోద్దా అధ్యక్షా. వ్రాసుకొని సమాధానం చెప్పండని అంటున్నారు. సమాధానం ఇవాళకాదు రేపు అవుతుంది. ఈరోజు ఆ తప్పు సమాచారం ప్రజలకు పోతుంది

కదా. అది సరైంది కాదు కదా. పదం విషయంలోనే అభ్యంతరం చెప్పాం. తీసేయండి, అది మంచిది కాదని మేము చెప్పాం.

మిస్టర్ డిప్యూటి ఛైర్మన్ః తీసేద్దాం కూర్చోండి.

శ్రీ అరికెల నర్సారెడ్డిః అధ్యక్షా, మీరు నిర్ణయం తీసుకుంటే, ఓకె గాని, గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడారు. అధికార పార్టీ వారు ఇరిగేషన్ బడ్జెట్ బ్రహ్మాండంగా ఉందని, ఆయన మాట్లాడే మాటలు ఇంటుంటే, కౌన్సిల్‌కి ఎక్కడ నీళ్లు వస్తున్నాయో అని నవ్వు వచ్చింది. కాని ఏమి చేయాలి? కాని విన్నాం. కాబట్టి సభ్యుల మాట్లాడుతారు. వాటికి మళ్లీ సమాధానం చెప్పచ్చు. మాట్లాడుడే తప్పు అంటే ఎలా? ప్రతిపక్షం అన్నప్పుడు ఎలా అయిన కొద్దిగ పాలకపక్షాన్ని విమర్శించే ప్రయత్నం చేస్తుంది. అధికారపక్షం సమర్థించే ప్రయత్నం చేయాలి.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః అధ్యక్షా, ఇప్పుడే శాసన సభ adjourn అయ్యింది. నేను అక్కడ నుండే వస్తున్నాను. వస్తుంటే, శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు గారు వ్యవసాయ సమస్యల మీద రైతుల ఆత్మహత్యల గురించి అవహేళనగా ఏదో మాట్లాడారని అన్నారు ఎవరో. అధ్యక్షా, నూటికి నూరు శాతం రైతు బిడ్డను. ఇక్కడ నేను కల్తీ రైతును కాదు. నూటికి నూరు శాతం రైతు బిడ్డను. రైతుకు ఏ కష్టం వచ్చినా, నేను గాని, మా ప్రభుత్వం గాని, మా ముఖ్యమంత్రి గాని పంటితోని పీకుతామని మీతో మనవి చేస్తున్నాను. ఆ దిశలో ప్రయాణం చేస్తున్నాము. ఒకసందర్భంలో ఆత్మహత్యలు ఎన్ని జరిగాయని పత్రికా విలేకరులు ప్రశ్నిస్తే, అధికారికంగా మాకు సంఖ్య రాలేదు. మేము మా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి చెప్పాం. వారు ఈ విషయమై కలెక్టర్లకు ఆదేశించారు. గతంలో ఇచ్చినటువంటి జి.ఓ.421 లైవ్‌లో ఉంది. సబ్ కలెక్టర్ గారు అధ్యక్షుడిగా, డిఎస్‌పి గారు సభ్యుడిగా, ఏడి గారు సభ్యులుగా ఉన్నారు. వారు విచారణ జరుపుతున్నారు. వచ్చిన తరువాత సంఖ్య చెబుతాను తప్పితే నేను ఇప్పుడు ఎక్కువ చెప్పినా కష్టమే, తక్కువ చెప్పినా కష్టమే. కాబట్టి ఆ నిర్ధారణ కమిటీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా ఆయొక్క సంఖ్య తెలియజేస్తాను తప్పితే, ఒక్కొక్క పత్రిక, ఏ పత్రిక ఏవిధంగా చెబుతుందో మనం చెప్పాల్సిన అవసరం లేదు. అవాస్తవాలు వ్రాస్తుంటే, గొడవ చేస్తున్నారు కొన్నింటిని మా కార్యకర్తలు బంద్‌చేశారు, అటువంటి దానిని పట్టుకొని గొడవ, ఆల్‌రడీ దాని మీద తెల్లవారే నేను క్లారిఫికేషన్ ఇచ్చాను. రైతు ఆత్మహత్యలు జరగలేదని ఎక్కడా అనలేదు. సందర్భాన్ని బట్టి అక్కడ అడిగిన దానికి సమాధానం చెప్పాను. తప్పితే, ఈరోజు ఎన్నడు లేనంతగా బడ్జెట్‌ను మా ప్రభుత్వం రైతంగానికి పెట్టి రైతుల ఆత్మహత్యలు నివారించే ప్రయత్నం చేస్తున్నాము. ఆత్మహత్యలు జరుగుతున్నాయి, జరుగుతలేవు అంటలేను. వాటిని ఎలా నివారించాలి, రైతులను ఎట్లా ఆదుకోవాలి. మా ప్రభుత్వం వారి సంక్షేమం ఎలా చూడాలని ఆలోచిస్తుంది. ఆత్మహత్యలనో, లేక ఇంకోదాన్నో రాజకీయం చేయకండి. ఈ సభ సభ్యులు, ఆ సభ సభ్యులు అందరం కలుద్దాం. మీ అందరి ఆశీర్వాదంతో, మీ అందరి సహకారంతో వచ్చే సంవత్సరం నాటికి రైతులను అన్ని విధాల ఆదుకొని ఆత్మహత్యలు లేని రాజ్యంగా మనం తయారుచేసుకుందాం. దానికి దయచేసి అందరు సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావుః అధ్యక్షా, the very first day. LOP గారు ఇదే సభలో మాట్లాడుతూ మేము రాజకీయంగా వేరే అయినా, ideologyగా మనం వేరే అయినా కూడా, our first priority state interest తెలంగాణ ప్రజానీకానికి గాని, తెలంగాణ అభివృద్ధిలో గాని మావంతు సహకారం ఈ ప్రభుత్వానికి ఉంటుందనిచెప్పారు. ఇప్పుడు కూడా మేము ఏమంటున్నామంటే రాష్ట్రం కోసం మంచి పని చేసినప్పుడు తప్పకుండా మా పార్టీ మీవైపు ఉంటుంది. అధ్యక్షా, నేను స్మశానవాటిక అని ఏ Context లో చెప్పానంటే, రైతు చనిపోతే వారిని ఎక్కడికి తీసుకుపోతారు. ఏదేమైనా కూడా వ్యవసాయ శాఖా మాత్యులు, పెద్దలు వారు సభకు రావడం జరిగింది. వారు కూడా క్లారిఫికేషన్ ఇవ్వడం జరిగింది. చాలా సంతోషం. ఈరోజు ఋణమాఫీ విషయంలో చూస్తుంటే, మొత్తంగా నా దగ్గర ఉన్న అంకె ప్రకారం 30వేల కోట్లు ఇవ్వాల్సి ఉంది. అందులో రాష్ట్రప్రభుత్వ పరంగా ఇప్పటివరకు ఇచ్చింది, రూ.4,250కోట్లు. The balance Rs.26 Crores ఇంకా పెండింగ్ ఉంది. బ్యాలన్స్ ఉన్నదానిని ఎప్పటివరకు ఇస్తారని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే, చాలామంది రైతులు అయోమయంలో ఉన్నారు. రుణ మాఫీ అన్నారు, గోల్డ్‌మాఫీ అన్నారు. ఆ విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. రుణమాఫీ వచ్చినప్పుడు 2008లో యు.పి.ఏ. ప్రభుత్వంలో శ్రీమతి సోనియాగాంధీ గారు మొత్తం దేశంలో ఉన్న రైతులందరికీ కూడా రూ.72వేల కోట్లు రుణమాఫీ చేయడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కనీసం దాదాపు రూ.12వేల కోట్ల నుండి రూ.13వేల కోట్ల వరకు ఒకటే రోజుమాఫీ చేయడం జరిగింది. ఈవిధంగా చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధించగలుగుతాము. చిత్తశుద్ధి అనేది చాలా అవసరం. కాబట్టి ఎప్పుడైనా కూడా మనం 2004 నుండి 2014 వరకు గోల్డెన్ పీరియడ్ అని చెప్పుకుంటాం.

**సబ్ ప్లాన్ :**

సబ్ ప్లాన్ గురించి తీసుకుంటే, మొట్టమొదటి రాష్ట్రంగా మన రాష్ట్రం ఉండేది. శ్రీమతి సోనియాగాంధీ గారు ఈ దేశంలో ఉన్నటువంటి అన్ని రాష్ట్రాలకు, జిల్లాలకు లేఖలు వ్రాయడం జరిగింది. ఆరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొట్టమొదటిది. ఎస్సీ కాంపొనెంట్ క్రింద వారికి నిధులిచ్చి పైసా, పైసా కూడా వారికే చెందాలని ఈయొక్క యాక్ట్ తీసుకురావడం జరిగింది. గతంలో 20, 30 సంవత్సరాల నుండి కూడా నిధులు వస్తుండేవి. కాని, దేనికైతే ఖర్చు పెట్టాలో దానికి పెట్టకుండా diversions, deviations జరిగేవి. కానీ, ఆనాడు ఒక కమిటీ వేసి, ఆయొక్క కమిటీకి ఛైర్మన్‌గా శ్రీ సి.దామోదర రాజనర్సింహ గారిని పెట్టి ఇక్కడున్నటువంటి అన్ని జిల్లాలు తిరిగి కుల పెద్దలతో, కుల సంఘాలతో, మేధావులతో సంప్రదింపులు చేసి ఒక చక్కటి చట్టాన్ని తీసుకురావడం జరిగింది.

**4.40 సా.** ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే, ఎస్సీ, ఎస్టీల ప్రజలు అభివృద్ధి చెందాలని, వారి జీవితాలలో మంచి క్వాలిటీ రావాలని, వారు బాగా చదువుకోవాలనే ఉద్దేశ్యంతో, దీనిని పెట్టడం జరిగింది. ఈరోజున తెలంగాణా రాష్ట్రం మొత్తం జనాభాలో సుమారు 15.04 శాతం ఎస్సీ, ఎస్టీలు ఉన్నారు. సబ్ ప్లాన్ అలోకేషన్‌లో రూ.7,579.45కోట్లు కేటాయించారు, చాలా సంతోషం. ఇటీవలే ముఖ్యమంత్రిగారు మా నగరంలోని ఒక నియోజక వర్గాన్ని పర్యటించారు. వారిని నేను అభినందిస్తున్నాను. స్థానిక ఎం.ఎల్.ఏ. ముఖ్యమంత్రిగారిని తీసుకువెళ్ళి, అక్కడ హౌసింగ్ స్కీం కావాలని చెప్పినప్పుడు ఆయన వెంటనే స్పందించి, వారికి క్రొత్త ఇళ్ళ నిర్మాణం కొరకు సుమారు రూ.100 కోట్లు కేటాయించడం జరిగింది, చాలా సంతోషం. కానీ, ఆ కాలనీ అడ్డగుట్ట, సికింద్రాబాదు, సనత్‌నగర్ నియోజక వర్గం క్రిందకు వస్తుంది. ఆ కాలనీలో కేవలం 10 శాతం ఎస్టీలు, మిగిలిన శాతం వేరే వారు ఉన్నారు. ఆ 10 శాతం మందిని దృష్టిలో ఉంచుకుని, మొత్తం ప్రాజెక్టు అంతా సబ్‌ప్లాన్ క్రిందకు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఒక జీవో తీసుకురావడం జరిగింది. అక్కడ కేవలం 10 శాతం వరకూ ప్రపోర్షనేట్‌గా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌లో డబ్బులు తీసుకుంటే మాకు ఏమీ అభ్యంతరం లేదు. కానీ 10 శాతం అని ముందు పెట్టి, మొత్తం 90 శాతానికి ఇక్కడ నుంచే డబ్బులు తీసుకుని ఖర్చు పెడితే, మన లక్ష్యం ఎక్కడికి చేరుకుంటాం. ఈ విధంగా ఇక్కడ ఎస్టీలకు అన్యాయం జరుగుతోంది. అటువంటి జీవోలు, ఆర్డర్ల మీద నిర్ణయాలు తీసుకుంటే, వాటి మీద ప్రభుత్వం తగిన ఆలోచన చేయాలి. లేకపోతే ప్రపోర్షనేట్‌గా తీసుకుంటే మాకు ఏమీ అభ్యంతరం లేదు. ఈ రోజు మన దగ్గర Society for elimination of rural poverty అని ఆర్గనైజేషన్ ఉంది. ఈ సంస్థ ద్వారా రాష్ట్రంలో దళితులు ఎంతమంది ఉన్నారు? ఎంతమందికి భూములు లేవు మొదలైనవన్నీ సర్వే చేయడం వలన దాదాపు 3 లక్షల మందికి ఎటువంటి భూములు లేవని ఆ సర్వేలో తేలింది. ఈ మధ్య జరిగిన సమగ్ర సర్వేలో ఆ సంఖ్య దాదాపు 6 లక్షలకు పెరిగింది. వారి కుటుంబాలు పెద్దగా అయినాయి కానీ, వారి జీవితాలలో ఎటువంటి మార్పులు రాలేదు. కాబట్టి, ఇప్పుడు ఈ బడ్జెట్‌లో కేవలం రూ.1,000కోట్లు మాత్రమే వీరికి కేటాయించారు. ఈ రోజున మనం కేవలం 3 లక్షల కుటుంబాలకే లెక్క వేసుకుంటే, వారికి సంబంధించిన భూమిని రూ.2 లక్షల నుంచి రూ. 6 లక్షల వరకూ కొనుగోలు చేయమని ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చింది. కానీ, ఇప్పుడు అక్కడ ఆ భూమి రూ.2లక్షలకు వచ్చే పరిస్థితి లేదు. ఈ రోజున 3 లక్షల కుటుంబాలకు కనీసం రూ.5 లక్షలు పెట్టుకున్నా, వాటి ఖరీదు సుమారు రూ.45,000కోట్లు ఖర్చు అవుతుంది. కానీ, అందుకు మనం కేటాయించింది మాత్రం కేవలం రూ.1,000 కోట్లే. ఇందులో వాస్తవానికి దూరంగా, ఏ విధంగా బెనిఫిట్ చేస్తారో తెలియజేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇందులో ప్రభుత్వానికి మంచి ఉద్దేశ్యమే ఉంది కానీ, కొంతమంది మాఫియా క్రింద అక్కడ తయారయిపోయి, అక్కడ పనికిరాని భూములను లక్ష రెండు లక్షల రూపాయలు తక్కువకు కొనుక్కుని, కలెక్టర్ల మీద ఒత్తిడి తెచ్చి, ఆ భూములను రూ.5 లక్షల రూపాయలకు తీసుకోమని చెప్పడం జరుగుతోంది. ఆ భూములు వచ్చే వారి కన్నా, అమ్మే వారికే ఎక్కువ లాభంగా ఉంటోంది కాబట్టి, వారి మీద తెలంగాణా ప్రభుత్వం గట్టి నిఘా పెట్టి, తగిన చర్యలు తీసుకోవలసినవసరం ఎంతైనా ఉంది. నాకు తెలిసినంతవరకూ గతంలో ఎస్సీలకు ఎవరికైతే ఒక ఎకరం భూమి ఉందో, వారికి అదనంగా 2, 3 ఎకరాల భూమిని ఇచ్చామని చెప్పడం జరిగింది. ఏ విధంగా దళితులకు అర ఎకరం ఉంటే, వారికి 2, 3 ఎకరాలు ఇస్తామని చెప్పడం జరుగుతోంది. కానీ, ఈ రోజు కలెక్టర్లందరికీ ఏం చెపుతున్నారంటే, భూమి లేని వారికి మాత్రమే భూములు ఇవ్వమని చెప్పడం జరిగింది. దీని గురించి ఒకసారి పెద్దలు తగిన ఆలోచనలు చేసి, అందుకు తగ్గ నిర్ణయాలు తీసుకోవలసినవసరం ఎంతైనా ఉంది. ఎస్సీలకు సంబంధించి సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీములు ఉన్నాయి. నిరుద్యోగ యువతకు ఫైనాన్షియల్ కార్పొరేషన్ ద్వారా చాలా తక్కువ మొత్తంలోనే డబ్బులను పంపిణీ చేయడం జరుగుతోంది. 2013-14లో ఎలెక్షన్ కోడ్ రావడం వలన వాటికి రావలసిన సబ్సిడీ

కూడా విడుదల చేయలేదు. కనీసం ఈ ప్రభుత్వం సుమారు రూ.60కోట్ల సబ్సిడీని రిలీజ్ చేయడం వలన నిరుద్యోగ యువతకు ఉపయోగపడుతుందని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

హౌసింగ్‌కు సంబంధించి రెండు బెడ్‌రూములు, బాత్రూమ్, లావెట్రీ, హాల్, కిచెన్ మొదలైనవన్నీ సుమారు రూ.3,50,000లతో కట్టిస్తామని అన్నారు. ఇది ప్రాక్టికల్‌గా ఎలా సాధ్యమవుతుందో ప్రభుత్వం తగిన ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, దీనికి కేటాయించింది కేవలం రూ.1,000కోట్లలో మూడు లక్షల కుటుంబాలకు కేటాయిస్తే, సుమారు 30,000 ఇళ్లు వస్తాయి. ఈ కాలిక్యులేషన్ డా. కె. నాగేశ్వర్ గారు చెప్పారు. ఈ లెక్కల ద్వారా చూస్తే వారికి వచ్చే ఇళ్లు కేవలం 30,000 మాత్రమే వస్తాయి. అవి కూడా నియోజక వర్గాల వారీగా విభజిస్తే, సుమారు 250 ఇళ్లు మాత్రమే వస్తాయి. అవి అందరికీ సరిపోవు. మా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సుమారు 70 లక్షల రూపాయల వరకూ వారికి ఇళ్ళు కట్టించి ఇవ్వడం జరిగింది. కాబట్టి, పై అంశాల గురించి కూడా ప్రభుత్వం మరొకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, ప్రభాకర రావు గారు వారి ప్రభుత్వ హయాములో ఇళ్లు కట్టించి ఇచ్చామని చెప్పారు. వారు కట్టించారు. నా నియోజక వర్గంలో నేనే సాక్ష్యం. ఇటువంటివి కోకొల్లలున్నాయి. మా నియోజక వర్గంలో కోటగిరి మండలంలో కొత్తపల్లి అనే గ్రామంలో సుమారు 150 ఇళ్ళను బినామీ పేర్లతో మంజూరు చేసుకుని, ఒక్క ఇల్లు కూడా కనీకెడు మట్టి తీయలేదు. అందులో సుమారు 50 ఇళ్ళకు పునాది కట్టడం లేదు, ఏం లేదు. ఆ 150 ఇళ్లు ఆ నాటి యూనిట్ కాస్ట్ ప్రకారం సుమారు రూ. 40,000లకు తీసుకున్నారు. ఆ అమాయకులు సంతకాలు పెట్టిన దానికి అధికారులు బలైపోయారు. తీసుకున్నవారు మంచి బంగళాలు, సెల్‌ఫోన్లతో కార్లలో తిరుగుతున్నారు. ఈ రకంగా చెపుతూ పోతే సమయం వృధా అవుతుంది. కానీ, ఆనాడు జరిగిన ఇళ్ళ అవకతవకలు చూస్తే, ఈనాడు మా ముఖ్యమంత్రిగారు అధికారులు ఆ విధంగా చేస్తే వారిని జైలుకు పంపుదామని అన్నారు. వాళ్ళు ఏ జైళ్ళల్లో పట్టరు. అంత జనాలు ఉన్నారు. కాబట్టి, ఆనాడు జరిగిన అవకతవకలు చాలా ఘోరంగా ఉన్నాయి. మరొక్క మాట గౌరవ సభ్యులు ఏమన్నారంటే, ఈ రూ.3,50,000లకు ఇళ్ళు కట్టడం అవుతుందా అంటే అవుతుంది. ముఖ్యమంత్రిగారు అన్ని లెక్కలు కట్టి, అధికారులను పిలిపించి, ప్లింత్ ఏరియాలో రెండు బెడ్‌రూములు, కిచెన్, హాలు, బయట బాత్రూములకు ఎంత ఖర్చు అవుతుందో లెక్క కట్టి కట్టుకునే వాళ్లు, ఒక్క రూపాయి కూడా అప్పు తీసుకునే అవసరం లేకుండా, ఇల్లు పూర్తి చేయడానికి అంత డబ్బులు ఖర్చు అవుతాయని లెక్క వేశారు. గతంలో పేదవారు ఎందుకు కట్టుకోలేదంటే, మిగిలిన వారు ఇళ్లు బంగళాల మీద బంగళాలు కట్టుకున్నారు. పెద్ద పెద్ద గ్రామాలలో అపార్టుమెంట్లు కూడా కట్టుకున్నారు. కానీ, పేదవాళ్లు కట్టుకోవడం కాలేదు. ఎందుకు కాలేదంటే, బి.సి.లకు రూ.70,000ల చొప్పున ఇళ్లు కట్టుకోవడానికి ఇచ్చాము. లక్ష రూపాయల చొప్పున ఎస్టీలకు, లక్షా, ఐదు వేల రూపాయలు ఎస్సీలకు పెరిగిన ధరల ప్రకారం ఆ ఇళ్లు పూర్తవుతాయి. గత ప్రభుత్వాలు ఇచ్చిన డబ్బులు మేస్త్రీలకు, కూలీల ఖర్చులకు సరిపోదు. కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రిగారు కట్టుకునే పేదవాడికి ప్రస్తుతం రూ.1,000కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. సమయం కూడా తక్కువగా ఉంది కాబట్టి, ఎట్టి పరిస్థితులలో ఒక ఇంటికి సుమారు రూ.3,50,000 ఖర్చు అవుతుందని అంచనా వేయడం జరిగింది. పేదవారి పింఛన్లు మొదలైన వాటికి సంబంధించి ఏ విధంగా ఎంక్వైరీ చేసి ఇస్తున్నామో, అదేరకంగా ఎంక్వైరీ చేసి, అర్హులైన పేదవారికి, కులాలు, మతాలకు అతీతంగా అంచలంచలుగా ఇండ్లను కట్టి ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా తీసుకుని, తప్పకుండా వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర రావు : అధ్యక్షా, మంత్రివర్యులు చాలా భరోసా ఇచ్చారు. అన్ని లెక్కలు సరిచూసి, వారికి లైఫ్ ఇన్సూరెన్సు కూడా ఇచ్చి, ఆ ఇళ్ళలోకి పంపిస్తే బావుంటుందని నేను అనుకుంటున్నాను. ఆ ఇళ్ళ నాణ్యత, క్రెడిబులిటీ ఏ రకంగా ఉంటుందో మాకు అర్థం కావడం లేదు. ఈ రోజు ఇంటి పిల్లర్సు, మెటీరియల్ ఎంత ఖరీదులో ఉందో ఆలోచించండి. సరే అది మీ బాధ, మీరు ఏం చేస్తారో చెయ్యండి. గతంలో హైదరాబాదు అభివృద్ధికి సుమారు రూ.3,408కోట్లు జిహెచ్ఎంసి, వాటర్ వర్క్సు, హెచ్ఎండిఏ, ఓఆర్ఆర్ మొదలైనవన్నీ ఇందులో కేటాయించడం జరిగింది, చాలా సంతోషం. ఇందులో రూ.3,408కోట్లు హెచ్ఎండిఏకి సుమారు రూ.1,101కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.705కోట్లు కేటాయించడం జరిగింది. ఓఆర్ఆర్ ఎప్పుడు, ఎక్కడ ఏ దశలో జరుగుతోంది, ఎప్పటివరకూ ఇది పూర్తవుతుంది? వాటికి సంబంధించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఈరోజున హైదరాబాదులో ఐటిఐఆర్ ప్రాజెక్టు చాలా ప్రెస్టేజియస్ ప్రాజెక్టు. కేటిఆర్‌గారు ఇందులో చాలా శ్రద్ధ తీసుకుని, మంచి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించి హైదరాబాదులో కేటాయించిన మొత్తం చాలా తక్కువ, ఇది సరిపోదు.

దీనికి రోడ్లు, డ్రైనేజి, త్రాగునీరు, పవర్ ఇవన్నీ కావాలంటే, వాటికి డబ్బులు సరిపోవు. ఈ మధ్య ముఖ్యమంత్రిగారు హుస్సేన్‌సాగర్ చుట్టుప్రక్కల ప్రాంతాలకి సంబంధించి నిన్నే, మొన్నే ఒక ప్రకటన చేశారు. అక్కడ దుబాయ్ తరహాలో పెద్ద ఎత్తున భవన సముదాయాలను నిర్మించడానికి తగిన చర్యలు చేపడతామని అన్నారు. ప్రస్తుతం అక్కడ ఉన్న పర్యావరణం పాడయిపోతోందనే ఉద్దేశ్యంతో జైకా అనే సంస్థతో సుమారు కోటి రూపాయలు ఖర్చు పెట్టి, ఆ ప్రాంతం అంతా క్లీన్ అండ్ గ్రీన్‌గా పెట్టడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఈ భవనాలను ఏర్పాటు చేస్తే, ముందుగానే మన దగ్గర డ్రైనేజ్ సిస్టం, వాటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మొదలైనవన్నీ లేకపోవడం వలన ఇవన్నీ ఏ విధంగా సాధ్యమవుతాయో మాకు అర్థం కావడం లేదు. కాబట్టి, దయచేసి ఈ హుస్సేన్‌సాగర్ చుట్టుప్రక్కల ప్రాంతాలు చాలా శుభ్రంగా ఉండాలి. అలాగే మనకు సిటీలో ఉన్నది ఆ ఒక్క లేక్ కాబట్టి, దానిని ఇంప్రూవ్ చేయడానికి మనం ప్రయత్నాలు చేయవలసినవసరం ఎంతైనా ఉంది. అలాగే, వాటర్ గ్రిడ్ కోసం సుమారు రూ.25,000కోట్లు అంచనా వేశారు. సంవత్సరానికి సుమారు రెండు కోట్ల రూపాయలు ఖర్చు పెడతామని అన్నారు. ఈ ప్రాజెక్టు అంతా పూర్తి కావాలంటే దాదాపు 20 సంవత్సరముల సమయం పడుతోంది. ఇంటింటికీ నల్లాలు వచ్చి, నీరు వచ్చే సరికి చాలా సుదీర్ఘ సమయం పడుతుంది, ఇది అవుతుందనే నమ్మకం నాకు కలగడం లేదు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్సుకు సంబంధించి సుమారు రూ.593కోట్లు ఇచ్చారు. ఇది ఏం సరిపోతుంది? మనం హైటెక్ సిటీ, గచ్చిబౌలి మొదలైనవాటి గురించి చాలా గొప్పగా చెప్పుకుంటున్నాము. కానీ, ఈ రోజు అక్కడ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ లేక సెప్టిక్ ట్యాంకులు కట్టుకున్నారు. ఆ డ్రైనేజ్ సిస్టం కోసం ఈ రోజు కనీసం రూ.2,000కోట్లు అయినా హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్సుకు, మిగిలినవాటికి కేటాయించవలసి ఉంటుంది. ప్రస్తుతం వీటికి కేటాయించింది రూ.503కోట్లే, ముఖ్యమంత్రిగారు మల్కాజిగిరి రిజర్వాయరు మరియు ఇతర మౌలిక సదుపాయాల కోసం సుమారు రూ.400 కోట్లు కేటాయించారు. ఒక ప్రాజెక్టుకు కేవలం రూ.400 కోట్లు ఇస్తే, ఇక మిగిలినవి రూ.503కోట్లతో పనులు ఎలా జరుగుతాయి? దయచేసి వీటికి సంబంధించి ప్రభుత్వం క్లారిటీ ఇవ్వవలసినవసరం ఎంతైనా ఉంది.

ఇక గోదావరి ఫేజ్-1కు సంబంధించి చూసినట్లయితే, మనకు నీరు వచ్చినా, వాటికి సంబంధించిన రిజర్వాయర్లు, పైప్‌లైన్ల ద్వారా నిల్వచేసుకోవడానికి తగిన వనరులు ఉన్నాయా? వీటికి సంబంధించి ఆలోచన చేయవలసినవసరం ఉంది. ఎందుకంటే, ఇవన్నీ చాలా నిదానంగా చేస్తున్నారని మాకు తెలిసింది. నీటిని లిఫ్ట్ చేసి మనకు పంపించడం కోసం ఇవి మనకు రావని, ఇందులో లయబులిటీ లేదని చెప్పడం జరుగుతోంది. మన జంట నగరాలలో నీటి సమస్యకు సంబంధించి కృష్ణా ఫేజ్-3 రావలసిన అవసరం ఎంతైనా ఉంది. దీనిని ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారు సమీక్షించి అందరు అధికారులకు చెప్పి, యుద్ధ ప్రాతిపదికన చేయాలని, ఈ ప్రాజెక్టును స్పీడ్ అప్ చేయాలని లేకపోతే, మరింత నీటి సమస్యను ఎదుర్కోవలసి ఉంటుందని తక్షణమే వీటికి సంబంధించిన పనులు మొదలు పెట్టాలని అన్నారు.

ఎంఎంటిఎస్ రైలుకు సంబంధించి సుమారు రూ.21కోట్లు కేటాయించారు. ఎంఎంటిఎస్1లో కొన్ని నష్టాలు రావడం వలన ఎంఎంటిఎస్2లో ముందుగానే మంచి ప్రణాళికలతో పనులు చేయడం వలన, చాలా లాభాలతో ఆ పనులు వేగంగా జరిగాయి. ఇప్పుడు ఈ ఎంఎంటిఎస్ ఎప్పుడు పూర్తవుతుంది, ఏ ఏ మార్గాలలో పెడతారు మొదలైన వివరాలు ప్రభుత్వం చెప్పవలసి ఉంది. ఇందులో ఇంకా నిధులు పెంచవలసి వస్తే పెంచాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక మెట్రో రైలుకు సంబంధించి ఎలైన్‌మెంట్లు మాటిమాటికి మారుస్తున్నారు. గతంలో వాటి పిల్లర్సు వేసిన తరువాత, మళ్ళీ ప్లానింగ్ మార్చాలని, అలైన్‌మెంట్లు మార్చాలని, మెట్రో రైలు లైన్సు అన్నీ మార్చడం వలన సమయం వృథా అవడమే కాకుండా, అధిక ఖర్చు అవుతోంది. కాబట్టి, దీనికి సంబంధించి పక్కా అలైన్‌మెంట్లు చేసి, ఈ పనులను కూడా వేగంగా చేయవలసినవసరం ఎంతైనా ఉంది.

ఈరోజు సోషల్‌వెల్ఫేర్ డిపార్టుమెంటును ఎస్సీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంటు అని పేరు మార్చారు. పేరు మార్చినంత మాత్రాన వారి జీవితాలు మారతాయని నేను అనుకోవడం లేదు. ఈరోజు మొత్తం జనాభాలో ఎస్సీ జనాభా 75 శాతం మంది గ్రామీణ ప్రాంతాలలోను, 25 శాతం మంది పట్టణ ప్రాంతాలలో ఉంటున్నారు. వారి పరిస్థితులు ఎక్కడ ఉన్నా ఒకలాగే ఉన్నాయి. అర్బన్ ఏరియాలలో స్లమ్ ఏరియాలలోను, పట్టణానికి దూరంగా ఉంటున్నారు. కాబట్టి, వారిని మనం అన్నిరకాలుగా ఆదుకోవలసిన అవసరం ఉంది. ఇందులో కేవలం రూ.28,000కోట్లు కాకుండా, కనీసం రూ.50,000కోట్లు అయినా వీరికి కేటాయింపులు చేయడం వలన వారి పరిస్థితులు మెరుగుపడడానికి అవకాశం ఉంది. ఎందుకంటే, వారిలో అక్షరాస్యత

52శాతంగా ఉంది. ఇది చాలా విచారకరం. మనం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, మొదలైనవి ఇచ్చినా ఈ రేటు మాత్రం ఎక్కువగా ఉంది.

ఇక హాస్టళ్ళకు సంబంధించి చూస్తే, ఈరోజు తెలంగాణాలో సుమారు 800 హాస్టళ్లు ఉన్నాయి. అందులో సరైన వసతులు లేవు. అక్కడ సుమారు రూ.700 నుంచి 800 వరకు వారికి క్లాసుల వారీగా నగదు చెల్లించడం జరుగుతోంది. ఈ నగదును కూడా మరింత పెంచాల్సిన అవసరం ఉంది. ఒక రోజుకు సుమారు రూ.25లు ఖర్చు అవుతోంది. వీరికి బలమైన పౌష్టికాహారాన్ని కూడా పెంచాల్సిన అవసరం ఉంది. అలాగే, 8వ తరగతి నుంచి, 10 వ తరగతి వరకూ వీరి డైట్ ఛార్జెస్ కేవలం రూ.850లు మాత్రమే ఉండడం వలన రోజుకు ఆహారం ఖర్చు కేవలం రూ.28లు ఖర్చు అవుతోంది. ఈ కేటాయింపులను మరింత పెంచడం వలన వారి ఆరోగ్యాన్ని పెంచేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ప్రభుత్వాన్ని నేను ఒక విషయంలో అభినందిస్తున్నాను. దళితుల పిల్లలు విదేశాలకు వెళ్ళి ఉన్నత చదువులు చదవడం కోసం దాదాపు రూ.1,000లు కేటాయించారు, అందుకు ఈ ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నాను.

జిహెచ్ఎంసికి సంబంధించి సుమారు రూ.270కోట్లు అలోకేట్ చేశారు. అందులో స్లమ్ ఫ్రీ కేటాయింపు కోసం రూ.250కోట్లు కేటాయించారు. వీటికోసం ఈ రోజు హైదరాబాద్‌లో సుమారు 1600 నుంచి 2,000 స్లమ్ ఏరియాలు ఉన్నాయి. వీటిని అభివృద్ధి చేయడం కోసం మరిన్ని నిధులు కేటాయించాలని కోరుతున్నాను. అలాగే, రూ.25 కోట్లను హరిత తెలంగాణా కోసం గ్రీనరీ కూడా పెట్టడం జరిగింది.

హైదరాబాద్ అంటే సెట్విన్. ఇది చాలా పాత సంస్థ. ఈ సెట్విన్‌లో చాలామందికి ఒకేషనల్ ట్రైనింగ్ ఇస్తున్నారు. వారికి బడ్జెట్‌లో కేవలం రూ.4.5కోట్లు మాత్రమే కేటాయించారు. వారికి కనీసం రూ.20కోట్లు అన్నా ఇస్తే, మైనారిటి, దళితులకు సంబంధించిన పేద పిల్లలకు చదువుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి, ఇందుకు సంబంధించిన నిధులను పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఖచ్చితంగా వీరికి కేటాయించే మొత్తాన్ని పెంచితే, మనం సెట్విన్‌ను కూడా కాపాడుకునే అవకాశం ఉంటుంది.

5.00 సా. అధ్యక్షా, రాజీవ్ యువకిరణాలకు సంబంధించి బడ్జెట్‌లో ప్రస్తావనే లేదు. రాజీవ్ యువకిరణాల స్కీం చాలా విజయవంతమైంది. ఈ పథకం క్రింద అభ్యర్థులకు శిక్షణ ఇచ్చి, ప్లేస్‌మెంట్ ఇచ్చేవాళ్లు. ఈ పథకం వల్ల ఎంతోమంది యువకులకు లాభం చేకూరుతుంది. దీని క్రింద బడ్జెట్‌లో ఏమైనా కేటాయించారో, లేదో తెలియడం లేదు.

హైదరాబాద్‌లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల విషయానికి వస్తే.. ఆసుపత్రులకు రూ.500కోట్లు కేటాయించారు. గాంధీ, ఉస్మానియా, నిమ్స్, నీలోఫర్, సుల్తాన్‌బజార్, ఈఎన్‌టి., చెస్, సరోజిని మొదలైన ఆసుపత్రులన్నింటికి కలిపి కేవలం రూ.500కోట్లు కేటాయించడం జరిగింది. ఈ ఆసుపత్రులలో కూడా కొన్ని డిఎంఈ క్రిందకు వస్తాయి. మరికొన్ని వైద్యవిధాన్ పరిషత్తు క్రిందకు వస్తాయి. వీటన్నింటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

విద్యుత్తు విషయానికి వస్తే.. జంటనగరాలు, చుట్టూ ప్రక్కల ఉన్న రంగారెడ్డి జిల్లాలో పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ చాలా ఉన్నాయి. మనం అదృష్టవంతులం. పబ్లిక్ సెక్టార్ కంపెనీలంటే.. బిహెచ్ఇఎల్, హెఏఎల్, బిడిఎల్, ఈసీఐఎల్, డిఈఎల్, మిథాని, ఎన్ఎఫ్‌సిఎల్, ఎన్ఎండిసీ, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ వంటి సంస్థలు చాలా ఉన్నాయి. పరిశ్రమలకు వారానికి రెండు రోజు పవర్ హాలిడేస్ ఇచ్చాం. పబ్లిక్ సెక్టార్‌లో వందల సంఖ్యలో ancillary units ఉన్నాయి. అవన్నీ కూడా స్మాల్ అండ్ మీడియం యూనిట్స్. విద్యుత్తు లేనందున వాళ్లంతా చాలా ఇబ్బందులు పడుతున్నారు. మూడు సంవత్సరాల దాకా పవర్ రాదు. మీ బాధలు మీరు పడండి. బ్రహ్మదేవుడు వచ్చినా కూడా ఏమి చేయలేరు అని అనడం ఏ విధంగా సబబు అవుతుంది? ప్రతి సమస్యకు పరిష్కార మార్గాన్ని వెతకాలి కదా. చిన్న, చిన్న ancillary units ఏవైతే ఉన్నాయో వాటికి జనరేటర్స్‌ను కొనుగోలు చేసుకోవడానికి ఏమైనా సబ్సిడీ ఇస్తారా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. దయచేసి, డీజిల్ జనరేటర్స్‌ను కొనుగోలు చేసుకోవడానికి కనీసం 25 శాతం సబ్సిడీ ఇచ్చి కొనుగోలు చేసే విధంగా చేయాలని మా పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నాను. అదే విధంగా జనరేటర్స్‌కు అవసరమైన డీజిల్ కొనుగోలుపై విధించే వ్యాట్‌లో కూడా మినహాయింపు ఇస్తే వాళ్లను కొంతవరకు ఆదుకోగలమని తెలియజేస్తున్నాను. వ్యాట్ స్టేట్ సబ్జెక్ట్ కాబట్టి వ్యాట్‌పై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చు. నేను చేసిన సూచనలను ప్రబుత్వంపాజిటివ్‌గా తీసుకుంటుందని భావిస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రపునర్విభజన చట్టంలో తెలంగాణ రాష్ట్రం సీమాంధ్ర కంటే వెనుకబడి ఉందని చాలా స్పష్టంగా చెప్పారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు మన దగ్గర ఏమీ లేవు. ప్రాణహిత–చేవెళ్లను జాతీయ

ప్రాజెక్టుగా చేపట్టాల్సిన అవసరముంది. గతంలో దీని మీద మా ఎల్‌ఓపీ గారు కూడా చెప్పడం జరిగింది. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్లో ఖమ్మం దగ్గర బయ్యారంలో స్టీల్ ప్లాంట్‌ను పెట్టడానికి వాళ్లు అవకాశం ఇవ్వడం జరిగింది. రాజశేఖర రెడ్డి గారు హయాంలో బయ్యారం స్టీల్ ప్లాంట్ ప్రైవేటు రంగానికి చెందిన రక్షణ స్టీల్స్‌కు కేటాయించినప్పుడు పోరాటం చేయడం జరిగింది. బయ్యారం స్టీల్ ప్లాంటును ఎప్పటిలోపు ప్రారంభిస్తారని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

అదే విధంగా, 4000 మె.వా కోల్డ్ బేస్డ్ థర్మల్ పవర్ ఎన్‌టిపిసి వెంటనే చేపట్టడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. మన ప్రాంతంలో ఉన్న సింగరేణి కాలరీస్ ఉత్పత్తి చేస్తున్న బొగ్గును మనం వాడుకోకుండా ఇతర రాష్ట్రాలకు తరలించడం జరుగుతోంది. ఆ బొగ్గును ముందుగా మన అవసరాలకు వాడుకునే విధంగా దాని మీద హక్కుల కోసం మనం పోరాటం చేయాల్సిన అవసరముంది.

రాష్ట్ర పునర్విభజన చట్టంలో ట్రైబల్ యూనివర్శిటీ, హార్టీకల్చర్ యూనివర్సిటీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మైనింగ్ యూనివర్సిటీ మొదలైన వాటిని తెలంగాణ రాష్ట్రానికి ఇస్తామని పేర్కొనడ జరిగింది కాబట్టి వీటిని ఏ ఏ జిల్లాలలో పెట్టడానికి ఏమైనా ప్లానింగ్‌ను రూపొందించారా? ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లతారనే దాని మీద ప్రభుత్వం సమాధానం చెప్పవలసి ఉంది.

ఇంకా ప్రస్తావించవలసిన అంశాలు చాలా ఉన్నాయి. అంకెల జోలికి నేను పోదలచుకోలేదు. పెద్దలు ఎల్‌ఓపీ గారు ఇతర గౌరవ సభ్యులు బడ్జెట్‌లో పేర్కొన్న ఫిగర్స్ గురించి చెప్పడం జరిగింది. వాటిపై అన్ని విధాల సూచనలు ఇవ్వడం జరిగింది.

ఉద్యోగుల విషయానికి వస్తే.. ఉద్యోగుల విభజన కోసం నియమించిన కమల్‌నాథన్ కమిటీ ఆ రాష్ట్రంలో కాని, ఈ రాష్ట్రంలో కాని కేవలం హెచ్ఓడీలు, సెక్రటేరియట్ డిపార్ట్‌మెంట్ల వరకు మాత్రమే ఇన్‌వాల్వ్ అవుతోంది. లోకల్, జోనల్, మల్టీ జోన్ క్యాడర్ విభజన విషయంలో కమల్‌నాథన్ కమిటీ ఇన్‌వాల్వ్ కావడం లేదు. దానివల్ల తెలంగాణ ఉద్యోగులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. ఎందుకంటే ఆంధ్రా ప్రాంతానికి చెందిన దాదాపు 1.45లక్షల మంది ఉద్యోగులు తెలంగాణలో పని చేస్తున్నారు. ఆంధ్రా ప్రాంతంలో పని చేస్తున్న తెలంగాణ ప్రాంతానికి చెందిన వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది కాబట్టి దీనిపై వెంటనే ఒక ఆలోచన చేసి ఉద్యోగులను కాపాడవలసిన అవసరముంది.

చివరిగా, రూ.10 కోట్లు ఖర్చు పెట్టి బతుకమ్మ పండుగను ఘనంగా చేయించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని నేను అభినందిస్తున్నాను. చిన్నప్పటి నుండి మేము బతుకమ్మ పండుగను చూచుకుంటూ వచ్చాం. కాని, మొట్టమొదటిసారిగా జిల్లా యంత్రాంగమంతా కలెక్టర్, ఎస్‌పీ., ఆర్‌డీఓ స్థాయిలో ఉన్న మగవారు కూడా బతుకమ్మను ఆడారు. ఇదేమిటో నాకు అర్థం కాలేదు.

(సభలో నవ్వులు)

ఏదేమైనా, మనందరం కలిసిమెలసి బంగారు తెలంగాణ కోసం కృషి చేద్దాం. నాకు మాట్లాడానికి అవకాశం ఇచ్చినందుకు గౌరవ ఛైర్మన్‌కు ధన్యవాదాలు తెలుపుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : టీ విరామం కొరకు సభను 10 నిమిషాలు వాయిదా వేయడమైంది.

(The House then adjourned at 5.07 pm for tea-break for 10 minutes)

5.20 సా.

(After tea break, the House reassembled at 5.30p.m. with the Hon'ble Chairman in the Chair)

## 2014-2015వ సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చకు ఆర్థిక శాఖ మంత్రి ప్రత్యుత్తరం

మిస్టర్ ఛైర్మన్: ఇప్పుడు ఆర్థిక శాఖామాత్యులు శ్రీ ఈటల రాజేందర్ గారు బడ్జెట్‌పై వారి సమాధానం ఇస్తారు .

శ్రీ ఈటల రాజేందర్ : (హుజూరాబాద్) అధ్యక్షా, పెద్దల సభలో నేను స్వయంగా బడ్జెట్ ప్రవేశపెట్టే భాగ్యం కలగకపోయినా దాని మీద సమాధానం చెప్పడానికి అవకాశం కల్పించిన తమరికి, ఈ సభలో ఉన్నటువంటి పెద్దలకి, నాకు ఈ అవకాశం కల్పించిన యావత్ తెలంగాణా ప్రజానీకానికి, మరీ ముఖ్యంగా మాపార్టీ శాసన సభ్యులకి, మా గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇది పెద్దల సభ . అపారమైన అనుభవం, అనేక సంవత్సరాలుగా అనేక విషయాల పట్ల అవగాహన ఉన్న సభ్యులు ఈ సభలో ఉంటారు. అందుకే ఈ సభలో దాదాపు 24మంది సభ్యులు ... పెద్దలు శ్రీ డి. శ్రీనివాస్ గారి నుంచి మొదలుపెట్టి శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు, శ్రీ పోట్ల నాగేశ్వరరావు గారు, డాక్టర్ కె. నాగేశ్వర్ గారు, శ్రీ కె. జనార్ధన్ రెడ్డి గారు, శ్రీ కర్నె ప్రభాకర్ గారు,

శ్రీ షబ్బీర్ అలీ గారు, శ్రీ గంగాధర్ గౌడ్ గారు, శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు, శ్రీ రజ్వీ గారు, శ్రీ అరికెల నర్సారెడ్డి గారు, శ్రీ ఫరూక్ హుస్సేన్ గారు, శ్రీ కె. యాదవరెడ్డి గారు, శ్రీ టి. భానుప్రసాదరావు గారు, శ్రీ వి. భూపాల్‌రెడ్డి గారు, శ్రీ పూల రవీందర్ గారు, శ్రీ యస్. జగదీశ్వర్ రెడ్డి గారు, శ్రీ బి. వెంకటేశ్వర్లు గారు, శ్రీ డి. రాజేశ్వర్‌రావు గారు, శ్రీ రాములు నాయక్ గారు, శ్రీ యన్. రాజలింగం గారు, శ్రీ బలసాని లక్ష్మీనారాయణ గారు, శ్రీ బి.వెంకట్రావ్ గారు, శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు గారు మాట్లాడారు. వీరితోబాటు బయటి ప్రపంచంలో కూడా కొత్త రాష్ట్రం, కొత్త బడ్జెట్ అనే కోణంలో అనేక మంది పత్రికలలో కూడా రెస్పాండ్ అవడం జరిగింది. సోషల్ మీడియాలో ఈ బడ్జెట్ గురించి అనేక వర్గాల నుంచి, అనేక దేశాల నుంచి కూడా పాజిటివ్ రెస్పాన్స్ రావడం జరిగింది.

అధ్యక్షా, మేము అధికార మార్పిడిలో భాగంగా అధికారంలోకి వచ్చిన వాళ్లం కాదు. తెలంగాణ జాతి మూడు తరాలు పోరాటం చేసి, త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణ కాబట్టి, సాధించుకున్న తెలంగాణాని బంగారు తెలంగాణాగా నిర్మాణం చేయాలని తెలంగాణ ప్రభుత్వం గౌరవనీయులు శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారి నేతృత్వంలో కొనసాగుతున సందర్భంలో ఖచ్చితంగా ఈ బడ్జెట్‌కి అంత ప్రాధాన్యత ఉన్నట్లుగా మేము భావిస్తున్నాం.

అధ్యక్షా, తమరు కూడా ఉద్యమాల నుంచి వచ్చిన వాళ్లే కాబట్టి మీకు తెలుసు. ఆనాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అసువులు బాసిన దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, బందగి లాంటి మహనీయుల రక్తంతో ఈ తెలంగాణ మట్టి పులకించింది. 1952లోనే ఇడ్లీ-సాంబార్ గో బ్యాక్ ఉద్యమంలో ఏడు మంది విద్యార్థులను పోగొట్టుకున్నాం. ఆ బిడ్డల రక్తంతో మొలకెత్తింది తెలంగాణ ఉద్యమం. 1969 ఉద్యమంలో పాల్గొన్న పెద్దలు కె.ఆర్.ఆమోస్ గారు, యాదవ రెడ్డిగారు ఇక్కడే ఉన్నారు. 1969 ఉద్యమంలో 369 మంది ముక్కుపచ్చలారని ముద్దు బిడ్డలు అసువులు బాశారు. ఆనాడు మాతృభూమి విముక్తి కోసం చేసిన ఉద్యమంలో 369 ముక్కుపచ్చలారని ముద్దు బిడ్డలను తెలంగాణ తల్లి పోగొట్టుకుంది. ఆ అమరుల రక్తంతో తెలంగాణ ఉద్యమం పుష్పించింది. అయితే ఈ తెలంగాణ ఉద్యమంలో రక్తం బొట్టు కూడా చిందించకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాలని భావించాం. కాని సాధ్యం కాలేదు. చివరికి త్యాగమున్నది అనివార్యమైపోయింది. కొంత మంది తెలంగాణ బిడ్డలను తెలంగాణ తల్లి పోగొట్టుకుంది. ఆ అమరుల రక్తంతో ఈ తెలంగాణ ఫలించింది. ఆ అమరులు త్యాగాలు చేసే ముందు, వాళ్లు అమరత్వాన్ని పొందే ముందు – నా చావు తర్వాత తెలంగాణ రావాలి, ఆ తెలంగాణాలో పంట పొలాలకి నీళ్లు రావాలి, కరెంటు తీగలలో కరెంటు రావాలి, అన్నింటికి మించి ఏ యువకులైతే లక్షలాదిగా విశ్వ విద్యాలయ ప్రాంగణంలో చదువు ముగించుకుని నిరుద్యోగులుగా ఉన్నారో, ఈ గడ్డ మీద ఉన్న ఉద్యోగాలన్నీ కూడా వాళ్లకే రావాలని రాసి పెట్టిన విషయం అందరికీ తెలుసు. అందుకే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న సందర్భంలో వచ్చే ఫలాలు అశేష ప్రజానీకానికి అందించే గురుతరమైన బాధ్యతని, ఆ కర్తవ్యాన్ని తెలంగాణ ప్రభుత్వం మీద ప్రజలు ఉంచినట్లుగా మేము భావిస్తున్నాం.

ప్రజా క్షేత్రంలో ఎవరెన్ని మాటలు చెప్పినప్పటికీ, అంతిమంగా ఆచరణలో చూసిన తర్వాత, పరిస్థితిని అసెస్ చేసుకున్న తర్వాత, ఖచ్చితంగా తెలంగాణ రాదు అని ప్రగల్భాలు పలికిన నాయకులున్నారు. మేముండగా ఎలా వస్తుందని అహంకారపూరితంగా మాట్లాడిన ఆంధ్ర నాయకులున్నారు. అలాంటి పెద్ద పెద్ద అహంకారపూరిత నాయకులను మట్టిలో కలిపి, ఎలా వస్తుందని వ్యంగ్యంగా మాట్లాడిన వాళ్లను మట్టిలో తొక్కినడేసి తెలంగాణా సాధించుకున్నాం. సాధ్యం కాని తెలంగాణాని, మూడు తరాలుగా కొట్లాడినా కాని అంశాన్ని సుసాధ్యం చేసిన చరిత్ర, కమిట్‌మెంటు తెలంగాణ రాష్ట్ర సమితికి మాత్రమే ఉందని ఈరోజు ప్రజలు ఆ పార్టీకి మళ్లీ తెలంగాణాని బంగారు తెలంగాణాగా మార్చే బాధ్యతని కట్టబెట్టినట్లుగా మేము భావిస్తున్నాం . ఆ క్రమంలోనే టిఆర్‌యస్ కి ఈ రాష్ట్రాన్ని నడిపే బాధ్యతని ఇచ్చినట్లుగా మేము ఫీల్ అవుతున్నాం. అందుకే ప్రతి క్షణం, అనునిత్యమూ, ప్రతి సందర్భంలో ఆ అమరత్వం గుర్తుకు వస్తోంది, ఆ అమరుల సమస్యలు గుర్తుకు వస్తున్నాయి. ఆకలి కేకలు లేని, ఆత్మహత్యలు లేని, మనిషిని మనిషిగా గుర్తించే ఒక ఆకుపచ్చ తెలంగాణ రావాలనిఆనాడు రాసుకున్నామో దాన్ని అమలు చేసే ప్రక్రియలో భాగంగా ఈరోజు బడ్జెట్ తయారు చేసుకున్నాం. చాలా మంది చాలా రకాలుగా మాట్లాడారు. ఇక్కడున్న పెద్దలందరికీ తెలుసు. రాష్ట్రం ఏర్పడి ఐదు నెలలు అయినప్పటికీ అధికారుల పంపకాలు జరగలేదు. ఐఏయస్ ఆఫీసర్స్ పంపకాలు, ఐపియస్ ఆఫీసర్స్ పంపకాలు జరగలేదు. కమలనాథన్ కమిటీ ఏమీ తేల్చలేదు. అది అక్కడ తేలితేగానీ ఇక్కడ ఉద్యోగాల పంపకం అన్నది సాధ్యం కాదు. అయినా, కొత్త రాష్ట్రమైనా, అధికారులు లేకపోయినా, సమయం లేకపోయినా మనం నవ్వే వాడి ముందు జారి పడొద్దు, ఈరోజు వేసుకునే పునాది రేపు తెలంగాణ కట్టుకునే బంగ్లాకి ప్రాముఖ్యమని, ఈరోజు ఏదైతే బడ్జెట్ ప్రవేశపెడుతున్నామో అది యావత్ తెలంగాణ

జాతి భవిష్యత్తుకి దిక్సూచి అని భావించాం కాబట్టే ఎవరేమన్నా, ఎవరేమి రాసుకున్నా, ఎవరేమి మాట్లాడినా తొందరపడకుండా ఇంత కాలం పాటు దీనికోసం శ్రమించడం జరిగింది.

**5.40 సా.** శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, గౌరవ ఆర్థిక శాఖా మాత్యులు మాట్లాడుతూ, 60 సంవత్సరాల పోరాటం గురించి, ఆంధ్ర పాలకుల గురించి కూడా తెలిపారు. కానీ, మీరు మరచిపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కూడా తెలంగాణకు సంబంధించిన శాసన సభ్యులు, మంత్రులం చివరకు ప్రజలకు తెలంగాణ రాకుండా పోతుందేమోనని, ఎంతో శ్రమించాము. కేంద్రంలో అప్పుడున్నటువంటి శ్రీమతి సోనియాగాంధీ మరియు శ్రీ మన్‌మోహన్ సింగ్ గారి పేరు తీయకుండా కేవలం మనమే, మేమే తెచ్చుకున్నామని చెప్పడం ఏదైతే ఉందో ఆ విషయం సమంజసం కాదు. దానిని మీ విజ్ఞతకే వదిలివేస్తున్నాం. మీరు హుందాగా పోవాలనుకున్నప్పుడు వారి త్యాగాలు కూడా గుర్తు చేయండి. ఉద్యమాలప్పుడు కేవలం తెలంగాణ ఇచ్చారని చెప్పి అనంతపూర్‌లో శ్రీమతి సోనియాగాంధీ మరియు శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహాలను కూల్చి టైర్లతో తగులబెట్టిన సంగతి మీకు తెలిసిందే. నెహ్రూ కుటుంబానికి సీమాంధ్రలో ఎన్ని అవమానాలు జరిగాయనే విషయం మీ అందరికీ తెలుసు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండీ, ఇక్కడ ముఖ్యమంత్రికి గాని ఆంధ్రాలో కాంగ్రెస్ పాలకులకు గాని ఏమైనా ఫరవాలేదని కేంద్రంలో pressure తీసుకువచ్చిన విషయం మీద మీరు మాట్లాడండీ, మాట్లాడకపోనీ మీ విజ్ఞతకే వదిలివేస్తున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డిః సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడారు గాని, దయచేసి వారు తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ పాల్గొన్నారు? ఎక్కడ అరెస్టు అయ్యారు? ఎన్నిసార్లు పోలీస్ స్టేషన్లకి, జైళ్లకు వెళ్లారు? అనేది ఒకసారి చెబితే బాగుంటుంది. మంత్రులుగా ఉండి ఆంధ్రా వారికి డబ్బా కొట్టారు. ఆంధ్ర మంత్రులకి వంత పాడారు. వమ్మల్ని అందరిని ఈడ్చుకుపోయి బయటపడేస్తుంటే, రోజు అసెంబ్లీ నుండి గెంటిపారేస్తూ ఉంటే శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి కళ్లముందు ఉండి, మీరు ఒక్కనాడు కూడా మాట్లాడలేదు. మీకు నైతిక హక్కు లేదు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, మంత్రి గారు నా పేరు తీశారు కాబట్టి, మీ నాయకుడు, మన అందరికీ ముఖ్యమంత్రి గారైన శ్రీ కె.చంద్రశేఖర్ గారికి మా త్యాగాలు ఏమున్నాయనేది ఒక సారి పోయి అడుగు. కేసిఆర్ గారితో కేంద్ర ప్రభుత్వంతో ఎన్నిసార్లు మాట్లాడించాము. ఆయన ఆసుపత్రిలో ఉన్నప్పుడు రాత్రి ఒకటి గంటకు శ్రీ అహ్మద్ పటేల్ గారితో మాట్లాడించిన ఘనత మాది. మీకు ఏమి తెలుసండి, వట్టిగ మాట్లాడితే సరిపోతుందా? ఎన్ని సార్లు జైలుకు పోయావని అడిగారు మీరు. మీరు హోంమంత్రిగా ఉన్నారు. తెప్పించుకోండి ఎన్నిసార్లు జైలుకు వెళ్లామనే విషయం తెలుస్తుంది. ఈరోజు ముఖ్యమంత్రి గారు సభకు వస్తే, నా contribution ఏమున్నదనే విషయం ముఖ్యమంత్రి గారితోనే మీకు జవాబు ఇప్పిస్తాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డిః మమ్మల్ని మార్షల్స్‌ని పెట్టి బయటకు గెంటి వేసింది మీ సాక్షిగానే, మీ కళ్లముందుగానే అప్పుడు మంత్రులుగా ఉండి నోరిప్పి మాట్లాడలేదు.

శ్రీ ఈటల రాజేందర్ః అధ్యక్షా, వాదనలు, ప్రతివాదనలు ఉంటే సభ సజావుగా సాగదు. ఏమన్న ఉంటే, వారిని వ్రాసుకోమనండి. తరువాత క్లారిఫికేషన్లు ఉంటాయి. అప్పుడు మాట్లాడుకోవచ్చు.

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, దయచేసి మీరు ఆలోచించండి. మంత్రి(శ్రీ నాయిని నర్సింహారెడ్డి) గారు నాకంటే పెద్దవారు. బడ్జెట్ మీద నాలుగు/అయిదు రోజుల చర్చ జరిగింది. చివరిగా ఆర్థిక శాఖ మంత్రి గారు రిప్లై ఇస్తున్నారు. రిప్లై ఇస్తుంటే, ఒక అంశంపైన ప్రధానమైన వ్యక్తులు కానివ్వండి, అధికారంలో ఉన్న ప్రధాన మంత్రి గారు కానివ్వండి వారి గురించి రెఫరెన్స్ ఇవ్వకపోవడం శోచనీయమని సభ్యులు షబ్బీర్ అలీ అన్నారు. మంత్రి గారైన శ్రీ ఈటల రాజేందర్ గారు తరువాత మాట్లాడేటప్పుడు చెప్పుదురో, మరి ఏమి చేద్దురో తెలియదు. కాని ఇదే సభలో పదిసార్లు ముఖ్యమంత్రి గారే అన్నారు. నేనదేమంటే, హోంమంత్రి గారు ఈరకంగా రియాక్టు అయి, మీరు ఎవరు ఏమి చేశారంటే ఎట్లా. ఒక్కొక్కరు ఒక్కొక్క పని చేస్తారు. ఎవరి వృత్తి వారు చేస్తారు. తెలంగాణ తేవడానికి sacrifice, contribute చేసిన వారిలో ఈసభలో కూర్చున్న కాంగ్రెస్ పార్టీ వారు కూడా ఇటునుండి అటు(కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి) పోయిన వారు కూడా ఉన్నారు. నా ప్రమేయం ఏముందనేది నా మనసుకు తెలిసుంటే చాలు. అన్నా జెర శాంతం పట్టు, ఇట్ల provocation వద్దు, ఎందుకంటే నీవు 1969 ఉద్యమంలో కూడా పాల్గొన్నవాడివి. నీ పాత్ర కొద్దిగా ఎక్కువ ఉండవచ్చు. యువకులది కొద్దిగా తక్కువ ఉండవచ్చు. అంతే గాని, మీ పాత్ర ఏముండే, ఎన్నిసార్లు జైలుకెళ్లారు. అంటే, జైళ్లకే వెళ్లాల్సిన అవసరం లేదు.

శ్రీ ఈటెల రాజేందర్ః అధ్యక్షా, నేను పెద్దలు శ్రీ డి.శ్రీనివాస్ గారితో ఏకీభవిస్తున్నాను. జైలుకు పోయేవారు, జైలుకు పోతారు. మధ్యవర్తులుగా పని చేసేవారు, మధ్యవర్తులుగా పని చేస్తారు.

అప్పుడప్పుడు, అక్కడక్కడ సంబంధాలు తెగిపోయినప్పుడు సంబంధాలు కలిపే దానిలో కొందరుంటారు. అధిష్టానంతో అయోమయంలో ఉన్నప్పుడు, గట్ల గాదు, గిట్ల అని సముదాయించిన వారు కొందరుంటారు. నిజంగా తెలంగాణ ఉద్యమంలో ఎవరి పాత్ర ఎంత అని చెప్పకపోయినా, మొత్తానికి నాలుగు కోట్ల ప్రజానికాన్ని విముక్తి చేయడంలో మన శక్తియుక్తులను అందరం ధారపోశామని గౌరవ ముఖ్యమంత్రి గారు ఈవేదిక నుండి చెప్పి ఉన్నారు. అట్లనే కాదు, అసలు శ్రీమంతి సోనియాగాంధీ త్యాగాన్ని, వారి commitment మరవలేనిదని మా ముఖ్యమంత్రి గారే చెప్పారు. నేను మళ్లీ చెప్పాల్సిన అవసరం లేదు. కానీ, ప్రజలు ఒక తీర్పు ఇచ్చారు, వచ్చాం. ఇది ప్రజాస్వామ్యంలో మామూలే కదా. అంత గంభీరమైన పరిస్థితుల్లో ఒక కొత్త రాష్ట్రానికి ఒక కొత్త ప్రభుత్వం ఏర్పడ్డది కాబట్టి ఆ బాధ్యతని గొప్పగా నిర్వహించాలని, ఈరోజు మా ప్రభుత్వం యొక్క విధి, విధానాలను ప్రతిబింబించేది ప్రభుత్వ బడ్జెటే కాబట్టి ఆ బడ్జెట్ రూపకల్పనలో పెద్దలు ఇక్కడ కూర్చున్నారు మా జి.ఆర్.రెడ్డి గారు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, నాగిరెడ్డి గారు. రామకృష్ణా రావు గారు, శివశంకర్ గారు. వారితోపాటుగా అనేకమంది ఆర్థికశాఖలో ఉన్నారు.

పూర్తిగా కొత్తగా ఉన్నటువంటి ఆ FRBM లు అంటే ఏమో తెలియదు. ఆ Fiscal deficit అంటే ఏమో తెలియదు. ఓనమాలు తెలియదు. 14సంవత్సరాల పాటు ఉద్యమాలు చేశాము తప్ప, ఇవన్నీ కూడా మాకు ఏనాడు తెలిసిన సందర్భాలు లేవు. ఉంటే, గింటే ఆయా బడ్జెట్ విషయాల్లో మాట్లాడాం తప్ప, ఏనాడు బడ్జెట్ విషయాల లోతుల్లోకి పోయినవారం కాదు. అందుకనే, 14సంవత్సరాలుగా శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారి నాయకత్వంలో ఉద్యమాల్లో ఏ commitmentతో conviction అయి అవలంబించామో అదే commitment, conviction ని ఈరోజు బంగారు తెలంగాణ నిర్మాణంలో కూడా చేయాలనే కోణంలోనే 10, 15 రోజులపాటు ఆ exercise చేశాం.

ప్రభుత్వానికి చెడ్డ పేరు ఎక్కడ వస్తుందో అని, మళ్లీ మళ్లీ అన్ని శాఖలతో సమీక్ష చేసిన ఘనత కూడా మన ముఖ్యమంత్రి గారికి దక్కింది. అంతేకాకుండా ఇంకా అనుమానపడి, ఇంకా ఏమైనా మిగిలిపోయినవి ఏమన్నా ఉన్నాయేమో అని, ఇంకా ఏమైనా అర్థం కాకుండా ఉన్నాయేమోనని, సర్వే వాడిముందు జారిపడద్దని, కొత్త రాష్ట్రానికి కొత్త బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భం ఉందని. అన్నింటికంటే మిక్కిలి గతంలో మన గురించి ఎంత హీనంగా మాట్లాడారో మనకు తెలుసు. మీకు పరిపాలన ఎక్కడ వస్తుందని, మీకు వనరులు ఎక్కడ ఉన్నాయని, మీరు ఎలా బాగుపడుతారు. మీకు ఆ సోయి ఎక్కడిది. మీకు నౌకరి చేయవస్తదా? మీకు చదువుకోవస్తుందా అనే అనేకరకాలైన సందర్భాలున్నాయి. కాబట్టి, ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని టాస్క్‌ఫోర్సు కమిటీలు కూడా వేసుకొని, వాటి నివేదికల మీద కూడా కూలంకషంగా చర్చించుకొన్నాం.

అంతే కాకుండా, ప్రజల అవసరాలకి ప్రభుత్వ నిర్ణయాలకి ప్రభుత్వం కేటాయించిన నిధులకి పొంతన లేకుండా పోతోందని, ఎక్కన్నో మిస్‌మ్యాచ్ అవుతుందని చెప్పి, మొట్టమొదటిసారి ఈదేశంలో పైనుంచి క్రిందకు పోయే పద్ధతిలో కాకుండా, క్రింద నుంచే పైకి అనే పద్ధతిలో మన ఊరు-మన ప్రణాళికలు కూడా పూర్తి స్థాయిలో తెప్పించుకోవడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల ప్రజల యొక్క అవసరాలు ఏవున్నాయి. వారికి సిసి రోడ్లు అవసరమున్నాయా? డ్రైనేజీలు అవసరమున్నాయా? పాఠశాలలు అవసరమున్నాయా? ఆసుపత్రులు అవసరమున్నాయా? అలాంటి ప్రతిపాదనలు కూడా తీసుకున్నాం.

ప్రపంచ చరిత్రలోనే ఇలాంటి చరిత్ర ఎప్పుడూ చూసి, ఎరిగి ఉండం. ఈదేశంలో ఉన్నటువంటి అనేక రాజకీయ వేత్తలు గాని, సోషల్ సైంటిస్టులు గాని అబ్బురపడే విధంగా, ఆశ్చర్యం వ్యక్తం చేసే విధంగా ఒకేసారి సమగ్ర కుటుంబ సర్వే 12 గంటల్లోనే సర్వే చేయించిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కిందని తెలియజేస్తున్నాను. ఆ సర్వే చేసే విషయంలో వేరే విషయాలు ఆపాదించే ప్రయత్నం చేశారు. కాని వేరే విషయాలకి, ఆ సర్వేకి సంబంధం లేదు. ఆ సర్వే మాకు ఒక డ్యాంకుమెంట్ లాగా ఉంటుంది. ఆ సర్వే మాకు ఒక కనువిప్పు లాగా ఉంది. ఆ సర్వే రేపటి బంగారు భవిష్యత్తుకి బాటలు వేసే దానిలో అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. మీ అందరికి అనుమానం ఉండాల్సిన అవసరం ఏమీ లేదు.

అలా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతి అక్షరంలో, ప్రతి రూపాయి కేటాయింపుల్లో, ప్రతి రూపాయి రాబడిలో ఎలా చేయాలనే విషయంలో అనేక రకాలుగా సమీక్షలు చేసిన తరువాతనే ఈరోజు ఈ బడ్జెట్‌ను మనం పెట్టుకున్నాం. ఈ బడ్జెట్ మీద చాలా మందికి అనుమానం ఉంటుంది. ఎందుకంటే, తెలంగాణ సమాజంలో అనుమానం ఎక్కువ కాబట్టి అనుమానం ఉండడం అసహజం కాదు, సహజం. దానిని నివృత్తి చేయాల్సిన బాధ్యత తప్పకుండా ప్రభుత్వంపై ఉంటుంది. సమైక్య రాష్ట్రంలోనే రూ.1,60,000కోట్ల బడ్జెట్ పెట్టినప్పుడు, 10 జిల్లాలైన తెలంగాణ రాష్ట్రం 42శాతమే కదా. మరి

ఉంటే, గింటే రూ.60వేల కోట్లు ఉంటుందని ఆశించారు. కానీ, లక్ష కోట్లు ఎక్కడినుండి తెచ్చింట్రు, ఏమైనా జిమ్మిక్కు చేసింట్రా? ఊహాలోకంలో తేలియాడారని మామీద విమర్శలు, అనుమానాలు కూడా వ్యక్తం చేసినవారు లేకపోలేదు. వారందరి అనుమానాలు కూడా నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది. అన్నింటికంటే మిక్కిలి యావత్ తెలంగాణ ప్రజానికానికి గుర్తు చేయాల్సిన అంశం ఏమంటే, మనది వెనుకబడినటువంటి ప్రాంతం కాదు సుమా, మనది వెనుకబడేయబడ్డ ప్రాంతం, మనం నిర్లక్ష్యానికి గురి అయ్యాం తప్ప, మనం ఎప్పుడు కూడా నైపుణ్యం లేకనో, మనకు అవన్నీ అర్థక కాకనో కాదని చెప్పి చెప్పాల్సిన అక్కర ఉంది కాబట్టి ఈరోజు ఈ బడ్జెట్ పెట్టుకోవడం జరిగింది. ఈరోజు మనం పెట్టుకున్న బడ్జెట్ రూ.1,00,637.96కోట్లు.

తెలంగాణ మొట్టమొదటి రాష్ట్ర బడ్జెట్ లక్ష కోట్ల పైబడి పెట్టిన విషయం అందరికీ తెలిసిందే. ఈనిధులు ఎక్కడి నుండి వచ్చాయి. ఎలా వచ్చాయని చాలా మందికి అనుమానాలున్నాయి. శాసనసభలో మాట్లాడినప్పుడు ఒక అనుమానం వ్యక్తం చేశారు. పోయిన ప్రభుత్వం మీకు అధనంగా, అన్ని సంపాదనలతోపాటుగా మీకు ఓపెనింగ్ బ్యాలెన్సింగ్ కూడా ఇచ్చారనే ఆర్గ్యుమెంట్ చేశారనే సందర్భాలున్నాయని. అది కూడా ఓపెనింగ్ బ్యాలెన్స్ చూస్తే, రూ.2,544.78కోట్లు జూన్ రెండవ తేదీన ఈప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మా ముఖ్య కార్యదర్శి గారు తీసుకువస్తే, సంతకం పెట్టి తీసుకున్నాను. మిగులు బడ్జెట్ ఇచ్చారని నేను భ్రమ పడ్డాను. కాని కాదనేది తరువాత తేలిపోయింది. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి FRఆక్రింద ఏదైతే రూ.27వేల కోట్ల అప్పుకు ఎలిజిబిలిటి ఉందో, దానిలోనుండి అప్పటికే రూ.2వేల కోట్లు, మే మాసంలో రూ.5వేల కోట్లు డ్రా చేసి ఆ డ్రా చేసిన సొమ్ములో నుండి కూడా కొంత కటింగ్ పెట్టి పోయారు. నిజంగా ఆ రూ.7వేల కోట్లలో మనకు 42శాతం పంచినా కూడా దాదాపుగా రూ.3వేల కోట్లు ఓపెనింగ్ బ్యాలన్సు పెట్టేదుండేది. ఆ ఓపెనింగ్ బ్యాలెన్సులో కూడా రూ.2,544.78కోట్లు అప్పు చేసినదానిలో నుండే ఇచ్చి పోయారు. గతంలో ఇంకా అప్పు ఎంత ఉండి ఉందో తేలలేదు. చాలా కార్పోరేషన్లలో, చాలా శాఖల్లో ఇంకా లెక్కలు తేలలేదు. ఇప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు కూడా ఆంధ్రప్రదేశ్ అకౌంటులోకే పోతున్నాయి. అక్కడక్కడా అజమాయిషీ ఉన్న శాఖల్లో నిధులు కూడా అటువైపు ఏసుకుపోతున్న విషయాలు మనం చూస్తున్నాము.

ఇలాంటి పరిస్థితుల్లో మన రాష్ట్ర ఆదాయం(రెవెన్యూ రిసీట్స్) రూ.80,090.33కోట్లు, గింత ఆదాయం ఎక్కడిదనే అనుమానాన్ని నివృత్తి చేసే ప్రయత్నం చేస్తాను. Share of Central Taxes, ఇది సైంటిఫిక్‌గా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉదారంగా ఇచ్చే ఆస్కారం ఉండదు. కేంద్ర ప్రభుత్వానికి కూడా తెలంగాణాలో ఉండేటువంటి ప్రజలు టాక్సులు కడుతారు. అది Customs Duty, Income Tax, Corporation Tax ఇలా ఐదు రకాల టాక్సులని కేంద్రానికి మనం కడుతుంటాం. దాని నుండి, ఆ లెక్కలను బట్టి మన తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చేటువంటి Share of Central Taxes = Rs.9,749.36 Crores ఉంది.

అట్లనే COTR, Central Own Tax Revenue = Rs.35,378.24 Crores, దానిలో Sales Tax (VAT) = Rs. 26,963.00 Crores. ఇవన్నీ లెక్కలు ఉంటాయి. మసిబూసి మారేడు కాయ చేసే ఆస్కారం లేదు.

అట్లే Excise క్రింద రాష్ట్రానికి వచ్చే ఆదాయం. ఇది పది మాసాలది మాత్రమే. పన్నెండు మాసాలది కాదు. Rs.2,824.00 Crores. Excise Tax నుండి Rs.2,824.00 Crores., Motor Vehicles Tax నుండి Rs.2,227.00 Crores., Stamps and Registrations నుండి Rs.2,584.00 Crores., Professional Tax నుండి Rs.272.00 Crores., Other Taxes నుండి Rs. 518.00 Crores. మొత్తంగా చూసుకుంటే దాదాపుగా Rs. 35,374.00 Crores. అవుతుంది.

అట్లానే Non Tax Revenue, ప్రజలమీద టాక్స్‌లు వేయకుండా వచ్చే ఆదాయం. వాటిలో కొన్ని మినరల్స్ లాంటివి అంటే సింగరేణి గాని, అటవీ సంపద మీద వచ్చే ఆదాయం కావచ్చు. Contra Interest కావచ్చు. అంతకుముందు Expenditure చేస్తే దానిమీద కొన్నింటికి ఆదాయం వస్తూ ఉంటుంది. అలాంటి ఆదాయం కావచ్చు. అలాంటివన్నింటిని మరియు వాటితోపాటుగా Educationలో కొంత ఆదాయం వస్తుంది. Health విషయంలో కొంత వస్తుంది. ఇరిగేషన్ విషయంలో కూడా గతంలో ఏమైనా invest చేస్తే, దానిలో కూడా కొంత వస్తుంది. ఇవన్నీ చూస్తే, రూ.1,732కోట్లు. Rural Development Cess Rs.344.00 Crores. ఇలా వాటితోపాటుగా రూ.6,500కోట్లు గత అనేక సంవత్సరాలుగా చట్టాన్ని ఉన్నవాళ్ల చుట్టంగా మార్చుకొని పెద్దల అండతోటి ప్రభుత్వ పరమైన భూముల్ని, వేల కోట్ల భూముల్ని ఎవరైతే కొల్లగొట్టారో ఉదాహరణకు గురుకుల ట్రస్టు భూముల లాంటివన్నింటిని

రెగ్యులరైజ్ చేయడం ద్వారా రూ.6,500కోట్లు వస్తాయని ఎస్టిమేట్ వేసుకున్నాం. ఇవన్నీ మొత్తం కలుపుకుంటే రూ.13,242.02కోట్లు.

ఈమధ్య కాలంలో మనకు కేంద్రం నుండి వచ్చేటువంటి కొన్ని గ్రాంట్స్, తరువాత Centrally Assisted State Plan Schemes కొన్ని ఉన్నాయి. PMGSY గాని, RUSA క్రింద గాని, Health Mission లో కొన్ని నిధులు వస్తాయి. ఇలాంటివన్నీ కలిపి ప్రాక్టికల్‌గా చూస్తే రూ.21,720.71కోట్లు. దానిలో Centrally Assisted State Plan Schemes క్రింద రూ.11,775కోట్లు. ఈయొక్క నిధులు గత సంవత్సరం వరకు కేంద్రం నుండి కలిపి వస్తుండేవి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వస్తున్నాయి కాబట్టి, విడివిడిగా తెలపడం జరిగింది.

అట్లాగే, రాష్ట్రం ఏర్పడుతున్న సందర్భంలో మన SRC (State Re-organisation Commission) లోనే, కేంద్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాలతోపాటుగా 4వేల మెగావాట్ల విద్యుత్ ఎన్‌టిపిసితోపాటుగా కొంత సపోర్టు కూడా చేయాలని భావించింది. కాబట్టి, కేంద్ర ప్రభుత్వం రూ.5వేల కోట్లని ఈ అసాధారణ పరిస్థితుల్లో కొత్త రాష్ట్రానికి ఇస్తుందని భావించి కేవలం రూ.5వేల కోట్లు మాత్రమే వ్రాసుకున్నాం.

6.00 సా.

14వ ఆర్థిక సంఘం గురించి చెప్పాలి. వ్యాట్‌లో ఎంటర్ అయిననాడు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఒకవేళ వ్యాట్‌లో ఎంటర్ అయిన తరువాత రాష్ట్రాల ఆదాయం తగ్గిపోతే, కేంద్రం కంపెన్సేట్ చేస్తానని మాట ఇచ్చింది. అవి మనకు బకాయిలు ఉన్నాయి. ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో రూ.12,000కోట్లు కేంద్రప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు ఉన్నాయి. అందుకోసం నేను రెండు సార్లు వెళ్ళి వచ్చాను. అందులో తెలంగాణా షేర్ రూ.5,000కోట్లు ఉన్నది. దానిని మూడు విడతలుగా ఇస్తామన్నారు. మొదటి విడతగా సిఎస్‌టి కంపెన్సేషన్ రూ.1500కోట్లు అని చెప్పడం జరిగింది. CAMPA అనేది చెట్ల పెంపకానికి కేంద్రప్రభుత్వం ఇచ్చే సహకారానికి సంబంధించినది. దీనిని ఇంతవరకూ పెద్దగా ఎవరూ వినియోగించుకోలేదు. ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున చెట్లు పెంచాలనే పథకానికి రూపకల్పన చేశారు. దానికింద గౌరవ ప్రధానమంత్రిగారిని కోరితే రూ.300కోట్లు ఇస్తారని అనుకున్నారు. అంతేకాకుండా, FRBM (Fiscal Responsibility Budget Management) కు సంబంధించి దేశవ్యాప్తంగా ఒక రూల్ ఉన్నది. మన GSDP లో 3 శాతం లోన్ తెచ్చుకునే అవకాశం ఉంటుందని అందరికీ తెలుసు. మన జిఎస్‌డిపి 4లక్షల కోట్ల పైచిలుకు ఉన్నది. అందులో 3 శాతం లెక్కించుకుంటే, రూ.12,000కోట్లు లోన్ తీసుకునే ఆస్కారమున్నది. ఇది ఒకసంవత్సరానికి సంబంధించినది. అలాగే, జిఎస్‌డిపిలో మాగ్జిమమ్ లోన్ కూడా గత సంవత్సరం 28 శాతమైతే, ఈ సంవత్సరం తెలంగాణా రాష్ట్రానికి 27 శాతం తీసుకోవచ్చు. 4లక్షల కోట్లలో 27 శాతం అప్పు తీసుకోవచ్చు. కాబట్టి, ఇప్పటివరకూ మనం 19 శాతం లోన్‌లోనే ఉన్నాము. పూర్తిస్థాయిలో రాకపోయినప్పటికీ, మనకు సుమారు రూ.1,70,000కోట్ల అప్పు అని అనుకుంటున్నారు. అందులో మన షేర్ 42 శాతమే కాకుండా, కొన్ని స్కీములు ఇక్కడ ఖర్చుపెట్టబడ్డాయి. ఉదాహరణకు రింగ్‌రోడ్డు, ఎస్ఆర్ఎస్‌పి కాలువ కింద తెచ్చుకున్నవి మనమే కట్టుకోవాలి. నాగార్జున సాగర్ రైట్ కెనాల్ కింద తెచ్చుకున్నవి ఆంధ్ర ప్రభుత్వం వాళ్లు కట్టుకోవాలి. అట్లా, రూ.67,000 నుండి రూ.70,000కోట్లు లేదా ఇంకా ఎక్కువ వచ్చే ఆస్కారమున్నది. ఇప్పటి వరకూ తెచ్చుకున్న లోన్లు 19 శాతం వరకు తీసుకున్నాము, మరో 8 శాతం లోన్లు తీసుకునే ఆస్కారమున్నది. అందులో 3 శాతం ఈ సంవత్సరం మనకు అర్హత ఉన్నది. ఇంకా ఎక్కువ కూడా కోరుకునే అవకాశమున్నందున మేము 3 శాతం కాకుండా 4 శాతం, 4.79 శాతం తీసుకుంటామని చెప్పాము. కానీ, అంత కూడా మేము చేయలేదు. అందులో రూ.12,700 కోట్లు మాత్రమే లోన్ తీసుకోవాలని తెలంగాణా ప్రభుత్వం భావించింది. ఫ్లోటింగ్ డెట్ గ్రాస్ రూ.630కోట్లు. అంటే వేస్ అండ్ మీన్స్, అడ్వాన్సెస్ ద్వారా వచ్చినవి. ఆర్‌బిఐ ఇస్తుంది. ఎప్పుడైనా అర్జెంట్‌గా డబ్బులు కావాలనుకుంటే ఆర్‌బిఐ అప్పటికప్పుడు లోన్ ఇస్తుంది. అది రూ.630కోట్లు. భారత ప్రభుత్వం ద్వారా మనకు కొన్ని లోన్లు తెచ్చుకునే ఆస్కారమున్నది. అది జీకాల్, జపాన్‌కు సంబంధించి కావచ్చు, ఏడిబి, వరల్డ్ బ్యాంక్ కావచ్చు ఏవైనా కేంద్రప్రభుత్వ అనుమతితో తెచ్చుకునేవి రూ.1833.20కోట్లు మాత్రమే. నాబార్డ్ వంటి ఇతర లోన్లు రోడ్లు, కాలువలకు సంబంధించి డబ్బులు ఇస్తారు. సాధారణంగా రెండు రకాల ఇన్వెస్ట్‌మెంట్స్ ఉంటాయి. ఒకటి డెడ్ ఇన్వెస్ట్‌మెంట్, రెండవది అసెట్స్ క్రియేషన్ ఉంటాయి. అసెట్స్ క్రియేషన్‌లో అప్పుడప్పుడు నాబార్డ్ వంటి సంస్థలు లోన్లు ఇస్తాయి. ఆ లోను కూడా రూ.550కోట్లుగా మేము నిర్ధారించుకున్నాము. అలాగే, డిపాజిట్స్ మరియు ట్రాన్సాక్షన్స్ కూడా ఉంటాయి. ఎంప్లాయిస్ నుండి అప్పుడప్పుడూ డిపాజిట్ అవుతూ ఉంటాయి. అలాంటి పబ్లిక్ అకౌంట్ నెట్ గానీ, ప్రావిడెంట్ ఫండ్, ఇన్సూరెన్స్ గానీ, రిజర్వ్ ఫండ్స్ గానీ కలిస్తే మనకు ప్రతి సంవత్సరం వస్తూ ఉంటాయి, రిటైర్

అయినవాళ్లకు బెనిఫిట్స్ ఇస్తూ ఉంటాము. అవన్నీ కలిపితే, రూ.2,220.61కోట్లు ఉంది. ఎంప్లాయిస్‌కు లోను ఇస్తే, ప్రభుత్వానికి వాపసు వస్తాయి. అవి రూ.74.56కోట్లు ఉన్నది. ఈ మొత్తం ఇన్‌కం కలిస్తే, రూ.1,643.48కోట్లు. ఈ వివరాలను పుస్తక రూపంలో ఇచ్చి ఉన్నాము. ఇందులో ఏమీ అనుమానం లేదని నేను భావిస్తున్నాను.

ప్లాన్ బడ్జెట్ రూ.48,648.47కోట్లు. నాన్ ప్లాన్ రూ.51,989.50 ఈ మొత్తం కలిస్తే, 1,00,637.96కోట్లు. ఆదాయం నుండి ప్లాన్, నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను తీసివేస్తే, మిగులు బడ్జెట్ రూ.5.52కోట్లు. ఇది బడ్జెట్. గౌరవ సభ్యులు అపారమైన అనుభవం ఉన్నవాళ్లు ఇక్కడ ఉన్నారు. ఇందులో కింద మీద చేసేది ఏమీ లేదు. కొంతమంది బాగా అప్పులు తెస్తారట, ఎవరు ఇస్తారు వీళ్లకు, ఎక్కడ నుండి తెస్తారు, ఏ నిబంధనల మేరకు తెస్తారని మాట్లాడారు. కానీ, నేను చెప్పినవి నిజం. బడ్జెట్ అన్నది మార్చి నెలకు అయిపోతుంది. ఏప్రియల్ నుండి ఎక్స్‌పెండిచర్ మొదలవుతుంది. కానీ, మనం నవంబరు పూర్తయి డిసెంబరుకు వస్తున్నాము. బడ్జెట్ పెట్టిన తరువాత 1, 2 క్వార్టర్స్ ఖర్చవుతాయి. 3, 4 క్వార్టర్స్‌కు ఖర్చయ్యే ఆస్కారం లేదు. కానీ, తెలంగాణా ప్రభుత్వం నీతిగా, నిజాయితీగా నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నది కాబట్టి, మా ముఖ్యమంత్రి కూడా చెప్పినదేమంటే సభ అయ్యేవరకూ మంత్రులు ఇక్కడ ఉండాలి, సమావేశాలు పూర్తయిన తరువాత మంత్రులు జిల్లాలకు వెళ్లాలి అని అన్నారు. మా ఎమ్ఎల్ఏలు, ఎమ్ఎల్సీలు జిల్లాలలోనే ఉంటారు. ఖచ్చితంగా యుద్ధ ప్రాతిపదికపై ఈ సొమ్మును అభివృద్ధి కోసం ఖర్చు పెట్టి చూపుతామని మనవి చేస్తున్నాను. ఏ సమస్యల పరిష్కారం కోసమైతే ప్రజాక్షేత్రంలో హామీలను ఇచ్చామో, సభలో ప్రవేశ పెట్టిన పథకాలను తు.చ. తప్పకుండా అమలు చేస్తామని మనవి చేస్తున్నాను. ఈ బడ్జెట్ గొప్పతనమేమంటే 70 శాతం నాన్ ప్లాన్. 30 శాతం ప్లాన్ బడ్జెట్ ఉన్నది. ప్లాన్, నాన్ ప్లాన్ సమానంగా ఉంటే గనక రాష్ట్రాలు బ్రహ్మాండంగా అభివృద్ధి సాధిస్తాయి. ప్లాన్ ఎక్కువ ఉండి, నాన్‌ప్లాన్ తక్కువ ఉంటే, కొంచెం మంచిగ లేనట్లు లెక్క. నిజంగానే చత్తీస్‌ఘడ్ వంటి రాష్ట్రాలకు వెళ్లినప్పుడు నేను చూసిన. ప్లాన్ బడ్జెట్ ఎక్కువ ఉంది, నాన్ ప్లాన్ తక్కువగ ఉంది. కొత్త రాష్ట్రమైనప్పటికీ కూడా ఉన్న విషయాలను అర్థం చేసుకుని, ప్లాన్ ని నాన్ ప్లాన్‌ని సమానంగా పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికి మా ముఖ్యమంత్రిగారికి మాత్రమే దక్కిందని మనవి చేస్తున్నాను. అందుకే ఈ ప్రభుత్వానికి మొట్టమొదటి ప్రయారిటీ సంక్షేమం. గాంధీ గారు అనేక సందర్భాలలో ఒక మాట చెప్పేవారు. ఏ దేశమైనా కూడా అణగారిన వర్గాల సమస్యలను పరిష్కరించకుండా, వారి అభివృద్ధి కొరకు పనిచేయకుండా చేసే పనులకు అర్థం లేదని అన్నారు. గొప్ప రాజ్యాంగాన్ని అందించిన డా. బి. ఆర్. అంబేద్కర్ అనేక విషయాలను రాజ్యాంగంలో పొందుపరచారు. మనందరం రాజ్యాంగం సాక్షిగా ప్రమాణం చేస్తాము. అంబేద్కర్ గారు ఆశించిన స్థాయిలో ఫలాలు వచ్చి ఉంటే ఇన్ని రకాల సమస్యలు వచ్చి ఉండేవి కావు. కానీ, ఆయన హైదరాబాదులో 1953లో ల్యాండ్ రైట్స్ మూవ్‌మెంట్ జరిగితే, ఆ సందర్భంలో ఉపన్యాసమిస్తూ, ఒక గొప్ప మాట చెప్పారు. "ఏనాటికైనా ఈ దేశం గ్రామీణ వ్యవస్థ కలిగిన దేశం. ఏనాటికైనా ఈ దేశంలో అక్కున చేర్చుకుని ఆదుకునే తల్లి భూతల్లి మాత్రమే. ఈ భూమి మాత్రమే సోషల్ స్టేటస్‌కు సింబల్‌గా ఉండగలదు. ఈ భూమి మాత్రమే భద్రతను భరోసాను కలిగించగలదు" అని ఆనాడే గుర్తించిన మహనీయుడు డా. బి. ఆర్. అంబేద్కర్ గారు. అందుకనే పేదలకు, అణగారిన వర్గాలకు భూమినివ్వాలనే ఆలోచన కలిగిన మహానుభావుడు డా. బి. ఆర్. అంబేద్కర్ గారు. అవన్నీ మా మదిలో ఉన్నాయి. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఇన్ని కులాలు, మతాలు ఇన్ని వైవిధ్యాలు కలిగిన ఏకైక దేశం మన భారతదేశం. కాబట్టి, భారతదేశంలో ఉన్నటువంటి పాలక వర్గాలకు సామాజిక సోయి అనే కాన్సెప్ట్ లేకపోతేనే గానీ దేశం బాగుపడదు.

అందకనే ఈ బడ్జెట్‌కు ఒక కోణం ఉన్నది కాబట్టి, సోషల్ యాంగిల్ ఉన్నది కాబట్టి, మొట్టమొదటి ప్రభుత్వ ప్రాధాన్యత సంక్షేమానికి ఇచ్చాము. రాజభరణాల రద్దు ద్వారా వచ్చిన భూములను పంచవచ్చు, భూసంస్కరణల ద్వారా వచ్చే భూమిని పంచవచ్చు, సర్‌ప్లస్ ల్యాండ్ పంచవచ్చు గాక, మొన్నటివరకూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మొత్తం రూ.91కోట్లతో 30వేల పైచిలుకు ఎకరాలను పంచవచ్చు గాక అయినప్పటికీ బడుగు బలహీన వర్గాల వారి బ్రతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు కనిపిస్తున్నది. అంబేద్కర్ గారు ఆశించినట్లుగా 20 ఏళ్లలో కులాలు పోలేదు. మతాలు పోలేదు, సమానత్వం రాలేదు. అభివృద్ధి అనేది నేతిబీరకాయలో నేతి మాదిరిగానే ఉంది. ఈనాడు ప్రభుత్వాల మీద, పాలకుల మీద విశ్వాసం సన్నగిల్లుతున్న ఈ సందర్భంలో అలాంటి వర్గాలకు ప్రభుత్వం ఉంది, ఆదుకుంటుందన్న విశ్వాసం కలిగించాలనే బాధ్యత ఉంది కాబట్టే, ఇవాళ గ్రామీణ ప్రాంతాలలో మూడు ఎకరాల భూమిని దళితులకు కొని ఇవ్వాలని వెయ్యి కోట్ల రూపాయలను బడ్జెట్‌లో మొట్టమొదటిసారిగా పెట్టుకోవడం జరిగింది. ఇది కేవలం ఈ నాలుగునెలల కోసం

మాత్రమే. ఖచ్చితంగా వేరే దేనికైనా తగ్గించుకుని భూములు ఏ విధంగా లభ్యమవుతాయో, అక్కడ ఆ వర్గాలకు ఇవ్వాలని నిర్ణయించుకున్నాము. కాలు అడ్డం పెడితే నీళ్లు పారే ప్రాంతం కాదు మనది. మన బ్రతుకులు బోర్లు, బావులపై ఆధారపడిన బ్రతుకులు. వాళ్లకు ఆ మూడు ఎకరాలకు నీటి సౌకర్యం కలిగించాలి, అది ప్రభుత్వమే కల్పిస్తుందని రాసుకోవడం జరిగింది. అంతేకాదు, వాళ్లకు అవసరమైతే ఒక సంవత్సర కాలం పాటు పెట్టుబడి కూడా ఇవ్వాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకుంటుంది. అధ్యక్షా, ఇది మా ప్రోగ్రామ్. ఇది ఆగస్టు 15నాడు మొదలు పెట్టినా, ఈ ప్రక్రియ నిరంతరం ప్రభుత్వం ఉన్నంత వరకూ కొనసాగుతుందని తమ ద్వారా సభకు విజ్ఞప్తి చేయదల్చుకున్నాను. అనేకమంది తల్లులు ఊర్లలో తెలంగాణా వస్తే ఏమొస్తది బిడ్డా అని అడిగేవాళ్లు. తెలంగాణా వస్తే, ఉద్యోగమొస్తే ఆ తల్లికి ఏం లాభం? నీళ్లొస్తాయంటే ముసలి తల్లికి ఏం లాభం? కొడుకులు ఉంటారు, కానీ, అన్నం పెట్టరు. అక్కడక్కడా, కన్నబిడ్డలే అన్నం పెట్టని దౌర్భాగ్య పరిస్థితి నెలకొని ఉన్నది. అటువంటి కుటుంబాలలో ముసలివాళ్లు భారంగా మారిన సంఘటనలు మనం చూస్తున్నాం. ఎమ్ఎల్ఏలు, ఎమ్ఎల్సీలు ఏ ఊరికి పోయినా బిడ్డా నా కొడుకు ఉన్నాడు కానీ, అన్నం పెడ్తలేడు, సరిగా చూస్తలేడు ఏమైనా సాయం చేస్తావా అనే దరఖాస్తులు అందుతున్నాయి. స్కూలు పెట్టమని దరఖాస్తులు రావడం లేదు, నా ఊరికి రోడ్డు వేయమని దరఖాస్తు రాదు, నా ఊరికి వాటర్ ట్యాంక్ కట్టమని రావడం లేదు.

సహాయం చేయమని దరఖాస్తులు వస్తున్నాయి. అలాంటి తల్లులకు తెలంగాణా రాష్ట్రం వచ్చింది కాబట్టి, ఉన్నంతలో కడుపు నిండా అన్నం పెట్టాలని రూ.200ల పెన్షన్ జాగాలో రూ.1000లు పెన్షన్ వచ్చింది. తెలంగాణా తల్లులారా, తెలంగాణా వస్తే, ఏమొస్తది? తెలంగాణా వస్తే రూ.1000లు పెన్షన్ వచ్చింది. అంగవైకల్యం చెందిన వారు కుటుంబంలో ఒక్కరుంటేనే నరకం. ఇద్దరుంటే ఇంకెలా ఉంటుంది? అలాంటివారు ఎంతమంది ఉన్నా వారికి రూ.500లు పెన్షన్ జాగాలో రూ.1500లు ఇవ్వడం జరిగింది. పెన్షన్ల మీద గత ప్రభుత్వాలు పెట్టిన ఖర్చు సంవత్సరానికి రూ.1,030కోట్లు మాత్రమే. ఇవాళ తెలంగాణా రాష్ట్రంలో నా తల్లులకు, బీడీ, చేనేత, కల్లుగీత కార్మికులకు, అంగవైకల్యం చెందినవారికి, భర్తను కోల్పోయిన వారికి రూ.4,000కోట్లు ప్రతి సంవత్సరం ఖర్చు పెట్టాలని బడ్జెట్‌లో పెట్టుకున్నాము. అనేకమంది వెనుకబడిన తరగతుల కుటుంబాలలో పుట్టిన వాళ్లకు కూడా ఉద్యోగాలు లేవు. వాళ్లకు ఏం చేయాలనేదానిపై ప్రభుత్వం ఆలోచిస్తున్నది. నిరుద్యోగ బిడ్డలు చదువుకున్నవాళ్లు ఒకవైపైతే, తక్కువ చదువుకున్న నిరుద్యోగులు మరోవైపు ఉన్నారు. పదవ తరగతి కాగానే డ్రాపవుట్స్ ఇట్లా లక్షలమంది ఉన్నారు. ఆ మానవ సంపదని వినియోగించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. నువ్వు చదువుకోకపోతే మంచిగుండు బిడ్డా నాతో బాటు వ్యవసాయం పనికి వచ్చేవాడివి, నువు సదువుకున్నావు, అటూ, ఇటూ గాకుండా పోతున్నావని చాలామంది తల్లిదండ్రులు అనుకునే పరిస్థితి ఉన్నది. అలాంటి ఎస్సీ, ఎస్టీ, ఈ బిసి పిల్లలకు, వాళ్ల నైపుణ్యాలను మెరుగు పరచేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆలోచిస్తున్నది. లక్షలాది మంది బిడ్డలకు ప్రభుత్వ ఉద్యోగాలు రాకపోవచ్చు గాక, ఏదో రంగంలో ఆదుకోవాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదనే విషయాన్ని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇండ్ల విషయంలో కాలితో తంతే పడిపోయే గోడలు కల ఇండ్లను చూశాము. ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో వాళ్లు కూడా మంచిగ ఉండాలని, రూ.3,50,000/ ఖర్చు పెట్టి ఇళ్లు కట్టాలని నిర్ణయించుకున్నాము. పది సంవత్సరాల కాలంలో యావరేజీ తీస్తే, రూ.900కోట్లు మాత్రమే ఇళ్లకోసం ఖర్చుపెట్టబడింది. అయినా, ఈనాడు ఖర్చు నాలుగింతలు పెరిగింది కాబట్టి, తప్పకుండా నాలుగింతలు కావాల్సిన అవసరం ఉన్నది. అందుకనే టోకెన్‌గా పాత బకాయిలను క్లియర్ చేసుకుని కొత్త పద్ధతిలో దీనిని ముందుకెట్లా తీసుకుపోవాలి, గతంలో లాగా బ్రోకర్ల చేతిలో పడకుండా ఒక్కళ్లేరెండు, మూడు ఇళ్లు తీసుకోకుండా ప్రజల సొమ్ము దళారీల పాలు కాకుండా ఉండాలని సమగ్రమైన ప్రణాళికలను ఈ ప్రభుత్వం ఖచ్చితంగా రూపకల్పన చేసుకుంటుందని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం లేనివాళ్లకోసం పనిచేస్తుంది. అందుకని ఎస్టీలు, బిసిలలో తెలంగాణా ఉద్యమం కోసం పాల్పడ్డారు. బొజ్జా నాయకుడు అమరుడైన సంగతి మనందరికి తెలుసు. అంతకుముందు 6.6 శాతం రిజర్వేషన్ మాత్రమే ఉండేది. అందుకనే తెలంగాణా context లో ఆ జనాభా పూర్తిస్థాయిలో రాకపోవచ్చు. మరికొన్ని సంచార జాతులను కూడా కలపాలనే డిమాండ్ ఉన్నది కాబట్టి 12 శాతం ఉండవచ్చనే అంచనా వేస్తున్నాము. ఖచ్చితంగా ఆ వర్గాలకు జనాభా ప్రాతిపదికన డబ్బుల కేటాయింపే కాకుండా, రిజర్వేషన్ కూడా కల్పించే ఆస్కారముందని మనవి చేస్తున్నాను. జనాభా ప్రాతిపదికన వాళ్లకు ఉద్యోగాలొచ్చే అవకాశముంటుంది. అదే ఎస్టీలు అనేక సంవత్సరాలుగా, అదే గిరిజన తండాలు, గోండు గూడెములను గ్రామ పంచాయతీలుగా మారిస్తే మా పాలన మేము కొనసాగించుకుంటామని అనేక సంవత్సరాలుగా మొర పెట్టుకున్నారు. గతంలో ఏనాడూ అది సాధ్యం కాలేదు. ఈనాడు తెలంగాణా వచ్చింది కాబట్టి గోండు గూడేలని, లంబాడా

తండాలను పంచాయతీలుగా చేస్తామని ఎన్నికలలో వాగ్దానం చేసినట్లుగా దానిని అమలు చేసుకోబోతున్నామని మనవి చేస్తున్నాను. బిసిలకు తక్కువ బడ్జెట్ పెట్టామని విమర్శలు వచ్చాయి. బిసిలకు కల్యాణలక్ష్మి కల్పించాలని తెలిపారు. బిసిలలో అనేక వర్గాల ప్రజలు ఎస్సీల కంటే వెనకబడిన మాట వాస్తవం. చాలా దారుణమైన పరిస్థితి ఉన్నది. బిసిల విషయమై ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడు, 50 శాతం పైబడిన జనాభా కాబట్టి మనమంత ఆషామాషీగా పెట్టవద్దు అవసరమైతే గౌరవ శాసనమండలి సభ్యులతో ఒక మీటింగ్ పెట్టి నిపుణులతో మాట్లాడిన తరువాత పెద్ద ఎత్తున దీనికోసం డబ్బులు కేటాయించుకుందామని అన్నారు. ఈ సమావేశాలు పూర్తయ్యేలోపే శాసనసభ, శాసనపరిషత్తు సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని, ఏం చేస్తే, బాగుంటుందో కేవలం కాగితాలకే పరిమితం కాకుండా చేద్దామని చెబుతున్నాను. గత ప్రభుత్వాల హయాంలో ఎన్ని పథకాలు ప్రకటించినా, ప్రభుత్వ ప్రయారిటీలు వేరు, బ్యాంకుల ప్రయారిటీలు వేరు. వారికి సెక్యూరిటీ కావాలి. ఎస్సీ, ఎస్టీ, బిసి కార్పొరేషన్‌లలో ఏ స్కీమైనా ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్వహించారా? కేవలం సబ్సిడీల కోసమే స్కీములు తప్ప ఏనాడూ వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడే స్కీముల రూపకల్పన చేసుకోలేదు. అది కేవలం జిల్లా సమీక్షా సమావేశాలలో సమీక్షలకే పరిమితమైంది తప్ప ఆచరణ కాలేదు. బడ్జెట్‌లో టార్గెట్స్ ఇస్తారు కానీ, అమలు కాలేదు. ఆ దౌర్భాగ్య పరిస్థితి ఉండవద్దు.

**6.20 సా.** అధ్యక్షా, అందుకే , SC లకు , ST లకు, రేపు BC లకు కూడా ఇచ్చే స్కీములు వాళ్ల కడుపు నింపే విధంగా ఉండాలి. ప్రాక్టికల్‌గా ఉండాలి. అది మాత్రమే కాదు, బ్యాంకులకు అవసరమైతే ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చి, ఆ వర్గాలను అప్‌లిఫ్ట్ చేయాలనేదే ఈ ప్రభుత్వ అజెండా అని తెలియజేస్తున్నాను. ఇంకా సంక్షేమ విషయంలో చాలా ఉంటాయి. చెబితే వడిసేది కాదు.

రెండవది, వ్యవసాయం. ఇది అతి ముఖ్యమైనది. ఇవాళ రైతుల ఆత్మహత్యల గురించి మనం మాట్లాడు కుంటున్నాము. రైతుల ఆత్మహత్యలకు మూడు లింకులు ఉంటాయి. ఒకటి వ్యవసాయం, రెండు దానికి అనుబంధంగా కరెంటు, మూడు దానికి అనుబంధంగా ఇరిగేషన్. ఈ మూడు రంగాలు కలిస్తేనే వ్యవసాయం అవుతుంది. నా దృష్టిలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశాము. ఆనాడు కొంతమంది ముఖ్యమంత్రులైతే సోవియట్, రష్యా లాంటి దేశాలు ఆయుధాలమ్ముకొని బ్రతకంగా లేనిది మనమెందుకు సాఫ్ట్‌వేర్ అమ్ముకొని బ్రతకొద్దని చెప్పే ముఖ్యమంత్రులను కూడా చూశాము. పాపం వాళ్లకు ఈ దేశం వ్యవసాయక దేశమని అర్థం కాలేదు. ఈ దేశ జనాన్ని కడుపులో పెట్టుకుని కాపాడుకునేటువంటి తల్లి, అన్నం పెట్టేటటువంటి తల్లి భూతల్లి మాత్రమే అని వాళ్లకు ఆనాడు అర్థం కాలేదు. వాళ్లే ఈనాడు వ్యవసాయం బాగుండాలి, వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తామంటున్నారు. ఆ నాడు ఆ పెద్ద మనుషులు ఆ మాట మాట్లాడినప్పుడు, నాకు తెలిసి ఈనాడు పేపరులో ఒక కార్టూను వేసింది. ఆ కార్టూను సారాంశం ఏమిటంటే.. ఆ పెద్ద మనిషి ఇంటికి వెళ్లి భోజనం పెట్టమని కూర్చుంటే వాళ్లంటి ఆవిడ ప్లేటులో అన్నం పెట్టకుండా, కంప్యూటర్ తెచ్చి పెట్టింది తినమని. అలాంటి ముఖ్యమంత్రులను మనం చూశాము. ఏనాటికైనా కోట్ల కొలది జనానికి అన్నం పెట్టేది భూతల్లే అని తెలంగాణా ప్రభుత్వం నమ్ముతుంది. రక్తాన్ని చెమటగా మార్చి ఈ దేశ సౌభాగ్యం కోసం, ఈ రాష్ట్ర ప్రజల క్షేమం కోసం పట్టెడన్నం పెట్టే ఆ రైతులు ఏడుమకూడదనేదే తెలంగాణా ప్రభుత్వ కాన్సెప్ట్. ఎద్దేడ్చిన వ్యవసాయం బాగుపడదు, రైతేడ్చిన రాజ్యం బాగుపడదు. కాబట్టి వాళ్ల భవిష్యత్తు బాగుచేయడమే నా ప్రభుత్వ కర్తవ్యమని మన ముఖ్యమంత్రి గారు భావించి వ్యవసాయాన్ని రెండో ప్రేయార్టీగా ఈ బడ్జెటులో పెట్టుకోవడం జరిగింది. అందుకేమొట్టమొదటిగా తెలంగాణా వచ్చిన సంతోషంలో ఇవాళ రూ. 17,000 కోట్ల రూపాయల వ్యవసాయ ఋణాలను మొట్టమొదటి సారిగా ఈ దేశంలో రద్దు చేసిన ఘనత తెలంగాణా ప్రభుత్వానిది మాత్రమే. కె.సి.ఆర్ గారిది మాత్రమే. హామీలు ఇస్తున్నప్పుడు చాలా మంది "How it is possible?" నీ మొత్తం ప్లాన్ బడ్జెటు కలిపితే రూ.17,000 కోట్లు రావు, నీకు ఇది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. మనసుంటే మార్గముంటది అధ్యక్షా. ఇక్కడే మనకు, వాళ్లకు తేడా. రాజకీయ నాయకులకు, రాజకీయ పక్షాలకు మనసుంటే మార్గముంటది. అందుకే అప్పుడప్పుడు చెబుతూ ఉంటా. మెరిట్ ఉన్నవాడే రాజకీయాలలోకి రావాలని. ఇంజనీరు అవ్వాలన్నా, డాక్టరవ్వాలన్నా మెరిట్ కావాలి. రాజకీయ నాయకునికి కూడా మెరిట్ కావాలి కానీ అది డబ్బుల మెరిట్ కాకూడదు. ఆ మెరిట్ పేదరికాన్ని అర్థం చేసుకునే మెరిట్‌గా ఉండాలి. ఆ మెరిట్ రాజ్యాంగ స్ఫూర్తిని అర్థం చేసుకునే మెరిట్. ఆ మెరిట్ పేదలకు ఏం కావాలో నిర్ణయించే మెరిట్ అవ్వాలి. కానీ ఆ మెరిట్ ఉన్న రూలర్స్ ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న వారు కావచ్చు గాక. కాని, అర్థం చేసుకోలేక వైఫల్యం చెందుతున్నామని 60 ఏళ్ల తరువాత నాలాంటి వాళ్లు భావించవలసి వస్తుంది. అందుకే, ఈరోజు వ్యవసాయానికి రూ.4,250 కోట్లు బడ్జెట్ పెట్టాం.

రూ.17,000 కోట్ల గురించి 20 సార్లు మీటింగు పెట్టాము. మా ఫైనాన్స్ సెక్రటరీలు ఇక్కడున్నారు. 20 సార్లు మీటింగులు పెట్టి ఎలా చేయాలి, ఏవిధంగా బయటపడాలని ఆలోచించాము. మా ఫైనాన్స్ సెక్రటరీలు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గరకు వెళ్లి బ్రతిమలాడారు. దీని గురించి హామి ఇవ్వబడ్డది. దయచేసి అర్థం చేసుకోండి, ఇదొక అసాధారణ పరిస్థితి అని కోరాము. ఎంత చెప్పినా వినకపోతే చివరకు 25 శాతము చెల్లిస్తామని చెప్పి ఒప్పించి ఒకే రోజు ఋణమాఫీ కోసం ఒక రాష్ట్ర ప్రభుత్వం రూ.4,250 కోట్లు విడుదల చేస్తూ జీ.ఓ ఇచ్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కిందని మనవి చేస్తున్నాను. ఇంకా మిగిలిన మొత్తాన్ని కూడా ప్రతి సంవత్సరం రూ.4,250 కోట్లు చొప్పున ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఇది ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ కాదు. మామూలు ఆషామాషీ అగ్రిమెంటు కాదు. ప్రభుత్వం, బ్యాంకర్ల మధ్య అగ్రిమెంటు ఉంది కాబట్టి వడ్డీతో సహా మిగతా డబ్బును ప్రభుత్వమే చెల్లిస్తుంది. అంతేకాకుండా ఇవాళ రైతులకు మళ్లీ రుణాలు రావాలి కాబట్టి, బ్యాంకుకు రైతుకు మధ్య ఉన్న సంబంధం చెడిపోకూడదు కాబట్టి, వాళ్లకు మన ప్రభుత్వ పరంగా ఇచ్చిన 25 శాతం తోడుగా ఇంకో 25 శాతం ఫైనాన్సియల్ స్కేలు కింద పెంచి ఇవ్వమని చెప్పాము. అక్కడక్కడ 35 శాతం కూడా యాడ్ చేస్తాము. 25 శాతం నుంచి 35 శాతం వరకు ఇస్తున్నారు. 25 శాతం మనం చెల్లించింది, 25 నుంచి 35 శాతం బ్యాంకు అడిషనల్‌గా యాడ్‌చేసి దాదాపుగా రైతుకు కొత్త అకౌంట్ పేరిట దాదాపు 50 నుంచి 60 శాతం వరకు ఋణాలు వచ్చాయి. ఇవాళ మా జిల్లాల్లో రూ.800కోట్లు టార్గెట్ పెట్టుకుంటే, రూ.1000కోట్లు వచ్చాయి. అయినా అక్కడక్కడ మనమంటే గిట్టని వాళ్లు కాని, రూల్స్‌కు పరిమితమైన వారు కాని, చేస్తే ఏమొస్తదనే ఆఫీసర్లు కావచ్చు, అట్లాంటి జాగాల్లో అమలు కాకపోవచ్చు . కాని, 90 శాతం బ్యాంకులు ప్రభుత్వం యొక్క ఆలోచన విధానాన్ని, ఆదేశాన్ని గాని తూ.చ తప్పకుండా అమలు చేశాయి. ఇంకా అమలు కాని జాగాలు ఏమైనా సభ్యుల దృష్టికి వస్తే తప్పకుండా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురండి, అలాంటి వాటిని సార్టవుట్ చేస్తామని విజ్ఞప్తి చేస్తున్నాము. ఇది రుణాలకు సంబంధించింది.

అధ్యక్షా, ఇవాళ తెలంగాణా సీడ్‌బౌల్. ఎవరూ దీనిని గుర్తించలేదు. ఈ విషయం చాలామందికి తెలియదు. దేశంలోనే సీడ్‌బౌల్ తెలంగాణ . ఇది సమశీతోష్ణ ప్రాంతము. ఇంత గొప్ప వాతావరణము ఎక్కడా ఉండదు. ఎందుకంటే మధ్యాహ్నం పూట 45 డిగ్రీల ఎర్రటి ఎండ వుంటుంది, సాయంత్రం కాగానే 25 డిగ్రీలకు పడిపోయేటువంటి గొప్ప ప్రాంతం ఇది. కాబట్టి ఇక్కడ సీడ్ పండించడమే కాదు, సీడ్ స్టోర్ చేసుకునే ప్రాంతం కూడా తెలంగాణ మాత్రమే. మేడ్చల్, షామీర్‌పేట మండలాల చుట్టు పక్కల ప్రాంతాలను సీడ్ స్టోర్ ప్రాంతాలుగా ఎలక్ట్ చేశారు. రంగారెడ్డి గారికి ఈ విషయం తెలుసు. ఈ రాష్ట్ర చరిత్రలో దానిని గుర్తించకపోతే, దానిని కూడా గుర్తించి దానిని ఎంకరేజ్‌చేసి రాష్ట్రాన్ని సీడ్‌బౌల్ ఆఫ్ తెలంగాణాగా మార్చాలని చెప్పి ఈ బడ్జెటులో డబ్బులు కేటాయింపు చేసిన చరిత్ర కూడా మన ప్రభుత్వానిదే. వీటన్నింటిని హర్షించాలి.

హార్టీకల్చర్ విషయానికి వస్తే .. ఈరోజు రాష్ట్రంలో మనకు అవసరమయ్యే కూరగాయలలో 85 శాతం బయటి రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకునే దుస్థితి దాపురించింది. దీనికి కారణం భూములు లేకా లేదా శ్రమ లేకా, రైతులకు అవగాహన లేకా. ఇవేమి కాదు. ఆదరించే వాళ్లు లేక, దానిని గుర్తించేవాళ్లు లేక, దానికి మద్దతిచ్చే వాళ్లు లేక పోవడంతో ఈ పరిస్థితి వచ్చింది. అందుకే ఇవాళ కూరగాయల దిగుమతిని ప్రోత్సహించవద్దు, కూరగాయల విషయంలో ఖచ్చితంగా self sustain కావాలని ఈ ప్రభుత్వం మొట్టమొదటి సారిగా green house cultivation కోసం, sprinklers కోసం, drip కోసం రూ.500 కోట్లను బడ్జెటులో పెట్టిన ప్రభుత్వం కూడా ఇదే.

పౌల్ట్రీ విషయాన్ని చూస్తే.. అధ్యక్షా, నేను పౌల్ట్రీ బిడ్డను. ఈ విషయం అందరికి తెలుసు, ఆ పౌల్ట్రీకి Egg boss kit in India లో కూడా నెం.1 మనమే. దీనిని ఎప్పుడూ గుర్తించలేదు. ఎప్పుడూ ఫోకస్ కాలేదు. పౌల్ట్రీ రంగం GSDP కి 4.5 శాతము Contribute చేస్తోంది. లక్షలాది మంది బిడ్డలకు ఉద్యోగమిస్తుంది. అంతేకాదు వ్యవసాయ ఉత్పత్తులకు ఇంత ధర వస్తుందంటే ఆ ఫీడ్‌కి తవుడు, నూకలు, పరం ఏవైతే పనికిరావో అవన్నీకూడా వాటికేపోతాయి. పౌల్ట్రీ రంగానికి చెందిన వాళ్లు మొట్టమొదటసారిగా తెలంగాణా వచ్చినందుకు శుభాకాంక్షలు చెప్పడానికి వస్తే, గౌరవ ముఖ్యమంత్రి గారిని కల్పిస్తే, తక్షణమే ఏమి బాధ ఉందని వారు అంటే, మాట్లాడకుండా ఉండడం వల్ల వీరికి మంచిగా లేదు సుమా, కొంచెం ఆదుకోవాలని అడిగినప్పుడు, ఏమి ఆదుకోవాలని అడిగాను. తక్షున మా ముఖ్యమంత్రి గారు చెప్పండి మీరు మొహమాట పడకండంటే మొక్కజొన్నలు నిలువ ఉంటే ఇవ్వండని చెప్పి అడిగారు. 2 లక్షల టన్నుల మొక్కజొన్నలు క్వింటా దాదాపు రూ. 1310 రూపాయలు ఉంటుందని మీకు తెలుసు. మనం స్టాకు పెడితే క్వింటా రూ.1500

అవుతుంది. అలాంటి మొక్కజొన్నల్ని తెలంగాణా పౌల్ట్రీ రైతాంగానికి క్వింటా రూ.1000ల చొప్పున ఒక లక్షముప్పైవేల టన్నులిచ్చిన చరిత్ర కూడా ఈ ప్రభుత్వానిది మాత్రమే.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

పౌల్ట్రీని వ్యవసాయ రంగంగా గుర్తించాలని వాళ్లు కోరుతుంటే దాన్ని కూడా గుర్తించాము. దానిని గుర్తించడమే కాదు వాళ్లకు కూడా కరెంటు విషయంలో యూనిట్‌కి 3 రూపాయల సబ్సిడీ ఇవ్వమంటే దానికోసం కూడా ఈ 4 నెలల బడ్జెట్‌లో దాదాపు రూ.20కోట్లను పెట్టి ఆదుకుంటామని భరోసా ఇచ్చిన ప్రభుత్వం కూడా ఈ ప్రభుత్వమే.

ఈరోజు వైట్ రెవల్యూషన్ గుజరాత్‌లో వచ్చింది. మనం అందుకోలేక పోయాము. మనకు సైన్స్ అండ్ టెక్నాలజీకి కొదవ లేదు. కానీ ఈ రోజు ఆ శాస్త్ర విజ్ఞానాన్ని ప్రజలకు అందించే విషయంలో పాలకుల వైఫల్యం ఉందని నేను చెప్పదలచుకున్నాను. వెనుక రోజుల్లోలాగా ఈ రోజు మూడు లీటర్ల పాలు ఇచ్చే బర్రెలు లేవు. 40 నుంచి 50 లీటర్ల పాలిచ్చే బర్రెలు వచ్చాయి. కానీ దానిని అందిపుచ్చుకునే స్థాయి రైతాంగంలో లేదు. దానిని అందించే ప్రభుత్వాలు విఫలం చెందాయి. ఈ రోజు మొట్ట మొదటగా టెక్నాలజీ అందించే ముందు అవి చావకూడదని చెప్పి, ఇతర రాష్ట్రాల నుంచి పాలు వస్తున్నాయని, మన రైతాంగాన్ని ప్రోత్సహించాలని చెప్పి, లీటరుకి నాలుగు రూపాయలు సబ్సిడీ ఇవ్వాలని చెప్పి దానికోసం రూ.1600 కోట్లకు పైచిలుకు బడ్జెటులో పెట్టిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదేనని మనవి చేస్తున్నాను. ఆత్మహత్యలు ఆగాలనే ఉద్దేశ్యంతోనే ఇవ్వన్నీ చేస్తున్నాము. గత ప్రభుత్వాలు నియమించిన స్వామినాథన్ కమిటీ, రామ చెన్నారెడ్డి కమిషన్, జ్యోతిఘోష్‌కమిషన్లు చాలా గొప్ప రిపోర్ట్స్‌ని ఇచ్చాయి. ఆ రిపోర్ట్‌లు రిపోర్ట్‌లకే పరిమితమయ్యాయి తప్ప వాటిని గత ప్రభుత్వాలు ఏనాడు అమలు చేసిన పాపాన పోలేదు. కాకపోతే, ఒక్క ఫైనాన్స్ స్కేలు మాత్రం పెరిగింది. నేను కొత్తగా ఎం.ఎల్.ఎ అయినినాడు రూ.7 వేల కోట్లు ఉంటే, రూ.29 వేల కోట్లో, రూ.30 వేల కోట్లో అప్పులు ఇచ్చిన మాట వాస్తవమే కావచ్చు కాని, మిగతా యాస్పెక్ట్స్‌లో ఎక్కడా ప్రభుత్వాలు సహకరించలేదు. అందుకే ఈరోజు ఆ రంగాలన్నింటిని స్పృశించాలని, వాటిని పరిపుష్టం చేయాలని భావిస్తున్నాము. నీటి లభ్యత ఉండి మంచి పంట పండే పొలంకు డబ్బెక్కువుంటది, నీళ్లు లేని పొలం ధర తక్కువ వుంటుంది. అంటే నీళ్లకి ఎంత విలువుందో మనకు తెలుస్తుంది. నీటి లభ్యత ఉన్నవాటికి, లేని వాటికి ధర లక్షల్లో తేడా వుంటుంది. తెలంగాణా భూములలో అక్కడ లాగా కాలు అడ్డం పెడితే నీళ్లు పారవు. ఇక్కడ ఉండవలసింది బోర్లు. బోర్లు వేసి బోర్లపడ్డ తెలంగాణా, బావులు తవ్వి బండలుపడితే బతుకే బండబారిపోయిన తెలంగాణా అని చాలా సార్లు ఆ సభలో మాట్లాడాను. అయ్యా, రెండు పంటలు పండించుకునే నీ ఆంధ్ర ప్రాంతానికి పోలవరమెందుకు? రెండు పంటలు పండించుకునే నీ కోస్తా ప్రాంతానికి పులిచింతల ఎందుకు? ఇవాళ ఒక్క పంటకు కూడా నోచుకోకుండా అన్నమో రామచంద్ర అని ఆత్మహత్యలు చేసుకునే తెలంగాణా రైతాంగాన్ని ఆదుకోవయ్యా అని అనేకసార్లు చెప్పాము. దానికి అనుబంధంగా కూడా చెప్పాను. పోతిరెడ్డిపాడు తవ్వుకున్నప్పుడే నీకు హక్కు లేదని చెప్పాము. అలా ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా ఆలకించిన పాపాన పోలేదు. పోతిరెడ్డిపాడు, పోలవరం, పులిచింతల ప్రాజెక్టులను కట్టుకున్నారు వాళ్లు. (కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి) ఇవాళ మా మిత్రులంటున్నారు. మీరు చేసిన దాని గురించి నేను తప్పుపట్టడం లేదు, దానిని ఇంకో రకంగా కూడా మీరు స్వీకరించవద్దు. కానీ మీరు ఆనాడు కుడితిలో పడ్డ ఎలుకలా తన్నుకున్నారు. మీరు ఎంత చెప్పినా కూడా వినకుండా మీ ముఖ్యమంత్రులు ఏమి చేశారో మీకు తెలుసు, మాకు తెలుసు, ఆ ఆవేదనని మనం పంచుకున్నాం కూడా. పొన్నాల లక్ష్మయ్య గారు మంత్రిగా ఉన్నప్పుడు, నేను ఇరిగేషన్ మీద మాట్లాడాను. ఉత్తర తెలంగాణా ప్రాణ ప్రథాయిని మా SRSB ఆ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు 1963 లో కట్టబడింది. కానీ మీరు నిర్దేశించిన 14.40లక్షల ఎకరాలకు నీళ్లిస్తున్నారా అని ఒక తెలంగాణా బిడ్డగా సమాధానమిమ్మని మంత్రిగారిని అడిగాను. కానీ ఆయన అప్పుడు బాగా వర్షాలు పడ్డాయి. షబ్బీర్ అలీ భాయి మంత్రిగా ఉన్నారు. ఆయన వెళ్లి మొట్టమొదటి సారి నల్గొండ జిల్లా బోర్డర్‌లో ఉన్న రాయ్‌చెరువు గడ్డపై నీళ్లు వదిలి పెట్టాడు. ఎప్పుడైనా SRSB నీళ్లు ఖమ్మానికి వచ్చాయా, ఎప్పుడైనా SRSB నీళ్లు వరంగల్‌కి వచ్చాయా అని ఇక్కడ వున్న ఖమ్మం వాళ్లని అడుగుతున్నాను. ఆ కాలువలో తుమ్మలు, జిల్లేళ్లు మొలిచాయి. ఆ కాలువలో నీళ్లు రాలేదు. ఎన్ని లక్షల ఎకరాలకు నీరుస్తున్నారు మంత్రి గారు అని అంటే పొన్నాల లక్ష్మయ్య గారు 14.40 లక్షల ఎకరాలకు నీళ్లిస్తున్నానని గర్వంగా చెప్పేవారు. మా సదారాం గౌడ్ కూడా అప్పటి సాక్షి. నేనప్పుడు మీరు 14 లక్షల 40 వేల ఎకరాలకు నీళ్లిస్తే ముక్కు నేలకు రాస్తా అని, ఫ్లోర్ లీడర్‌గా పదవికి రాజీనామా చేస్తానని చెప్పి ప్రశ్నించింది ఆనాడు నేనే. అంటే.. అన్ని అబద్దాలు చెప్పబడ్డాయి. అధికారులు రాసిచ్చారు,

ముఖ్యమంత్రి చెప్పమన్నారు, మంత్రిగా చెప్పకపోతే బాగోదు కాబట్టి ఆనాడు చెప్పారు. కానీ ఇప్పటికీ 5 లక్షల ఎకరాల కంటే ఎక్కువగా నీళ్లు వచ్చాయా అని నేనడుతున్నాను. ఇవాళ తెలంగాణా వచ్చింది కాబట్టి ఉత్తర తెలంగాణా ప్రాణ ప్రధాయిని SRSB ఖచ్చితంగా 14.40 లక్షల ఎకరాలకు ప్రణాళికలు రూపొందించుకుని నీళ్లు తెచ్చుకోవలసిన అవసరం ఉంది. ఉద్యమ కారుల ధూంధాం కి మనమందరం వెళ్లాము. అక్కడ పల్లె పల్లెలో, పల్లె పల్లెలో పల్లేర్లు మొలిచే పాలమూరులోనా అని పాడుకున్నాము.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, సభలో లేని వ్యక్తి గురించి మాట్లాడితే దానిని ఎవరు రెక్టిఫై చేస్తారు. కాబట్టి సభలో లేని వ్యక్తి గురించి, వారి పేర్లు ప్రస్తావించడమనేది సబబుగా ఉండదు.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, ఇక మీదట సభలో లేని వారి పేర్లు ప్రస్తావించను.

పల్లె పల్లెలో, పల్లె పల్లెలో పల్లేర్లు మొలిచే పాలమూరులోనా అనే పాటను గోరేటి వెంకన్న వ్రాస్తే మనం పాడుకున్నాం. దేశానికి సంపదనిచ్చిన జిల్లా పాలమూరు జిల్లా. వలసల జిల్లా పాలమూరు జిల్లా. పునాదులు వేసుకున్నాము. మహబూబ్‌నగర్‌కు బచావత్ ట్రిబ్యునల్ నీళ్లు అలొకేట్ చేసినా రాలేదు. పోతిరెడ్డిపాడే తవ్వుకున్నారు. 11,400 క్యూసెక్కుల క్యారీయింగ్ కెపాసిటీ పోతిరెడ్డిపాడుకుంటే 44 వేల క్యూసెక్కులు తవ్వుకుని, దానికి సిమెంటు లైనింగ్ చేసుకుని దాని వెలాసిటీ పెంచి ఎక్కువ నీళ్లు తీసుకువెళ్లే ప్రయత్నం ఆనాడు సమైక్య రాష్ట్రంలో చేసిందెవరో మీకందరికి తెలుసు. హక్కున్న మహబూబ్‌నగర్‌కు రాలేదు, హక్కులేని రాయలసీమకు నీళ్లు వెళ్లాయి. ఎక్కడ పెన్నా, ఎక్కడ అహోబిలం అలాంటి ప్రాంతాలకు నీళ్లు తీసుకువెళ్లారు. అందుకే గోదారి గోదారి పారేటి గోదారి,చుట్టూ నీరు ఉన్నా, చుక్కలేని నా ఎడారి అని మనము ఎలా పాడుకున్నామో మన రేపటి తెలంగాణాలో ఆ పాటలుండవు. రేపటి తెలంగాణాలో పంట పొలాలకు నీళ్లొచ్చిన పాటలే మనము పాడుకుంటాము. అది రేపు తెలంగాణా. అందుకే ఈరోజు ఇరిగేషన్ రంగంలో ఒక్క టి.యం.సి నీరు కావాలంటే, ఒక్క చెరువు తవ్వుకోవాలంటే ఎన్నికోట్లు ఖర్చు పెడుతున్నారో ఒకసారి లెక్కలు చూడండి. కానీ ఆనాటి కాకతీయులు, ఆనాటి రెడ్డిరాజులు, ఆనాటి నవాబులు 44 వేల పైచిలుకు చెరువులు తవ్వించిన చరిత్ర ఈ రాష్ట్రంలో ఉంది. లక్షలాది ఎకరాలకు నీళ్లిచ్చిన చరిత్ర ఈ రాష్ట్రంలో ఉంది. అలాంటి చెరువులకు తూములు, మత్తళ్లు బాగుచేయకుండా, పూడిక తీయకుండా వాటిని పనికిరాకుండా చేసింది సమైక్య రాష్ట్రపాలకులు. అందుకే మనం ఈరోజు చెరువుని కన్నతల్లి అని అంటాం. ఇవాళ మనము రజకులకు దోబీ ఘాట్లు కట్టిస్తున్నాము, మేకలకు నీళ్లకి టబ్బులు కట్టిస్తున్నాము. పశువులు కడగడానికి డబ్బులు ఇస్తున్నాము. ఎంత సిగ్గుచేటు? చివరకు తాళ్లల్లో తాళ్లు ఎండిపోతే బోర్లేసి తాళ్లకు నీళ్లు పట్టినటువంటి దుస్థితి దాపురించింది. మెనుకుటిలాగా నీళ్లు లేవు. చెరువులు మటుమాయమై పోయాయి. అందుకే చెరువు ఊరికి కన్నతల్లి. చెరువు మత్స్యకారులకు సంపదనిస్తుంది. చెరువు రజకులకు బట్టలు ఉతకడానికి ఉపయోగపడుతుంది. ఆ చెరువుల్ని, ఆ నాటి మాపూర్వ వైభవాల్ని పునరుద్ధరించుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో 44 వేల చెరువులుంటే దాదాపు 9000 చెరువులను ఈ సారి బాగుచేసుకోవాలని చెప్పి టోకెన్‌గా 2వేల కోట్ల రూపాయలను ఈ బడ్జెటులో కేటాయించాము.

రెండవది, మీడియమ్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్. ఆ రంగాలకు ఇప్పటికే వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టబడ్డాయి. ఏవైతే తక్కువ డబ్బు ఖర్చు పెడితే నీళ్లు వస్తాయో అలాంటి వాటిని కూడా గుర్తించాము. అందులో ప్రధానమైన జిల్లా పాలమూరు జిల్లా.

శ్రీ ఫారుక్ హుస్సేన్ : అధ్యక్షా, అది పాలమూరు జిల్లా కాదు, మహబూబ్‌నగర్ జిల్లా. పాలమూరు జిల్లా అంటే నేను అబ్జక్షన్ చెబుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, చిన్న, చిన్న అంశాలకు సభ్యులు డిస్టర్బ్ చేయకూడదు.

అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ లాంటి ఎత్తిపోతల పథకాల పనులు ఈరోజు మధ్యలో ఆగిపోయాయి. ఈ ప్రభుత్వం వాటిని యుద్ధప్రాతిపదికన చేపట్టడానికి రూ.6,500కోట్లను ఈ సంవత్సరమే ఖర్చు పెట్టడం కోసం కేటాయించింది. అంతేకాదు, ఉత్తర తెలంగాణా జిల్లాల్లో ఉన్న ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు అంచనా ఒకనాడు రూ.16,200 కోట్లు ఉంటే అది ఈనాడు రూ.34,000 కోట్లు అయింది. ఆంజనేయుని తోకలాగా పెరిగిపోతుంది. అయినా దానికోసం కూడా ఈబడ్జెటులో రూ.1800కోట్ల పైచిలుకు పెట్టడమే కాకుండా, దీనికి జాతీయ హోదా కల్పించడానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని విజ్ఞప్తి చేస్తున్నాను.

6.40 సా.

శ్రీ ఈటల రాజేందర్ : ఆనాడు షబ్బీర్ అలీ గారు ఎనర్జీ మినిస్టర్‌గా ఉన్నారు. అయ్యా ముఖ్యమంత్రిగారూ, తెలంగాణా ఏమి పాపం చేసుకున్నది? అని అడిగాం. 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ జిల్లాలో సెంటీసరీ కాలనీని ఏర్పాటు చేసుకున్నారు. సింగరేణి చరిత్ర 120 సంవత్సరాలు కలది. నా సింగరేణి లక్షలమంది బిడ్డలకు అన్నం పెట్టింది. కానీ, ఆ బొగ్గు మనకు రాలేదు. ఆ బొగ్గుతో వచ్చిన కరెంటు తెలంగాణాకు చీకటినిచ్చింది. నాకు తెలిసి సింగరేణికి 53 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంటుంది. కానీ ప్రస్తుతం బొగ్గు దొరకని కోస్తా ప్రాంతంలో విటిపియస్, రాయలసీమలో ఆర్‌టిపిపి, విశాఖపట్నంలో సింహాద్రి ప్రాజెక్టులు పెట్టబడ్డాయి. మనిషికి రక్తనాళాలు ఎంతముఖ్యమో రైతులకు కరెంటు అంత ముఖ్యమని చెప్పినా, ఏం ప్రయత్నం చేశారు? డబ్బులు పట్టుకొని వెళితే సూపర్ మార్కెట్లల్లో కరెంటు దొరుకుతుందా? దొరకదని తెలుసు వారికి. తెలంగాణా వచ్చి ఇంకా నాలుగు నెలలైనా పూర్తి కాలేదు. మా తెలంగాణా మేధావులు అనేక మార్లు ప్రస్తావించారు, ఏపియస్ఇబి ఛైర్మన్‌గా ఎవరుండినారో మీకు తెలుసు, వారి పేర్లు నేను ప్రస్తావించలేను. నార్ల తాతారావు తీగలు మలుపుకుపోయిండు, కె.యల్ రావు కాలువలు మలుపుకుపోయిండు, నాగార్జున సాగర్‌లో కుడికాలువ వంపుకు పెట్టి, ఎడమ కాలువ ఎత్తుకు పెట్టి, డిస్ట్రిబ్యూటర్లను మూసేసి నూజివీడు వరకు నీటిని తీసుకుపోయిన చరిత్ర వారిది. అందుకే కరెంటు కష్టాలు పోవాలని మన ప్రభుత్వం భావిస్తోంది. ఎంత వివక్ష ఉంటుందో చెపితేగానీ తెలియదు. సింహాద్రి ప్రాజెక్టు నూరు శాతం ఆంధ్రకు డెడికేట్ చెయ్యబడింది. కానీ యన్‌టిపిసికి నీళ్లిచ్చింది మేము, కానీ దానిపొగ మింగుతున్నాం. యాష్ ప్లాంటుకు భూములిచ్చింది మేము, కానీ తెలంగాణాకు వచ్చింది 33 శాతమే, మిగిలినది దక్షిణ రాష్ట్రాలకు వెళుతుంది. అందుకే తెలంగాణా ప్రభుత్వం 3 సంవత్సరాల వరకు వేచి చూడకుండా, నా రైతాంగానికి ఏడు గంటల కరెంటు ఇచ్చి ఆదుకోవాలని, పంటలు ఎండి పోతే బతుకెండి పోతదని, తద్వారా ఆత్మహత్యలు పెరిగిపోతాయని, వాటిని నివారించడానికి ప్రాముఖ్యత ఇచ్చి, మొదటి సారిగా జెన్‌కో ఆధ్వర్యంలో రూ.35,000 కోట్లతో 6000 మెగావాట్ల విద్యుత్తు కోసం బిహెచ్‌ఈయల్‌తో ఒప్పందం కుదుర్చుకున్న విషయం అందరికీ తెలుసు. అలాగే ఎస్సార్సీలో భాగంగా యన్‌టిపిసి దాదాపు 4000 మెగావాట్లు ఇస్తామని చెప్పింది, దానికి సగం మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉన్నాయి, కాబట్టి 4000 మెగావాట్లను కూడా అనుకున్న దానికంటే ముందుగా స్థాపించే ఆస్కారం ఉంది. జెన్కో 600 మెగావాట్లు, భూపాలపల్లిలో మరొక 600 మెగావాట్లు, కేంద్రం నుంచి వచ్చే మరొక 300 మెగావాట్ల విద్యుత్తు మొత్తం కలిసి దాదాపు 2000 పైచిలుకు మెగావాట్ల విద్యుత్తు రానున్న సంవత్సరానికి అందుబాటులో ఉండే అవకాశం ఉంది. సందర్భానుసారంగా మనకు ఉండే కొరత నుండి బయటపడే ప్రయత్నం చేస్తున్నాం. విద్యుత్తు ఒప్పందం గురించి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి నేను కూడా వెళ్లాను, వారు 1000 మెగావాట్లే ఇస్తామనంటే, మీకు సమృద్ధిగా వనరులున్నాయి, మీ లాగే మేమూ కొత్త రాష్ట్రంగా ఏర్పడ్డాం, ఎన్ని కష్టాలుంటాయో మీకు తెలుసు, కాబట్టి వాటినుంచి కొంతైనా ఉపశమనం పొందేలాగా చేయండని చెప్పి 2000 మెగావాట్లు ఇవ్వమని కోరాం. 1000 మెగావాట్లకు ఒప్పందం కుదిరింది, మరొక 1000 మెగావాట్లు వచ్చే అవకాశం ఉంది. ఇతర ప్రైవేటు సంస్థలు 150, 200 మెగావాట్లు ఇస్తామని కూడా చెప్పాయి. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారు 4000 మెగావాట్ల క్యారీయింగ్ కెపాసిటీతో ఒక లైన్ వేస్తున్నారు. దాన్ని వార్ధా నుంచి డిచ్చిపల్లికి వేస్తామని నిర్ణయించారు, దానికి భూమికూడా ఇచ్చాం, దానికి కాంపౌండ్ వాల్‌కూడా నిర్మించారు. యుద్ధ ప్రాతిపదికన అలాంటి పనులన్నింటినీ ముఖ్యమంత్రిగారు సమీక్షిస్తున్నారు. 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణా దేశంలోనే 20,000 మెగావాట్ల విద్యుత్తు మిగులు కలిగిన రాష్ట్రంగా అవతరిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

విద్య, వైద్యం అనేవి చాలా ముఖ్యమైన విషయాలు. ఇవి human indicators, ఏ దేశమైనా అభివృద్ధి చెందిందంటే అది మానవ వనరులపైనే ఆధారపడి ఉంటుంది. Which is the richest country అంటే, మానవ సంపద కలిగిన దేశమే గొప్ప దేశమని నేను వందల సభల్లో చెప్పాను. ఎందుకంటే 'పడుచునాడు కన్న పిల్లలన్నా ఉండాలే, పడుచునాడు సంపాదించిన డబ్బు అయినా ఉండాలని' ఊర్లల్లో అంటారు. అంటే ఈ వ్యవస్థలో పిల్లలను ఆస్తిగా భావించాలేగానీ, భారంగా భావించరాదు. కానీ ఆ మానవ సంపద నాణ్యతగా తీర్చి దిద్దబడలేదు. అక్షరాస్యత 70 శాతముందని రాసుకుంటాం, కానీ వారు ఎక్కడి వరకు పోతున్నారు? Today is the Era of genome, today is the Era of Science and Technology. కానీ ఈ జీనోమ్, సైన్స్ అండ్ టెక్నాలజీ యుగంలో ప్రజలకు ఎక్కడ అనుసంధానం చేయబడ్డది? అందుకు విజ్ఞానం కావాలి కదా! ఆ విజ్ఞానాన్ని ఎందుకు అందించలేకపోయారు? కేంద్ర ప్రభుత్వం 50 సంవత్సరాల తరువాత ఎక్కడున్నామో అసెస్

చేసుకొని, లాభం లేదు సుమా అని అనుకొని ఖచ్చితంగా మానవ వనరులను నాణ్యతగా తీర్చిదిద్దుకోవాలని యుపిఏ సర్కార్ డీజిల్‌పైన 2 శాతం పన్ను వేసి దేశంలోని పాఠశాలలన్నింటికీ డబ్బులిచ్చిన చరిత్రను మనం చూస్తున్నాం, ఈ విషయం మా శీనన్నకు తెలుసు. అందుకే ఇటీవల కాలంలో రూసా మొదలైన కార్యకలాపాల ద్వారా డబ్బులు వస్తున్నాయి. కేంద్రం గుర్తించి వాటిని ఇచ్చిన విషయాన్ని మనం మరచిపోవద్దు. ముఖ్యమంత్రిగారు చెప్పారు – తమ్మీ, విద్యపైన పెట్టిన డబ్బులను ఖర్చు క్రింద చూడకుండా, దాన్ని పెట్టుబడి క్రింద చూడాలి అని. అందుకు ఎంతైనా ఖర్చు చేయాలని భావిస్తున్నారు. రూ.25,000 కోట్లు ఖర్చు చేసైనా కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య అందివ్వాలని వారే స్వయంగా ప్రకటించారు. దాన్ని ఏవిధంగా ముందుకు తీసుకుపోవాలనే విషయమై మేము సమీక్షించుకుంటాం. అందుకు మేధావులతో, విద్యావేత్తలతో ఒక కమిటీ వేసుకొని తగు ప్రయత్నాలు చేస్తామని మనవి చేస్తున్నాం.

విశ్వవిద్యాలయాల విషయంలో, తెలంగాణా ఏమి తెచ్చిందని కొందరంటే ..., తెలంగాణా విశ్వవిద్యాలయం, పాలమూరు విశ్వ విద్యాలయం తెచ్చింది. నీ జిల్లాలో ఎన్ని విశ్వవిద్యాలయాలు, నాజిల్లాలో ఎన్ని విశ్వవిద్యాలయాలున్నాయని ఉద్యమించి ఆ నాడు గల్లా పట్టుకొని అడిగింది. దానికనుగుణంగా విశ్వవిద్యాలయాలను ఇచ్చారు, సంతోషం. కానీ, డబ్బులను ఇవ్వలేదు. మంత్రుల సాక్షిగా కడపలోని యోగివేమన విశ్వవిద్యాలయానికి రూ.120 కోట్లకు జీఓ ఇచ్చుకున్నారు. దాంతోపాటు మా శీనన్నకు(నిజామాబాదు జిల్లాలో) కూడా తెలంగాణా విశ్వవిద్యాలయం వచ్చింది, కానీ తట్టెడు మట్టితీయడానికి కూడా డబ్బులు ఇవ్వలేదు. దాని తరువాత మరలా కొట్లాడి తెచ్చుకున్నాం. ఆ విధంగా విశ్వవిద్యాలయాలను కూడా నిర్లక్ష్యం చేశారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయాలకు కేటాయించిన డబ్బులు సరిపోతాయని మేము భావించడంలేదు, ఖచ్చితంగా వాటికి మరికొంత డబ్బులు ఇచ్చే ప్రయత్నం చేస్తాం, వాటిని పరిపుష్టి చేసుకుంటాం. ఆ నాడు జవహర్‌లాల్‌నెహ్రూ గారు భాక్రానంగల్ ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన నాడు ప్రాజెక్టులను మోడరన్ టెంపుల్స్‌గా చెప్పారు. కేవలం ప్రాజెక్టులనే కాక, తెలంగాణా విశ్వవిద్యాలయాలను కూడా మోడరల్ టెంపుల్స్‌గా ప్రభుత్వం భావిస్తున్నది. అందుకే వాటిని పరిపుష్టి చేసుకుంటాం. మా విశ్వవిద్యాలయాలు పోరాట బొడ్రాయిలుగా మారిపోయినాయి. ఆనాడు ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని పోరాట బొడ్డురాయిగా సంభోదించుకున్నాం. మా యాదన్న, నేను 35 మందితో ముఖ్యమంత్రి దగ్గరకుపోయి టెంట్ ఇవ్వమని అడిగితే ఇవ్వలేదు. అధికార పార్టీలో ఉన్న వాళ్లతో వెళ్లి కూడా టెంట్ ఇవ్వమని అడిగాం, కానీ రాత్రిపూట టెంట్ ఇవ్వలేదు. పోరగాళ్లకు టెంట్ ఇవ్వకపోతే ఉద్యమాలు ఆగుతాయా, ఇది అనాలోచిత నిర్ణయమని, ఇది మంచిది కాదని చెప్పినం. అలా విశ్వవిద్యాలయంలో రబ్బరు బుల్లెట్లను గుత్త పట్టుకొని, పోలీసులు వేసిన టియర్ గ్యాస్‌ను గుత్త పట్టుకొని, దాన్ని ముద్దాడి తెలంగాణా ఉద్యమాన్ని నడిపిన మా విద్యార్థుల బతుకులు బాగుపడాలి. తెలంగాణా వస్తే ఏమొస్తదని అంటే, తెలంగాణా వస్తే ఈ గడ్డమీది ఉద్యోగాలు ఈ బిడ్డలకే దక్కుతాయని చెప్పినం. సిబ్బంది పూర్తిగా కేటాయింపులు అయిన తరువాత ఏర్పడిన ఖాళీలను ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న నిరుద్యోగుల యువకులకి తెలంగాణాలో ఉద్యోగాలిచ్చే ఆస్కారం ఉంటుంది. ఖాళీల వివరాలు వచ్చిన తరువాత తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్న అనేక త్యాగాలు చేసిన వారందరికీ ఉద్యోగాలిచ్చే ప్రతిపాదన ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

వైద్యం విషయంలో కూడా ఉస్మానియా, గాంధీ, కింగ్‌కోఠి హాస్పిటల్‌కు ఎవరైనా రూ.100 కోట్ల బడ్జెట్ ఇచ్చారా? నిజాములు పెట్టిన దావాఖానాలు నిర్లక్ష్యానికి నిలువుటద్దాల్లా మిగిలాయి. అలాంటి వాటికి కూడా మేము బడ్జెట్ ఇచ్చుకున్నాం. వైద్యం విషయంలో కొందరు ఇవి ఉంటాయా, పోతాయా అని సందేహం వ్యక్తం చేశారు. ఏవీ పోవు వైద్యం, విద్య రెండు కూడా ప్రభుత్వం ప్రధాన కర్తవ్యంగా భావిస్తుంది. కాబట్టి వైద్యం విషయంలో ప్రస్తుతమున్న 104, 108 సర్వీసులు, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం. యల్ పిజి– లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్ గ్లోబలైజేషన్ల వల్ల మా బతుకులు ఆగమైపోయాయి. ప్రతిదీ ప్రైవేటు మయమైనాయి. ఆ విధంగా కాక విద్య, వైద్య విషయంలో బాధ్యత తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది, అందుకోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చుచేయాలని కూడా భావిస్తోంది. అంతేకాకుండా తెల్ల కార్డుల విషయంలో కూడా నానా యాగీ చేస్తున్నారు, అర్థం చేసుకోలేని వారు నానా రకాలుగా మాట్లాడుతున్నారు. తెలంగాణా వస్తే ఏమొస్తదంటే, తెలంగాణా వస్తే మన ప్రభుత్వం నాలుగు కిలోల బియ్యానికి బదులు ఆరు కిలోల బియ్యమిస్తదని చెప్పాం. పేదలందరికీ కార్డులిచ్చి, గతంలో ఉన్న పరిమితిని తీసేసి కుటుంబంలో పది మంది ఉన్నా 60 కిలోల బియ్యమిస్తుంది. గతంలో ఉన్న రూ.940 కోట్ల బడ్జెట్ ఉంటే దాన్ని దాదాపు రూ.2000 కోట్లకు పెంచాలని యోచిస్తున్నది. నేను తెలంగాణా ప్రజానీకానికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా – ఆ నాడు 14

సంవత్సరాలుగా తెలంగాణా ఉద్యమానికి ఏ విధంగా అండగా నిలిచారో, కేసీఆర్‌ను ఏ విధంగా దీవించారో, రేపు బంగారు తెలంగాణా నిర్మాణంలో అదే విధంగా అండగా, బాసటగా నిలవండి, ఆశీర్వదించండని ఈ వేదిక నుంచి కోరుతున్నాను. తెలంగాణా ఉద్యమం పుట్టిన నాడు కూడా పుబ్బలో పుట్టి, మఖలో మాయమైమవుతుందని అన్నారు, కానీ మఖ లో మాయమైంది ఆ పార్టీలే. ఇవాళ బల్లగుద్ది, గల్లా ఎగరేసి తెలంగాణా రాష్ట్రాన్ని సాధించింది తెలంగాణా ఉద్యమం మాత్రమే. ఆనాడు కేసీర్ గారు – ఈనాటి తెలంగాణా ఎడ్డి, గుడ్డి తెలంగాణా కాదు నైపుణ్యం సంతరించుకున్న వ్యూహాత్మక తెలంగాణా అని రాసుకున్నారు, దాన్ని ఇవాళ విజయవంతం చేశాడు. తెలంగాణా వాళ్లకు పరిపాలించే, విద్యా సంస్థలు నిర్వహించే నైపుణ్యం ఉంటుందా, చదువొస్తదా, బువ్వ వండుకొన వస్తదా, వారికి బువ్వ వండుకొనుడు, బట్ట కట్టుకొనుడు నేర్పింది మేమేనని చెప్పేవారున్నారు. అందుకే నవ్వేవాని ముందు జారిపడొద్దు, గతంలో ఏ విధంగా రాతలు రాశారో టి.విల్లో చూపించారో, ప్రజానీకంలో ఎన్ని అపద్దాలు ఆడింద్రో, వాటిని తొక్కి, పడేసి తెలంగాణాను సాధించుకున్నమో, ఇవాళ కూడా ఆకుట్రలు ఉన్నాయి సుమా, జాగ్రత్తగా ఉండాలి. ఆ పత్రికలు, టి.విల్లో వచ్చే వాటిని నమ్మకండి, ఖచ్చితంగా ఇవాళ నైపుణ్యం సంతరించుకున్న ధైర్యంతో కూడిన తెలంగాణా అని మరచిపోవద్దని తెలియజేస్తున్నాను. అందుకే 29వ రాష్ట్రంగా ఏర్పడిన నవ తెలంగాణా అన్ని రాష్ట్రాలకంటే ముందు నిలవాలని భావిస్తోంది. సంక్షేమ పథకాలే కాకుండా, ఏ నాడైతే నా తెలంగాణా జాతి తమ కాళ్లపై నిలబడి గర్వంగా బతకగలనే స్థాయి వస్తదో, ఆ స్థాయికోసం తెలంగాణా ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నం చేస్తదని, ఆ దిశగా బడ్జెట్ ప్రణాళికలుంటాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈ దేశంలో మొదటగా విద్యుదీకరించబడిన నగరం హైదరాబాదు. వాటి ఆనవాళ్లు కూడా లేకుండా ఇవాళ ఐమాక్స్ థియేటర్లు, ఎన్‌టీఆర్ ఘాట్‌లుంటాయి. ఆ నాడే నిజాం నవాబు విద్యుదీకరించి, సిసి రోడ్లు వేశారు. కానీ, మేము వచ్చి అభివృద్ధి చేశామని చెపుతున్నారు. అయినా, దీన్ని విశ్వనగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. విశ్వనగరంగా ఎదగాలంటే లా అండ్ ఆర్డర్ బాగుండాలి, కాబట్టి పోలీసు వ్యవస్థకు మొదటి జీ.ఓ ద్వారా రూ. 350 కోట్లతో అన్ని హంగులు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వమిది. హైదరాబాదులో పగలు 44 డిగ్రీల ఎండ, సాయంకాలం కాగానే 28 డిగ్రీలతో చల్లదనం ఉంటుంది. హైదరాబాదులో అన్ని అభివృద్ధి చెందాయని, సినిమా సిటీ, ఫార్మాసిటీ, ఐటి సిటీ ఉన్నాయని అంటున్నారని రోషానికి పోయి అప్పటి ముఖ్యమంత్రిగారు విశాఖపట్నంలో ఫార్మాసిటీ పెట్టారు. భర్తమీద కోపంతో బిడ్డను బాయిలో వెయ్యకుండా ఇక్కడే పెట్టమని నవ్వుకుంటూ ముఖ్యమంత్రిగారితో అన్నాం. కానీ అక్కడే పెట్టారు. ఇవాళ వారొచ్చి ఎన్ని బాధలు పడినామో మాకెరుక, ఖరీదైన పౌడర్లు ఉత్పత్తి చేస్తే మాయిశ్చర్ ఎక్కువగా ఉండటం వల్ల విదేశీ మార్కెట్‌లో పోటీ పడటంలేదని మరలా ఇక్కడికే వస్తామని వారు చెప్పారు. మేము తప్పకుండా రమ్మని చెప్పినం. ఐటికి, ఫార్మాకి, ఐటిఐఆర్‌కు కూడా ఇది నిలయం. భారతదేశంలో స్ట్రాటిజికల్ ప్లేస్ హైదరాబాదు, సురక్షితమైన జోన్ హైదరాబాదు. అందుకే ఇక్కడ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన రక్షణ ఎన్ని వ్యవస్థలున్నాయో మనకు తెలుసు. అవి ఆ కోణంలో వచ్చినవే తప్ప ఎవరో పైరవీ చేస్తే వచ్చినవి కావు. హైదరాబాదు ఆ నాడే ఐదవ అతిపెద్ద నగరం. ఇది విశ్వనగరంగా విరాజిల్లడానికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలియజేస్తున్నాను. ఈరోజు బూటు, సూటు, టైలు వేసుకున్న వాళ్లు రావచ్చు, బొకేలు ఇవ్వొచ్చు. కానీ మూసీ నది పక్కల గుడిసెలో ఉన్నవాళ్లే మా ప్రయారిటీ. అడ్డగుట్ట, నామాలగుండు, బీమ్‌రావ్‌వాడ లాంటి బస్తీలుంటాయి హైదరాబాదులో. తెలంగాణా హైటెక్ సిటీ కాదు, బంజారా హిల్స్ కాదు, తెలంగాణా అడ్డగుట్ట, నామాలగుండు, తెలంగాణ చార్మినార్. ఒక ఇంటిలో పది మంది పడుకునే దుస్థితి, నా పాత నగరానికి వెళితే తెలుస్తుంది ఆ బాధ. అలాంటి మురికి కూపాల్లో నివసిస్తున్న నా ప్రజల జీవితాలను మెరుగుపరచడమే తెలంగాణా ప్రభుత్వ ఎజెండా. ప్రస్తుతం ప్రపంచం ఒకవైపు ఉన్నా కూడా, ప్రపంచానికి ఈసాటి మానవులను కూడా ఈ సమాజంలో భాగస్వాములను చేయాలని కృత నిశ్చయం ఈ ప్రభుత్వానికి ఉంది. తెలంగాణా ప్రజానీకానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను – ఈ రంగుల ప్రపంచం ఉంటే ఉంటుంది, కానీ మా పార్టీకి poorest of the poor ప్రజల బాగే మా ఎజెండా అని మనవి చేస్తున్నాను. మాదగ్గరికి ఎంతోమంది వస్తుంటారు, వారు చెప్పే వాటిని వింటాం, పోతుంటాం. మా ఫైనాన్స్ సెక్రటరీ అంటుంటారు, సార్ ఫైనాన్స్ మంత్రిగారి దగ్గరికి ఎప్పుడూ ఇంతమంది రాలేదని అంటుంటారు. చెమట వాసన ఉన్నవాళ్లే వస్తారు అని చెపుతుంటా, చెమటవాసన ఉన్న వాళ్లు, మాసిన బట్టలు వేసుకున్నోడే మా వాడు. గతంలో ఎన్నడూ సెక్రటేరియట్ గేటు తొక్కలేదు, ఇప్పుడు సంతోషంగా వచ్చిపోతున్నారు. ఆ జనాల, ఆ చెమట వాసన వచ్చే, మాసిన జుట్టు, ముతక బట్టలున్న ప్రజల

బతుకులు బాగుచేసేంతవరకు ఈ ప్రభుత్వం నిదురబోదని, ఆ ప్రభుత్వానికి మీరు పూర్తిగా సహకరించాలని, ఆశీర్వదించి, అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తూ, ఈ బడ్జెట్‌పై ప్రసంగించడానికి అవకాశం కల్పించిన మా ఛైర్మన్‌గారికి, మా గౌరవ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా, జై తెలంగాణా.

7.00 సా. శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ప్రధానంగా సుదీర్ఘమైన రిప్లైను ఆర్థికశాఖామాత్యులు రాజేందర్ గారు ఇచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను. ఎందుకు కాంప్లిమెంట్ చేస్తున్నానంటే.. బడ్జెట్ అంటే ప్లాన్, నాన్-ప్లాన్ వివరాలన్నీ కూడా ఇంతకు ముందు నాకు తెలవదు, ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నా, శాసన సభ్యుడిగా ఉన్నా కూడా సందర్భాన్ని బట్టి తెలుసుకున్నానని చెప్పడం చాలా మంచి మాట. సాధారణంగా ఈ రకంగా ఎవరూ ఒప్పుకోరు. రాజేందర్ గారికి మంచి ముఖ్యకార్యదర్శి నాగిరెడ్డి గారు దొరికారు. ఆయన ఒక రూపాయి అటు ఇటు కానివ్వరు. ఎందుకంటే. మేము కలిసి పనిచేశాం కాబట్టి ఆయన గురించి నాకు బాగా తెలుసు.

అధ్యక్షా, బంగారు తెలంగాణ సాధిస్తామని అంటున్నారు. బంగారు తెలంగాణను ఇప్పటికే సాధించాం. దానిని ఇప్పుడు రత్నాల తెలంగాణగా చేయమని కోరుతున్నాను. ఎందుకంటే.. ఈరోజు ఏ రకంగా చూసినా తెలంగాణ వెనుకబడి ఉందని అంటే అది తప్పు అవుతుంది. 1968-69లో తెలంగాణ కావాలన్న కోరిక backward అనే భావనతో. ఈరోజు తెలంగాణ కావాలని అన్నది ఛ్రిజుఖ్రీటఫీ అన్న భావనతో కాదు. Self-respect కొరకు అడిగాము. ఏది జరిగినా, ఎంత అభివృద్ధి జరిగినా self-respect లేనప్పుడు ఇదంతా వృధా. ఆంధ్రా ప్రాంత ప్రజలతో మనకు ఎటువంటి ఇబ్బంది లేదు. పాలకులు మటుకు మమ్ములను కచ్చితంగా ఇబ్బంది పెట్టారనే విషయాన్ని మనం గ్రహించి మాది మేము పాలన చేసుకుంటాం. తెలంగాణలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనేది ప్రజల యొక్క అభీష్టం. ఈరోజు సోనియా గాంధీ గారి గురించి వాళ్లంతా రిఫరెన్స్ ఇస్తున్నారంటే దానిని గ్రహించి నేను ఒక మాటను చెబుతున్నాను. సోనియా గాంధీ గారు తెలంగాణను ఇచ్చే ముందు నేను వారితో కలిసి ఈ వివరాల గురించి చర్చించినప్పుడు ఆమె ఎంత గొప్ప నాయకురాలనేది తెలిసింది. తెలంగాణ ఇవ్వవలసిందే. ఇవ్వాళ వందలాది ఆత్మ బలిదానాలు చూస్తుంటే తెలంగాణ ఇవ్వవలసిందే. మీరు చెబితే వినరా. అన్ని రాజకీయ పార్టీల నాయకులు చెబితే ఆత్మ బలిదానాలు మానుకోరా అంటే మా మాట ఎవరూ వినరు. మీ నోటి నుండి తెలంగాణ ఇస్తామని చెబితే నమ్ముతారు తప్ప ఎవరు చెప్పినా నమ్మరు అని చెబితే అప్పుడు ఆమె మనం ఎన్నికలలో గెలుస్తామా అని అడిగింది. మీరు తెలంగాణ ఇస్తే తప్పకుండా గెలుస్తామని చెప్పడం జరిగింది. ఎప్పుడైనా కాని అభివృద్ధి అనేది ఒక దిక్కు. ఎమోషన్ సెంటిమెంట్ ముందు ఇవన్నీ గాలికి కొట్టుకుపోతాయి. అంటే.. ఆంధ్రాలో ఎలాగైనా పోయింది. తెలంగాణలో కనీసం 10, 12 ఎం.పీ సీట్లు అయినా గెలుస్తామనే నమ్మకం ఆమెకు లేదు. గెలవకపోయినా కాని పిల్లల యొక్క ఆత్మబలిదానాలను చూసి, తెలంగాణ కోరిక యొక్క చరిత్రను చూసి, వీటన్నింటిని చూసి తెలంగాణను ఇవ్వడానికి ఆమె ఏదైతే కీలకపాత్రను పోషించిందో, కేంద్రంలో అన్ని పార్టీలను ఒప్పించిందో, రెండు సభలలో బిల్లు పాస్ కావడానికి ఏ రకమైన రోల్ ప్లే చేసిందో టీవీల ద్వారా మనందరం ప్రత్యక్షసాక్షులం. ఆనాడు బిజేపీని కూడా ఒప్పించే ప్రయత్నం కూడా చేయాల్సి వచ్చి ప్రధానమంత్రి గారు స్వయాన రాజ్యసభలో ఎంత ఇబ్బంది పడ్డారో మనమంతా గమనించాం. కాని, సోనియా గాంధీ గారి యొక్క ప్రత్యేక కమిట్‌మెంట్ ఏదైతే ఉందో తెలంగాణ ప్రజలు ఏళ్ల తరబడి, శతాబ్దాల తరబడి పోరాడుతూ వస్తున్నారు. 1969 ఉద్యమంలో దాదాపు 300 మంది చనిపోతే ఆనాడు ఇందిరాగాంధీ గారు ప్రధానమంత్రిగా ఉండి కేవలం తెలుగువారి మధ్య డివిజన్ వద్దు, సమైక్యంగా ఉంటే బాగుంటుందనే మంచి ఉద్దేశ్యంతోనే ఆమె ఇవ్వలేదు. మా కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేయవద్దు. మేమే ఇచ్చి తీరతాం అనే సహృదయంతో సోనియా గాంధీ గారు ఒక నిర్ణయాన్ని తీసుకున్నారు.

అధ్యక్షా, ప్రత్యేక రాష్ట్రం అయిన తరువాత రాష్ట్రంలో సమర్థులైన అధికారులున్నారు. మన GSDP రేషియో ఏమిటి? మన per capita income ఏమిటి? అలాగే పేదరిక నిర్మూలనలో మనం దేశంలో ఏ స్థాయిలో ఉన్నాం, అలాగే, ఆస్తులు, అప్పుల రేషియో విషయంలో 2004లో మేము అధికారంలోకి వచ్చినప్పుడు 50:100 ఉంటే, మీకు అధికారం అప్పజెప్పినప్పుడు 110:100 ఉంది. ఆ రకంగా అభివృద్ధి జరిగింది. జిఎస్‌డిపి గ్రోత్ రేటు 2012-13 నాటికి 10.16 ఉంది. అప్పుడు గుజరాత్‌లో 9.76 శాతం ఉంది. Poverty Eradication లో 2004వ సంవత్సరంలో 23వ స్థానంలో ఉంటే ఇరోజు మనం మొదటి స్థానంలో ఉన్నాం. దీనికి కారణం కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో సంక్షేమ కార్యక్రమాలను ఏవైతే చేపట్టారో, ఏదైతే శాచ్యురేషన్ అనే వ్యూతో వెళ్లారో దానివల్ల పేదరికాన్ని మనం నిర్మూలించగలిగాము. పేదరికాన్ని చాలా వరకు తగ్గించుకోగలిగామనే మాటను ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 2006 నుండి 2014 వరకు దాదాపు రూ.10వేల

కోట్ల మిగులు బడ్జెట్ ఉంది. 2006 నుండి 2014 వరకు ఎప్పుడూ రెవెన్యూ డెఫిసిట్ లేదు. ఈ రకంగా పరిపాలనను చేయడమే కాకుండా అభివృద్ధిని సాధించడం జరిగింది. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా అది ప్రభుత్వం యొక్క బాధ్యత. మేము ఏదో చేశాము. ఈ అంకెలతో ఈ ప్రభుత్వం differ అయితే చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ఈ అంకెలతో మేము అధికారాన్ని మీకు అప్పజెప్పాం కనుక ఆల్‌రెడీ బంగారు తెలంగాణగా ఉన్న దానిని రత్నాల తెలంగాణగా చేసే ప్రయత్నం చేయమని కోరుతున్నాను. దానిలో కచ్చితంగా మా సహకారం మీకు ఉంటుందనే మాటను నేను మనవి చేస్తున్నాను.

అలాగే, బడ్జెట్ మీద నేను మాట్లాడినప్పుడే దానిలో ఉన్న లొసుగుల గురించి నేను పాయింట్ అవుట్ చేశాను. వాటి గురించి ఏ మాత్రం సంశయం లేకుండా ఆర్థికశాఖ మంత్రి గారు సమాధానం చెప్పారు. వారి ధోరణిలో వారున్నారు. నేను వారిని ఆటంకపరచడం లేదు. వాళ్లను ఇబ్బంది పెట్టడం కూడా కరెక్ట్ కాదు. ఒక్క విషయాన్ని మాత్రం ఈ ప్రభుత్వం గ్రహించాలి. మీ పైన పెద్ద రెస్పాన్సిబిలిటీ ఉంది. మామూలుగా ప్రజలు ఒక సెంటిమెంట్‌తో వేసిన ఓటు అయినప్పటికి కూడా మీ పైన గురుతరమైన బాధ్యతను పెట్టారు. మీరు ఇచ్చిన మేనిఫెస్టోలో మీ కమిట్‌మెంట్స్, మీరు చేసిన వాగ్దానాలను కచ్చితంగా మరువకుండా ఉండాలని నేను కోరుతున్నాను. అపోజిషన్‌లో ఉన్న వారెవరైనా ఏమి కోరతారంటే.. అధికారంలో ఉన్న వారు తప్పు చేయాలి, అలా తప్పులు చేస్తే మేము అధికారంలోకి రావచ్చని భావిస్తారు. మేము ఆ విధంగా ఆలోచన చేయడం లేదు. ప్రజలు మీకు ఐదు సంవత్సరాలపాటు అధికారాన్ని అప్పజెప్పడం జరిగింది. ఒక మూవ్‌మెంట్ ప్రకారం వచ్చిన పార్టీ అని అంటున్నారు కనుక మీ బాధ్యతను సరైన రీతిలో గ్రహించి బంగారు తెలంగాణను రత్నాల తెలంగాణగా మీరు తీర్చిదిద్ది అభివృద్ధిని సాధించాలని ఆలోచిస్తున్నాం. మీరు అదృష్టవంతులు. ఇంకా ఎమోషనల్ మూవ్‌మెంట్స్ వచ్చే అవకాశం ఇక్కడ లేదు. మీకు అడ్డం పడేవాళ్లు ఎవరూ లేరు. టీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన కమిట్‌మెంట్స్ పూర్తి చేయాలని కోరుతున్నాను. తెలంగాణ సాధించడమనేది సమిష్టి పోరాటం వల్ల వచ్చింది. తెలంగాణ రావడంలో అందరి కృషి ఉంది. ఏ ఒక్కరిదో కాదు. దానిలో అందరికంటే ఆత్మబలిదానాలు చేసిన యువకుల పాత్ర ఎంతగానో ఉంది కాబట్టి వారి యొక్క కుటుంబాలను దయచేసి మరవకండి. విద్యార్థులు, యువకులు చేసిన త్యాగాలు వారు ఎంత మొండిగా, ధైర్యంగా ముందుకు వచ్చి చేసినారంటే.. అది అందరూ చేయలేరు. రాజకీయనేతలు రాజకీయపరంగా చేస్తే, విద్యార్థులు, యువకులు స్పందించి, వాళ్లు రియాక్ట్ అయి, వాళ్ల త్యాగాలు, వాళ్ల యొక్క బలిదానాలు, వాళ్లు తిన్న లాఠీచార్జీలు అన్ని, ఇన్ని కావు. అదృష్టవశాత్తు బుల్లెట్లు తగులలేదు. రబ్బరు బుల్లెట్లు మాత్రం వాడారు. 1969 ఉద్యమంలో 300 మంది చనిపోయినా అప్పుడు ఆత్మబలిదానాలు చేసుకొని చనిపోయినా వారెవరూ లేరు. బుల్లెట్లకు బలైన వారు 300 మంది యువకులున్నారు. కనుక ఆ యువకులను మరువకూడదనే మాటను నేను మనవిచేస్తున్నాను.

ఈరోజు విద్యార్థుల ఉద్యమం నడుస్తోంది. విద్యార్థుల ఉద్యమం ఎందుకు మొదలైంది? కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని టీఆర్ఎస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టింది. నేను దానిని తప్పు పట్టడం లేదు. వారిని రెగ్యులరైజ్ చేస్తామని చెప్పగానే యూనివర్శిటీలలో గొడవ మొదలైంది. వాళ్లందరిని రెగ్యులరైజ్ చేస్తే మాకు ఉద్యోగాల సంగతి ఏమిటి? తెలంగాణ వస్తే లక్షల సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయని వారిలో ఆశను రేకెత్తించడానికి రాజకీయ పార్టీలు కారణం అని చెప్పక తప్పదు. ఈరోజు వాళ్లు ఎంత అసంతృప్తితో ఆత్మ విశ్వాసం కోల్పోయారంటే.. ఇక లాభం లేదనుకుంటున్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి సమర్థవంతమైన బ్యూరోక్రసీ తెలంగాణలో ఉంది కాబట్టి దానికేమైనా నార్మ్సను ఫిక్స్ చేయండని అంటున్నాను. న్యాయంగా తెలంగాణకు చెందిన వారు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి రిక్రూట్‌మెంట్ అనేది ఏ రకంగా జరిగింది, రోస్టర్ ఫాలో అయినారా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఫాలో అయినారా, ఎటువంటి కాంపిటీటివ్ ఎగ్జామ్ లేకుండా, ఎటువంటి ప్రొసీజర్ లేకుండా నియామకం చేసుకున్నారు. ఈ కాంట్రాక్టు సిస్టం రావడమే దరిద్రం. కాంట్రాక్టు సిస్టం రావడమనేది చాలా దురదృష్టకరమైన వ్యవహారం. అది రాను, రాను పెరుగుతూ పోయింది. ఏదో 500, 100 మందితో, 1000 మందితో స్టార్ట్ అయి లక్షల సంఖ్యలో కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాలు చేస్తున్నారు. ఆ కాంట్రాక్టు సిస్టం స్టార్ట్ అయి కూడా చాలా కాలమైంది. వారిని ఈరోజు రెగ్యులరైజ్ చేయాలంటే చాలా సమస్యలున్నాయి. రెగ్యులరైజ్ చేయకుండా ఉండాలంటే, గత 25, 30 సంవత్సరాల నుండి వారు ఉద్యోగాలు చేస్తున్నారు. అయితే, బేసిక్‌గా రిక్రూట్‌మెంటే తప్పుడు వ్యవహారంగా జరిగింది కనుక వారిలో నిజంగా తెలంగాణ వారుంటే వారిని గుర్తించండి. తెలంగాణ విద్యార్థులు, యువకులు ఎంతటి చక్కటి మర్యాదపూర్వకమైన కోరికను కోరుతున్నారంటే.. ఉద్యోగాల నియామకం కోసం పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా నోటిఫికేషన్ ఇచ్చి రిక్రూట్‌మెంట్ చేయమని కోరుతున్నారు. ఆలస్యం చేసుకుంటూ పోతే మాకు ఏజ్ బార్

అయిపోతుంది. మేము ఇబ్బందులకు గురవుతాము కాబట్టి దానికొరకు మీరు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను ఏర్పాటు చేసి లేకపోతే ఏదో విధంగా తాత్కాలికంగానైనా అవకాశం ఉన్న మేరకు ఏదైనా కమీషన్‌ను వేసి తెలంగాణ ఇంక్రిమెంట్‌ను ఏ విధంగానైతే అనౌన్స్ చేశారో అదే విధంగా తెలంగాణ రిక్రూట్‌మెంట్ అని అనౌన్స్ చేయమని కోరుతున్నారు. ఎందుకంటే.. ఇంకా ఆరు నెలలు ఆలస్యం చేస్తే వాళ్లు ఏజ్ బార్ అవుతుంది. అప్పుడు ఏజ్ రిలాక్సేషన్ ఇవ్వడానికి మరల సమస్య వస్తుంది. దానిని కూడా దృష్టిలో పెట్టుకోవాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. దానిపైన త్వరగా స్పందించి విద్యార్థుల యొక్క ఆందోళనను ఒక కొలిక్కి తెచ్చే ప్రయత్నం చేయవలసిందిగా నేను మనవి చేస్తున్నాను.

రెవెన్యూ రిసీప్ట్స్ గురించి, ఎఫ్ఆర్‌బిఎం గురించి నేను పోదలచుకోలేదు. ఎందుకంటే ఇది కేవలం ఐదు నెలలకు సంబంధించిన బడ్జెట్ కాబట్టి. మీరు పెట్టిన రెవెన్యూ రిసీప్ట్స్ వస్తాయో, ఫిసకల్ డెఫిసిట్ ఏ విధంగా వస్తుందో, ఈ ఫిగర్స్ అన్నింటికి చూపించి ఉంటే, ఈ ఐదు మాసాలలో ఎంత రెవెన్యూ వచ్చిందో, ఎంత ఖర్చు అయిందో చెప్పి ఉంటే ఈ బడ్జెట్ మీద మేము డిస్కస్ చేయడానికి స్కోప్ ఉంటుంది. But any way, we wish you all the best in your endeavour. దానిలో ఎటువంటి అనుమానం లేదు. లక్ష కోట్లు దాటి బడ్జెట్ పెట్టుకోవాలని అనుకోవడం మాత్రం సదుద్దేశం కాదు. మేము దానిని రాద్ధాంతం చేయదలచుకోలేదు. కాని మేము అడిగిన ప్రశ్నలకు సరైన జవాబు రాలేదు. ఈ ఐదు నెలల్లో మీరు ఏదైతే బడ్జెట్ అలొకేషన్ చేశారో దానిని ఖర్చు పెట్టగలుగుతారన్న నమ్మకం కూడా నాకైతే లేదు. తెలంగాణ రాష్ట్రం మొదటి బడ్జెట్ మీద ఈరోజు ఇంత మంచి డిస్కషన్ జరుగుతుంటే ముఖ్యమంత్రి గారు సభలో లేకపోవడం చాలా బాధాకరమైన విషయమనే మాటను నేను మనవి చేస్తున్నాను. ఇది దురదృష్టం. అలాగే, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్లో కొన్ని కమిట్‌మెంట్స్ ఇచ్చారు. ఉదాహరణకు, ప్రాణహిత-చేవెళ్ల, బయ్యారం స్టీల్ ప్లాంట్, First right on Singareni Collieries Company Limited and additional power from the Government of India at affordable prices, అలాగే, తెలంగాణలో రైల్ కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు గురించి మా ప్రభాకర రావు గారు మాట్లాడేటప్పుడు కొంత వివరంగానే చెప్పారు. ప్రధానంగా బడ్జెట్‌లో ప్లాన్, నాన్-ప్లాన్ కేటాయింపులు సమానంగా చేశారు. సమానంగా ఏ విధంగా చేయగలిగారని అడిగితే రాజేందర్ గారు బ్రహ్మాండమైన జవాబు చెప్పారు. ఫ్యాక్ట్స్, ఫిగర్స్ ఫ్యాక్ట్ కాదని. ఫ్యాక్ట్ కాదని అనలేము కాని, ఫిగర్స్ తక్కువ. వారు చాలా చక్కగా రాజకీయపరమైన జవాబు చెప్పారు. నిజంగా రాజేందర్ గారిని అభినందిస్తున్నాను. కాని, మనం కొట్లాడుకోవడానికి ఇది సందర్భం కాదు. Wait and see and we have to give them an opportunity. మీరు అధికారంలోకి వచ్చి కేవలం ఐదు మాసాలే అయింది. మీరు నెక్స్ట్ బడ్జెట్ దాకా ఎంత మార్పు వస్తుంది? ఎ రకంగా వస్తుంది? ఇంత పెద్ద బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికి ఈ ఐదు నెలల్లో మీరు ఏమి ఖర్చు పెట్టారో చెప్పండి. ప్లాన్ ఎక్స్‌పెండేచర్‌ను చూపించండి. నాన్-ప్లాన్ తప్పదు. సిబ్బందికి జీతాలు ఇవ్వక తప్పదు. కనుక వీటన్నింటిలో విమర్శించడానికి కాదు. ప్రాక్టికల్‌గా మాట్లాడుతున్నాను. అవ్వన్నీ చూపించి ఉంటే ఇది ఎలా పొంతన ఉంటుందని మేము అడగాల్సింది. కేవలం ఒకటే యాస్పెక్ట్ ఉంది. మొన్నటి వరకు మనది యునైటెడ్ స్టేట్. ఈరోజు డివైడ్ అయ్యాం. ఏ మాత్రం తెలంగాణ ప్రాంతానికి నష్టం జరగకూడదనే భావనతో మాట్లాడుతున్నాం. ఆంధ్రా పారిశ్రామికవేత్తలను అప్పుడున్న ముఖ్యమంత్రులు ప్రెజర్ చేసి వైజాగ్, అక్కడకు, ఇక్కడకు పంపిస్తే మరల మేము ఇక్కడకు వస్తాం అనే మాటను మీతో వాళ్లు మాట్లాడుతున్నారు. అది శుభ పరిణామం. ఈ ప్రభుత్వాన్ని నేను ఒక్కటే చెబుతున్నాను. పెట్టుబడులు పెట్టాలని మన ముఖ్యమంత్రులు వేరే దేశాలకు వెళ్లి రిక్వెస్ట్ చేస్తున్నప్పుడు, ఆంధ్రా వాళ్లు ఇండస్ట్రియల్ పరంగా ఇక్కడకు వచ్చి ఇన్వెస్ట్ చేస్తామంటే we should welcome it. తెలుగు జాతిలో ద్వేషం పెరగకూడదనేది నా కోరిక. జియోగ్రాఫికల్ డివిజన్ అయింది. జియోగ్రాఫికల్ డివిజన్ ఎందుకు అవసరం ఉందంటే.. మనలను ఫస్ట్ గ్రేడ్ సిటిజన్స్‌గా వాళ్లు ట్రీట్ చేయలేదు. వాళ్లు చాలా ఇబ్బందులు పెట్టారు. వాళ్లకు తొత్తులుగా ఉన్న వారికే ప్రాధాన్యత లభించేది. ఏ ప్రభుత్వంలో ఇలా జరిగిందనేది నేను పోదలచుకోలేదు. ఏ నాయకుడు అన్న విషయానికి కూడా నేను పోదలచుకోలేదు. దానికి వ్యతిరేకంగా మనం తెలంగాణ పోరాటం చేశాం. సమిష్టిగా అందరం కలిసి చేశాం కనుక ఇప్పుడు నేను అనేది ఏమిటంటే.. ఈ రాష్ట్రం డెవలప్ కావాలి. ఈ రాష్ట్రం గురించి మనం ఏ రకమైన మాటలు మాట్లాడుకుంటున్నామో మాట్లాడడం మీ వంతు అయింది. వినుడు మా వంతు అయింది. మేము విని ఒక పరిమితి వరకు వెయిట్ చేయడానికి సిద్ధంగా ఉన్నామనే మాటను మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఏమున్నా అందరి లక్ష్యం ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చెయ్యాలి, మనం ఏ విధంగా ముందుకు పోవాలనేదే ప్రధానమైన లక్ష్యం. తరువాత,

ముఖ్యమంత్రి గారు సభకు వస్తారేమో, కొన్ని అంశాలను అడుగుదామని అనుకున్నాను. ఎం.ఎల్.సీల సెక్యూరిటీ గురించి నిన్న గూడా డిస్కస్ చేయడం జరిగింది. హోం మినిస్టర్ గారు కూడా సభలో లేరు. ఎం.ఎల్.సీ ల సెక్యూరిటీ గురించి ఛైర్మన్ గారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. వారు కూడా ముఖ్యమంత్రి గారితో మాట్లాడితే చేస్తామని చెప్పారని తెలిపారు. కాని, ఇంతవరకు ఏమి జరగలేదు. ముఖ్యమంత్రి గారు ఇదే సభలో గవర్నర్ అడ్రస్ పైన వారు మాట్లాడినప్పుడు వారి రిప్లైలో మమ్ములందరిని, ఈ సభను చాలా పొగిడారు. We are so grateful to him. కానీ, ఏమి జరగడం లేదు. రూపాయి పెరగలేదు. గౌరవం పెరగకపోగా తగ్గిపోతుంది తప్ప ఏమి జరగడం లేదు. వారు అన్న మాటను ఏమైనా మర్చిపోయారా? లేకపోతే ఇంకా ఏమైనా ఇబ్బందులున్నాయా అని కనుక్కుందామని అనుకున్నాను కాని దురదృష్టవశాత్తు వారు సభలో లేరు.

అదే విధంగా బీడీ వర్కర్లకు జీవన భృతిని ఇస్తామన్నారు. దాని గురించి ఇంతవరకు చప్పుడు లేదు. వారి గురించి బడ్జెట్‌లో పెట్టలేదు. బీడీ వర్కర్లు మామూలు వర్కర్లు కాదు. వాళ్లు చేసే వృత్తి వల్ల వాళ్లు టిబీకి గురయ్యే అవకాశాలున్నాయి. ఈ ప్రభుత్వం మేనిఫెస్టో ద్వారా కమిట్‌మెంట్ ఇచ్చిన రూ.1000ల భృతిని వెంటనే వారికి ఇప్పించే ప్రయత్నం చెయ్యాలనే మాటను నేను మనవి చేస్తున్నాను.

మరొక అంశం.. మేము ఉద్యమాల నుంచి వచ్చిన ఒక పార్టీ అని అన్నారు. ఇది చాలా కరెక్ట్. కాదనడం లేదు. కాని మూవ్‌మెంట్ నుండి వచ్చిన వాళ్లు ప్రజల యొక్క సంక్షేమం, న్యాయం, పద్ధతులలో ఆలోచన విధానం వేరేగా ఉంటుంది. కాని కొన్ని చోట్ల స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఏ మాత్రం గౌరవం లేకుండా పోతుంది.

**7.20 సా.** అధ్యక్షా, అనేక జిల్లాలలో ZPTC లలో చాలా పక్షపాతంగా వ్యవహరించడం జరుగుతున్నది. పక్షపాతమంటే కాంగ్రెస్ జడ్‌పిటిసి, ఎమ్‌పిపి ప్రెసిడెంట్లను కించపరచడమనే కాదు దురదృష్టమేమంటే మీ పార్టీ నుండి గెలిచిన వారికి కూడా గౌరవం లేదు. అక్కడ కూడా ఎమ్ఎల్ఏల జోక్యం ఎక్కువైంది. వారి యొక్క ప్రాధాన్యత, వారికుండే రాజ్యాంగపరమైన హక్కులతో ఈ విధంగా చేస్తున్నారు. అయితే, ప్రజాస్వామ్య వ్యవస్థ ఎప్పుడైతే దెబ్బతింటుందో, ప్రజాస్వామ్య వ్యవస్థ మీద ప్రజలకు నమ్మకం పోయిన తరువాత రాజకీయాలలో మిగిలేదేమీ లేదని మనవి చేస్తున్నాను. ఇంత ambitious బడ్జెట్ ఇచ్చి, finally, these estimates are contingent on the State Government realizing the ambitious additional mobilization and receipts of the Budget grants from the Government of India అన్నారు. ప్రభుత్వం కోరుకున్నట్లు, ప్రతిపాదించిన విధంగా గ్రాంట్లు వస్తే, మేము చేయగలుగుతామని అన్నట్లుగా నాకు అర్థం అయింది. కానీ, ఏ రకంగా గ్రాంట్లు తెచ్చుకుంటారో తెచ్చుకోండి. మాకు సంతోషమే. కానీ, ప్రజల యొక్క ఆశలు, కోరికలు తీర్చకుండా ఈ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను భంగపరచి తెలంగాణా ప్రజలు అసంతృప్తికి గురి కావడమనేది ఎవరికీ మంచిది కాదు. మేము ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి, మేము అటువంటి దురాలోచన చేసేవాళ్లము కాదు. తెలంగాణాలో ఉన్న ప్రజలకు, ముఖ్యంగా అట్టడుగున ఉన్న బడుగు, బలహీన వర్గాల వారికి చక్కని జీవితం కలిగించే అవకాశం లభించాలని కోరుకుంటున్నాము. ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయగలిగితే ఇబ్బంది ఉండదనే మాట తెలియచేస్తున్నాను. మేమే తెలంగాణా తెచ్చాము అని మీరు అనుకుంటే మాకేమీ ఇబ్బంది లేదు. వాళ్లు కాకుండా వేరే వాళ్లంతా తెలంగాణా ద్రోహులంటే మాత్రం దానిని ఈ ప్రభుత్వ విజ్ఞతకే వదిలేస్తున్నాను. మేము మాత్రం ఏం చేశామనేది మాకు తెలుసు. ఇదొక సమష్టి ఉద్యమం క్రింద కలిసి చేశామని అనుకుంటున్నాము. ఒక కమిట్‌మెంట్ కొరకు మానవ బాంబు లాగా కొంతమంది తాము ఎవరో తెలియకపోయినా, తమ ప్రాణం పోగొట్టుకుని పది మందిని చంపడానికి ప్రయత్నం చేస్తారు. ఒక కమిట్‌మెంట్ కొరకు చాలామంది బయటకు రాకుండా లోలోపల ఏదో రకంగా తెలంగాణా కొరకు త్యాగం చేసిన ప్రజలు కొంతమంది వ్యక్తులు ప్రత్యక్షంగా కనబడిన వారికంటే కూడా గొప్పవారని మనం గ్రహించాలి. కొంతమంది పబ్లిసిటీ కొరకు చేయరు. మంచి పేరు, మరేదో సాధిద్దామని చేయరు. వారి కార్యసాధన తెలంగాణా అని మరొకసారి మనవి చేస్తున్నాను. సోనియాగాంధీ గారు తెలంగాణా ఏ పరిస్థితులలో ఇచ్చారో మనందరికీ తెలుసు. ఏ క్యాలిక్యులేషన్‌లోనైనా తమకు అన్నివిధాలా నష్టం జరుగుతుందని తెలిసినా కూడా తెలంగాణా ప్రజల దశాబ్దాల కోరికను తాను 2004లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే తపనతో యువత యొక్క ఆత్మబలిదానాలను చూసి చలించిపోయి తెలంగాణాను ఇచ్చిన మాట వాస్తవం. దీనిని గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా పదే పదే చెప్పడం జరిగింది. గవర్నర్ అడ్రస్‌లో కూడా ఈ ప్రస్తావన రాలేదు అని అన్నప్పుడు సందర్భం వచ్చినప్పుడు నేను ప్రస్తావిస్తాను అని ముఖ్యమంత్రిగారు అన్నారు. కానీ, బడ్జెట్‌లో కూడా ముందు ప్రస్తావనలో కూడా ఎక్కడా సోనియాగాంధీ, యుపిఏ ప్రభుత్వ ప్రస్తావన రానందుకు మేము

చింతిస్తున్నాము తప్పు తప్పు పట్టే పని చేయడం లేదు. అది ప్రభుత్వ విజ్ఞతకే వదిలేస్తున్నాను. ఈ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను పూర్తిచేయాలని మనవి చేస్తున్నాను. నేను చివరగా చెప్పేది బంగారు తెలంగాణాను ఈ ప్రభుత్వానికి అందించాము, దానిని రత్నాల తెలంగాణా చేయండి అని చెబుతున్నాను. ఈ ప్రభుత్వం చేసే ప్రతి పాజిటివ్ పనికి మా సహకారం తప్పకుండా ఉంటుందన్న మాట తెలియచేస్తున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి : ఆర్థిక శాఖా మంత్రిగారైన శ్రీ ఈటల రాజేందర్ గారికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. వాస్తవానికి బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత సభలో దాదాపు 20, 25మంది వారివారి అభిప్రాయాలను తెలియచేశారు. సాధారణంగా మంత్రులు కూర్చుని ఏ ఏ పార్టీ వారు ఏం మాట్లాడారనే వివరాలు రాసుకుని అందుకు రిప్లై ఇస్తారు. కానీ, మంత్రిగారు ఇవాళ రిప్లై ఇవ్వాలి తరువాత మళ్లీ మేము క్లారిఫికేషన్స్ అడుగుతాము. కానీ, మంత్రిగారు రిప్లై ఇవ్వడం మరచిపోయారు. సరే, మేము ఎక్కువ తక్కువ మాట్లాడవచ్చు, పెద్దలు మంత్రిగారిని ఏమీ అనడం లేదు గానీ, కొన్ని విషయాలకు మాత్రం వారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. 1200మంది ఆత్మహత్యలు చేసుకున్నారు కానీ, 450మంది అని పెట్టారు అని అడిగాము. మొట్టమొదటి శాసనసభలో 1200మంది ఆత్మహత్య చేసుకున్నారు, వారికి ఆత్మశాంతి కోసం తీర్మానం చేయడం జరిగింది. కేసీఆర్ గారి నాయకత్వంలో ఈ రాష్ట్రప్రభుత్వం 1200 ఫిగర్ వాడారు కాబట్టి ఆ అంకెకు మేము డిమాండ్ చేశాము. సరే, ప్రభుత్వం 450 అని పెట్టింది. కొందరు మంత్రులు మధ్యలో లేచి లేదు మేము 1200 అన్నామని అన్నారు, అయితే ఆ సంఖ్య ఆర్థిక శాఖా మంత్రిగారి నోటి నుండి వస్తుందని వేచి చూస్తున్నాము. కనీసం ఇప్పటికైనా ఈ విషయంపై వారిని స్పందించమని నేను కోరుతున్నాను.

తెలంగాణా విశ్వవిద్యాలయం గురించి కొన్ని విషయాలు నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను. సమైక్య పాలనలో తెలంగాణా విశ్వవిద్యాలయానికి అన్యాయం జరిగిందని, కడప విశ్వవిద్యాలయానికి వంద కోట్లు కేటాయించి, తెలంగాణ విశ్వవిద్యాలయానికి కేటాయింపులు తక్కువగా ఉండడంతో, తెలంగాణా విశ్వవిద్యాలయానికి అన్యాయం జరిగిందని పార్టీలకతీతంగా మనందరం మాట్లాడుకున్నాము. కానీ, దురదృష్టమేమిటంటే, తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా, రూ.24కోట్లు పెట్టారు, దానిని వంద కోట్ల రూపాయలకు పెంచే ప్రకటన చేస్తారని నేను ఆశిస్తున్నాను. నిజాం షుగర్స్ గురించి గతంలో ప్రభుత్వాలు ఏ విధంగా ఆలోచించాయి, మంచిదేనా, కాదా అని చర్చిస్తే అది వేరే అంశమవుతుంది. కానీ, ఎన్నికల సందర్భంగా మనం మాట్లాడుకున్నాము. ఎన్ఎస్ఎఫ్ (నిజాం షుగర్స్) షుగర్స్ ఆసియా ఖండంలోనే పెద్ద ఫ్యాక్టరీ. బోధన్, మెట్‌పల్లి, మెదక్‌లలో మూడు ఫ్యాక్టరీలు ఉన్నాయి. దీనిని ఖచ్చితంగా టేకోవర్ చేయాలని స్వయానా ముఖ్యమంత్రిగారు మా జిల్లా సమీక్షకు వచ్చినప్పుడు చెప్పారు. కాబట్టి దానిని టేకోవర్ చేస్తారా? పాత అగ్రిమెంట్లనే నడిపిస్తారా? అనేది ఈ మాసంలోనే నిర్ణయం తీసుకోవాలి. ఇప్పుడు మనం నిర్ణయం తీసుకోకపోతే, వచ్చే సీజన్‌కు షుగర్‌కేన్ ఉండదు. ఆ ఫ్యాక్టరీ ఉండదు. ఎన్‌సిఎస్ఎఫ్ ఫ్యాక్టరీ పరిస్థితి అది. దానికి కూడా ప్రభుత్వ పాలసీ ఏమిటనేది చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎన్‌సిఎస్ఎఫ్ (నిజామాబాద్ కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ) గురించి చెప్పాలంటే పది సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్నది. అది ఖాయిలా పడిన పరిశ్రమ. రూ.20కోట్లు పెట్టాలని రిప్రజెంటేషన్ కూడా ఇచ్చాము. దానిని ప్రభుత్వం నడిపిస్తుందా లేదా 95 కోపరేటివ్ చట్టం క్రింద వారినే నడిపించుకోమంటారా దాని మీద కూడా ఈ బడ్జెట్‌లో పాలసీ నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

తెలంగాణా ఉద్యమాన్ని తమ భుజస్కంధాలపై వేసుకున్న ఉద్యోగస్తుల పాత్ర మనం మరువలేనిది. వాళ్లకు పి.ఆర్.సి. ఇస్తామని ప్రభుత్వం ప్రకటన చేసింది. కానీ, ఇంతవరకు చేయలేదు. దీనికి ప్రభుత్వ కారణాలేమైనా ఉండవచ్చు. 3,20,000 మంది ఉద్యోగస్తులు, 2 లక్షలమంది పెన్షనర్లు దాదాపు 6 లక్షలమంది ఉద్యోగులు ఉన్నారు. వారికి తక్షణమే పి.ఆర్.సి. ఇవ్వాలని నేను కోరుతున్నాను. హైదరాబాదులో ఆస్తిపన్ను రూ.4,000వరకు మినహాయింపు గురించి హైదరాబాదు మున్సిపల్ (GHMS) కార్పొరేషన్ ఒక తీర్మానాన్ని పాస్ చేసి ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఈ బడ్జెట్ లోపల నిర్ణయం తీసుకుంటేనే ఇది అమలు అవుతుంది, కాబట్టి, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని నేను కోరుతున్నాను. తెలంగాణాలో ఎక్కువమంది బీడీ కార్మికులు ఉన్నారు. ముఖ్యంగా మెదక్, నిజామాబాదు జిల్లాలలో దాదాపు 7 లక్షలమంది ఉన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఎంతమంది ఉన్నారో, అందులో 70 శాతం ఈ రెండు జిల్లాలలో ఉన్నారు. వాళ్లకు వెయ్యి రూపాయల జీవన భృతిని ఎన్నికల ముందు ప్రకటించారు. అదృష్టం కొద్దీ మొదటి క్యాబినెట్ సమావేశంలోనే కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది. కానీ, ఈ బడ్జెట్‌లో దానిపై ఎటువంటి ప్రస్తావన లేదు. కాబట్టి, ఇప్పటికైనా ఈ విషయంపై మంత్రిగారు

సమాధానమిస్తారని ఆశిస్తున్నాను. వాళ్లకు కనీసం 20 రోజులైనా పనిదినాలు ఉండాలనేది వాళ్ల డిమాండ్. గత ప్రభుత్వం జి.వో. 41 ఇచ్చింది. దాని ప్రకారం కనీస వేతనం క్రింద రోజుకురూ.130లు ఇవ్వాలి. కానీ, కెసిఆర్ గారు ఎన్నికల ముందు రూ.130లు చాలవు, రూ.150లు ఇవ్వాలని చెప్పారు కాబట్టి, ఇప్పుడు వారే ముఖ్యమంత్రి కాబట్టి ఈ అమౌంట్‌ను పెంచుతారని ఆశిస్తున్నాను.

రైతు ఋణ మాఫీ విషయానికి వస్తే, రైతు అకౌంట్లలో రూ.4,200కోట్లు జమ చేశారు. అందుకు నేను ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. కానీ, వాస్తవ పరిస్థితి ఏమంటే, 25 శాతం రైతు ఋణమాఫీ చేస్తూ, బ్యాంకర్లు వడ్డీ కట్ చేస్తున్నారు. రైతుకు దాదాపు ఒక లక్ష రూపాయలు లోను ఉంటే, ప్రభుత్వం రూ.25వేలు బ్యాంకులో జమ చేస్తే అందుకు బ్యాంకు వాళ్లు ఇంట్రస్ట్ కట్‌చేస్తే, రైతుకు రూ.15,000లు మిగులుతోంది. నాబార్డు రూల్సు ప్రకారం 30 శాతం పెంచవచ్చు. 30 శాతం పెంచితే బ్యాలెన్స్ ఉన్న రూ.15,000 మరియు రూ.30,000లు కలిపితే మొత్తం రూ.45,000లు అవుతుంది. 55 శాతం ఇస్తున్నారా, 45 శాతం ఇస్తున్నారా అనేది వేరే సంగతి, ఎంత ఇచ్చినా ఆ మేరకే రైతుల నుండి సంతకాలు తీసుకోమని విజ్ఞప్తి చేస్తున్నాను. కానీ, క్షేత్రస్థాయిలో మాత్రం లక్ష రూపాయలు లోను ఉంటే, ప్రభుత్వం వారు ఇచ్చిన రూ.25,000లను వడ్డీ కింద మినహాయిస్తూ, బ్యాంకు వాళ్లు మిగతావన్నీ కలుపుకుని లక్షా ముప్పైవేలకు డాక్యుమెంటేషన్లు తయారు చేయించి సంతకాలు తీసుకుంటున్నారు. ఇది కరెక్ట్ కాదని బడ్జెట్‌పై నా ప్రసంగంలో కూడా మాట్లాడాను. మంత్రులు మాత్రం లేదు నేను అబద్ధం చెబుతున్నానని అన్నారు. నిజమా, కాదా అనేదానిపై మంత్రిగారు క్లారిటీ ఇస్తే బాగుంటుందని ఆశిస్తున్నాను. రైతులకు ఇచ్చిన అమౌంట్ మేరకు సంతకాలు తీసుకోండి, లేదా ఎంత అవుతుందో రైతులకు చెప్పి సంతకాలు తీసుకోండి అంతేగానీ, బ్లాంక్ పేపరుపై సంతకాలు తీసుకోవడం మాత్రం కరక్ట్ కాదని నేను తెలియచేస్తున్నాను. ఒక రైతుగా నేను వాస్తవమే చెప్పాను. ఒకవేళ నేను తప్పు చెబితే మంత్రిగారు క్లారిఫై చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.93,000 అని చెప్పారు. దేశ తలసరి ఆదాయం రూ.74,000లు అని అన్నారు. నేనంత ఘనంగా చదువుకోలేదు. కానీ నాకున్న పరిమిత జ్ఞానంతో నాకర్థమైంది ఏమంటే, రూ.93,000లు కరెక్ట్ అయితే బడ్జెట్ పుస్తకంలో ఇది వాస్తవానికి విరుద్ధంగా ఉన్నదని ఎందుకు ప్రింట్ అయింది? అంటే, ఈ ప్రభుత్వానికే అనుమానం ఉన్నది. గత ప్రభుత్వం అంటే సమైక్యంలో ఉన్నది, మనల్ని కన్విన్స్ చేసి లేదా కన్ఫ్యూజ్ చేసి ఆ విధంగా రాశారు అనుకోవచ్చు. కానీ, మన తెలంగాణా మనకు వచ్చినాక, మన అధికారం మనకు వచ్చినాక ఈ విధంగా వ్రాస్తే ఎలా? నిన్నటిదాకా తెలంగాణా వెనకబడి ఉన్నదని అన్నాము. కానీ, తెలంగాణాలోని పది జిల్లాలలో 9 జిల్లాలు బిఆర్‌జిఎఫ్ కింద వచ్చాయి. తలసరి ఆదాయం రూ.74,000లు కంటే తక్కువ ఉంటేనే బిఆర్‌జిఎఫ్ నిధులు ఇస్తారు. కానీ, అధికారులు దానిని ఫాలో కాకుండా మళ్లీ రూ.93,000లు తలసరి ఆదాయం ఉన్నదని రాశారు. ఈవిధంగా చూపెట్టడం వల్ల ప్రభుత్వానికి లాభమో, నష్టమో, ప్రభుత్వానికి తెలియకుండా జరిగిందా అనే దానిపై క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను. ఇంకా మాట్లాడవలసింది ఉన్నప్పటికీ, సమయం లేదు కాబట్టి, వీటన్నింటికి మంత్రిగారు సమాధానం ఇస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): شکریہ صاحب۔ Hon'ble Finance Minister has given an extensive reply, لیکن افسوس کی بات ہے کہ اتنی طویل تقریر میں کہیں پر بھی ہم نے بجٹ کے discussion میں جو تقریر کی تھی جن مسائل کو ایوان میں رکھا تھا ان پر کوئی بھی جواب ہم کو نہیں ملا۔ اس لئے میں کوئی اہم بات اس کی تفصیل میں نہیں جاؤں گا مگر کچھ important points ہیں جن پر میں چاہتا ہوں کہ آپ کے ذریعہ منسٹر صاحب ہم کو اس بات کا جواب دیں۔ صاحب! آپ نے پہلی بار ریاست تلنگانہ کی تشکیل اور تقسیم کے بعد بجٹ پیش کیا ہے، ایک طویل بجٹ، ایک لاکھ کروڑ کا بجٹ پیش کیا ہے جس کی وجہ سے میں آپ کو مبارکباد دیتا ہوں۔ آپ نے اس بجٹ میں اقلیتوں کا خیال رکھا، اس لئے کہ جو united Andhra Pradesh کا بجٹ آیا تھا وہ بھی ایک ہزار کروڑ کا تھا، لیکن bifurcation کے باوجود آپ نے ایک ہزار کروڑ کا بجٹ دیا ہے، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں اور ساتھ میں ہم نے جو grievances and problems اور issues جو اقلیتوں کے ہیں ان تمام چیزوں کو بجٹ کے مباحث میں ہم نے آپ کے سامنے رکھا تھا جس میں سب سے اہم جو minority departments ہیں، جو باوجود تلنگانہ کے bifurcation مکمل ہو جانے کے بعد بھی آج اقلیتی محکمے bifurcate نہیں ہوئے ہیں۔ بجٹ کی expeditely ان محکموں کو bifurcate کرنا چاہئے کیونکہ budget allocation جو کیا ہے، بجٹ کو utilize کرنا ہے، وقت بہت کم ہے، مارچ بالکل سامنے ہے اور اتنے کم ٹائم میں budget utilization اور ان تمام confusion کے باوجود اگر بجٹ utilize کرنا ہے تو بڑی بات سمجھوں گا، اور حکومت کی کامیابی سمجھوں گا۔ سب سے بڑا چیلنج اب اس ہزار کروڑ کو utilize کرنے کا ہے۔ اس لئے کہہ رہا ہوں آج اقلیتی محکموں میں کئی برسوں سے تقرر نہیں ہوا۔ جس طرح سے میرے پاس ڈاٹا ہے بی سی، ایس سی، ایس ٹی جو محکمے ہیں اس میں employees پانچ سو ہزار سے زیادہ ہیں۔ اگر اقلیتی بہبود سے تقابل کریں گے تو صرف ایک سو ملازمین ہیں۔ اگر اس چیز پر اس balance کو آپ دیکھیں تو کوئی rocket science کی ضرورت نہیں ہے کہ آپ کو اس بات کو سمجھنے کے لئے کہ بجٹ استعمال نہیں ہو رہا ہے تو ہم اس چیز کو بہت سنجیدگی سے آپ کے سامنے رکھ رہے ہیں۔ اس مسئلہ کو حل کیجئے۔ اس بات کا ایوان کے سامنے clarification دیجئے کہ کتنے time frame میں یہ تقرر ہوگا؟ کون کون سے محکموں میں ہوگا؟ اور اس سے ہٹ کر کہ ہم نے مطالبہ بھی کیا تھا اس سے پہلے کی حکومت کے سامنے اس بات کو رکھا تھا کہ ایس سی، ایس ٹی کا سب پلان ہوتا ہے اسی طرح سے بی سی، ایسے ہی اقلیتوں کے لئے بھی سب پلان ہوتا کہ جو بجٹ ہوتا ہے اس کو loss ہونے نہ دیں، اس کا time utilization ہو اور ان تمام چیزوں کو یقینی بنایا جائے۔

اس سے ہٹ کے صاحب health scheme، اور پھر یہاں پر جو غریبوں کے لئے آروگیا شری اسکیم ہے، اسی lines پر اگر حکومت health scheme کو لے کر آتی ہے، تو ہم اس کا بھی خیر مقدم کریں گے، اور ساتھ میں میں نے بہت ہی اہم emphasize کرتے ہوئے اپنی تقریر میں کہا تھا کہ آروگیا شری اربن ہاؤزنگ خاص طور پر رنگا ریڈی میں سرکاری زمین کافی ہے جہاں پر کوئی dispute نہیں ہے، ہمارے ایم ایل اے کے حلقہ میں زمینات ہیں، وہاں پر حکومت کی اسکیم لائیں، جس طریقہ سے حیدرآباد میں rents بڑھ رہے ہیں، غریب کو بہت مصیبت ہو رہی ہے، غریب کو بہت مشکل ہے، اس کے سر پر چھت نہیں ہیں، کے سی آر حکومت کافی کام کر رہی ہے، کافی huge budget ہے، اگر utilization ہو گا تو ان تمام grievances کو address کر سکتے ہیں، اور پھر ساتھ میں protection of wakf properties، آپ نے 53 کروڑ وقف بورڈ کو دیے ہیں۔

7.40 సా. శ్రీ కాటేపల్లి జనార్థన్‌రెడ్డిః (మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) అధ్యక్షా, గత 60 సంవత్సరాలుగా తెలంగాణా రాష్ట్రం కోసం ఎలాగైతే ఎదురుచూస్తూ వచ్చారో, అదే విధంగా గత ఐదు నెలలుగా తెలంగాణా బడ్జెట్ ఎలా ఉంటుందో అని తెలంగాణా ప్రజలు ఆశించారో, వారు ఆశించిన మేరకు తెలంగాణా ప్రజలు కన్న కలలు నిజం చేసే విధంగా తెలంగాణా రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ది పరచే విధంగా బడ్జెట్‌ని రూపొందించినందుకు ప్రప్రథమంగా ఆర్థికమంత్రిగారిని నేను అభినందిస్తున్నాను. ముఖ్యంగా, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వ్యవసాయపరంగా, పరిశ్రమల పరంగా ప్రత్యేకదృష్టిని పెట్టి అదే విధంగా ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటే ఇటు విద్యాపరంగా, వైద్యపరంగా, ఈ నాలుగు ప్రధానాంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ ముఖ్యంగా కొన్ని సూచనలు మీద్వారా తెలియజేయదలచాను. సామాజిక న్యాయం అని మనం చెబుతూ ఉంటాం.

మిస్టర్ ఛైర్మన్ః బడ్జెట్‌లో మీకు ఏమైనా సందేహం ఉంటే వాటి గురించి అడగండి.

శ్రీ కాటేపల్లి జనార్థన్‌రెడ్డిః అధ్యక్షా, బడ్జెట్ గురించే నేను మాట్లాడుతాను. గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఆర్థికశాఖా మంత్రిగారికి విద్యారంగంపై ఉన్న అభిప్రాయానికి ఒక విద్యాశాఖ ప్రతినిధిగా వారిని నేను అభినందిస్తున్నాను. ఎందుకంటే, అది ఖర్చుకాదు, నిరంతరం రిసోర్స్ అయ్యే పెట్టుబడిగా భావిస్తూ, K.G నుండి P.G వరకు ఉచిత విద్యను ప్రవేశపెడతామన్నారు. ఈ సామాజికన్యాయం అనేది మొదటగా విద్యావ్యవస్థనుండే ప్రారంభం కావాలని నా ఆలోచన. ఈనాడు ఉన్నవాళ్లకి ఒక విద్య లేనివాళ్లకు ఒక విద్య అనేది కాకుండా బడుగు, బలహీన విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్యను అందించలేమనే భావన కలగకుండా మన ప్రభుత్వ విద్యావ్యవస్థను అందరికీ అందుబాటులోకి నాణ్యమైన విద్యను తెచ్చేవిధంగా K.G నుండి P.G వరకు ఉచిత విద్యను వచ్చే సంవత్సరం నుండే తప్పకుండా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని వారిని నేను కోరుతున్నాను. ఉద్యోగులు కూడా తెలంగాణా ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారనే ఉద్దేశ్యంతో ఎవరూ అడక్కుండానే తెలంగాణా ఇంక్రిమెంటు ఇచ్చి, తెలంగాణా రాష్ట్రం వచ్చిందనే గుర్తింపు నిచ్చే విధంగా చేసినందుకు నిజంగా అభినందిస్తున్నాను. అదేవిధంగా, హెల్త్ కార్డుల గురించి జారీచేసిన జి.ఓ.ను తేది. 1.11.2014 నుండి అమలు చేయడం జరిగింది. కానీ, ఇంకా సమగ్రంగా అమలు జరగడం లేదు. కనుక దానికి ఒక రూపకల్పన చేసేవిధంగా హాస్పిటల్స్ వాళ్లతో మాట్లాడి, వాళ్లతో ఒప్పందం కుదుర్చుకుని, తేది 1.12.2014 నుండి అయినా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. అందులో కూడా ఒక ఉద్యోగస్తులుగా మేము కూడా ఉద్యోగుల, ఉపాధ్యాయుల మనోభావాలు తెలుసుకోవడం జరిగింది. ఈ రోజు మీమీద కూడా ఒక అభాండం వచ్చే అవకాశముంది. ఉద్యోగుల, పేదప్రజలకు ఉచితవైద్యం ఇస్తున్నారనే భావన గనుక ప్రజలలో వచ్చినట్లయితే, ఎలాంటి కాంట్రిబ్యూషన్‌కు అయినా ఈ రోజు ఉపాధ్యాయులు, ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారు. వారి హోదాకు తగినట్లు హెల్త్‌కార్డులను అమలు పరచేటట్లు చర్యలు చేపట్టాలని నేను కోరుతున్నాను.

ముఖ్యంగా, ఈనాడు ఉద్యోగులు పదవ PRC కోసం ఎదురు చూస్తున్నారు. దీనిని తేది. 1.7.2013 నుండి అమలు పర్చవలసిన అవసరం ఉంది. PRC కమీషన్ రిపోర్టుకూడా వచ్చింది. కానీ, ఉమ్మడి రాష్ట్రంలో ఈ కమీషన్ ఏర్పాటయ్యింది. ప్రస్తుతం మన రాష్ట్రానికి ఆంధ్రరాష్ట్రానికి కొంత తేడా ఉంది. వాళ్లకు పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలు చేశారు కాబటి అక్కడ పదవీ విరమణ సమస్య లేదు. కానీ ఇక్కడ రిటైర్ అవుతున్న వాళ్లు ఆందోళన చెందుతున్నారు. కాబట్టి పి.ఆర్.సి.ని తేది. 1.7.2013 నుండి అమలు పర్చవలసిందిగా నేను కోరుతున్నాను. ముఖ్యంగా, కాంట్రాక్టు లెక్చరర్లు ఎన్నో సంవత్సరాలనుండి ఉద్యోగ అర్హత వయస్సు దాటిన వాళ్లు, డిగ్రీ పూర్తి చేసి అర్హులైన నిరుద్యోగ విద్యార్థులున్నారు. అదేవిధంగా, ఇన్ సర్వీస్ ప్రమోషన్స్ అని ఈనాడు సర్వీస్ లేకుండా ఉన్న ఉపాధ్యాయులున్నారు. కాబట్టి వీరందరినీ దృష్టిలో పెట్టుకుని, అందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నాను. సాధారణంగా కామర్స్ బ్యాక్‌గ్రౌండు ఉన్న వాళ్లు బడ్జెట్‌ను బాగా ప్రవేశపెడతారు. కానీ, మన ఆర్థికమంత్రిగారు సైన్స్ విద్యార్థి అయినప్పటికీ చాలా చక్కటి బడ్జెట్‌ని ప్రవేశపెట్టినందుకు వారికి మరొక్క సారి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, తెలంగాణా రాష్ట్రం వచ్చిన తరువాత ప్రజలందరూ ఆశించిన విధంగానే మన శ్రీ ఈటల రాజేందర్ గారు స్పష్టమైన బడ్జెట్ మీద ప్రతిపక్షనాయకులు, సభ్యులందరూ వెలిబుచ్చిన అంశాలమీద సవివరంగా వివరణ ఇవ్వడం జరిగింది. దానిలో ప్రధానంగా మా ఆర్థికశాఖా మంత్రిగారు స్వయంగా ఒక అట్టడుగు వర్గం నుండి వచ్చిన బి.సి నాయకుడు. కాబట్టి ఈ బడ్జెట్‌లో మాత్రం చాలామంది అనుకున్నట్లు ఎస్.సి, ఎస్.టి లకు సముచిత రీతిగా బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయి. కానీ, బి.సి లకు మాత్రం ఆ రీతిలో కేటాయింపులు లేవనే ఒక అపప్రద వస్తుంది. కాబట్టి దానిని నివారించే విధంగా మా బి.సి నాయకుడైనటువంటి ఆర్థిక మంత్రి గారు దానిపై స్పష్టమైన వివరణ ఇవ్వవలసిందిగా వారిని నేను కోరుతున్నాను. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు మేము అనుకున్నట్లుగా గతంలో ఏముందంటే మన ప్రభుత్వం యొక్క విధానం కేంద్రప్రభుత్వ ఉద్యోగులతోటి సమానంగా పే స్కేలు ఇస్తామనే మాట చెప్పినాము. ఆ స్కేలుకు అనుగుణంగానే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘనాయకులు సార్, కేంద్రప్రభుత్వ స్కేల్స్ కన్నా మారాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల స్కేల్స్ ఇంకా ఎక్కువగా ఉండేట్లు ఉన్నాయి. కాబట్టి దీని మీద చర్చలు జరుగుతున్నాయి. ఆ చర్చల సారాంశాన్ని బట్టి త్వరలోనే PRC వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ, జనరంజకమైనటువంటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు మా ఆర్థికశాఖా మంత్రిగారికి మరొకసారి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, నేను కొంత సమయం మాత్రమే తీసుకుంటాను. ఈ సభ మర్యాద, హుందా తనం కాపాడడం కోసం నేను రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. మొదటిది ఇప్పటికైనా ముఖ్యమంత్రిగారు వస్తే బాగుంటుంది. తెలంగాణా రాష్ట్రం వచ్చిన తరువాత ప్రప్రథమ బడ్జెట్ ఇది. దీనిని మన ఆర్థిక మంత్రి శ్రీ ఈటల రాజేందర్ గారు ప్రవేశపెట్టారు. విశ్వాసం, ధృఢసంకల్పంతో మాట్లాడిన ఈటల గారి మాటల తూటాలకు నా అభినందనలు. ముఖ్యమంత్రిగారు వస్తే కొద్దిగా బాగుంటుందనేది మా అభిప్రాయం. కానీ, ఆ విషయం మీకే వదిలేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు ఈ బడ్జెట్‌ను పాస్ చేసుకుంటే అనేక రకాలుగా బాగుంటుంది. రెండవ అంశం, సుదీర్ఘ చర్చ జరిగి మనందరి అభిప్రాయంతో భూ ఆక్రమణల పైన ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్ సొసైటీలపైన ఆక్రమణలపైన హౌస్ కమిటీనా, స్టాట్యుటరీ కమిటీ వేయాలా అనేది నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. మనకు సమయం తక్కువగా ఉంది కాబట్టి సాయంత్రం లోపుగా దీనిని ప్రకటిస్తారని మేము ఆశిస్తున్నాము. ఇది సందర్భమా, కాదా అనేది నాకు తెలియదు కాని ఒక హౌజ్ మర్యాద గురించి మొత్తం మెస్సేజ్ వెళ్లిపోయింది. ఇది ప్రభుత్వానికి ఆర్థిక శాఖకు, డబ్బుకు సంబంధించినది. లోటు ఉన్నా వనరులను చేకూర్చుకునే వ్యవహారం. ఎందుకంటే, ఆక్రమణదారుల ఆక్రమణలో ప్రభుత్వ భూములున్నాయి. దీని పర్పస్ violate అయింది. వేలాదికోట్లు ప్రభుత్వానికి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యం. గౌరవ సభ్యులు శ్రీ యాదవరెడ్డిగారు, భూపాల్‌రెడ్డిగారు, ఆమోస్ గారు వేసిన ప్రశ్నమీద జరిగే చర్చ ఇది. మీకు తెలుసు, మీరు ఇచ్చిన రూలింగ్ ప్రకారం మేము ఉన్నాం. ఆ కమిటీ అనౌన్స్‌మెంట్ చేస్తే గౌరవప్రదంగా ఉంటుంది. మాప్రతిపక్షనాయకుడికి ఎంత విశాలహృదయమో చూడండి. బంగారు తెలంగాణా ఇచ్చావు, వజ్రాల తెలంగాణాకు సహకరిస్తామన్నారు. మేము అసెంబ్లీ సెషన్స్ అయిపోయి బయటకు వెళ్లిన తరువాత ప్రజల బాధలు చూడలేక మిమ్మల్ని వ్యతిరేకిస్తాము తప్ప ఆన్ రికార్డ్ బంగారు తెలంగాణా అన్నారు కదా అనే సబ్జెక్ట్ లేకుండా నేను వారిని ఒక పెద్ద మనిషిగా సీనియర్ అని ఆశీసులు కోరారు. ఇటువైపునుండి కూడా మీకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆ దిశలో అడుగులు వేయండని మీరు అన్న మాటల్లోనే ఇది పల్లె కన్నీటి వ్యథల గోరేటి వెంకన్న పాటగాని, తర్వాత వట్టికూట అల్వార్‌స్వామి అన్నట్లు గాని, మీరన్నట్లు ఆకలి తో అలమటించే వాళ్లు, ఉండొద్దు, చదువు రాని వాళ్లు ఉండొద్దు, అన్యాయానికి ఆస్కారం ఉండొద్దు, కడుపుకోతల తల్లులుండొద్దు మొదలైనవన్నీ చెప్పారు. ఆరకమైనటువంటి తెలంగాణా నిర్మాణం కొరకు మనమందరం కలిసి ప్రయాణం చేద్దాము. తెలంగాణా ఇచ్చిన పార్టీగా, ఇచ్చిన నేత తరఫున మా ప్రతీ అడుగు అంతే ఉంటుంది. కాని అర్థం చేసుకోవడంలోనే బాధ. బయట చాలా ఇబ్బందులున్నాయి, అటువంటివి లేకుండా ఉండాలని నేను కోరుకుంటున్నాము. మీరు బ్రహ్మాండంగా ఫిగర్స్ చెప్పారు. నేను కోరేదేమంటే, ఈ ఉమ్మడి రాష్ట్రంలో ఇప్పటికీ కూడా కేంద్రప్రభుత్వం నుండి అనేక స్కీమ్స్ ఆంధ్రప్రదేశ్ ఖాతాలోకి పోయాయనే విషయం. మీ దృష్టికి వచ్చిందా? దీనిగురించి మీదగ్గర ఏమైనా సమాచారం ఉందా? మీరు ఇచ్చే రిప్లైలో తెలంగాణాకు 42% రేషియోలో ఎన్ని కోట్లు రావాలి? అది ఒక అంశం. ఏఏ నిధులు ప్రక్క రాష్ట్రానికి వెళ్లిపోయాయి? మనకు మంచి నైపుణ్యం గల అధికారులున్నారు. పెద్దలు నాగిరెడ్డి గారు, ఇతరులు చాలామంది ఉన్నారు, వారు సమాచారం ఇచ్చే ఉంటారు, ఇవ్వక పోతే మీదగ్గర

ఏమైనా సమాచారం ఉందా? ఉంటే, అందరం కలిసి కేంద్రం మీద ఒత్తిడి తీసుకువద్దాం, రాజ్యాంగపరంగా విభజన చట్టంలో పెట్టినట్లుగా తెలంగాణా రాష్ట్రానికి వచ్చే నిధులన్నీ తెచ్చుకుందావము. మరోవిషయం, రూసా నిధుల కొరకు ఇంతవరకు నాకున్న సమాచారం ప్రకారం రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్‌ని నియమించడం తప్పనిసరి. దాదాపు రూ. 500 కోట్లు ఉమ్మడి రాష్ట్రంలో వచ్చేది. ప్రస్తుతం మనకు కనీసం రూ. 250 కోట్లు వస్తాయి. తర్వాత జైకా ప్రాజెక్టు రూ. 13,540 కోట్లు లోను తీసుకుని 14 ప్రాజెక్టులు దీనికి వాళ్ల రిప్రజెంటేటివ్ టోమో హైడ్ జోహ్ గుచీఈ మధ్య ఒక అభ్యంతర కర లేఖ రాశాడు. చాలా గందరగోళంగా ఉంది, లోన్ లిమిట్ డిశంబర్ నెలకు అయిపోతుంది. దానికి క్లారిఫికేషన్ తీసుకోండని చెప్పారు. ఇటువంటివి అనేక అంశాలున్నాయి. మీరు ఇచ్చిన హామీ పత్రం ప్రకారం నాలుగు పిల్లర్స్ మీద ఈ ప్రభుత్వం ఉంది. K.G to P.G అన్నారు, దానికికేవలం రూ. 25 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఎస్.సి.లకు మూడెకరాల భూమి అన్నారు కానీ దానికికేవలం రూ. 1000 కోట్లు మాత్రమే కేటాయించారు. ఏవిధంగా దీనిని చేస్తారు? డబుల్‌బెడ్ రూం ఇల్లు అన్నారు, ఇంటికొక ఉద్యోగం అన్నారు. ఉద్యోగాల కొరకు ఉస్మానియా యూనివర్సిటీ చేస్తే తిన్నది అరక్క చేస్తున్నారనే మాటలు కూడా వచ్చాయి. దయచేసి అటువంటి మాటలు మానుకోండి. ఎందుకంటే ఉస్మానియా యూనివర్సిటీ త్యాగం చేసిన గడ్డ. ఇటువంటి అంశాలు మీరు ఏరకంగా చేస్తారు? ముఖ్యంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి మీరు రూ. 100 కోట్లు కేటాయించారు, తెలంగాణా తరపున మీకు అభినందనలు. అదేవిధంగా, భద్రాచలం రామాలయానికి కూడా కొంత కేటాయిస్తే బాగుంటుంది. 1956ని ప్రామాణికంగా తీసుకున్నారు. మాకు ఏడుమండలాలు పోయాయి. మాది తేది 17.11.1959 కి ఆ డివిజన్ కలిసింది. మా బాధ అరణ్య రోదనగా ఉంది. ఆ ప్రస్తావన లేదు. కనీసం భద్రాచలం పట్టణం అభివృద్ధి కొరకు ఖమ్మం జిల్లాలో ఉన్న మేమంతా కోరుకుంటున్నాము. మీరిచ్చే జవాబులో కనీసం రూ. 100 కోట్లకు తగ్గకుండా నిధులు కేటాయిస్తే ఆ దేముడి పేరుచెప్పి మాకు కొంత తృప్తి ఉంటుంది. జాతీయ ఆరోగ్య విధానం ప్రకారం 7% కేటాయించవలసి ఉంటే, మీరు 4.3% కేటాయించారు. ముఖ్యంగా, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, హెలికాప్టర్‌లో, ఎయిర్ అంబులెన్సులు కూడా ఏర్పాటు చేసి మేము సర్వీసు ఇస్తామని మీరు హామీ ఇచ్చారు. మేము కాదనడం లేదు, దానిని మేము క్రిటిసిజమ్ గా చూడడం లేదు. ఏజెన్సీ ప్రాంతాలలో చాలామంది అంటువ్యాధులతో చనిపోతున్నారు. మీరు రూ . 49,40,00,000 లు PHC Ë అభివృద్ధి కోసం కేటాయించారు. అవి ఏ మూలకు సరిపోతాయి. ఎందుకంటే, మందులు లేవు. మీరు రండి అక్కడి పరిస్థితిలు మీకు చూపిస్తాము. ఇటువంటి కేటాయింపులు పెంచండి. మనమందరం కలిసి ప్రయాణం చేద్దాం. మీరు చెప్పిన మాటల్లోనే బంగారు తెలంగాణా, ప్రజల తెలంగాణా అనేది ఒకసినిమా స్క్రిప్ట్‌లాగా కాకుండా వాస్తవికంగా ఉండాలనేది నా కోరిక.

**8.00 రా.**

శ్రీ పొట్ల నాగేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు ఈటల రాజేందర్‌గారి రాజకీయ నేపథ్యం చాలా పెద్దది. మాటల తూటాలను పెట్టుబడిగా పెట్టి ఉద్యమంలో విజయం సాధించిన ఈటల గారు ఈరోజు బడ్జెటులో కూడా మా మీద ఈ సభలో మాటలే సంధించారు. మేము అడిగిందేమంటే – ఈ అకాడమిక్ ఇయర్ అయిపోయింది, మీరేదైతే కెజి టు పిజి ఉచిత విద్యని స్తామని ప్రజలకి వాగ్దానం చేశారో దానికి సంబంధించి ఒక రోడ్‌మ్యాప్ ప్రకటించండని అడిగాము. రోడ్‌మ్యాప్‌కి ఇమీడియేట్‌గా నిధులేమీ అవసరం లేదు, కనీసం ఎప్పటి నుంచి ఈ ప్రణాళికని అమలు చేయబోతున్నారో దానికి ఒక రోడ్‌మ్యాప్ ప్రకటించండని అడిగితే ఇంతవరకు ఈ ప్రభుత్వం స్పందించలేదు. ఒక అకాడమిక్ ఇయర్ అయిపోతే ఇక మీకు మిగిలింది నాలుగు అకాడమిక్ ఇయర్స్. ఈ ప్రభుత్వంలో ఉన్న ప్రధానమైన ఒక పార్లమెంటు సభ్యురాలు తెలంగాణ ప్రైవేటు విద్యా సంస్థల రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉంటూ, వారికి స్నేహహస్తం అందించిన తర్వాత, మీరు కెజి టు పిజి ఉచిత విద్యను అందిస్తామని చెప్పడం కొంత హాస్యాస్పదం అవుతుందేమోనన్నది వారికి గుర్తుచేయదలుచుకున్నాను. నేను పేర్లు ప్రస్తావించదలుచుకోలేదు. ఎందుకంటే నన్ను కూడా రేవంత్‌రెడ్డి గారిని చేసినట్లుగా చేస్తారేమోననే భయం, ఆందోళన నాలో ఉంది. సుధాకర్ రెడ్డిగారికి తెలిసే ఉంటుంది.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

This is not derogatory, I am not making any defamatory statement, ఇందులో derogatory ఏమీ లేదు. నేను అసభ్యకరంగా, అన్‌పార్లమెంటరీగా మాట్లాడితే మీరు అభ్యంతరం వ్యక్తం చేయవచ్చు.

శ్రీ టి. భానుప్రసాదరావు: అధ్యక్షా, సభ్యులు ఒక పాయింట్ తీసుకుని నన్ను కూడా రేవంత్‌రెడ్డి లాగా చేస్తారేమోననే భయం వ్యక్తం చేయడం కరెక్టు కాదు. రేవంత్‌రెడ్డి అనే సభ్యుడు శాసనసభలో అవాస్తవాలను బేస్ చేసుకుని లేనిపోని ఆరోపణలు చేయడం, ఆ

ఆరోపణలని నిరూపించుకోలేకపోవడం వల్ల అతనిపై చర్యలు తీసుకోవడం జరిగింది. అంతేగానీ ఇక్కడ సభ్యులు భయాందోళనలు వ్యక్తం చేయనవసరం లేదు.

మిస్టర్ ఛైర్మన్: మినిస్టర్‌గారు రిప్లై ఇవ్వండి. నాగేశ్వరరావు గారూ, క్లారిఫికేషన్స్ అడగమని చెప్పాను, మీకు ఇచ్చిన అవకాశం ఉపయోగించుకోలేకపోతున్నారు.

(అంతరాయం)

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ డి. శ్రీనివాస్ గారు ఇక్కడ ఫ్లోర్ లీడర్‌గా ఉన్నారు. వారికి అపారమైన అనుభవం ఉన్నది.

శ్రీ అరికెల నర్సారెడ్డి: ఇది పెద్దల సభ, గౌరవ సభ. మమ్మల్ని మాట్లాడనీయకపోతే ఎలా?, సభ్యులకి అవకాశం ఇచ్చినపుడు మాట్లాడుతారు.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, సభ్యులు నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ కనీసం ఆయన పేరు కూడా తీయలేదు. ఎటువంటి కంట్రోవర్సీకి తావుండకూడదనే ఆవిధంగా చెప్పారు. ఏమైనా అభ్యంతరం ఉంటే దానికి గవర్నమెంటు రియాక్ట్ అవుతుంది. వీళ్లంతా ఎందుకు ఈవిధంగా రియాక్ట్ అవుతున్నారో నాకు అర్థం కావడం లేదు. Let him continue, ఏదైనా ఉంటే అడుగుతారు. సభలో మాపార్టీ తరఫున ఎక్కువ మంది సీనియర్ సభ్యులున్నారు. మా డెప్యూటీ లీడర్స్ ఉన్నారు. వారందరికీ కూడా మీరు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సమయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి కదా! ఇచ్చిన సమయం లోపల పూర్తి చేయడం లేదు కదా! ఆ నిబంధనని ఎంతమంది పాటిస్తున్నారు? నాగేశ్వరరావు గారూ, మీ క్లారిఫికేషన్స్‌ని ఐదు నిముషాలలో ముగించండి.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు: అధ్యక్షా, ఈ ప్రభుత్వం అనేక అనుభవాల నేపథ్యంలో అధికారంలోకి వచ్చింది. ఐదారు మాసాలలో విమర్శించడానికి మా చేతిలో పెద్దగా అవకాశాలు లేవు. మొదలు పెట్టారు, వాళ్లని అభినందించాల్సిన సమయమే తప్ప ఆరోపించవలసిన సమయం కాదు ఇది. అయినప్పటికీ కూడా మాకున్న ఆవేదన మూలంగా గవర్నమెంటుని కొన్ని క్లారిఫికేషన్స్ అడుగుతాం, దానికి గవర్నమెంటు రియాక్ట్ కావాలి, తప్పదు. ఎందుకంటే ప్రజలు మమ్మల్ని ప్రశ్నించే స్థానంలో కూర్చోబెట్టారు, జవాబు చెప్పే స్థానంలో వాళ్లని కూర్చోబెట్టారు. ఈ రాష్ట్ర బడ్జెట్ వాస్తవాలకు దూరంగా ఉందని మేము చెప్పాం. వెనకటికి ఎవరో ఒక్క ఆవు ఉన్న వ్యక్తి రెండు అరకలు కట్టాడట. నీకు నాలుగెద్దులు ఎక్కడివి అని అడిగితే - మా అత్తగారిది ఒకటి, నా బావమరిదిది ఒకటి, నా తోడల్లునిది ఒకటి అని చెప్పాడట! మనకి కేంద్రం నుంచి రావలసిన డబ్బులు వస్తే, మనకు న్యాయువంటి ఆదాయాలు పెరిగితే, ఒకవేళ మీకు అక్కడి నుంచి రాకపోతే ప్రజల మీద రూ.18వేల కోట్ల భారం మోపడానికి సిద్ధంగా ఉన్నారనే ప్రమాదాన్ని తెలియజేస్తున్నాం. దానికి ప్రభుత్వం నుంచి క్లారిఫికేషన్ రావలసిన అవసరం ఉంది. ఆ రూ.17300కోట్లు ఎలా సాధిస్తారు? వాస్తవమే, కేంద్రం గ్రాంట్లు ఇవ్వాలి, లేకుంటే మీరు అప్పులు చేయాలి, దానికి యఫ్ఆర్‌బియం చట్టం అడ్డం వస్తుంది, లేదంటే ప్రజల మీద భారం వేయాలి, ఈ మూడు కారణాలున్నాయి. ఇందులో చివరిది - ప్రజల మీద భారం వేయడమన్నది మీకు సులభమైంది. మిగతా రెండు సాధించడం కష్టం. ప్రభుత్వం దీంట్లో నుంచి ఎలా గట్టెక్కుతుందో అనుభవజ్ఞులైన ఆర్థికశాఖామాత్యులు సభకి తెలియజేయవలసిన అవసరం ఉంది.

ఈ ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుంటూ తొందరగా ఏదో చేయాలనే ప్రయత్నం చేస్తోంది. సంకల్పం బాగానే ఉంది, దృఢమైన సంకల్పమే. కానీ ముందుకు మూడడుగులు, వెనక్కి ఏడడుగులు వేస్తోంది. ప్రతి నిర్ణయానికి సంబంధించి కోర్టుల చుట్టూ ఈ ప్రభుత్వం ఎందుకు తిరుగుతోంది? ఎందుకు ఇంత డబ్బు కోర్టులకు వృధా చేస్తున్నారో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఇది ప్రజల డబ్బు, మీరు ట్రస్టీలు. ప్రజా సంక్షేమం కోసం ఖర్చు పెడితే బాధ లేదు కానీ ప్రతి దానిలో తొందరపాటు నిర్ణయం తీసుకుంటునానరు, అలా తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, అది కోర్టులపాలు గాకుండా చూడాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వానికి ఉన్న సంకల్పం ముందుకు సాగాలని కోరుకుంటున్నాను. నాలుగైదు మాసాలలో కేటాయించిన నిధులను ఖర్చు చేయడానికి, అడ్మినిస్ట్రేషన్‌కి, ఎగ్జిక్యూషన్‌కి నాకు తెలిసి సరిపడ యంత్రాంగం ప్రభుత్వం దగ్గర లేదు. ఎందుకంటే పది నెలల బడ్జెట్‌ని ఖర్చు పెట్టవలసింది నాలుగైదు మాసాలలోనే. ఈ నాలుగైదు మాసాలలో నాకు తెలిసి ఒక్క ఇరిగేషన్‌లో తప్ప మిగతా చోట్ల ఖర్చు పెట్టే పరిస్థితులు లేవని నాకు అర్థమైంది. ఎందుకంటే గ్రౌండ్ లెవెల్‌లో ఎగ్జిక్యూషన్‌కి సరిపడ స్టాఫ్ తెలంగాణా ప్రభుత్వానికి ఇప్పుడే సమకూరదేమోననిపిస్తోంది. ఎందుకంటే పాత కొత్త మధ్యలో ఉన్నారు. ఈ డబ్బుకి సంబంధించి మీరు ఖచ్చితంగా అప్రోప్రియేషన్‌కి వస్తారు.

మిస్టర్ ఛైర్మన్: నాగేశ్వరరావు గారూ, మీరు ఐదు నిముషాల సమయం తీసుకున్నారు.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు: నేను ముగిస్తాను.

جناب محمد علی شبیر (Sri Mohd.Ali Shabbir): چیرمین صاحب! میں آپ کے ذریعہ فینانس منسٹر صاحب سے، آپ نے direct سوالات پوچھنے کے لئے کہا تو میں یہ سوال پوچھ رہا ہوں کہ فینانس منسٹر صاحب نے بہت اچھی تقریر کی اور ڈیڑھ گھنٹے تک انہوں نے بجٹ پر، ایسا معلوم ہو رہا تھا کہ پرانے دور میں کالج میں طلبہ بیٹھے ہوئے ہیں، لیکچرر صاحب لیکچر دے رہے ہیں، مجھے ایسا محسوس ہو رہا تھا کہ ہتھیلی میں جنت بتادی گئی، کیونکہ چھ مہینے گزر گئے، ابھی چار مہینے بچے ہوئے ہیں، چار کروڑ مہینے میں آپ کو ایک لاکھ روپے خرچ کرنا ہے۔ مثال کے طور پر اقلیتی بہبود کے لئے آپ نے 1030 کروڑ روپے دئے، لیکن آج کے دن تک یعنی 14th November تک آپ نے صرف 112 کروڑ روپے خرچ کئے، اور آپ کو 912.50 کروڑ خرچ کرنا ہے، 89% پیسہ آپ کو خرچ کرنا ہے۔ ہمارے رضوی صاحب نے کہا تھا کہ اسٹاف ہی نہیں ہے تو کیسے خرچ کریں گے، یہ نمبر ون ہے۔ اب نمبر 2، میں ہمارے ڈپٹی سی ایم صاحب کو یاد دلانا چاہ رہا ہوں کہ بجٹ میں یہاں پر کہا تھا، بجٹ کی پرنٹیڈ بک میں اقلیتوں کی آبادی 11% بتائے، جبکہ 2001 Census کے حساب سے 12.40% مسلم آبادی ہے، وہ 1.40% Christians کی آبادی ہے، سکھ، عیسائی، بدھسٹ ملا کر 14% آبادی ہے، کہا تھا کہ printing mistake ہو گیا، ہم نئی printing کروائیں گے، ابھی تک اس کے بارے میں کوئی جواب نہیں دئے، اگر یہ غلط ہے تو غلط بولئے، اگر صحیح ہے تو پرنٹنگ کو سدھار کر، ہم کو نہیں دئے ہاتھ میں، وہ منسٹر صاحب اگر بولیں تو مہربانی ہوگی۔ نمبر 3 انرجی، آپ نے کہا کہ 20,000 میگاواٹ production کریں گے، بہت خوشی کی بات ہے۔

ఎనర్జీకి సంబంధించి 20వేల మెగావాట్లను ఉత్పత్తి చేస్తామన్నారు, చాలా సంతోషం. ఆవిధంగా చేస్తే భారతదేశంలో మనం నెంబర్ వన్ స్థానానికి వెళతాం . కేటాయింపులు లేకున్నా సీమాంధ్ర వాళ్లు బొగ్గుని తీసుకెళ్లారని చెప్పారు. గతంలో జరిగి ఉండవచ్చు. మంత్రి గారికి తెలియజేస్తున్నాను, మీ పక్క జిల్లా వరంగల్‌లో మేము మూడు ప్లాంట్లను టేకప్ చేశాం. భూపాల్‌పల్లిలో 500మెగావాట్ల ప్లాంటు పూర్తయింది. 600 మెగావాట్లు వచ్చే సంవత్సరం మార్చిలో రావాలి. ఇంకొకటి 800మెగావాట్ల ప్లాంటు..... వీటిని పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. కొత్తగూడెంలో 500మెగావాట్లు, సింగరేణి క్రింద 2x600MW అంటే 1200మెగావాట్లు బొగ్గుతో ఉత్పత్తి చేశాం . నేను ఎనర్జీ మినిష్టర్‌గా ఉన్నపుడు కొత్తగూడెంలో బొగ్గు లేదంటే ఒరిస్సాలోని మహానది కోల్‌ఫీల్డ్ నుంచి బొగ్గు తెప్పించి ప్లాంటు రన్ చేశాం . coal is not ours, ఎక్కడున్నా సర్దుబాటు చేసుకోవాలి.

అధ్యక్షా, ముస్లిం రిజర్వేషన్ 12శాతం అన్నారు. దాని విషయం ఏమీ చెప్పలేదు. యస్సీ రిజర్వేషన్ 9శాతం అంటున్నారు, 12శాతం అంటున్నారు, దాని గురించి కూడా ఏమీ చెప్పలేదు. మీరు కూడా వెనుకబడిన తరగతులకు చెందిన వారే. బిసిలకి రూ.2వేల కోట్లు మాత్రమే పెట్టారు. వాళ్లు జనాభాలో 50శాతానికి మించి ఉన్నారు. వాళ్లకి ఎక్కువ కేటాయింపులు చేస్తారని ఆశిస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సభకి రాకపోవడం వల్ల మాకందరికీ బాధ కలుగుతోంది. ఈ సభ మొదలై ఐదారు రోజులైంది, వారి ముఖం చూద్దామంటే కరువైపోయింది.

کم از کم ہم ہمارے چیف منسٹر صاحب کا خوبصورت چہرہ تو دیکھیں گے بولے تو وہ یہاں موجود ہی نہیں ہیں۔ میں ان سے گزارش کر رہا ہوں کہ سی ایم صاحب کے آنے تک ہم تھوڑے سوالات کر سکتے تھے۔ ان سے کچھ clarification مانگ سکتے تھے اور یہ جو بڑوں کا عہدہ ہوتا ہے، Upper House---

ఇది పెద్దల సభ, పెద్దల సభ అని, ఈ సభంటే నాకు గౌరవం ఉందని అంటారు కాబట్టి ఒకసారైనా వచ్చి ఐదు, పది నిముషాల పాటు ఇక్కడ ఉండి పోయింటే బాగుండేది. ఆ విషయాన్ని మా యల్‌ఓపి గారు డిసైడ్ చేయాలి. ముఖ్యమంత్రిగారు ఇక్కడికి రాక పోవడం వల్ల ఈ సభ మర్యాద, గౌరవం పోతోంది.

శ్రీ యస్. జగదీశ్వర్ రెడ్డి: అధ్యక్షా, బడ్జెట్‌పై జరిగిన చర్చకి ఫైనాన్స్ మినిష్టర్‌గారు చాలా డీటెయిల్డ్‌గా సమాధానం ఇచ్చినందుకు అభినందలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం గొప్ప లక్ష్యాలను పెట్టుకుని, ఒక బంగారు తెలంగాణాని సాధించాలనే లక్ష్యంతో ముందుకు పోతోంది. కానీ ఈ లక్ష్యాలను సాధించడానికి స్టాఫ్ చాలా తక్కువగా ఉన్నారు. ముఖ్యంగా ప్రయారిటీ బేసిస్ మీద తీసుకోవలసిన వాటర్ గ్రిడ్ లాంటి పథకాలున్నాయి. చాలా గ్రామాలలో మొదటి నుంచి ఎన్ని డబ్బులిచ్చినా, ఎన్ని ప్లాన్లు వేసిన ఒక్కటి కూడా అమలు కాలేదు. ఎన్ని రెవ్యూ మీటింగులు పెట్టి అడిగినా స్టాఫ్ లేరనే ఒక్క సమాధానం చెబుతున్నారు. చెరువులను మరమ్మత్తు చేయాలని పెట్టుకున్నాం. స్టాఫ్ లేరు, ఈ స్టాఫ్ రిక్రూట్‌మెంట్ అయ్యేంత వరకు నమ్మకం రాదు కాబట్టి ఈ స్టాఫ్ రిక్రూట్‌మెంట్‌కి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను.

1969 ఉద్యమంలో పోలీసు తూటాలకు బలైన వాళ్లు ఎక్కడెక్కడ ఉన్నారో గుర్తించి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తే బాగుంటుందని, దాని గురించి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ యన్. రాజలింగం: అధ్యక్షా, గౌరవ ఆర్థికశాఖామాత్యులు పేదరిక ఛాయలను అట్టడుగు నుంచి రుచి చూసిన వ్యక్తి . అన్ని వర్గాలకు సమతుల్యంగా ఈ నవ తెలంగాణ బడ్జెట్‌ని తయారు చేసి సభకి సమర్పించడం చాలా సంతోషం . అయితే ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను.

బీడీ కార్మికులకి ఆసరా పథకం క్రింద పింఛన్లు ఇస్తామంటున్నారు. అయితే యాజమాన్యాలు ఈ కార్మికులకు పియఫ్ కార్డులు ఇవ్వడం లేదు. వాళ్లు రిటైర్ అయితే ఎక్కువ చెల్లించవలసి వస్తుందని ఈ కార్డులు ఇవ్వడం లేదు. వెయ్యి, రెండు వేలిచ్చి పియఫ్ బంద్ చేస్తున్నారు. పియఫ్ లేకపోతే ఈ పెన్షన్ అందే పరిస్థితి లేదు. బీడీ కార్మికులుగా కంటిన్యూ అవుతున్నా యాజమాన్యాల వాళ్లు తప్పుడు పనులు చేస్తున్నారు, ఈ కార్మికులకి అన్యాయం జరుగుతోంది. కాబట్టి లేబర్ డిపార్టుమెంటుతో మాట్లాడి చర్యలు తీసుకుంటే బీడీ కార్మికులకు మేలు జరుగుతుంది.

గీత కార్మికులకు సంబంధించిన విషయం – సొసైటీలలో ట్రీ ఫర్ ట్యాపర్ అనే పద్ధతి ఉంది. సొసైటీలో ఉన్న వారికి ఇబ్బంది లేదు, వారికి సర్టిఫికేట్స్ ఉంటాయి. ఎక్సైజ్ సూపరింటెండెంట్, సిఐ, యస్ఐలు చేసి పంపినా సర్టిఫై చేయడం లేదు. ట్రీ ఫర్ ట్యాపర్ పద్ధతి వల్ల గీత కార్మికులకు సమస్యలు లేకుండా చేయాలని కోరుతున్నాను.

వెనుకబడిన తరగతులకు బిసి కార్పోరేషన్ ఉండేది, గౌడ కార్పోరేషన్ ఉండేది, రజక కార్పోరేషన్ ఉండేది, శాలివాహన కార్పోరేషన్ ఉండేది. ఈ కార్పోరేషన్స్ పాత కాలంలో వైండప్ అయ్యాయి. వీటిని మళ్లీ పునరుద్ధరించి ఫంక్షన్ అయ్యేలా చేసి, వాటికి నిధులు కేటాయిస్తే బాగుంటుంది. మత్స్యకారులకు కూడా కార్పోరేషన్ ఉండేది. స్వాతంత్ర్యం తర్వాత నికృష్ట జీవితాన్ని ముదిరాజులు అనుభవిస్తున్నారు. చెరువులు, కుంటలు పోయి ఇబ్బందులు పడుతున్నారు. వారికి కూడా ఫించన్ ఇస్తే బాగుంటుంది. రాజేందర్ గారికి ఎందుకు ఈ ఆలోచన రాలేదో అర్థం కావడం లేదు. వాళ్లకి కూడా న్యాయం చేయాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

**8.20 రా.** శ్రీ సబావత్ రాములు నాయక్ : అధ్యక్షా, 60 సంవత్సరాల్లో ఎప్పుడూ చూడనటువంటి బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ పై ఎస్సీ/ఎస్టీలు మరియు మైనారిటీలు చాలా సంతోషంగా ఉన్నారు. అదేవిధంగా బీసిల గురించి ప్రభుత్వం కొంచెం ఆలోచన చేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారి గురించి కూడా ఆలోచన చేస్తే రాష్ట్రంలోని నలుమూలల ప్రజలు సంతోషంగా ఉంటారని నా మనవి.

శ్రీ ఎం. రంగారెడ్డి : అధ్యక్షా, తెలంగాణ ప్రజలు తెలంగాణ రాకముందు ఎంత ఆలోచించారో, మంత్రి వర్యులు శ్రీ ఈటల రాజేందర్ గారు బడ్జెట్ పెడితే అంతకంటే ఎక్కువ ఉంటుందని ఆలోచన చేశాను. ఈ బడ్జెట్ in practical గా ఉంది. ఎంత మేధస్సున్నా, పిల్లను సంకల పెట్టుకొని ఊరంత తిరిగినట్లు ఉంది ఈ బడ్జెట్. ఉదాహరణకు ఈరోజు విద్యుత్తు 3000MW నుండి 4000MW వరకు ఒక్క హైదరాబాద్‌కే ఖర్చు అవుతుంది. ఎందుకు ఖర్చవుతుందంటే, ఒక్కొక్కరివి 700 నుండి 800 ఫీట్ల లోతుకు పోయిన బోర్లు దాదాపుగా 10లక్షలున్నాయి. దానికి విద్యుత్తు ఎంత ఖర్చవుతుంది. గోదావరి నుండి నీటిని లిఫ్టు చేసి చెరువులను ఏదైతే నింపుతామని అంటున్నారో వాటికి నిధులు కేటాయించలేదు. కేజి నుండి పిజి వరకు అనేది ఏదైతే ambitious programme ఉన్నదో, దానిని ఒక విప్లవం క్రింద చేస్తారని ఆశించాం. ఆర్థిక మంత్రి గారు చెప్పిన మౌళికవసతులు కావాలంటే రూ.1.50వేల కోట్ల నుండి రూ.2లక్షల కోట్లు కావాలి. దానికన్నా మేము రిక్వెస్టు ఒకటే చేశాం. అదేమంటే, రాజకీయాలు ఏమి లేకుండా చెప్తాను. ప్రతి గ్రామంలో ప్రైవేటు పాఠశాలలున్నాయి. ఆ పిల్లలకు హాస్టల్లు కట్టి, వారికి ఫీజులు కట్టమని చెబుతున్నాను. నేను అనేదేమంటే, పిల్లలకు పెట్టేది వృథా కాదని అంటున్నాను. మన దగ్గర చాలా మంచి వనరులున్నాయి. ఉదాహరణకు మన దగ్గర వచ్చే Iron Ore ఉంది. ఈ Iron Ore తో ఇప్పుడు పెట్టినటువంటి బడ్జెట్‌లు పది బడ్జెట్‌లు పెట్టవచ్చు. అలాంటి వనరులు సమకూర్చి, ఎస్సీ/ఎస్టీ, బిసి, మైనార్టీలను అగ్రకులాల కన్నా మంచిగ చదివిపించే అవకాశాలున్నాయి. అలాంటి బడ్జెట్ తెస్తారని ఆశించాను. తిండి బట్ట లేని పిల్లలు పాఠశాలకు వెళ్లలేరు, చదువుకోలేరు. వారికి ఆ ఆర్థికపరమైన సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఫారూక్ హుస్సేన్ : అధ్యక్షా, దేశ స్వాతంత్ర్యంలో పాల్గొన్నటువంటి స్వాతంత్ర్య సమరయోధులకు ఎలాగైతే పింఛనులు అందజేస్తున్నారో, అలాగే మన దగ్గర కూడా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నటువంటి యువకులకు, మహిళలకు, కార్మికులకు ఏమైనా ఫించనులు ఇచ్చే ఆలోచనలు ఏమైనా ఉన్నాయా అని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలంగాణలో మహిళలు 49శాతం ఉన్నారు. కానీ, దురదృష్టం ఏమంటే ఈసభలో ఒక్క మహిళా కూడా లేదు. రాబోయే రోజుల్లో ఏప్రిల్/మే మాసంలో ఏవైతే ఎన్నికలు వస్తాయో వాటిలో ఒక్క మహిళకన్నా అవకాశం ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మపురి శ్రీనివాస్ : అధ్యక్షా, రాజేందర్‌గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి బిగినింగ్‌లోనే నేను చెప్పినాను. నేనేమీ వ్యతిరేకించలేదు

ఆయన్ని. కానీ ముఖ్యమంత్రిగారు లేకపోవడం మటుకు మాకు ఖచ్చితంగా మనస్థాపం కలుగుతోంది. ఎందుకంటే సభయొక్క గౌరవ తగ్గిపోతున్నది. బయట ఆల్‌రెడీ ఎం.ఎల్.సిలకు గౌరవంలేని వ్యవహారం జరుగుతున్నదనే టాక్ ఉన్నది. అందరం గమనిస్తూనే ఉన్నాము. దీనివల్ల ఏమవుతుదంటే బయట చులకనైపోతే ఈ హౌస్‌కు గౌరవం లేకుండా పోతుంది. ముఖ్యమంత్రి గారు వేరే అకేషన్‌లో రావడంవేరు. బడ్జెట్ రిప్లైలో సాధారణంగా ముఖ్యమంత్రి ఉండవలసిందే. ఆయనకి ఏదైనా ఇబ్బందివల్ల రాకుండా ఉంటే ఉండవచ్చు. కానీ prestige of this House, sanctity of this House దెబ్బతినే అవకాశముంది కనుక మేము కాంగ్రెస్ పార్టీ as a protest we are walking out.

(ప్రతిపక్షనాయకులు శ్రీ ధర్మపురి శ్రీనివాస్‌తోపాటు కాంగ్రెస్ సభ్యులు సభ నుండి వాకవుట్ చేశారు)

మిస్టర్ ఛైర్మన్ : సమాధానం అడిగి క్లారిఫికేషన్ ఇచ్చేటప్పుడు పోతే ఎట్లా సార్ మీరు? క్లారిఫికేషన్ అడిగి పోవడమెందుకు? సుధాకర్‌రెడ్డిగారూ ఏం పద్ధతి ఇది? మీరు చెప్పుకోలేరా? ఆమాత్రం మాట్లాడుకోలేరా? క్లారిఫికేషన్ అడుగుతారు. లేచి వెళ్ళిపోతారు మీరే. Why this is? దయచేసి సభ్యులు కూర్చోవాలి. వాళ్ళున్నా లేకపోయినా క్లారిఫికేషన్ ఇస్తారు. మీరు కూర్చోండి.

(సభ్యులు శ్రీ టి. భానుప్రసాద రావు మరియు ఇతర టిఆర్ఎస్ సభ్యులు తమ, తమ స్థానాల్లో నిలబడి సమాధానాలు వినలేక పారిపోతున్నారని కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి అన్నారు.)

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, నేను దాదాపుగా బడ్జెట్ విషయంలో ఏ అపోహలైతే బయటకానీ, ఇక్కడ కానీ ప్రివైల్ అయ్యాయో వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉంది. కాబట్టి, నేను మొదట ఆ లెక్కలన్నీ కూడా చదివినాను. నర్సారెడ్డిగారు మళ్ళీ బడ్జెట్ ప్రవేశపెట్టినట్లుగా ఉందనే మాట మాట్లాడినారు. మళ్ళీ బడ్జెట్ పెట్టడంకాదు. ఇదంతా కూడా ఒక ఆశల పల్లకిలా ఉందనే మాట చాలామంది చెప్పారు. పెద్దలు డి.శ్రీనివాస్‌గారు చెప్పారు, వారు వెళ్లిపోయారు. పర్ కేపిటా విషయంలో ఇవాళ వాస్తవమే. తెలంగాణ పర్ కేపిటా ఇన్‌కం రూ.93,151. అయితే మూడు జిల్లాల పర్ కేపిటా ఇన్‌కంను పరిశీలిస్తే మెదక్ జిల్లాలో రూ.1,23,522. హైదరాబాద్‌లో రూ.1,42,076. రంగారెడ్డి జిల్లాలో రూ.1,26,683. ఈ మూడు జిల్లాలు మినహాయిస్తే మొత్తం ఏడు జిల్లాలు కూడా నేషనల్ పర్ కేపిటా ఇన్‌కం కంటే కూడా తక్కువుంది. అందుకనే బి.ఆర్.జి.ఎఫ్‌లో సెలెక్టు అయ్యింది ఒకనక్సల్స్ ఇష్యూ గురించే కాదు. వెనుకబాటుతనం చాలాచోట్ల ఉంది కాబట్టి ఈ తెలంగాణలోని పది జిల్లాలలో తొమ్మిది జిల్లాలు బి.ఆర్.జి.ఎఫ్‌లో ఎంపికైన విషయాన్ని మనం గుర్తుపెట్టుకోవాలి. ఈ పర్ కేపిటా ఇన్‌కం కూడా ఈ మూడు జిల్లాలలో రావడానికి కారణమేమంటే ఇక్కడ పరిశ్రమలున్నాయి. కాబట్టి ఆ మాత్రం వస్తోంది. అందుకే ఇవాళ మెజారిటీ జిల్లాలలో కూడా పర్ కేపిటా ఇన్‌కం కంటే తక్కువున్నాయి. అందుకే ఆ బడ్జెట్‌ను చెప్పినాం. రూ.97,151 ఉందని చెప్పి మిడిసిపడద్దు సుమా ఇది నేషనల్ పర్ కేపిటా ఇన్‌కం కంటే ఏడు జిల్లాల పర్ కేపిటా ఇన్‌కం తక్కువుందని అలర్ట్ చేశాము.

కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించి, రోస్టర్ పాయింట్స్ అమలు చేయబడి, ఎవరైతే ఆర్డర్ ఆఫ్ మెరిట్‌లో తీసుకోబడుతుందో, ఎవరి సర్వీస్ అయితో కంటిన్యూ అవుతోందో వాళ్ళందర్నీ కూడా తీసుకుందామని అనుకున్నాం. ఇంకా ఏమైనా మిగిలి ఉంటే ఒక కమిటీలాంటిది వేసి, రేపు ఎలాగూ టి.పి.యస్.సి ఏర్పడుతుంది కాబట్టి అలాంటివాళ్ళను కూడా కొంత అబ్జార్బ్ చేసుకోవాల్సిన అవసరముంది. ఎందుకంటే అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు విధానంతోటి చాలామంది అభద్రతో ఉన్నారు. వయో పరిమితి కూడా అయిపోతుంది. చివరికి ఏం లేకుండానే అనేకుంది రిటైర్ అవుతున్నారు. కాబట్టి దాని గురించి అనుకున్నాము. అంతమాత్రాన నిన్నటిదాకా ఎవరైతే పరిపాలించారో వాళ్ళే టెంట్లు వేయించి మామీద ఉసిగొల్పే ప్రయత్నం చేయడం సమంజసం కాదు. ఖచ్చితంగా ఇవాళ తెలంగాణ ఉద్యమ ట్యాగ్‌లైన్‌లోనే మా ఉద్యోగాలు మాకు కావాలని చెప్పి అనుకున్నాం కాబట్టి తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమీషన్ ఏర్పడిన తరువాత ఎన్ని ఖాళీలు ఉన్నాయో, ఎంతమంది ఉద్యోగులు మనకొస్తారో, ఎవరెవరు ఎక్కడెక్కడికి పోతారో ఇంకా స్పష్టత లేదు కాబట్టి, ఆ స్పష్టత వచ్చిన తరువాత లెక్కలు తెచ్చుకుని, ఎన్ని ఖాళీలు ఉన్నాయో చూసుకుని ఖచ్చితంగా వాటిని భర్తీ చేసే ప్రయత్నం తప్పకుండా చేసుకుంటాము. ఎందుకంటే రెడ్డీగారు ఇప్పటికే ఒక మాట అన్నారు. ఇవాళ బడ్జెట్ అలొకేషన్‌తోటే సరిపోదు. సభ్యులు జగదీశ్వర్ రెడ్డిగారు అనుకుంటాను స్టాఫ్ లేకపోతే ఇవి అమలుకావని అన్నారు. పథకాలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని మీరు అనుకుంటున్నారు, దానిని అమలుచేసే యంత్రాంగం కూడా లేకపోతే ఓవర్‌నైట్‌లో మనం తెచ్చిపెట్టలేమనే మాట వాస్తవం. అందుకని ఇప్పటికిప్పుడు ఎవరైతే నిష్ణాతులున్నారో వారిని వాడుకోవడమే గాకుండా ఖచ్చితంగా రాబోయే కాలంలో ఈ రిక్రూట్‌మెంట్

విషయంలో కూడా ముందుకు పోతాం. ఇవాళ డెఫినెట్‌గా తెలంగాణ విద్యార్థుల గురించి, ఆ ఉద్యమ స్ఫూర్తి గురించి, వారి త్యాగం గురించి మళ్ళీ మళ్ళీ చెప్పాల్సిన అవసరం లేదు. వాటిని తప్పకుండా చేస్తాం.

ఎం.ఎల్.సిలకు సెక్యూరిటీ యాస్పెక్ట్ ఉంది. ఇప్పుడు మా హోంమంత్రి గారు లేరు. ఖచ్చితంగా వారు ఈ విషయంలో ఆలోచన చేస్తారు. సభ్యుల గౌరవాన్ని కానీ వాళ్ళ మర్యాద కానీ, వాళ్ళ రక్షణ కానీ ఈ ప్రభుత్వ బాధ్యత. ఖచ్చితంగా హోం మంత్రిగారు గౌరవ ముఖ్యమంత్రిగారికి అప్‌డేట్ చేసి ఈ సమస్య పరిష్కారం కోసం తప్పనిసరిగా ప్రయత్నం చేస్తారు. డి.శ్రీనివాస్‌గారు జడ్.పి.టి.సిలకు, యం.పి.టి.సిలకు అన్నారు. కాబట్టి, డెఫినెట్‌గా స్థానికసంస్థలు బలోపేతం కాకుండా ప్రజాస్వామ్యమనేది గొప్పగా మనుగడ కొనసాగించే ఆస్కారం లేదు. కాన్సంట్రేషన్ ఆఫ్ పవర్ డెమాక్రసీకి మంచిది కాదు. కొన్ని సమస్యలు ఎం.పిలకు, ఎం.ఎల్.ఏలకు తెలియవు. సమస్య ఏదైనా ఉంటే మొట్టమొదటగా వార్డు మెంబర్‌కు తెలుస్తుంది. ప్రజల సమస్యలు మొట్టమొదట అర్థం చేసుకునేవాడు, ఆ ప్రజలతో అన్ని రకాల చర్చలు చేసేవాడు వార్డు మెంబర్ మాత్రమే. ఆ తరువాతనే సర్పంచ్, యం.పి.టి.సి, జడ్.పి.టి.సి కాబట్టి డెఫినెట్‌గా స్థానిక సంస్థల అధికారాలను, స్థానికసంస్థల గౌరవాన్ని ఈ ప్రభుత్వం గౌరవిస్తుంది, కాపాడుతుంది, రక్షిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

నేను మూడు గంటలు మాట్లాడాలని ప్రిపేర్ అయ్యి వచ్చినాను. కాకపోతే ఈ వాతావరణం చూసిన తరువాత ప్రొలాంగ్ చేయొద్దనీ, అందులో భాగంగా మైనారిటీల విషయంలో చెప్పాము. మైనారిటీల విషయంలో సభలో పుష్కలంగా చర్చ జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా స్పందించారు. ఏ సమస్యలైనా ఈరోజు వక్ఫ్‌బోర్డు విషయం కావచ్చు, జ్యూడిషియల్ పవర్ కావచ్చు, డబ్బులు ఖర్చుపెట్టడానికి ఉద్యోగుల నియామకం కావచ్చు, అక్కడ పనిచేస్తలేని వాళ్ళకి, అక్కడ ఏదైతే లెథార్జీ ఉందో అవన్నీ కూడా పోగొట్టి యాక్టివేట్ చేయాలనే భావన ఉంది. ఆనాడు కేంద్రంలో తెలంగాణ రాష్ట్రసమితి భాగస్వామ్యమయ్యింది యుపిఏ సర్కారులో. మా కె.సి.ఆర్ గారు ఆనాడు మంత్రిగా ఉన్నారు కేంద్రంలో. ఆనాడే యు.పి.ఏ సర్కార్ ముస్లిమ్‌ల యొక్క ఆర్థికస్థితిగతుల మీద, విద్యాపరమైన వాటిమీద ఒక కమిటీ వేయమని చెప్తే సచార్ కమిటీ వేశారు. సచార్ కమిటీ రిపోర్టును అమలు చేయాలని చెప్పి తెలంగాణ రాష్ట్ర సమితి అనేకమార్లు ఉద్యమం చేయడం మీకు తెలిసిందే. మేము స్వయంగా హైదరాబాద్‌లో వక్ఫ్ భూములు కానీ, వీళ్ళయొక్క ఆస్తులు గుంజుకుంటున్న సందర్భంలో, తాత జాగీర్లాగ అమ్ముకుంటున్న సందర్భంలో మేము కోర్టులకు పోయినాము. అవన్నీ మాకు గుర్తుంది. కాబట్టే ఆ ఆస్తుల రక్షణ కావచ్చు, ఆ పేదవాళ్ళు గుడిసెలు వేసుకున్నారు. చిన్న చిన్న ఇళ్ళు కట్టుకున్నారు. వాళ్ళని రక్షించే విషయం కావచ్చు. హైదరాబాద్‌కు డ్రింకింగ్ వాటర్‌కు రూ.580 కోట్లు పెట్టే విషయం కావచ్చు. ముస్లిమ్‌లు అనగానే అందరూ నవాబులు కాదు. అందరూ ఉన్నవాళ్ళు కాదు. ఎంత డిస్పారిటీస్ ఉంటాయంటే అన్ని వర్గాలవాళ్ళలో, కులాల్లో ఉన్నవాళ్ళు లేనివాళ్ళు ఉన్నట్లే ఇందులో కూడా చాలా దీనమైన బ్రతుకులు వెళ్ళదీసేవారు ఉన్నారు. కాబట్టి వాళ్ళకి రూ.1033కోట్లు కేటాయించడమే కాదు, వాళ్ళకి ఏ స్కీమ్స్ ఇస్తే వాళ్ళ బిజినెస్ సస్టేన్ అయ్యి వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడి బ్రతికే ఆస్కారముందో అలాంటివాటిని మనం ఫైండవుట్ చేయాల్సిన అవసరముంది. కేవలం సబ్సిడీ కోసమో, తృప్తి కోసమో, ఎలక్షన్ ఓరియంటెడ్ కోసమే డబ్బులనేది కాకుండా వాళ్ళు నిజంగా అభివృద్ధి చెందే విషయంలో ప్రభుత్వం ఇప్పటికే ఒక కమిటీ వేస్తామనీ, మాట్లాడతామని చెప్పింది. ఖచ్చితంగా మాట్లాడి ముందుకు తీసుకుపోయే దానిలో మేము ఉన్నామని చెప్పి దానికోసం అనునిత్యం మా డిప్యూటీ సి.యం.గారు కూడా ఎల్లవేళలా ఆ సమస్య గురించి ప్రస్తావిస్తున్నారు. ఆ సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తున్నాను.

అధ్యక్షా, సుధాకర్‌రెడ్డిగారు కొన్ని విషయాలు ప్రస్తావించి వెళ్ళిపోయారు. జైకా నిధులు లాంటివన్నీ నిజమే. అధికారులులేక కొంత ఇబ్బంది అయ్యి రింగురోడ్డులాంటి రోడ్లకు ఈ జైకా నిధులేమి ఉన్నాయో అవి కొంత ఖర్చుకాకుండా, ఆ రేడియల్ రోడ్లకి కొంత ఇబ్బంది ఉన్న మాట వాస్తవమే. ఇటీవలనే రెండు, మూడుసార్లు సమీక్ష కూడా చేశాము. వాటిని ఖర్చుపెట్టే విషయంలో కావచ్చు, అనేకమంది సభ్యులు కెజి టు పిజి విషయంలో చెప్పినారు. మేము మళ్ళీమళ్ళీ కూడా చెప్తున్నాము. ఒకేసారి మొత్తం ప్రైవేటు విద్యని మేము ఆపగలుగుతామనేది కాదు. మా ఉద్దేశం ఏమిటంటే ఇవాళ విద్యా, వైద్యం రెండూ కూడా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో, కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్నాయి. ఇది మంచిది కాదు. ఇవాళ చిన్న రోగానికైనా పది, పన్నెండు, పదిహేను లక్షల రూపాయలు ఖర్చవుతున్న విషయాన్ని చూస్తున్నాం. ఏనాడు కూడా వైద్యం విషయంలో ఇంత ఖర్చుకాలేదు. విద్య విషయంలో కూడా ఇవాళ పల్లెలల్లో ఏమనుకుంటున్నారంటే నా బతుకు, నా కన్నీళ్ళు, నా కష్టాలు మా పిల్లలకు రావద్దనుకుంటున్నారు. అందుకనే గవర్నమెంట్ స్కూళ్ళంటే

అవి దిక్కులేని స్కూళ్ళు అనే భావన అయిపోయి ఏ మాత్రం డబ్బులున్నా, లేకపోయినా ఉపాసముండి, కాయకష్టం చేసి ప్రైవేటు స్కూళ్ళలో చదివించి అప్పులపాలవుతున్న విషయాన్ని మనం చూస్తున్నాం. కాబట్టి అలాంటి వర్గాలకి ఎట్లా పూర్తిస్థాయిలో విద్యనందించాలని ఆలోచన చేస్తున్నాము. ఇప్పటికే పూర్తిస్థాయిలో మనకు తెలుసు. ఇవాళ కేంద్ర ప్రభుత్వం కూడా సెస్‌ను పెద్ద ఎత్తున కలెక్టు చేస్తోంది. అందులో భాగంగానే ఇవాళ మోడల్ స్కూల్స్, కస్తూరిబా స్కూల్స్, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, బి.సి ఆశ్రమ పాఠశాలలు వచ్చాయి. ఇట్లా అనేకరకాలు ఇప్పటికే ఉన్నాయి. వీటిని మరింత స్ట్రెంతేన్ చేయడానికీ, ఏ ఒక్క విద్యార్థికి కూడా డబ్బుల అవసరం లేకుండా, ఏ ఒక్క విద్యార్థి కూడా తల్లిదండ్రులకు భారం కాకుండా వారికి విద్యను ఎట్లా అందించాలి? వాళ్ళు డ్రాపవుట్ కాకుండా ఎలా చేసుకోవాలి? అనే ఆలోచనలో వాళ్ళను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దే ఆలోచన చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

**8.40 రా.** అయితే, ఇప్పటివరకూ ఉన్న మీ అనుభవం మేరకు అన్నీ చెబుతూనే ఉంటారు, కానీ అమలయ్యేది లేదు, కాబట్టే ఈ దుస్థితి ఉన్నది అని అందరూ అంటారు. కానీ, వెయ్యి కిలోమీటర్ల ప్రయాణమైనా ఒక అడుగుతోటే మొదలు అని మా ముఖ్యమంత్రిగారు చెబుతారు. మేము ప్రయాణించే సుదీర్ఘ ప్రయాణానికి ఇవాళ రూ.25కోట్లే కావచ్చు, కానీ, ఇది మొదలు అని నేను మనవి చేస్తున్నాను. కాబట్టి, విద్యను సముచితంగా గౌరవిస్తాము. అందుకోసం డబ్బులు కేటాయిస్తామని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు అడిగినట్లు, రోడ్డు మ్యాప్‌ను కూడా ప్రకటిస్తాము. ఏ అన్యాయాలకు వ్యతిరేకంగా మేము ఉద్యమం చేసి మేము ఇక్కడకు వచ్చామో, మళ్లీ అటువంటి అన్యాయాలు జరగకుండా మేము తప్పకుండా చర్యలు తీసుకుంటాము. గతంలో ఏ కమిట్‌మెంట్, కన్విక్షన్‌తో ఉద్యమం నడిపామో, ప్రజల పక్షాన నిలిచామో అదే ఒరవడిని మేము అధికారంలో ఉండి కొనసాగించాలని భావిస్తున్నాము. ఇది ఇంకా నాలుగైదు నెలలు గడిచిన ప్రభుత్వం. మేము వేసే బాటకు గౌరవ సభ్యులందరూ చేయూతనివ్వాలని కోరుతున్నాను. గౌరవ సభ్యులు శ్రీ అరికెల నర్సారెడ్డి గారు చాలా విషయాలు చెప్పారు. నేను రాజకీయాల జోలికి పోదల్చుకోలేదు. నేను ఎవరినీ బాధపెట్టడానికి రాలేదు. గ్రామాలలో ఒక సామెత ఉన్నది. ఎవరైనా కాస్త సోకులు చేసుకుంటే, "ఏముంది వాళ్ల తాత సంపాదించిన ఆస్తి అంతా అమ్ముకుని సోకులు చేస్తున్నాడు బిడ్డ" అని అంటారు. రాజరికంలో కూడా ఒక్కొక్కసారి మంచి పనులు ఉండేవి. అజంజాహీ మిల్స్, అంతర్గామా స్పిన్నింగ్ మిల్స్, రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ, ఆల్విన్ కంపెనీ, నిజాం షుగర్స్ వంటివి ఎన్నో ఉన్నాయి. నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ ఆసియా ఖండంలోనే గొప్ప ఇండస్ట్రీగా పేరుగాంచింది. ఆనాటి రాచరికంలో కూడా పేదవారికి ఉపాధి కల్పించాలని ఇండస్ట్రీలను పెట్టిన చరిత్ర మనం మరచిపోవద్దు. ఎవరమ్ముకున్నారు? ఎన్.డి.ఏ. సర్కార్ ఉన్నప్పుడు అరుణ్ శౌరి గారు డిసిన్వెస్ట్‌మెంట్ మినిస్ట్రీలో ఉండగా ఏం చేశారో అందరికీ తెలుసు. ఇది వేస్తు, అది వేస్తు, అది అమ్మాలి, ఇది అమ్మాలి అని అనకుండా ప్రభుత్వాలు ప్రాఫిట్ అండ్ లాస్ పద్ధతిలో చూడవద్దు అని మనవి చేస్తున్నాను. ప్రభుత్వాలకు సామాజిక కోణం ఉండాలి. పీపుల్ ఓరియంటేషన్ ఉండాలి తప్ప ప్రభుత్వాలు లాభనష్టాల పట్టిక గురించి ఆలోచిస్తే ఏముంటుంది? అందుకే మనవి సోషల్ సైంటిస్టులు అని అన్నారు, వ్యాపారస్తులు అని అనలేదు. We are not CEOs. నిజాం షుగర్స్‌ని అమ్ముకున్నప్పుడు గొప్పగా కొట్లాడిన వ్యక్తి రాజశేఖర రెడ్డి గారు. ఎలా అమ్ముతారని ఛాలెంజ్ చేశారు. వారు ముఖ్యమంత్రి అయిన తరువాత రత్నాకర్ ఆధ్వర్యంలో ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ గొప్ప రిపోర్టు ఇచ్చింది. నా నాయకత్వంలో సుమారు 20 సార్లు ధర్నా చేయడం కూడా జరిగింది. అక్రమాలు నిజమేనని కమిటీ తేల్చింది కదా, ఎందుకు వాపసు తీసుకోవడం లేదు ఇది ధర్మమా అని ఆనాడు ప్రశ్నించాము. ఇప్పుడు తెలంగాణా ప్రభుత్వం ఇలాంటి వాటి మీద ఎక్కడా ఉపేక్షించే ప్రయత్నం చేయదు. నిజామాబాదు, జహీరాబాదు, మెట్‌పల్లి రైతాంగానికి చెరుకు ధర నిర్ణయించడంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ పెద్దన్న పాత్ర పోషించింది. గతంలో డా.జె. గీతారెడ్డి గారు ఇండస్ట్రీస్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు వారి నియోజకవర్గంలోనే చెరుకును తగులబెట్టుకునే దుస్థితి వచ్చిందని మేము అసెంబ్లీలో గొడవ చేశాము. అలాంటి పరిస్థితులు ఉన్నాయి. అభివృద్ధి అనేది ఒకటే మూసపోసినట్లు జరిగేది కాదు. ఇండస్ట్రీస్ కావచ్చు, వ్యవసాయం, ఐ.టి. రంగం కావచ్చు ఏదైనా సరే అన్నిటినీ సమానంగా ముందుకు తీసుకువెళ్లినప్పుడే అభివృద్ధి జరుగుతుంది. కాబట్టి ఆ దిశగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది. అమర వీరుల సంఖ్య గురించి సభ్యులు అడిగారు. ముఖ్యమంత్రిగారు 69 అమరవీరులను కూడా కలుపుతామని అన్నారు.

(అంతరాయం)

తెలంగాణా విశ్వవిద్యాలయం వచ్చిననాడు ఎంత వివక్ష చూపించారో అందరికీ తెలుసు. ఒక్క రూపాయి ఇవ్వము అన్నప్పుడు భరించినవాళ్లం మేమే. ఎన్నెన్ని అవమానాలు, ఎంత వేదన అనుభవించామో మాకే తెలుసు. తెలంగాణా రాష్ట్ర సమితి అంటే

ఎవరూ ఉత్తినే లీడర్లు కాలేదు. పది సంవత్సరాల పాటు పిల్లికూనలలాగా అనేక సమస్యలమీద ప్రస్తావిస్తున్నప్పుడు, కనీసం ఆన్సర్ చెప్పే సంస్కారం లేక చివరకు గుండెలు గాయపరచేలా మాట్లాడినప్పుడు కూడా, మేము తెలంగాణా విముక్తి అయ్యే వరకూ అదే స్ఫూర్తితో కొనసాగాము తప్ప ఏనాడూ కుమిలిపోలేదు. తెలంగాణా ఉద్యమంతోటే విశ్వవిద్యాలయాలు వచ్చాయని మనం మర్చిపోవద్దు. అన్ని విశ్వవిద్యాలయాలకు కూడా మేము తప్పకుండా ఉదారంగా వ్యవహరిస్తాము. చదువును నమ్ముకున్నవాడినే నేను. చదువుంటే అన్నీ వస్తాయని అనుకుంటాను నేను. రంగారెడ్డి జిల్లా ఐ.టి. కి నిలయం. కానీ అదే జిల్లా పక్కన మంత్రాలు చెబుతున్నారని స్థంబాలకు తాళ్లు కట్టి మనిషిని కాలబెట్టిన దుస్సంఘటనలు చూస్తున్నాము. అది హైటెక్ సిటీకి కూతవేటు దూరంలోనే ఉన్న ప్రాంతం. వీటన్నిటినీ నిర్మూలించాలి. ఇవన్నీ విద్య ద్వారానే పోతాయి. కాబట్టి విశ్వవిద్యాలయాలకు ప్రాధాన్యతనిస్తాము. నిజామాబాద్ కోపరేటివ్ షుగర్ గురించి నాకు అంతగా ఐడియా లేదు. పిఆర్‌సి ఇంప్లిమెంట్ చేయాలని చెప్పారు. పరిశీలిస్తాము. బీడీ కార్మికుల విషయానికి వస్తే, కేంద్రమంత్రిగా కెసిఆర్ గారు ఉన్నప్పుడు మొట్టమొదటిసారి అక్కడ నుండి రూ.30కోట్లు తీసుకువచ్చి బీడీ కార్మికులకు ఇచ్చిన చరిత్ర ఉంది. వాళ్ల కోసం పి.ఎఫ్ ఆఫీసు కట్టించాము. అయినా వారికి వెయ్యి రూపాయలు భృతి ఇస్తామని చెప్పాము. దాని విధివిధానాలను పరిశీలిస్తాము.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు బడ్జెట్ మీద క్లారిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఆ క్లారిఫికేషన్ మీద మేము సంతృప్తి చెందడం లేదు. ముఖ్యమంత్రి వచ్చి ఉంటే మాకు పూర్తి స్థాయిలో హామీ వచ్చేదని భావిస్తూ, మేము సభ నుండి వాకౌట్ చేస్తున్నాము.

(సభ నుండి వాకౌట్ చేశారు. )

మిస్టర్ ఛైర్మన్: నవంబర్ 15, 2014న ఉదయం గం.10.00లకు సభ తిరిగి సమావేశమయ్యేందుకు వాయిదా వేస్తున్నాను.

(Then, the House adjourned at 8.49 p.m. to meet again at 10.00 a.m. on Saturday, the 15th November, 2014.)

*****

"Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."